R No 1134

Local Record.

(16)

Restored from Mackenzie MS No 15. 3.27
by Sri U. Venkataramaiya, Telugu Pandit

మే నెల ౨౪ తా
౧౮౧౩ సం.

చిట్టివోలు తాలూకాలో కొన్ని గ్రామములకై ఫైసలు తు.ల వహా ౧కి. పొత్తపినాట్లోని గ్రామములు.

౧ మౌజె వెలందనూరు.
౧ మౌజె ఉండపూరు
౧ మౌజె యల్లమరాజుపల్లె
౧ మౌజె నాగరెడ్డిపల్లె.
౧ మౌజె పాటూరు.
౧ మౌజె మందపల్లె
౧ మౌజె పులపత్తూరు.
౧ మౌజె బొద్దుకుంటపల్లె
౧ మౌజె గొడ్లమడుగు
౧ మౌజె శ్రీరంగరాజుపాలెం
౧ మౌజె ఆకెపాడు.
౧ శ్రీరంగరాజుపురం శ్రోత్రియం.

౧ మౌజె శేషమాంబపురం.
అగ్రహారం శ్రోత్రియం
౧ మౌజె గండ్లూరు.
౧ మౌజె కొత్తపల్లె
౧ మౌజె వాస్తవరం
౧౬ అంతు గ్రామములు..
గ్రామములు ౨౦ యిరువై
౧ మౌజె మదనగోపాలపురం
అగ్రహారం సర్వశ్రోత్రియం.
౧ మౌజె అత్తిరాల. అగ్ర
హారం. సర్వశ్రోత్రియం

౧ కిష్టమాంబాపురం అగ్రహారం. శ్రోత్రియం.
౧ మోజె నారాయణ నెల్లూరు.

౪

చిట్టివేలు తాలూకు పొత్తపి సాక్షిలోని బాహు నదికి వుత్తర తీరమున వుండే నెలందలూరి గ్రామం కైఫియతు.

శ్రీ వెంకటాచల స్వామి వున్న శేషాచల పర్వతమునకు వుత్తరం ఈశాన్యమై వుండేటువంటి పాలుకొండలలో భిన్న నామముగా పిలిచేటమటుం బోడుమెళ్ల కొండ అనేది కలదు. నెలందలూరికిన్ని పైన వ్రాయబడిన మెళ్లకొండకు పశ్చిమం. నెలందలూరికి పశ్చిమం పది ఆమడ దూరమున గుర్రంకొండ తాలూకు తిప్పసముద్రం వాయపసముద్రం గ్రామాదుల చెరువు మరవలు పూర్వాభిగమని అయి వచ్చే మార్గాన సామాన్యమైన చిల్లరవంకలు సహా కలిసి బాహునదీ అనే నామాభిధానముగా పిలిగిరా చవేటి తాలూకు కలుకడ సిద్ధేశ్వరుని దేవాలయం దక్షిణభాగమున వెళ్లి రాయవరం గ్రామానకు దక్షిణభాగమందు రాగా అక్కడికి దక్షిణం తొమ్మిది ఆమడదూరమున పుంగనూరు తాలూకు ఆవుల పల్లె గ్రామం అనే చెరువు మరవ నుంచి వచ్చే వంక వుత్తరాభిగమని అయి. పిల్లేరు నామము

గలిగి రాచవేటి తాలూకు రాయవరానకు దక్షిణభాగం వచ్చి
నవాలసిన బాహూనదిలో కలిసి రాయవరం గ్రామాన చెల్లే మజరా
కావలిపల్లెకు వుత్తరాన వుండే తమటుంబాడు మెళ్ళకొండ అనే పర్వ
తము శేషాచలపర్వతము నవీయమై వుండే షువంటి పర్వతము
లు భేదించి పర్వతమధ్యమున కొంతదూరం వుత్తరం కొంతదూ
రం తూర్పుసాగి వచ్చి రోడ్లమడ్డుకు వచ్చినందున రోడ్లమడ్డుఘుం
డి అనే నామము గలిగినది. రాయవరం గ్రామం మజరా కావలి
పల్లెకున్ను రోడ్లమడ్డు సందున గ్రామము వుండడానకు నదితీ
రమున స్థలం లేదు. రోడ్లమడ్డు అనే స్థలమున రోడ్లమడుగు అ
నే గ్రామం కలదు. ఈ రోడ్లమడ్డు అనే ఒక వంక శేషాచలపర్వ
తమున వుత్పత్తి అయి రోడ్లమడుగు గ్రామానకు తూర్పుబా
హూనదిలో సంగమము అయి. వుత్తరంగా వున్న పర్వతములు
భేదించుకొని యీ రోడ్లమడుగు గ్రామం మజరాల్పైకి భూమి వున్న
పల్లెల గడ్డలు అనుకొని ఆ పల్లెలలో కొన్ని కాలువలు వున్ను పారి
రాచవేటి సీమ పర్వతముల మధ్యస్థ నుంచి వచ్చే చిట్టేరున్ను
బాడ్డుకుంటుపల్లెకు పడమర బాహూనదిలో కలిసి ఆ బాండ్లు
గుంటుపల్లె గ్రామమునకున్ను అందులో చెల్లే మజరాలకున్ను
కాలువలు పారి. వులపత్తూరి గ్రామాన చెల్లే మజరాల
2 కున్ను కాలువలు పారి. పూర్వాభిగామిని అయి. అ తరడన దీవు
భయపార్శ్వములయందున్ను స్తలం విస్తారంగా వున్నందున

లు వలున్ను కలదు. పైన వ్రాయబడిన రోడ్లమద్దు గ్రామానకు తూర్పు రెండు ఆమడ బాహునదికి దక్షిణం పరశురామునికి మాతృహత్యా పరిహారమైన హత్యారాల. పరశురాముని క్షేత్రానకు వాయువ్యం పరువు. శ్రీశైల మహాక్షేత్రమునకు దక్షిణపు ద్వారంమైన. సిద్ధవటక్షేత్రానకు యెనిమిది పరువులు దక్షిణం ఆగ్నేయానకు విదిగా. కసుబా చిట్టివేలుకు వాయువ్యం. రెండు ఆమడబాహునదికి వుత్తరం. తీరమున శ్రీనివాస క్షేత్రమైన నెలంగలూరి గ్రామం యొక్క కైఫియతు

౧ పూర్వమున నారద మహాముని ప్రతిష్ఠితంబైన నృసింహాస్వామి మూర్తి వుండి బహు కూరమైనందున అందును పడమర సోమ్యనాథస్వామి ప్రతిష్ఠ చేయించియుండుకు తూర్పు యెటివద్దున భైరవునితిప్ప అనే కొంచపాటితిప్పయందు. నృసింహాగుహా కలదు. అందులనృసింహాస్వామి మూర్తిన్ని కలదు. అక్కడనారదమహామునితపస్సు చేస్తూవుండగాను ద్వాపరయుగమున శ్రీకృష్ణస్వామి కొమారుడు ప్రద్యుమ్నుడు యితని కొమారుడు సుద్యుమ్నుడు. యితని కొమారుడు. దుష్టద్యుమ్నుడు. యితని కొమారుడు. నిరంతరమహారాజు. యాంధ్రదేశమున వచ్చివుండగాను వేటసన్నాహంలో ~~ప్రదేశ~~ పర్వతప్రదేశమున సంచరిస్తూవుండినంతటుపైన వ్రాసిన భైరవునితిప్పయందు. నృసింహాస్వామి వున్న గుహాలో నారదమహామునియొక్క దర్శనం చేసి కొని ఆ గుహాను

పడమరన్న సింహాసామి. సొమ్నాథ సామి దేవాలయమున్ను
కట్టించి ఆతని పేరు. లో నిరంతరపురమనే అగ్రహారం కట్టించి
బ్రాహ్మలకు ౧౨౦. వృత్తులు చేసి ధారా/గ/పోతంగాను ధారపో
సియిచ్చినందున. గ్రామానికి నిరంతరపురమనె నామాభిధానము.
ప్రశస్తం అయినది. అని గ్రామానవున్న బ్రాహ్మలు వాడుతున్నా
రు. యీ. సొమ్నాథ స్వామి బహు సౌందర్యంగా వుండే మూర్తి గ
నుక బూతర నాథ స్వామి అనిన్ని వాడుకొనే వారు.

౨. తరువాత కలియుగమున నిరంతరపురమనే గ్రామనా
మము కలిగి బ్రాహ్మలున్ను సర్వాగ్రహారంగా నడుస్తూ వుండెను.

3 తరువాత చోళరాయల నాడు. సొమ్నాథస్వామి దేవా
లయం జీర్ణోద్ధారం చేయించి ఆ దేవాలయ గర్భగుడి చుట్టున్ను.
మొదటి గోపురం. రెండో గోపురం. పట్టున అరవం గ్రంధాక్షర
ములలో అరువై శాసనములు వేయించినారు. ఆ అక్షరము
లు మాకు తెలియదు. ఈప్రాంతం వారికిన్ని తెలియదు. గనుక
(3) వాటియొక్క అన్వయం విశదం కాలేదు. అందులో వున్న ప్రకారం.
శాసనం. ప్రతులు నకలు వ్రాసినాను. అకర డయీ అక్షరములు తెలి
సినవారి చేత అన్వయం తెలుసుకొని కైఫీయతులో దాఖలు చే
యవలసినది.

8 ఈ నిరంతరపురమనే అగ్రహారం. బాహుదవెల్లువచే
త కొట్టుకొనిపోయినందున. నెలంద అనే వేశాస్త్రి ప్రభుత్వం చేసి

రాజు వుంచుకొన్నది-ఆయన యీ స్థలానికు వచ్చి తన పేరుతో
లో గడనది వల్ల కొట్టుకపోబడిన స్థలానకు వుత్తరం నెలందలూ
రు అనే నామము విధియించి బాలవత్సలుడు సర్వాగ్రహారం గాయి
చ్చి యిందుకు తూర్పు భైరవుని తిప్ప మీద ఒక గ్రామం కట్టించినం
దున అందుకు అందపురమనే నామాభిధానము కలిగియీ నెలం
దలూరి గ్రామము గాక శివపల్లె గా వుండెను. ఆ అందపురమున్ను
గొప్ప గ్రామముగానే వుండెను. ఇది గాక యీ నెలందలూరి గ్రా
మూన చెల్లుతూ వుండే పల్లె.

౧ అందపురం ౧ మందరం ౧ ముస్నూరు ౧ పొన్నపురం.

యీనాల్గు గ్రామములలోను కూడా బాలవత్సలుడున్ను
సోమనాథ స్వామి దేవునికి పడితరం దీపారాధన మహోత్సవము
లు నున్ను నడుస్తూ వుండేది. అని వాడుకున్నారు. మరికొన్ని దిన
ములు ప్రవాహం యెత్తుకొ వుపద్రవం వల్ల యీ సోమనాథస్వామి
దేవాలయానకు వుత్తరం కాకరకొండకు దక్షిణం మిట్టను గ్రామం
కట్టుకొని వుండి అక్కడ వుదక సాకర్యం లేనందున మళ్లా దేవాలయం
చుట్టు యిండ్లు కట్టుకొని వుండిరి గనుక కొండ వద్ద మళ్లా కట్టుకొని
వుండిన స్థలం పాడు అయి అందుకు వూడగిలదిన్నె అని వాడుకు
న్నారు. ఆ దిన్నెలో ధళ్లమైన పెంచులున్ను బలమైన పొప్పులున్ను
వున్నది.

ఈ నెలందలూరు గ్రామానను యీశాన్యం నాల్గుపరు
వుల దూరమున పొత్తపి అనే గ్రామం. అందుకింద బాహూ
నది. వుభయపార్శ్వ వున్న గ్రామములు. పొత్తపినాటిలో అ
ణకువ అయి వుండెను. యీ నెలందలూరు పొత్తపినాటి
నే చెల్లుతూ వుండెను. యీ గ్రామములకు పొత్తపినాటిసీమ
అని వాడుక.

3 తరువాతను స్వస్తిశ్రీ చరణ సరోజ వినోత విలంబన
త్రిలోచన ప్రముఖాంబిక పృథ్వీశ్వర కారిత కావేరీతీర కవి
కాలకుల రత్న ప్రదీప హేతకుమారాంకుశ శ్రీమన్మహామం
డలేశ్వర కామ చోళ మహారాజులు రాజ్యం చేస్తూ వుండగా
పొత్తపి గ్రామానికి పశ్చిమం చెరువుకట్టను. శిథిలమైన శాస
నం వున్నది. అందులో. శా॥ శకం 1001. . . . కార్తీక
బ 13. అని వున్నది.

(4) తరువాత గణపతి రాయలు రాజ్యం చేస్తూ వుండగా
ను. శా॥ శకం 1150. అగునేటి రౌద్రి సం॥ చైత్ర శు. 11 గురువారం
మేషసంకతింతినాడు. పొందలూరు అనే గ్రామం శ్రీశైలమందు
వున్న బసవగొండవమఠానికి వచ్చి గ్రామానికి వుత్తరం. శివాల
యంలో శిలాశాసనం వేయించినారు.

5 తరువాత కాకతీయ ప్రతాపరుద్రదేవమహారా
జులు. రాజ్యం చేయుచుండగాను యీ ప్రదేశమందు దవిడ ప్ర...

త్వం చేస్తూ వున్న శ్రీ మన్మహామండలేశ్వర మండలీక బ్రహ్మరాక్షస
గండ పెండేర. అంబదేవ మహారాజులుగారు. వల్లూరి పట్టణంబు
న రాజధానిగాను ఘండికోట వులికినాడు రేనాడు పెనాదా
డి పెడగల్లు. సకలి యెరువ పోత్తపినాడు లూను గాగల. సకలదేశ
ములున్ను సుఖసంకథావినోదంబు రాజ్యము చేయుచుండగా
ను. అతని ప్రధాని. ఘూడె రాయ గంగిదేవయగారు తెన్నే
లినయంబదేవమహారాజుకు పుణ్యముగాను శకవరుషంబు
లు ౧౨౦౬ అగునేటి సర్వజిత్తు సం. పుష్య. బ౨ శుక్రవా
రము నాడు మకరసంక్రమణ పుణ్యకాలమందు ఉత్తరేలలో
వున్న పరశురామేశ్వరుని దేవాలయము చుట్టు మంటపము కట్టిం
చి నారికేళములు వృక్షములున్నవేయించి. ఆ దేవుని మాన్యమున్ను
యిచ్చి ఆ స్థలమున మహేశ్వర్లకు అన్నసత్రమున్ను పెట్టించి.
యింకా కొన్ని గ్రామములయందు కాలువలు చెర్వులు తవ్విం
చి పొత్తపినాటి సీమకు నేలకొనిపించి పొలికాలు మరెడ్డి అడగున
ముప్పైరెండ ౩౨. కొలక కట్టించి ఉత్తరేలలో పరశురామేశ్వరుని దే
వాలయము గోపురం వద్ద శిలాశాసనం వేయించినారు.

అంతటు యీ రాజును ప్రతాపరుద్రరాజుగారు జయం చేసి
తాము మొలు ఉమాపుండి చేసిన ధర్మములు. శిలాశాసనంయె
తల సారాంశలు. దిగవ వాసినాను.

౧ వెలందలూరులో చూకరనాధస్వామి గోపురం వెలపటిత

ట్టు నిలవరాతికి వుండేది.

స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౨౩౧ నెండి కొలకసం౹ ఆషాఢ శు ౧ గురువారం, నాడు స్వస్తిశ్రీ మన్మహామండలేశ్వర కాకతీయప్రతాపరుద్రదేవమహారాజులు నెలందలూరి మహాజనాలనానతిత్రు శ్రీ నెలందమూరను గ్రామ గ్రామసపల్లెలు ఆండపురుమందడము వున్నారు. ఆస్థాపురము ~~ఇఅఇదు~~. ఈఆ
5 యిదు. భూళ్లోను సుంకమూను సాదమూను మొదలు అయిన అవనాయాలూను క్రితమున యేలిన వారు. కొందరు విద్వాంసులు. మాకుంజెప్పిరి. వారు గొంటు అన్యాయముగాన మేము మాకు సుంకము. సాదము. అవనాయాలు ల్లోనైన అష్టభోగతేజస్వామ్య సహితము గాను సర్వమాన్యముగా. నిస్తిమి మంగళం మహాశ్రీశ్రీ (శ్రీ)

ఇది గాక పైన వ్రాసిన ప్రతాపరుద్రదేవమహారాజుల్లు యితని కొమారుడు గొంకెరెడ్డిగా:రు. నెలందలూరుగ్రామానకు తూర్పు రెండు పరువుల దూరమున తుంగటూరు అనే గ్రామాన సిద్ధేశ్వరుని దేవాలయమునకు దక్షిణం నిలవరాతి శాసనం

స్వస్తి శకవరుషంబులు. ౧౨౩౨ అగునేటి రాక్షసస....

స్వస్తిశ్రీ మన్మహామండలేశ్వర స్వయంభువదేవ దివ్యశ్రీపాదపద్మారాధకులైన కాకతీయప్రతాపరుద్రదేవ మహారాజులు వోరుగంటి పట్టణమందు. సుఖసంకధా వినోదంబున రాజ్యము చేయుచుండగాను. స్వస్తిశ్రీ సరస్వతి భండారం

కంటకాల నాయకులైన గొంకయరెడ్డిగారు. పొత్తపి భూమి
యేలంగాను గొంకయరెడ్డిగారి . . . . . ము గాను వీరిని
యోగులు. పట్టువెంకగారున్ను తుంగటూరు శ్రీ సిద్ధనాథ
దేవర దేపారాధనకు గాను సర్వమాన్యము గాను యిచ్చిరి. వీ
రి యేలుబడి అయినవాలును దేశాల బాలమూల సమస్తవెక్కం
ద్రు అంగరంగ వైభోగానకు యిచ్చిన మగము పోతు పెరుకకు
నాల్గుకాసులు. నుయెద్దు పెరుకకు కాసును యెత్తెను సమస్తము
నవారున్ను ఆచంద్రార్క స్థాయిగాను. యిచ్చెను. దానికి యెవ్వరువి
ఘ్నము చేసినాను గంగకరతకవిలంబొండచిన పాపాన బ్రొవ్వా
రు. మంగళం మహా శ్రీ శ్రీ శ్రీ.

౫ తరువాత మనుమయదేవ చోళ మహారాజులు యీనెలం
దలూరుగారి మానకు పడమర ౧౪౦. దూరమున పాటూరుగారి
మానకు పడమర వులపత్తూరుగారి మానకు. యీశాన్యం. యీరెం
డుగారి మంపాతి మెరసందున కన్నెశ్వరం దేవాలయదునకు వు
త్తరంగట్టుపైన భైరవగుడి కట్టించి శాసనములు వేయించినారు.
అవి దిగువ వాసినాను.

౬ స్వస్తి చరణ సరోరుహా విహాతవిలోచన శ్రీలోచనప్ర
ముఖా ఖిల పృధివీశ్వర కారిత కావేరీ తీర కరికాళకుల. రత్న
ప్రదీప కాంచీపుర వరాధీశ్వర మధురాంతక పొత్తపి చోళ
ప్రులు ఫ్రులు పొత్తూరు. బ్రహ్మయదేవ చోళ మహారాజులకొమా

రుడు. మనుమయదేవచోళమహారాజులు. స్వస్తిశ్రీ శకవరుషంబులు. ౧౨౩౬ అగునేటి భావసంవత్సర భాద్రపద శుద్ధ ౧౩. సో॥ నాడి శుభముహూర్తమున భైరవదేవర గుడికట్టించి ఆ చంద్రార్కస్థాయిగాను ధర్మనిరతుండై సుఖమున పృథివీరాజ్యము చేయుచూనుండెను

ఈ శాసనం వద్దనే రెండు శాసనం వుండేది. యీ రాజు నాడు

స్వస్తిశ్రీ శకవరుషంబులు. ౧౨౩౬ అగునేటి భావసంవత్సర భాద్రపద శు ౧౩ సో॥ నాటి శుభముహూర్తమున స్వస్తిశ్రీ మన్మహామండలేశ్వర మధురాంతక పొత్తపి చోళపులు. పుత్రిబ్రహ్మయ దేవచోళమహారాజులను. ప్రత్యక్ష లక్ష్మీ మారమదేవులకును. జన్మించిన పుణ్యమూర్తి మనుమనుమయదేవచోళమహారాజులు భైరవునికి గుడికట్టించి శాశ్వతమైన ధర్మమార్గమున పృథివీరాజ్యము చేయుచూనుండెను. ఇందీవరగర్భుండు సేసియు దివ్యమారీచియు భూతధాత్రియున. దేవగణంబులును బుధు ఆదికుమారులంగాల-యంతగాలయియును మంగళం మహా శ్రీ శ్రీ

౬ ఈ రెండు శాసనములున్న దేవాలయానకు వేసినది. దేవళం శిథిలమైదిగువపడియున్నది.

తరువాత విజయనగర సింహాసనాధిష్ఠాయుండైన బుక్కరాయల ప్రభుత్వములో యీ ప్రదేశం సావరవాజయులచే

లు తూ వుండి పాటూరి గ్రామానికి దక్షిణం యల్లమ్మదేవళం వద్ద శాసనం వేయించినది. దిగువ వ్రాసినాడు.

స్వస్తిశ్రీ శకవరుషంబులు ౧౨౭౪ నందన సంవత్సర మార్గశిర శు ౧౪ లు శ్రీ వీరసావణ్ణ రాయలు పృథివీ రాజ్యము చేయుగాను శ్రీ మైలార దేవర గుడి పాలమ్మగారు కట్టించిరి. యీ దేవరకు వృత్తి సంకల్పబడయలదరుం. మంగళం మహా శ్రీ

౧౦. తరువాత బుక్కరాయల కొమారుడు హరిహరరాయలు. యితని కొమారుడు వీరధ దేవరాయలు రాజ్యం చేస్తూ
7 వుండగాను. భండారం చప్పణ్ణ యనిగారు. వ్రాత్రపినాడు యేలుతూ వుండి శకం ౧౩౫౯ అగునేటి పింగళ సం॥ చైత్ర. శు ౧౪ లు పాటూరు గ్రామానకు పడమర చెయేటి గడ్డ వృత్త్రానను ధర్మశాసనం వేయించినవ్రాసిన దేవాలయానకు పడమర చెన్నకేశవ దేవాలయం వద్ద శాసనం వేయించినారు. తరువాత వీరధ దేవరాయల కొమారుడు విజయదేవరాయలు యితని కొమారుడు ముమ్మడి వీరధ దేవరాయలున్ను విజయనగర సింహాసనాధీశ్వరుండై కొన్ని దినములు రాజ్యం చేస్తూ వుండగాను యీ ప్రదేశము అనవేమారెడ్డి అనే ఆయన యేలుతూ వుండి వ్రాత్రపినాడు గ్రామములయందు వేయించిన శిలాశాసనములు.

నెలందలూరు గ్రామానకు తూర్పు రెండు పరువుల దూరమున తంగటూరు గ్రామాన శివాలయంలో గర్భగుడికి

తూర్పున పాతురాతికి వ్రుందేది.

స్వస్తి శ్రీ శకవరుషంబులు 13౨౮ అగునేటి వ్యయసం
మాఘ శు ౧౦ం బుధవారంనాడు. స్వస్తి శ్రీ జగణొబ్బ గండకే
ళాదిరాయ అనయమండలికరగండ అళగేయపరశిర:ఖండన
అప్పయగోపట్టునాపట్టు చంచెమల చూరకార అమరభరణ
రూపనారాయణ భుజబలపాండ్యరాయ గజకేసరి సబరి
దళవిభాళరాచూరి దుర్గవిభాళవైరివీర. బసవశంకర అద్దం
కినగరసింహాసనాధీశ్వరు. వేమారెడ్డిగారి తమ్ముడు పెరుమా
ళ్లరెడ్డిగారి కుమారుడు చన్నారెడ్డి అన్నారెడ్డి మల్లారెడ్డి
గారు తమ తండ్రిగారికి సుకృతంగాను పొత్తపినాటిలోని
ముతుంగటూరను కైతౌశ్వర దేవరకున్ను పున్నమనాటి తిరు
నాళ్లమహోత్సవాలకున్ను ...ంకుంటలున్ను . . . .
సంగని ఆచంద్రం అవునట్లు చెల్లించుచుండువారము.

౭. పైనవాటి సినితుంగటూరు గ్రామానికి పడమర అరపరువు
దలెంబాక గ్రామాన చెన్నకేశవస్వామిదేవాలయం గోపురంవ
ద్దనిలవరాతిశాసనము.

స్వస్తి శ్రీ శకవరుషంబులు. 13౨౬ అగునేటి సర్వ
జిత్తు సంవత్సర. జ్యేష్ఠ శు ౧౫ సో. సోమగ్రహణపుణ్యకాల
మందు. శ్రీమతు జగనొబ్బ గండ రేళాదిరాయ. అనవేమరెడ్డి
విజకరగండ అప్పయ్యగారు. పృథివీరాజ్యము యేలుచుండ

8 మహాదేవరణాన్తోత్తమ నారాయణ భుజబలభీమ
పాండ్యరాయ గజకేసరి పరిధర హేమాద్రి దానబింతన జేసియున
శ్రీ ముతువేమారెడ్డిగారి ~~సుకృతముగాను~~, మనుమడు మల్లారె
డ్డిగారు తమ తండ్రి అన్నారెడ్డిగారికి సుకృతముగాను. వెంబా
కబరవేశ్వర దేవరకు కు ౨౦ కుంటలు. చెన్నకేశవ దేవరకు మడికు
౨౦ కుంటలు. మహోత్సవాలకు కాల్వపొలంసహా. ఆ చంద్రార్క
స్థాయిగాను. ఇస్తిమి. ఇది యెవ్వరైనా మానిపినను కపిలగోవు
పునుచంపినవారు. మం॥ గళ మహా శ్రీ శ్రీ

౧ పైన వ్రాసిన మల్లారెడ్డిగారి ప్రభుత్వంలో నే శకం 133వ.
అగు నేటి విజయ సంవత్సర ఆషాఢ శు ౧౧ శు. నాడు వెంబాక
చెన్నకేశవుని దేవాలయం చుట్టు ప్రాకారము కోటనెల్లూరి వ్యవ
హారి పెదంద గోత్రం. సాదెవిల్లసింగమరెడ్డి కొడుకు మల్లు తమ
తల్లిదండ్రులకు సుకృతంగాను ప్రాకారం కట్టించి దేవాల
యం గోపురం వద్ద నిలవరాతి శాసనం వేయించినారు.

అంతు అను వేమారెడ్డిగారి సంబంధం శాసనములు3
ఇదిగాక ప్రౌఢ దేవరాయలువారు నెలందలూరి గాలమాన
బూకచనాధుని దేవాలయం ప్రాకారంలో తట్టు వెయదటి ప్రా
కారం. గోపురం వద్దవుండే నిలవరాతి శాసనం వ్రాతిసారాంశ
ము దిగువ వ్రాసినాను.

అవిఘ్నమస్తు. శుభమస్తు. స్వస్తి శ్రీ జయాభ్యు

దయ శాలివాహన శక వరుషంబులు. 1329 అగునేటి ప్రమా
దీచ సంవత్సర ఆషాఢ శు 12 గ పూర్వ దక్షిణ పశ్చిమోత్తర
చతుస్సముద్రాధీశ్వర శ్రీ మన్మహారాజాధిరాజ రాజపరమే
శ్వర శ్రీ వీరప్రతాప దేవరాయ మహారాయలు. సామ్రాజ్యము
చేయుచుండగా నెలందలూరి శ్రీ బూకరనాథ పెరుమాళ్ళ
కున్ను అశేష విద్వన్మహాజనాలకున్ను పొత్తపినాటి ప్రోలినా
డవులున్ను తెంబాకరెడ్లు తాళపాకరెడ్లు తంగటూరిరెడ్లు
బబలిరెడ్లు యీ అయిదుగురు. ముఖ్యమైన పొత్తపినాటిభూ
మి వారు. యిచ్చిన ధర్మశాసనం. పొత్తపినాటి భూమి మీదను
విడిచివేసపడి పన్ను కానికె కప్పాలు. పెట్టి. వేమి అపద్రయా
9 ము. వెలుదలైన పన్నులు మాకున్ను బాహునదీ తీరమందు.
శ్రీ బూకరనాథ పెరుమాళ్ళ సన్నిధిని సోమగ్రహణపుణ్య
కాలమందు శ్రీ వీరప్రతాప దేవరాయలున్ను భూమి వారి
కిన్ని పుణ్యముగాను ధారబోసి సర్వమాన్యంగాను యిచ్చి
తిగాన. మీరు ఆచంద్రార్క స్థాయిగాను. సర్వమాన్యంగా
ను అనుభవించువారు. అనిన్ని పైన వ్రాసిన గ్రామములరెడ్డి
కరణాలు వారలున్ను వ్రాసియున్నది

ఈ వీరధరాయలవారి ప్రభుత్వంలో సమ్మెట లక్ష్మి
యగారికుమారుడు. రాయదేవమహారాయలు. పొత్తపి
నాటి కొన్ని గ్రామములు. అమలు అనుభవిస్తున్నారు.

నెలందలూరి గ్రామానకు దక్షిణం వైపుకి దక్షిణం గుండ్లూరి
గ్రామాన లక్ష్మీనారాయణ స్వామికి కొంత భూమియి
చ్చి ఆ దేవళంలోని శాసనం నిలవరాతికి వేయించినారు.
అయితే శక సం॥ శిధిలమై పోయినది. అయితే శ్రీ వీరప్రతాప దేవమ
హారాయలు విజయనగరమందు సుఖసంకథా వినోదంబున
పృథివీరాజ్యము చేయుచుండగాను. అని వ్రాసి వున్నది. ఇదిగాక
పైన వ్రాసిన తెంబాక గ్రామాన చెన్నకేశవుని దేవాలయం. అక్షరము
లు శిథిలమై వున్నది. అందులో వుండేది.

స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శక వరుషంబులు
౧౩౭౧ అగునేటి సాధారణ సం॥ శ్రావణ శు ౧౨ సోమవారాన
శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప దేవరాయ
లు. విజయనగరమందు సింహాసనారూఢులై పృథివీ రాజ్యము
చేయుచుండగాను శ్రీ మన్మహామండలేశ్వర అర్ధాంబర గండ సమ్మె
లకెల దేవమహారాజులకూ మారుడు రాయ యిమ్మడి దేవమహా
రాజులు. పొత్తపినాటిలోను తెంబాక

యికడి అక్షరములు. బొత్తిగా శిధిలమై పోయినది.

౧౧ తరువాత ప్రౌఢదేవరాయలకొమారుడు. మల్లికార్జునరాయ
లు కొన్నిదినములు ప్రభుత్వం చేసిరి. లోగడ నెలందలూరి గ్రామా
న చెల్లెగ్రామముగా సపల్లెలు. ౧ ఆండపూరు ౧ హస్తవరం ౧ మందవ
రం ౧ మన్నూరు. యీ గ్రామములు ప్రత్యేకమయి నెలందలూరు

గ్రామం వుట్టుకును బాలవాల్లున్ను దేవునికిన్ని సర్వమాన్య అగ్రహారంగా నడుస్తూ వుండెను.

10 ౧౨ తరువాత సాళువ నృశింహరాయలు. విజయనగరమందు రత్న సింహాసనారూఢులై రాజ్యం చేస్తూ వుండగాను యున్ను యితనికొమారుడు నృశింహరాయలున్ను రాజ్యం పాలిస్తూ వుండగాను. నరసానాయంక వొడయలు. అనే ఆయన అధికారధర్మం చెల్లి వుండి పర్వతనాయుడు యీ ప్రదేశం యేలుతూ నెలందలూరి గ్రామానికి నైరుతి రెండు పరువుల దూరమున అక్కరపాడు అనే గ్రామం. నెలందలూరి బూకరనాథదేవునికి పోతత: కాలదధ్నేదనం అవసరానకు ధారాప్రహితంగాను యిచ్చి. నెలందలూరి బూకరనాథదేవుని దేవాలయానకు వెలపట పెద్ద గోపురం వద్ద వేయించిన శిలాశాసనము. నిరంతరాయమాస్తు ॥

ఏతత్ప్రహేంద్రరుదాదిమేళవూ లోపలావితమ్
శ్రీమత్సుందరనాథస్య శాసనం లోకవిశ్రుతమ్.

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షం బులు. ౧౪౨౩. అగునేటి దుర్మతి. సం॥ ఆషాఢ శు ౧౨ సో. నాంటి పుణ్యకాలమందు. సుక్రమన్మహామండలేశ్వర మూరురగండ కఠారి సాళువ నరసింగరాయ మహారాయలకొమారుడు. యిమ్మడి నరసరాయ మహారాయడు. సకల సేనాధీశ్వర సామ్రాజ్య పట్టం ద్రై విజయనగరమందు రాజ్యప్రతిపాలన చేస్తున్న నరసానాయంక

వొడయల ఆజ్ఞప్రతిపాలకలొండ మండనస్థాపనాచార్య ఆదివంశావ
తారవాడ పందితిగా ఊర్ధ్వపుండ్రైశ్వర్యుండి కోట రాజధాని గాను.
సిరివొడ్డ సిద్ధవటం సకలి పొత్తపినాటి రాజ్యాలు. వెలుచున్న చె
న్నపనాయని దేవిన్నగారి కొమారుడు. పర్వతనాయనిగారు. తన
ను సిద్ధవటం స్థాయిగాను. సకలి పొత్తపినాటి సీమ. ఆజ్ఞాపాలన
చేస్తూవుండి తమనాయంకరానకు చెల్లే పొత్తపినాటి రాజ్యము
లూని అక్కిం పాడనేగల ముము. నరసానాయంకవొడయలకు ప్ర
స్న్నముగాను. నందలూరి సౌమ్యనాథదేవునికి పాటత: కాలర ద్వాదసం
అవసరానకు సహారజూన్నెదకదానధారాపూర్వకముగాను. అష్టభో
గతేజస్వామ్యమైన సర్వమాన్యం గాను. ధారబోసియిచ్చినవివరం. ఆగ్రా
మానకు తూర్పున రెడ్డిమరెడ్డి పాపిరెడ్డి అనమెరగానున్న పడమ
టికి. చెయరు గుండాల భాయి. తిమందపల్లె వొంటి దూబ. ఆప్పుగురా
లకొండపరమరవిరాలకుంటు సరిహసికొని ఆకెంపాటిపాతిమేరగా
నున్న దక్షిణానకు మంగలపెూరవమాం యఱ్ఱకొండ నదువ. బొల్లి
గుండ్లు సరిసికొని సుబ్బరాయనికుంటకు తూర్పు. ఆష్టమెరగానున్న
అయిన యల్లచతుస్సీమాంబుట్టిన సకలసువర్ణాదాయ ధాన్యాదా
యాలు. గలంతవట్టునను. దక్షిణ దనపళ్ళాలు. రెండింటికి బియ్యం
మెనిమిది మూంతలు. పెరుగునాలు గుమూంతలు. నెయ్యి అరమూంతె
డు. వక్కలు పది. ఆకులు. యిరువై.

తరువాత పైన వ్రాసిన సాళువ నృసింహరాయలు కొమా
రుడు. కృష్ణదేవ మహారాయలు విజయనగరమందు రత్నసింహా
సనాధీశ్వరుండై పృధివీరాజ్యము చేయుచుండగాను. సలకంరాజు.
తిరుమలరాజు. అనే ఆయన రాయలవద్ద అధికారదక్షుండై వుండగా.
ను గుత్తిసీమను సలకం తిరుమలరాజు (అనే ఆయన రాయలవద్ద)
వారి విరోధంచేత వంగళ బోళరాయల వంశీకులు. కోనమరాజు
న్ను అతని భార్యా వోబంబానున్ను కొమారుండైన యల్లమరాజు
న్ను వచ్చి రాచవేటి సీమ. మట్లి అనే గ్రామమున ఒకదేవాలయంలో
దికి వుండగాను వారి వద్ద వున్న యెద్దు ఆ మంటపంలో శిలానందికం
ఠానకు కట్టగా రాత్రి కాలమందు ఆ యెద్దు శృంగాలాడినం
దట. శిలానంది యొకటి కొమ్ము తెంద్రము. విరిగి ఆనంది గర్భములో
వున్న ద్రవ్యం బయటపడెను. అది కోనమరాజు చూచి ద్రవ్యం తీ
సుకొని ఆ గ్రామానే నివిచి కొంతమందిని వుంచి క్రమేణ ఆ గ్రా
మం తమ స్వాధీనం చేసుకొని అందుకు తూర్పు పోత్తపినాటి సీ
మలో కొన్ని గ్రామములున్ను తమ స్వాధీనం చేసుకొని మట్ల
గ్రామాన ప్రబలుండై వుండే వారుగనుక మట్లవారనే యింటి పే
రు గలిగినది. వీరు బోడరాజుల వంశీకులు గనుక బోళరాజులు
అని వాడుక గలదు. యీ కోనమరాజుగారు. నెలందలూరిలో
వేకారం రాతి పుత్రభాగం వేయించిన శిలాశాసనం.

శుభమస్తు, చిత్రభాను సంవత్సర ఫాల్గుణ ...

బంగరుకు॥ శ్రీమన్మహామండలేశ్వర ముల్కికొన రాజయ్య
దేవచోళమహారాజులుంగారు. నెలందలూరి మడికొల్ల
గద్దరు చొక్కనాథపెరుమ్మాళ్లూరి పాలకారాన వేయించిన
గద్దశాసనం. యిందుకు యెవ్వరు గనుక తప్పినాను గం
12 గకర్తను. బలవాళదవధ చేసిన పాపాన పోవువారు. అని
వేసిన శిలాశాసనము మంగళం మహా శ్రీ శ్రీ జేయునను

ఈ ధర్మానకు యెవ్వరు తప్పినాను. మానం లేనివారు.

ఈశాసనం లోకం లేదు. యితరస్థలంయొక్క ధృష్టాంతరం
ప్రకారం యిందుకు శాలివాహనశకం. ౧౪౪౪ అవుతున్నది.

౧౪ తరువాత పైనవ్రాసిన కృష్ణదేవమహారాజుల అన్న అచ్యు
తదేవమహారాయలు. విజయనగరమందు రత్నసింహాసనారూ
ఢులై పృథివీరాజ్యము చేయుచుండగాను. నెలందలూరి చొక్క
నాథస్వామిదేవళం. మొదటి గోపురంవద్ద వేయించి నిలవరా
తిశిలాశాసనం యొక్క సారాంశము.

శాలివాహనశకవరుషంబులు. ౧౪౬౬ అగునే
టి మన్మథ సం॥ పుష్య శు ౧౫లు అచ్యుత దేవరాయలు విద్యాన
గరమందు. రాజ్యము చేయుచుండగాను. నెలందలూరి చొ
క్క నాథ పెరుమాళ్లకు పూర్వశాసనస్థమైన గ్రామమంటపం
డపురు. రాజుకొనజాలమై వుండగాను. యూగాలమంత్రి పాకతిరు
మలయ్యగారు. అచ్యుతరాయమహారాయలుకుం జెప్పి ఆగాల

మంచూకర్ణనాథ పెరుమాళ్లను రాయలచేత ఆవాహయిప్పించి అండ
పూరి గ్రామం తథా తిథి మకర సంక్రమణ పుణ్యకాలమందు. అచ్యు
తరాయ మహారాయలకుం పుణ్యముగాను రామాభట్లయ్యగారు
తిరువెంగళనాథుని సన్నిధిని సర్వమాన్య గ్రామంగాను. ధార బోసి
ఆచంద్రార్క స్థాయిగాను పెరుమాళ్లకు సమర్పించిన ధర్మశా
సనము.

యీ ప్రకారం వ్రాసి వున్నది. గనుక అండపూరు గ్రామము
నెలందలూరి చూకర్ణనాథ పెరుమాళ్లకు. చెల్లుతూ వుండెను.

13 తిరువాళ సదాశివరాయలు గారు. విజయనగరమం
దు. రత్నసింహాసనారూఢులై రాజ్యం చేయుచుండగాను. అళియరా
మరాజు యువరాజత్వం. చేస్తూ వుండెను. అప్పుడు శాలివా
హనశకం. ౧౪౭౮. అగునేటి నళ సం॥ పుష్య బ. ౧౦ సోమ
కర సంక్రమణ. పుణ్యకాలమందు. నెలందలూరి జైకుల. తిప్ప
బత్తుడు. నాతురు తిమ్మాపాసానికి. చెళ్లా క్షేత్రం. సోమ్ము నెలంద
లూరు. పాలూరు అండపూరు. తంగుటూరు వోబళి ~~జూ~~ వం
13. దులూరు. తాళ్లపాక సంఘద్లూరు. పుటమూరు యీ లూం మిద్ది.
వూండ్లను వచ్చిన. మడికుంటలు. ౨౦ కుంటలున్నదాన్నెలపడికి
తనకు పుణ్యముగాను. చూకర్ణనాథ దేవునికి ధారబోసి యిస్తిమి.
అని చూకర్ణనాథుని దేవళం గోపురం వద్ద నిలవరాతి కిశాసనం.
వున్నది. యీ జైకుల తిమ్మాపాసాని నాతురు. లక్ష్మీదేవుని వంజి

రమ్యకును సమర్పించెను. పిమ్మట శాలివాహన శక వరుషంబు
లు ౧౪౭౬. అగునేటి రక్తాక్షి సం॥ మున తురకలు. అళియరా
మరాజు లోలోయలు ద్ధము చేసి దండు లోకూడా అళియరామ
రాజుగార్ని ముంచి దేశందోచిరి. అప్పుడు వెలందలూరి. జాకట
నాథస్వామికి. నడిచే ఏలం డప్పూరు గొల్లమం నగరకలిసి. వెలందలూ
రిగాల మములో. కొంతభూమి బాలవ్వాలకున్ను. కొంతభూమి స్వా
మికిన్ని కర్తభూమిది వాజాని కలిసి కట్టుబడి వారికియిచ్చిరి. తు
రకలు పైనవాలసిన సదాశివరాయలకు రాజ్యంయిచ్చి లౌచిపోయి
రి. గనుక సదాశివరాయలు గారు కొన్ని దినములు రాజ్యంచే
సిరి. అప్పుడు యీ పోత్తపినాడు. పులగలనాడు. దేశములు మ
ట్ల వారి చెల్లుతూ వుండె. వారు వేయించిన శాసనములున్ను
యితరం రాజులు. వేయించినది. సర్వరాంశము. దిగువ వ్రాసినా
పైన వ్రాసిన శాసనము. దక్షిణం శిలవరాలికి.

౧ శుభమస్తు!!

ఏతద్బ్రహ్మేంద్ర రుద్రాది. మౌళి మాలోపలాళితం.
శ్రీమత్సుందరనాథస్య. శాసనం లోకవిశ్రుతం.

శాలివాహన శక వరుషంబులు. ౧౪౭౦. అగునేటి పింగ
ళ. సం॥ ఆషాఢ శు. ౧౧లు. సదాశివదేవమహారాయలు విజయ
నగరమందు. పృథివీ రాజ్యము చేయుచుండగాను. శ్రీమన్మహా
మండలేశ్వర నందాల జాబళ్ళరాజు గారి పుత్రులైన వోబళ

రాజుగారు. నెలందలూరి శ్రీభాకరనాధుని. పా వా [illegible] సమ
ర్పించిన భూదానధర్మశాసనము. క్రమమెట్లున్నను. సదాశివదే
వమహారాయలు. మాన్యాయంకరాన్నకు. పాలించిన హృదయగిరి.
రాజ్యానకు. చెన్నై ఘుండి కోటసీమ లో కడప గ్రామమందు.
ఏకాదశి పుణ్యకాలమందు. మాఆచార్యుల శ్రీపాదమందు.
స్వామికి సమర్పించినది. ॥ శ్వాస్తి ఆరు నక్షత్రాలను రాజవాల
కుంట. గవ్వల పాడిమడి పట్టుదు ౨ ౧౦. ఏదుముమ్ము. కట్టు. ౧ ౨౧౦.
వృభయం. ౨ ౧ ౨౧౧ ఏదుము ఉరుస శ్రీభాకరనాధ పెరుమాళ్ళ
14 ఆరుమంట జన. కాలమందు. అవధరించె ఆడిగెనకి. ఆ ముంత
ను నాల్గు ముంతలు. ఆరగించేటందుకు. విడిచిన పాలు. ఒక ౧ ౨౪
పండ్రెండు వరహాలు. నరుల్లు ఆ శ్వార్లకు సమర్పించిన పొలం. వ
[illegible] మ్మిటి వరహాలున్ను కట్టు గుత్తము డి. ౨ ౧౧౦. ౧౧౦. ను నెలంగమా
నిచేసు. ౨ ౧౩౧౦ నుకూడి. ౨ ౧౧౪ సమర్పిస్తిమి యుందుకు పాలివ
ట్టు. శిలాశాసనము.

౧ నెలందలూరి గ్రామానికి ఆగ్నేయం నాలుగు పరువుల దూ
రమున పొందలూరి గ్రామాన వరదరాజస్వామి దేవాలయం
లో. వుండే శాసనం. శాలివాహన శకవరుషంబులు. ౧౪౬౨
అగునేటి ప్రమోదూత నామ. సం ॥ వృష్య బద్దలు సదాశివరా
యలు విద్యానగరమందు. రాజ్యం చేయుచుండగాను. చతుర్దశ
భువనాధీశ్వరులైన. పొందలూరి శ్రీవరదరాజ పెరుమాళ్ళ

ముకాన్వపగోత్రం.ఆపస్తంబసూత్ర.యజుశ్శాఖాధ్యాయులైన
శ్రీమన్నవారిమండలేశ్వర.మట్లకొనరాజు.దేవచోళమహారా
జులుగారి పౌత్రులైన యల్లమరాజుగారి.పుత్రులైన తిరుమలరా
జయ్యగారు. అనంతములైన దండములు సమర్పించి.వ్రాయించి
యిచ్చిన భూదానధర్మశాసనపత్రిక క్రమమెట్లన్నను.రామ
రాజుతిరుమలరాజయ్యదేవమహారాజులుగారు.మా॥ని ల
యంకరానకు పాలించిన సిద్ధవటానకు చెల్లె పాత్రపినాటి
సీమలోని శృంగిరిమల గ్రామము మందు.పొందలూరి పొలం
లోనికి కునిగాచూచ్చి.వచ్చిన.తింగాలమధ్యస్తలం వరిమడి
కుంటలు.౮౦ తింగాలగట్టుచేను.కుంటలు.౩౦ ఉభయం చేనుమ
డికుంటలు.౧౦౦ కుంటలున్ను యీమడుగున్ను.నేరు తిరునాళ్ల
హోత్సవానకున్ను.అమృతపడి దీపారాధనకున్ను.యీతిధాతిధి
పుణ్యకాలమందు.వెంకటాచలమందు.స్వామి పుష్కరిణీతీర
మందు.తమతండ్రి యల్లమరాజయ్యగారికిన్ని.తమతల్లి తిరుమల
దేవమ్మకున్ను పుణ్యముగాను యిస్తిమి.గనుక యీక్షేత్రమందు.కలి
గిన నిధి నిక్షేప.జలపాషాణ.త్రికరణ త్రివాచక శుద్ధిగాను.స
హిరణ్యోదక దానధారాపూర్వకముగాను.యిస్తిమి గను
క యీక్షేత్రమందు కలిగిన నిధినిక్షేప జలపాషాణ.అక్షీణ
ఆగామి.సిద్ధ సాధ్యంబులనేడి అష్టభోగ తేజస్వామ్యంబు
లున్ను.ఆచంద్రార్కస్థాయిగాను.అనుభవించుమని యి

శిల భూదానధర్మశాసనపత్రిక.

15 A పొత్తపిగట్టమాన శివాలయంలో మండపస్తంభానకు వుండే
శి. శాలివాహన శకవరుషంబులు. ౧౪౬౩. అగునేటి ప్రమాధ్య
ఆది సం॥ చైత్ర. శు ౧౨ లు. సదాశివరాయలు. విద్యానగరమం
దు. పృథివీ సామ్రాజ్యము చేయుచుండగాను. శ్రీ మన్మహామం
డలేశ్వర మట్ల ఏచరాజయ్యదేవ చోళమహారాజయ్య
గారి కొమారుడు. వరదయదేవ చోళమహారాజులుంగా
రు. పొత్తపియా. రాసిలింగారెడ్డిగారి
కిన్ని యిచ్చిరూఢి శిలాశాసనక్రమ మెట్లన్నను. శ్రీ మన్మహామం
డలేశ్వర రామరాజదేవమహారాజులయ్యవారు మాకు. అమర
పొత్తపినాటి సీమలోని పొత్తపిగట్టమమందు.
చన్నమరుసుంగారి. పేరిటను. అంతరంగరాలువల వ్రాంచె
టందుకు. కట్టడచేసిన వివరము. మాయన్నయల్లమరాజు
గారు. న్న వేయుచున్న వాడం పాటిగడప్రకారం. కట్టడచేసి. కొావి
పించిన ప్రకారానకు ౬౦. కుంటకున్న వివరము.

యికరెడరాయి పగిలిపోయినది.

ఇదిగాక సదాశివరాయలగారి. వెలుబడిలోనే
శకం తెలిని శాసనం నెలందలూరి దేవళంగోపురం వద్ద వుండేది.
— నాధయ్యదేవమహారాజులగారి. నాయంకరానకు. పా
లించిన సిద్ధవటం. సీమలోని పొత్తపినాటిలో సి నెలందలూరి.

గలమాన కందాళ్ళం అళగయ్యని మప్పవారికొమారుడు. ఉరువే
అప్పు గారికి. తిరుమలమీద తిరువెంగళనాథునికి. తిరునంది
వనకైంకర్యానకు ధారాపూర్వకముగాను. ధారపోసియిచ్చి
న క్షేత్రం నెలందలూరిచెరువు కట్టు క్రింద. ఆపట్టి స్థలం. కుంటలు
30. అక్షరాలా ముప్పై కుంటలు. యీ ముప్పై కుంటలూను. బూ
కరనాథ పెరుమాళ్లకు..

యికడ అక్షరము శిథిలమైనది.

యిందులూ ఫలానా వారి నాయంకరానకు అని రాజు
పేరు మాత్రం. తెలియలేదు. అకడ అక్షరములు పోయినది.

౧౬ తరువాత (శ్రీ) రంగరాయలు. పెనుగొండ దుర్గమందు.
రత్నసింహాసనాధీశ్వరులై పృథ్వీరాజ్యం చేయుచుండగాను
న్ను. పొత్తపినాటి దేశం. మట్లవారె యేలుతూ వుండిరి

16 తరువాత (శ్రీ) వీరవెంకటపతి రాయలు. పెనుగొండలూ
నున్ను. చంద్రగిరిలూ వుండె రత్నసింహాసనాధీశ్వరులై. పృథివీరా
జ్యము చేయుచుండగాను. యీ పొత్తపినాటి దేశము మట్లవా
రు యేలుతూ వుండి. వేయించిన శిలాశాసనముల యొకట
సారాంశము దిగవ వ్రాసినాను.

౧ నెలందలూరి గ్రామానకు దక్షిణం పరువుదూరమునవా
స్తవరం గ్రామాన శిథిలమైవున్న శివాలయం వద్ద. రాయి పగిలి
మూడు తునకలు అయి వుండేది.

శాలివాహనశకవరుషంబులు. 1522. అగునేటి శార్వరి
సం॥ కార్తిక. శు. 12 పుణ్యకాలమందు. శ్రీమన్మహామండలేశ్వర
మట్ల అనంతయ్యదేవ చోళ మహారాజులుంగారు యిచ్చిన
ధర్మశాసనం. హస్తవరంగ్రామమందు. సిద్ధిరాజు పెద్దిరాజు.
కట్టించిన కాశీ విశ్వనాథుని గుడికి పూజనడిచేటందుకు
హస్తవరం గ్రామమందు. తుమ్మలమడి స్థలమందు. నన్ను
కట్టుకింద స్థలం లోను కు,,, న్న ఉభయములకు. 3॥ — మూ
డు కుంటలు. ధారా విసమున్న. తమ తండ్రి యల్లమరాజుగారికి
పుణ్యముగాను. ఆచంద్రార్క స్థాయిగాను. నడిచేటట్టుగాను
యిస్తిమి.

1 నెలందలూరి గ్రామాన చొక్కనాథుని గోపురంవద్ద
పురండే శాసనం. అంతిభా. అక్షరములు శిథిలమైనది.

శాలివాహనశకవరుషంబులు. 1523. అగునేటి ప్ల
వ. సం॥ చైత్ర. బ5లు శ్రీ వీరవెంకటపతిరాయలు. పెనుగొండ
పట్టణమందు. వజ్రసింహాసనారూఢులై పృధివీ సామ్రాజ్యము
చేయుచుండగాను. శ్రీమన్మహామండలేశ్వర. శ్రీరంగరా
జు దేవ చోళ మహారాజు. తమకుమట్ల అనంతరాజుగారు
నెలందలూరి చొక్కనాథునికి యిచ్చిన భూదాన ధర్మశాసనం.
క్రమమెట్లున్నను. మాకు ఆ హారానకు మరణూరు.

ఇకరిడ అక్షరములు శిధిలమైనవిగనుక చేసినధర్మం పూర్తంగా విశదంకాలేదు.

^ ఈ వెంకటపతిరాయలవారి తట్టునుంచి. సిద్ధవటములోవున్న కొండరాజు. తిరుపతిరాజుగారు. వుండి తిరుగబడివుండగాను. వెంకటపతిరాయలవారి తట్టునుంచి పైనవేసిన మట్లయెల్లమరాజుగారు. జమ్ములమడక గ్రామంవద్ద నంద్యాలరాజులతోయుద్ధముచేసి. జయప్రదం పొంది. నంద్యాలకృష్ణమరాజుకు. అభయం యిచ్చి. అకరిడనుంచి సిద్ధవటంలోవు
7 న్న కొండరాజు తిరుపతిరాజుగారు. దుండులో కూడా నెలందలూరిగ్రామానకు. దక్షిణం ౪ పరుగుల దూరము నివ్వాలుమూరు అనే గ్రామం. వద్ద మట్లయెల్లమరాజుగారు. వారితోయుద్ధముచేసి. జయప్రదాన్ని పొందినవారై సిద్ధవటమున్ను తమస్వాధీనం చేసుకొని. సిద్ధవటములో శిద్ధేశ్వరుని దేవాలయానకు చుట్టు ప్రాకారము కట్టించి తూర్పుద్వారం వద్ద శాలివాహనశకవరుషంబులు. ౧౫౭౦ అగునేటి విశ్వావసు సం॥ లో శిలాశాసనము వేయించినారు. యీమట్లయెల్లమరాజుగారి. కొమారుడు. అనంతరాజుగారు. యితని కొమారుడు. తిరువెంగళనాథరాజుగారు. వీరు ౪ ప్రకం. పనులుసొంతము చేయించిరి.

ఈ మట్లఅనంతరాజుగారో నెలందలూరి సౌమ్యనాథస్వా

మి యొక్క కట్ట పెద్ద పెరకారము శిలమై వుండగాను జీర్ణోద్ధా
రం చేయించినారని జనులు వాడుతున్నారు.

౧ పొత్తపి గాలిమానకు దక్షిణం మూకినేనిపల్లె పొలం మడి
లో వేసిన తిరువెంగళనాథరాజు గారి నాటి శాసనం సా
రాంశము.

శాలివాహనశకవరుషంబులు ౧౪౩౦ అగునేటి
వర్తమానవ్యావహారిక ప్లవంగ సం॥ చైత్ర బ ౩౦ లు శ్రీ వీరవెం
కటపతిరాయలువారు చంద్రగిరిపట్టణమందు భద్రపీఠం
బునను ఖాసీనులై రాజ్యపాలన చేయుచుండగాను శ్రీ మన్మ
హామండలేశ్వర నిశ్శంక ప్రతాప లవుండి బసవరాజు
దేవచోళమహారాజులుం గారి కుమారులు గురవరాజు తిమ్మరా
జు పోతరాజు గారు ముగ్గురున్ను వద్ద పాపాబత్తున కుమారుండు
బసవాబత్తునికి భూదాన ధర్మశాసన క్రమమెట్లన్నను శ్రీ
మన్మహామండలేశ్వర మట్ల తిరువెంగళనాథరాజయ్య దేవ
చోళమహారాజులుంగారు మాకు అమరానకు మన్నించిన
మూకినేనిపల్లె గ్రామమందు తిమ్మరాజు అచ్చుకట్టించిన
మడిస్థలంలోను కాలువ కింద దాంపుల వుత్తరం గడ్డంచు
న గుంత మడి రెండుకుంటలు మడి మాన్యం యిచ్చితి.

౧ నెలందలూరి చొక్కనాథదేవుని ఆనందనిలయావా
యువ్యం తట్టు పట్టున వుండే శాసనం సారాంశ

శాలివాహనశకవరుషంబులు.1241.అగునేటిసిద్ధా
ర్థిసం॥.శ్రావణశు.12 బుధవారాననిరంతరపురాము ప్రతి
నామమైననెలందలూరను వేంచేసియున్న శ్రీ సోమనాథస్వా
మికిమట్లతిరువెంగళనాథరాజువారినగరివారు. చన్నమమ్మగా
16రు తమకుపునరావృత్తిరహితశాశ్వతపరమపదప్రాప్తికొరకు
అనంతములుగాసేవించిస్వామికి బంగారానకిరీటమున్ను శం
ఖచక్రాలున్ను కటిహస్తమున్ను శ్రీపాదాలున్ను దివ్యవిమాన
ములకుకలశమున్ను.బంగారాన చేయించి.సమర్పించి.స్వామి
తమవేర అవసరమని ఆరగించినప్రసాదం శ్రీవైష్ణవులకు
రామానుజకూటమున్ను.స్వార్థులకుపత్రమున్ను పరమహంస
ములకు జోగిజంగాలకు దండిగా ప్రసాపాటు కట్టడచేసినారు.

ఇందుకుపుత్రాం దిగవపచ్చియుండే రాతికిన్ని యిదే ప్రకారం. రెండో
శాసనం చేయించినారు.

పైనవ్రాసిన మట్ల యల్లమరాజు. యితనికొమారుడు.
అనంతరాజుగారు. యితనికొమారుడు తిరువెంగళనాథరాజు.
యితనికొమారుడు. కొమారఅనంతరాజు. యీనల్గురున్ను.శా
లివాహనశకం . . . . సంవత్సరం వరకు యేలినారు.
అప్పుడు.నెలందలూరుగ్రామాన.కొంతభూమి.దేవబ్రాహ్మలు
కున్ను కొంతభూమి.కట్టుబడి.జోతపుత్రానకు గానడుస్తూ
వుండెను.

18 తరువాత తురుబ శాహా తఖ్తున నవాబు. మీరజుమ్మలాసై
దుమహామ్మదు. గారువచ్చి. లోగడయీనబాబు. మీరుజుమ్మలా
గారు ఘండికోట సాధించి అక్కడనుంచి సిద్ధవటానకు వ
చ్చి. ఆతాలూకా జప్తిచేసి. యీపొత్తపినాడు పులగర్లనాడు.
యిన్ని జప్తిచేయడానకు సుబేదారు. జిల్లో అంపిస్తె పైనవ్రాసినమట్లు
కొమార అనంతరాజుగారు. దేశం విడిచి యెకేరి హోసకోట
కుపోయిమెను. రాజ్యంమ్లేచ్ఛాక్రాంతం అయినది. మీరజుమ్మలా
నబాబు. లోగడ సిద్ధవటంలో మట్లువారి సిద్ధేశ్వరుని దేవాల
యమునకు ప్రాకారం కట్టించివుండిరి. ఆప్రాకారానకు కొమ్ములు
బురుజులు యేర్పరచి కోట ఆకృగా చేయించెను. అప్పుడు యీ
ప్రదేశము. సుబేదారుసైదుమీరాహుసేను. గారికి సుబేదారి.
అయినది. సైదుమీరాహుసేనుగారి శాసనములు కామలాపురం.
తాలూకాలో వున్నది. యిదిగాక చిట్టివోలు తాలూకా. స
ర్లనాటిలో చిన్నవోరంపాటి చెరువు కట్టమీద వున్న శాసనం యొక్క
సారాంశము దిగువ వ్రాసినాను.

19 శాలివాహనశకవరుషంబులు. ౧౫౭౫ అగునేటి విజయ
సం॥ ఆశ్వీజ. శు ౧౫లు. సులతాను. అబుదుల్లకుతుబశాహా. గోల
కొండసింహాసనస్థులైవుండగా నబాబు మీరుజుమ్మలాసైదు
మహమ్మదు గారు. కర్నాటరాజ్యం చేయుచుండగాను. శ్రీబుకి
శంకరాజీపంతులు మట్లవారి. దేశానికి అధిపతులు. అయి వుం

ను. పారుపత్యం గంగోజీ పోరో గారు. పెదవారం పాటి చెరువుకు పెద్దవారం పాడు చిన్నవారం పాడు. రెండు వూళ్లు రెడ్లు చేత అల్లు రాలికి కట్టు కట్టించి ౩౦ తుంటుల మడిమాన్యం. దశబంధము యిచ్చినారు.

ఈ తురకాణ్యం లో యీ ప్రదేశమున కొందరు రాజులకు నడిచె గాలములు నగర కలిసినది.

౧౯ తరువాత షావలీ ఆలంబాద షావలీ వారి ప్రభుత్వం లో పాదిలింగప్ప అనే బోయవాడు. కడప రాజ్యానకు సుబేదారుండై వుండెను గనుక పొత్తపినాడు పల్లెగర్లనాడు. యీ దేశములున్న వారిసుబేదారిలోనే చెల్లుతూ వుండినప్పుడు. శాలివాహన శక వరుషంబులు. ౧౬౯౦ కి మొదవ్పుల గలనాటికి నలుమారుచి న్నపరెడ్డి న్నిపొత్తపినాటికి నాగాసారాయ బవెడ్డి దేశాయి తనం సంపాదించుకొని దేశాయిలు అయి. అధికారం చేస్తూ వుండి. సుబేదార్లు పైకం యిచ్చుకొని. శాలివాహనశక వరుషంబులు. ౧౬౦౭ శుక్ల సం వత్సరం వరకు చేసిరి.

౨౦ తరువాత యెంకేరి ఈట్టి నుంచి. మట్ల వెంకటరామరాజు గారు. వచ్చి యర్రగుంట్ల కట్టుకొని. మళ్లాదేశం తమపరంగా చేసుకొని శాలివాహన శకె వరుషంబులు. ౧౬౦౨ పార్థివ. సం॥ వరకు ఏలెను.

౨౧ తరువాత పైన వ్రాసిన మట్ల వెంకటరామరాజు గారి అన్న

కొమారుడూ అనంతరాజు. యితని కొమారుడు తిరువెంగళ
నాథరాజు ప్రభుత్వం చేస్తూ వుండగాను కడపసుబాదారుండే
మయానా అబ్దుల్నబిఖానుడు. మట్లవారిచేత పేషకష్షు కింజేసు
కొవలెనని దండులుతొకూ.... వచ్చి పొత్తపినాటిలొ కొన్ని గ్రామము
లు దోచినప్పుడు నెలందలూరి గ్రామందొ వి. చొక్కనాథస్వామి
ని. బిన్నంచేసి దిమాన్నపైని బంగారుపెములా వలచేసిన కలశములు
న్ను ఆభరణములు. పాత్రలు. సహా తీసుకపోయిందున దేవాల
యంపాడుగా వుండెను. మయానావారికి వెలరూపాయలు.
పేషకష్షి వొప్పుకొనిరి. పిమ్మట యీ మట్లవారి దాయాదుడైన
మట్ల చెల్లరాజు. నరసింగరాజు. తావు. పట్టానికి. అధిపతులు కావ
లెనని కాంక్షచేత నెలందలూరి గ్రామమునకు. తూర్పు తంగటూ
రు అనే గ్రామం వద్ద. తిరువెంగళనాథరాజు. తోయుద్ధము చేసి.
20 తిరువెంగళనాథరాజును చంపి తాము ప్రభుత్వమునకు. శాలివా
హనశకవరుషంబులు. ౧౬౩ ఆరభ్య శాలివాహనశక
వరుషంబులు. ౧౬౩౩ ఖర. సం॥ వరకు ప్రయెంత్నం చేసిరి

13. తరువాత పైనవ్రాసిన వెంకటరామరాజుగారి. కొమారుడు
కొమార అనంతరాజుగారు. శాలివాహనశకవరుషంబులు ౧౬౪౬
శోభకృత్ సం॥ వరకు యేలెను. వీరున్ను కడపసుబాదారునకు యాభై వేల
రూపాయలు యిస్తూ వుండిరి. కడప రాజ్యం లొ లక్ష రూపాయలు
కావలి వస్తూ వుండెను.

౨౪ తరువాత యీ మల్లికొమార అనంతరాజు తమ్ముడు. శాలివాహన శకవరుషంబులు. ౧౬౫౨ రాక్షస. సం॥ వరకు ప్రభుత్వం చేసెను.

౨౫ తరువాత యీ అనంతరాజు గారి కొమారుడు చిన్నవెంకటరామరాజు. పదినెలలు చేసెను.

౨౬ తరువాత చిన్నవెంకటరామరాజు గారి తాత వెంకటరామరాజు గారి సహోదరుడైన అనంతరాజు గారి కొమారుడు. తిరువెంగళనాధరాజు గారి కొమారుడు. మళ్లి పెదవెంకటరామరాజు గారు. ప్రభుత్వానకు విచారణీయం. చేయుడానుగా రాసానేమ్లవారి జ్ఞాతులైన కొండూరి వారు వుత్తరదేశం యిదుపలపాయ అనేగ్రామం జాగీరు అనుభవిస్తూ వుండి తాము దేశం హస్తగతం చేసుకొని ప్రభుత్వం చేయవలెనని అపేక్ష చేత కొండరాజు వెనుకూర్చుకొని బనార్జు నరసింగరాజు. అనే యిద్దరు అన్నదమ్ములు. తంగటూరు చేరి దేశంలోని సంస్థానవద్ద వున్న ధాన్యములు తీసుకపోయి. రాణువులు భత్యాన్ను యిస్తూ తంగటూరుగాలమానివుండగాను నళ సంవత్సరంలో పెదవెంకటరామరాజుగారు. కడపసుబేదారుడైన మయానా అబ్దుల్ మహమ్మదు ఖాను. వురఫు గుండిని బాబు. అనేవాని వద్ద చేసి లాభ్యు. మహమ్మదు. అనేజమీదారు. నిన్ని లోపి ఖానా లోకూడా యింకావుంగమూరి సంస్థానీకులైన చిమురాలవారి ప్రజను మన్నూకు తీసుకొని నెలందలూరికి తూర్పు

తెంబాకగలమూనసాల్గు దినములు వుండి మందిలోకూడా ఫిరంగి
వెంటతీసుకొని తంగటూరివద్దవుండె. ఆప్పుమీద ఫిరంగియె
కిలించి యుద్ధము చేయగాను. ఆ ఫిరంగిదెబ్బకు నిభాయించలే
క ఆ ఫిరంగి తంగటూరిలో చెన్నకేశవస్వామి దేవాలయము
పశ్చిమం బొడ్డురాయికి తగిలి ఆరాయిపగిలి వారిలో కొంత
మంది చనిపోయిరి. తంగటూరిలో వున్నవాళ్ళు నిలవలేక
పారిపోయిరి. ఆయుద్ధములో చనాజు. నరసింగరాజు వుభయు
21 లు కాలం చేసిరి. పిమ్మట పెద్దవెంకటరామరాజుగారు. యర్రగుంటకోట
టచేరి ప్రభుత్వం చేస్తూ వుండె. నెలందలూరను బాకల రాఘవస్వామి.
మూర్తి భిన్నమై పూజలేక వుండగా. మళ్లా శిలామూర్తి (ప్ర)తిష్ఠచే
సి దేవాలయాన్ని. పూజపునస్కారములలో త్సవపక్షోత్సవమా
సోత్సవ సంవత్సరోత్సవములు యుక్తంగానే జరిపిస్తూవుండెరి
అప్పుడు పెద్దవెంకటరామరాజుగారివద్ద ముసలినాయుడు అనేకమ్ము
ఆయన అధికారదక్షుండై వుండెను. యీ వెంకటరామరాజుగారి ప్రభుత్వంలో
నేయీశ్వర. సం. మరాటి తట్టునుంచి బలవంతరావు అనే సరదారుడు దం
డులో కూడా వచ్చి కడప సుబేదారుండైనను యీ బారామహల్ దుర్గాను
జ్ఞేయీశ్వర. సం॥ మున దంపి అప్పుడు యీ దేశానకు ముట్టవారు ౧౦
అరువైవేల రూపాయలు యిచ్చేలాగున నిర్ణయం అయినది. గనుక
పెద్దవెంకటరామరాజుగారు తమ దేశములో వున్న అగ్రహారీకులు
మున్నమాన్యాలు అనుభవించేవారిలో గడకుంటగకే. లావరం

కరూక వంతుని మాన్యం అనుభవించేవారు యిస్తూ వుండిరి. యీ
మరాటి అవాంతరముచేత మరాటి పల్లి. అని ఒకరూక అంతు.
రెండు అపరంజి రూకలు నిర్ణయంచేసి. తీసుకుంటూ వచ్చిరి. వెలం
దలూరి గారు మానకు వుండె పాలెంలో కొంత దేవబ్రాహ్మలకు
న్ను కొంత కట్టుబడివారికిన్ని కొంతది వాణాం వారి కమృతములు
కొంతది వాణాం భూమి వుండెను. మాన్యం అనుభవించేవారు. యీశ్వర సం॥
వంటుళ్లు ఒకటింటికి అపరంజి రెండు రూకల ప్రకారం. తీసుకొని ధా
తు సం॥ మని ఒకరూక మాత్రం. నిర్ణయం చేసిరి. విరోధి సం॥ బహదూ
రు దండులు కూడా సిద్ధపటం తాలూకు మంగళం పేటవద్ద
దిగెను. ఆదండు వెలందలూరికి వుత్తరం వీర్లతెట్టుదాకా దిగివుండెను
గనుక బాహుదానదీ వుభయ పార్శ్వ ఒక ఆమడ మట్టుకు వుండే
గ్రామములు దోచినారు. అప్పుడు పెద్దవెంకటరామరాజుగారు. ని
ర్వాహకం చేయక దేశం విడిచిపోవలెనని వుండినంతట రాజుగారి
వద్ద వుండెబిన వెంగళ అనే వ్రాడిగ వాడు రాజుగా నిర్వేశం విడిచి
పోనీకుండా లక్షరూపాయలు బాహదరు వారికి చెల్లో పరియంతం.
బాహదరు వారి వద్ద తాను నిరా వుండి. అప్పుడు రాజు వారి వద్ద వు
న్నకొన్ని ఆభరణములున్ను దేశం లోని సాగుభూమి సరకాయను
పైకం. అచ్చెదానికిన్ని జాస్తి మాన్యం. అనుభవించేవారికిన్ని కట్టుబ
22 డివాండ్లకున్ను సహాగాను. కుంటునికి లోగడ అచ్చెరూక ౧ న్ని
బాహదురు పల్లి అని మూడు. ౩ రూకలు. అంతున్ను నాల్గు రూకలు ప్రకా

రం దేశంలోని విరోధి సం॥ తీసుకొని. విక్రుతి సం॥ మామూలు ప్రకారం మాత్రం మాన్యం అనుభవించె. తీసుకొని కట్టుబడి వాండ్లకు మాత్రం పైకం తీసుకొనేది. మానినారు. ఈ పెద్దవెంకటరామరాజుగారు ఆన కొమారుండైన తిరువెంగళనాథరాజుగారికి ప్రతినామం. అప్పయ రాజుగారికి పట్టం కట్టి పెదవెంకటరామరాజుగారు శాలివాహన శక వరుషంబులు 1663 అగునేటి ఖర సం॥ ఆషాఢ శు 11 లు కాలం చేసిరి.

2 తరువాత పెదవెంకటరామరాజుగారి కొమారుడు తిరువెంగళనాథరాజువారు ప్రభుత్వం చేస్తూవుండగా. వికారి. సం॥ బాహాదురుదండులోని కుమారుడు కడపటానకు వచ్చి. కడపసుబేదారుండైన మయానా అబ్దుల్ హాకింఖాను యుద్ధం చేసి కడపరాజ్యం తనస్వాధీనం చేసుకొనెను. అప్పుడు తిరువెంగళనాథరాజుగారికి ప్రతినామమైన. అప్పయరాజుగారు. సిద్ధవటం వద్ద బాహాదురువారి భేటి చేసుకొని. పేష్కషి పైకం నిర్ణయం చేసుకొని అప్పయరాజుగార్ని బాహాదురు తనవెంబడి ఆర్కాడుదేశానకు వెంబడినే కరుచేసేటాగున నిర్ణయం చేసి. అప్పయరాజుగారి కొమారుండైన వెంకటరామరాజుగారికి దేశంలోని వ్యంది పైకం. బాహాదురువారికి. కబులాతి ప్రకారం. ఖండణి ప్రకారం. పంపించమని చెప్పి. అప్పయరాజుగారు. బాహాదురు వెంబడి శ్రీరంగపట్నానకు పోయి అక్కడ వున్న బాహాదురు వెంబడిగానే వుండిరి.

౨౨ తరువాత పైన వ్రాసిన అప్పయరాజుగారి కొమారు
డు. వెంకటరామరాజుగారు ప్రభుత్వం చేస్తూవుండగాను.
యీ మట్లవారి జ్ఞాతులైన లోగడ పెద వెంకటరామరాజు
గారి లోనయుద్ధము చేసి అంగటూరిలో బనివోయిన
చ.నల జూ. నరసింగరాజు.గారి కొమారులు. రా. వ్రాజు. వెం
కటపతిరాజు. అపంరాజు. వీరికి పెద్ద వెంకటరామరాజుగారు ౧
కొండూరు ౧ కొమ్మూర్లు. యీరెండు గ్రామములు యిచ్చివుం
డగాను. తరువాత అప్పుడు రాజులో కొమ్మూర్లు గ్రామం విడు
23 దల చేసి వేరే గ్రామం యియ్యవలెనని. అడిగినందున. అరడప్పూరు గ్రా
మం. విజయ సం॥లో యిచ్చిరి గనుక కొండూరున్ను ఆరడప్పూ
రున్ను అనుభవిస్తూవుండిరి. అప్పయరాజుగారు. బహాదురుదం
డు నుంచి పేష్కష్ పైకం. విశేషంగా యియ్యవలసినది గనుక అకేల
డ అల్లుడు కొమారుడున్ను దత్తైన అమరగ్రామముల వల్ల సవాల్
పైకం రాబెట్టి పంపించమని వ్రాసినందుకు. అప్పుడు అప్పయరా
జుగారి కొమారుడు. వెంకటరామరాజుగారు. తమదేశంలో
వున్న అమరగ్రామముల వారి చేత పైకం తీసుకొని కొండూరు ఆం
డప్పూరు. అనుభవించే వెంకటపతిరాజుగార్ని పైకం పంపించమ
ని వ్రాసినందుకు వారు పైకం యియ్యక యిదిగాక యీ కొండూరు వా
రు. బహాదూర్ వారికి. జాస్తి పైకం యిస్తాము. దేశం తమ స్వాధీనం
చేయవలెనని వ్రాసినందున యీ యర్థం బహాదురు వారు అ

ప్పయరాజుగారితోను యెరుక చేసినందున అప్పయరాజుగారు ఆ జా
స్తిపైకోను తామె కబూలు అయి యీ సమాచారం తమకొమా
రుడైన వెంకటరామరాజుగారికి పైకం కొండూరివారు యియ్య
కపోతూరిన్ని చేస్తూ వున్నారని వెంకటరామరాజుగారు దండుతో
కూడా. తంగటూరికి వచ్చి వికారి. సం. మార్గశిర. శు. ౨లు. రాత్రి
తంగటూరితోనే వుండి వుదయం. అయ్యే వేళకు కొండూరు వారి.
వెంకటపతిరాజు యితని కొమారుడు. సోమరాజు. రాండరాజు వీరి
తో యుద్ధము చేసి వార్ని చంపి. రాండరాజు పాపరాజు గార్ని యిద్దర్ని
ఖైదు కోటలో కైదులో వుంచి వారి గ్రామములు. కొండూరు ఆండపూ
రు శిరియవరం జప్తి చేసినారు.

అప్పుడు మాన్యాలు ౮. కుంటలు ౧కి. ఒకరూపాయి వంతు
న వికారి. సం. తీసుకున్నారు. అప్పయరాజుగారు. ఆర్వాటిదో
శంలో శాలివాహనశకవరుషంబులు. ౧౭౦౪. అగునేటి శుభకృ
తు సం. జ్యేష్ఠ శు ౧౧లు. కాలం చేసిరి.

ఈ అప్పయరాజుగారి కొమారుడు పైన వ్రాసిన వెంక
టరామరాజుగారు ప్రభుత్వం చేస్తూ వుండగాను. అప్పయరా జు
గారి వద్ద అధికారధుర్యుండైన ముసలినాయని కొమారుడు సరవప్ప
నాయుడు దండుతో కూడా. అప్పయరాజుగారి వెంబడి వుండి దా
రకాలం చేసినపిమ్మట యితడు వచ్చి వెంకటరామరాజుగారి
వద్దనున్నది వానుగా వుండెను. అప్పుడు పరాభవ. సం. మార్గ

౨౪ అంగారకవారంనాడు. మరాటీల తట్టునుంచి నాల్గువేల గుర్రా
లు పుష్యమాసంలో కడపకు వచ్చి ఒకరెండు పేటలు దోచిపో
రి పోయిరి. అప్పుడు కడపలో వున్న వర్తకులు. యీనెల్లందలూ
రిలో వచ్చివుండిరి గనుక ఆ మరాటీ గుర్రాలు. బదవోలు చెరువు
లో దిగి అక్కడనుంచి వెళ్లి తట్టుకు వచ్చి అక్కడవుండే రాజుగా
రి మందిని చంపి తెట్టుకొలపెట్టి నెల్లందలూరి దేవళంలో గ్రామా
నవుండే జనులు. చేరి దేవళంలో జనబాహుళ్యం విస్తారం అయి
24 నందున. తొక్కులుపడి. ముప్పై మంది చనిపోయిరి. మరాటీగు
ర్రాలవాండ్లు వెలపటినుంచి రాళ్లలో దేవళంలో వెయ్యగా
ను. దేవళంలో వుండేవారు. నిర్వాహకం చేయలేక తలుపులు
తెరిచిరి. గనుక మరాటీవాండ్లు దోచి బహుహాలాకి చేసి దేవు
నిసొమ్ము సహా తీసుకొని అప్పుడు దోచిన పల్లెలు. వివరం,
౧ నెల్లందలూరు ౧ నాగిరెడ్డిపల్లె ౧. గుండ్లూరు ౧ మన్నూరు ౧ రాజు
పేట ౧ పూటుకూరు ౧ పాటూరు ౧ మందపల్లె
వగైరా గ్రామాదులు దోచిరి. అప్పుడు నాగిరెడ్డిపల్లెలో
వున్నరాచవాండ్లు చిచ్చుపెట్టుకొని చచ్చిరి. నాటిదినమే మరాటీగు
ర్రాలు వెళ్లితెట్టు దాడి. సిద్ధవటానకు సామీప్యం దక్షిణంగా వున్న
నేకనాముపేట. వద్దదిగి అక్కడనుంచి చన్నూరు తాలూకు పోయూ
రి గ్రామం దోచుకొని కందనవోలి సీమ. చాంగలమర్రి మీదు
గా. పోయిరి.

౨౮ తరువాత ప్లవంగ సం॥ జ్యేష్ఠ సు ౧౧లు. టిప్పుసుల్తాను వ మీర్జాఖానునికి రాజువారిదేశం పొత్తు పినాటిపులగర్ర నాడుజా గీరుగాయి ఇచ్చినందున ఆ మహామీర్జాఖానుడు రెండువేల సిఫాయిలు న్ను నాలుగువేల బారు రెండువేల సిబ్బంది తోకూడా మండవం వల్లె అనే గ్రామవాసానికి రాగానే దేశంలో వున్న వెంకటరామరాజుగారు న్ను దివాను సరవప్పునాయుడు. వుభయులు న్ను రాజువారి సంబంధీకులు న్ను కుటుంబములో కూడా మేకరాజువారి సంస్థానం. కావేటి నగరానకు పోయిరి.

మహామీర్జాఖానుడు. చిట్టివోలు చేరి. రాజువారి దేశం జప్తీచేసి కౌలు యిచ్చిరి. యీ దేశంలో వున్న రెడ్డి కరణాలు బలప్యాలువల్ల విస్తారం పైకం వచ్చేది. అనే అర్థము తెలియచేసినందున బలప్యాలుకు అర్థం పైకం యిచ్చేలాగున. నిర్ణయించేను. మహామీర్జాఖాను చిట్టివోలులో దిగివుండగాను బంగాళా విరిగిపడి చనిపోయెను. మహామీర్జాఖానుడు. ౧౨ దినములు. అధికారం చేసెను. ఇతని వద్ద వున్న సేఖుయిమామ. అనే సుబేదారుని. అధికారం అయినది. అప్పుడు లోగడ యిచ్చే బేడిగెలు మాన్యానికి మాఫ చేసి సర్వమాన్యంగా నడిపెను. ఆ జ్యేష్ఠ మాసాననే యీ దేశం రెండు తకీదోలు చేసి కౌలు వ్రాసి పంపిస్తే సిరస్తెదార్లను పంపిస్తామని హుకుం అయినందున అదే ప్రకారం వ్రాసి పంపించినంతట సిరస్తెదార్లను పంపించినారు.

^ నెలందలూరు తుకిడీ యిది బైలు భూమి గనుక మైదాన తుకిడీ అని నామము వుంచిరి.

^ చిట్టివేలు ప్రదేశము అరణ్యము కొంత కలదు గనుక ఝాడీ తుకడీ అని పేరు. ఈప్రకారం రెండు తుకిడీలున్ను

25 ఆమీలు సిరస్తేదార్లను నిర్ణయం చేసిన వివరం

౹౹ చిట్టివేలు కస్బె జరల్లీ అమీలున్ను యిద్దరు సిరస్తేదార్లు

^ నెలందలూరికి మీరవ మామ్మదల్లీ ఆమీలున్ను సిరస్తేదార్లు యిద్దరు.

ఈరెండు తుకిడీలకున్ను వల్లిమహమ్మదు అనే ఫౌజుదారుడు రెండు వేల గుఱ్ఱాలున్ను రెండు వేల సిబ్బంది లూ కూడా— వుండెను.

ఈదారతనం లో యీదేశం లో వుండే కట్టుబడి జోత వృత్తరం వారికిన్ని వారికినడిచే భూమి జప్తి చేసి వార్లకు కాలువుండమని త్రీరంగపట్నానకు పొమ్మని చెప్పినంతటు వారు అంగీకరించలేదు. గనుక కట్టుబడి భూమి జప్తి చేసినారు.

ఈ సులతాను కమూతీసు లోనే నెలందలూరి చొక్క— నాథుని దేవాలయ ప్రాకారానకు మంటపు బురుజులు పెట్టించి దేవళం లో పెమరకా ట్లాలున్ను కట్టించియున్నారు. సిబందిజనం వుంచి వుంచి నెలందలూరి తుకడీ కచ్చేరీన్ని యీగుమాననే చేస్తూ వుండిరి. లోగడ పరాభవ సం॥ మరాటీసరదలు వచ్చి నెలందలూరు

దోచినప్పుడు దేవళం స్వామికి పూజలేకుండా వుండెను. మళ్లా సంప్రో
క్షణ చేయవలెనంటే. కొందరు అజ్ఞానం చేత దేవుడ్ని సంప్రోక్ష
ణ చేయించేవారికి ప్రాయశ్చిత్తం కావలెనని చెప్పినందున కాలేదు. కెచ్చె
రి దేవళంలోనే చేస్తూ వుండిరి. — సాధారణ సం॥ యింగిలీ
షు వారు. న్ను మరాటీలున్ను నవాబు నిజామల్లిఖాను. దిండ్లున్ను యీ
మూడు దండ్లున్ను టిప్పుసుల్తాను మీదయెత్తిపోయి. బెంగుళూరు
కోటలు ముట్టవేసి. తీసుకున్నప్పుడు. నెలందలూరి గుడికి యిక్కడ
వుండే ఫౌజుదారు వల్ల మహమ్మదు వచ్చి యీగుడి చుట్టు కందకం.
తవ్వించి. అందరూ చుట్టు వల్ల వేయించి. గాలి వానకు చుట్టూ మట్టి
గోడ వేయించి. యిక్కడనే వుండవలెనని ప్రయత్నం చేస్తూ వుండ
గాను. యిక్కడ వుండినట్లు అయితే. నిభావు కానేరదని యెంచినవా
రై ఫౌజుదారుడు అమీనులు దార్లు శిరస్తదార్లు మొదలైన టిప్పుసుల్తా
ను యిలాకాదార్లున్ను. దేశంలో వున్న ముఖ్యమైనవారె డ్డికరణాలు. స
హా సిద్ధవటం. కోటకు చేరిరి.

౩౦ తరువాత ముట్ల వెంకటరామరాజుగారున్ను. దివాను. సర్వ
పునాయుడు న్ను సాధారణ సం॥ పుష్య మాసంలో దేశానకు వ
చ్చి. సీమ జప్తి చేసి. ప్రభుత్వం చేస్తూ వుండిరి. టిప్పుసుల్తాను
కాలు చేసుకొని. వాదివారికి కాంత దేశం. యిచ్చినందున. కడప
బళ్లారి వగైరా దేశం. నవాబు నిజామల్లి ఖానునివారి అయివా
రి తట్టునుంచి ఆఫీసు ~~అన్నా~~ అనే తురక కడపను బేదారుండై వచ్చి

వుండగాను. సరప్పనాయడు. రాజువారి తట్టు నుంచి. మంది
26 లో కూడా పోయి. సిద్ధపటం కోటలో టిప్పుసుల్తాను వా
రు వుండగా కడపను చేదారునికి. తమ్మిరు గా పోయి. సిద్ధపటం
తమ్మిరు చేసి. సాధించి యిచ్చినందున మట్లవారికి ఆయాదేశం
లోనడిచే కావలి కడప రాజ్యం. కిందవుండేది. జారీ చేసిరి. కా
న్నిగాలు మమ్ములు లోగడ జాగీరు నడుస్తూ వుండేది న్ని జారీ చేసి రాజు
వారి దేశం పొత్తపి నాడు పుష్పగిరి నాడు. వగైరాలకు ౯౦. అర్లవె
వేల రూపాయలు. పేషకషి మెకరరు చేసి. తీసుకుంటూవ
చ్చిరి. పరిధావి. ప్రమాదీచ. యీ రెండు. సం౧౪. ముల బనగానిప
ల్లె. జమీందారుడైన అసదల్లీఖానుడు. కడపను చేదారి చేస్తూవుం
డి. మట్లవారికి లక్షరూపాయలు. యియ్యమని తగాదా చేయు
గాను. మట్లవారు ౯౦ వేల. రూపాయలు యిస్తామని యెకువల
కు తవగా యిస్తూవుండిరి. అసదల్లీఖానుడు కాలయుక్తిసం
ఫాల్గుణమాసాన దండుతో కూడా వచ్చి). లక్షరూపాయలు వ-
ప్పించుకొని పోయెను. పైకం యివ్వకొనిచ్చినందున సిద్ధార్థిస. ౹౹ చైత్ర
మాసంలో. యీ మట్ల వెంకటరామరాజుగారి. తమ్ముడు. వెంకట
రాఘవరాజుగారు. అసదల్లీఖానునితో కలసి. వారి దండు తీసుకొని
మండపంపల్లెకు రాగానే వెంకటరామరాజుగారున్న దివాను సరి
వప్పనాయని తమ్ముడు. జంగమనాయడున్ను. కావేటి దేశం వి
డిచి నగరం చేరిరి. నెలందలూరి వద్ద వున్న వీర్లతెట్టు వద్దయు

ద్ధమై అసదల్లీ ఖానుడున్ను. వెంకటరాఘవరాజు గారున్ను ఆదె
ట్టు దాటి యీ దేశంలో (ప్ర)వేశించి కందలూరి పాళెంతాన కొన్ని
గ్రామములు దండు వారి దోచి పశులున్ను లూలు కొని. చిట్టివా
లు చుట్టూ వున్న గ్రామములు దోచి. చిట్టివారొలు లూవరద రాజ
స్వామి. ఔతు కట వృత్తసవ విగ్రహములు. తీసుకొని వెంకటరా
ఘవరాజు గారికి. పట్టం కట్టి అసదల్లి ఖానుని. ఆట్టు నుంచి వడి
గెకొండారెడ్డి అనేవాడు యీ దేశంలో గ్రా దినములు వుండి బ
నుల చేత దండుగ తీసుకొని. బహు హాలాకి చేసెను. అప్పుడు
వెంకటరాఘవరాజు. లక్షరూపాయలు బప్పుకొనిన తరువా
త చందూలాలా అనే ఆయన. కడప ను చేదారుడై వచ్చినందుగా
ను. వెంకటరామరాజు గారు తమ వద్ద వున్న దివాను జంగమనా
యుడ్ని చందూలాలా వద్దను పంపించి. చందూలాలాను దేశం
లోకి. పిలుచుకవచ్చిరి. ముంగంపేటు వద్ద వెంకటరాఘవరాజు
గారికి. న్ని చందూలాలాకు యుద్ధమైని భాయించలేక వెంక
27 టరాఘవరాజు. కాళహస్తికి చేరెను. వెంకటరామరాజు గా
రు. సెట్టికుంటకువచ్చి. చందూలాలావారి భేటి చేసుకున్నందుకు.
నలుభై వేల రూపాయలు. యియ్యవలసినదని. చందూలాలా లాడిగి
గాదే వెంకటరామరాజు గారి వద్ద పైకం లేనందున. చందూలాలా
వారు. వెంకటరామరాజు గారి పైకం లోని పక్షానుకు మారు పోవ
లసినదని శలవు యిచ్చెను. వెంకటరామరాజు గారు. చందూలాలా

వారి వెంబడి కడపలో వుండిరి. అప్పుడు వెంకటరాఘవరాజుగారు. నలుబై వేలరూపాయలు. చందూలాలాకు యిచ్చి దేశం తమ స్వాధీనం చేసుకొనెను. వెంకటరాఘవరాజుగారి వద్దవున్నవారు షీతూరి చేసి. వెంకటరామరాజు. చందూలాలా వెంబడివుండడం సమాధానం లేక. ..దు చేత అసదల్లీఖాను సుబేదారిలో వారికి పైకం బాకీ యియ్యవలసినదని అసదల్లీఖానునికి. వుత్తరము వ్రాసి పంపించినందున. ఖానుమజకూరు నబాబు. నిజామల్లీఖానునివారితో మనవి చేసి నబాబుకుండా చందూలాలా పేర పరవానా వ్రాసి నవివరం.. మట్టు వెంకటరామరాజుగారు. లక్షరూపాయలు బాకీ యియ్యవలెను గనుక వారివల్ల పైకం. వసూలు చేసేది. అనిరాగానే వెంకటరామరాజుగారు. పాత కడపలో వుండగాను. చందూలాలా రెండు వేలబారు పంపించి కావారు కడపలో వెంకటరామరాజుగార్ని షారాలో వుంచెను. రౌద్రి.సం॥ చందూలా కడపసుబా చం~~దూలాలా~~ కుంపిణీ పారి వసం చేసితాను. హైదరాబాదుకు లేచిపోయేటప్పుడు. మంటు వెంకటరామరాజుగార్ని వెంబడి తీసుకపోయెను. కుంపిణీ ప్రభుత్వంలో. మట్టు వెంకటరాఘవరాజుగారి వశాన నే దేశం వుండి. లక్షరూపాయలు యిచ్చేదానికి. ముప్పై వేలరూపాయలు చెల్లించిరి గనుక లేఖ పత్రము. దరియాప్తు చేసేని ముత్తవలు. కలెక్టరు కర్నలు మన్రోలు. సాహేబులవారు. అప్పాసామి దాదారావు. అనే యిద్దరు బట్వాళ్ళను పంపించి. విచారిస్తూ వుండగా. యధార్థపైన

లెక్కలు దాఖలు కావడానకు అభ్యంతరమైవుండగాను. కలెక్టరు
సాహెబుల వారి ఊరిణాం కట్టుమని. వ్రాసినంతట్టు అదే ప్రకారం ఆ
యిద్దరు. వచ్చిముతసద్దిలు కసుబా చిట్టివోలు. ఊరణాంక
ట్టుగానే వెంకటరాఘవరాజుగారు. వారుకట్టిన ఊరిణాం. తెప్పించి
గనుకయీనడిచిన సంగతులు. అప్పసామి దాదారావు. వారు. క
లెక్టరు. కర్నలు సాహెబుల వారికి. అర్జీ వ్రాసినంతటువారు. జర్న
లు కేమల్ సాహెబుల వారు. దుర్మతి. సంవత్సర శ్రావణమాసంలో. తురు
పు రతెలున్న పటాలాలు లోఘఖానాలోకూడా. పడమరనుం
చి. నెల్లెందలూరికివచ్చి. బావాజీదానవీతీరమున. నవచ్చి ది ౧౧-౧.
లోగడ కర్నలు మంత్రోలు సాహెబుల వారు. కలెక్టరు వారివద్దనుం
చ్చినవ్రాసిన అప్పసామిదాదారావు. లెక్క దరియాప్తికి. వచ్చిన
వారు. కేమలు సాహెబుల వారి. చౌటిచేసుకొని. నడచిన సంగతు
లు. మనిమి చేసిరి.. యీదండువచ్చినవర్తమానం. వెంకటరాఘవ
రాజుగారు. విని దేశం. విడిచి. కాళహస్తి చేరిరి.

తరువాత దుర్మతి సంవత్సర శ్రావణమాసంలో నే కేమలసాహెబు
ల వారు. వచ్చివుండగాను. కర్నలు మనొరొలు సాహెబుల వారు. అప్ప
సామికి. పొత్తపినాడున్న దాదారాయనికి చిట్టివోలు పులగలనాడు.
యీప్రకారం యిదురు తహసీలు దార్లనుగా నిర్ణయించేసియు
న్నంట. చిట్టివోలు యీరెండుస్తలములయందున్న తాలూకా
వెంకటరాఘవరాజుగారు. కాళహస్తి చేరివుండగాను. కేమ

లసాహేబులవారు. కాళహస్తి సంస్థానీకులపేరవాటేసినది. ము
ట్లవెంకటురాఘువరాజుగారు. మీఆసరాన చేరినాయగనుకె
వార్లిపంపించేది. అనివాటేసిరి. ఇంతలో వెంకటురాఘువరాజు
గారి అన్నవెంకటురామరాజుగారు. హైదరాబాదునుంచి. కంద
నవోలుసీమ. బాంగలమర్రి అనేగాం వూనకు రాగానేవార్లి. కుంపి
ణీవారుకైదుచేసి సత్తిలోవుండిరి. కాళహస్తినుంచి. వెంకటురా
ఘువరాజుగార్లిన్ని పిలువనంపించి సత్తిలోనే వెంకటురామరా
జుగారు వున్నయింట్లోనే కైదులో వుంచి. వుభయులకు. యేదుకి.
యిరువైవేలరూపాయలు. తవజీయిస్తున్నారు. వారిఅల్లుడు.
కొమాళ్లున్ను. వారిదివానె జంగమనాయనికిన్ని. అల్పస్వ
ల్పం జీతం యిస్తున్నారు. అల్లుడుకొమాళ్లు. చిట్టివోలుసీమలో
నేవున్నారు. వెంకటురామరాజుయితనితమ్ముడు. వెంకటురాఘువరా
జు.గారు. యీవుభయులును. కొన్నాళ్లుసత్తిలోవుంచి. అక్కడ
నుంచి బళ్లారిలో. వుంచివుండగాను. వెంకటురామరాజుగారు. బళ్లా
రిలోనే. కాలంచేసెను. ఇప్పుడు వెంకటురాఘువరాజుగారు. బ
ళ్లారివద్ద మరుట్ల అనే గాం మూనవున్నారు. కుంపిణీవారు. జీతం
యిస్తున్నారు.

దుర్మతి సం॥లోను. కర్నలు మంట్రోలుసాహేబులవారు. నెలం
దలూరిలో వున్న చూకటనాథస్వామిదేవళం చూచి సంప్రో
క్షణచేయడానకు. 22 రూపాయలు యిచ్చి సంప్రోక్షణచేయిం

౨౮. లోగడరాజువారి కమాలీసులోను. యెడు.౧కి౧౦౦
వేయువరహాలు యిచ్చి నడిపిస్తూవుండిరి. కుంఫిణీవారయెడు
౧కి వుత్సవములలో కూడా. నిర్ణయంచేసి. యిచ్చేవివరము.
రహాతి వరహాలు.

౩౪౬౦ నిత్యపడితరం నెలు౧కి. ౧౪౹౦ లెక్కను సంవ
౧౩౬౧. త్సరం౧కి. పర్వకట్లు
౨ ౨౬౨. అయినమాహోవారి ప్రకారం. దేవ బాబు.
౩౹౪. జస్తీ వర్ష [illegible]

29. ౬౩. ఆషాఢమాసం కర్కాటక సంక్రమణం
౦౹౦. శ్రావణమాసం గోకులాష్టమి.
౧౬౦ ఆశ్వీజమాసం. నవరాత్రికి
౬౩ కార్తీకమాసం దీపోత్సవం.
౧౬౦ మార్గశిరమాసం ధనుర్మాసం.
పుష్యమాసం
౬౨. మాఘమాసం రథసప్తమికి.
౬౨ ఫాల్గుణమాసం
౧౬౦ చైత్రమాసం
౦౹౦ వైశాఖమాసం
౬౪ గ్రహణపర్వకట్లు.
౦౹౦ పుష్యమాసం మకరసంక్రాంతికి.
౩౹౪

౦౬౮. వస్త్రాలుకు ——— ౧౩౬౧

౩౨౬౭॥ సంవత్సరోత్సవానకు.

౧౧౦॥౨॥౧. అయిన.

౪౨॥౦౧౧. = జీతం వారికి వివరం.

పారుపత్యం.	అర్చకునికి	కైంకర్యములకు
౧౬౭౬=౧౦	౨౬౦.	౦౧౦
స్వయంపాకికి	సాతానికి	తమారికి
~~౦౧౨౧౦.~~ ౦౧౨౧౦	౦౬౫౧౦.	౦౬౮౧౦.
ఝాడుమానికి	మంగలవాండ్లకు	బోస్తవాండ్లకు
౦౬౩౧౦.	౧౧౧౧౦.	౬౩/=

బాకలవాండ్లకు. ౦౧౦౬౦

ఈప్రకారం సంవత్సరానికి అవుతున్నది.

ఈబూతేటి నాథస్వామి దేవాలయానకు వుత్తరం యీశ్వరు నిదేవాలయం వున్నది. అందుకు మడికుంటులు ౬ నడుస్తూ వున్నది. గాని తసదీకు లేదు. ఇది గాక వెలందలూరి గాలు మాన్య సాగు మడికుంకి. ముంతెలూ గింజలు పైరు. అర్చకునికి రెండు. నారెడు గింజలు. యిస్తూ వున్నారు.

యీకుంపిణీవారి ప్రభుత్వంలో మాన్యగాండ్లకులాగ డఅబ్బుతూ వున్న బెడిగెలు. కట్టుబడి వారికిన్ని బెడిగె మొకరరు. చేసి తీసుకొంటున్నారు. యీకుంపిణీవారి ప్రభుత్వం దుర్గతి

సం౹౹. ఆరభ్యాంగా తివావాన శకవరుషంబులు. 1238 అంగీరస
సం౹౹ పుష్యమాసం వరకు. జారిగానడుస్తూ వున్నది.
యీనెలందలూరి గ్రామానికి చెల్లే మజరా వివరం.

1. గ్రామానికి. యీశాన్యం. కాలుపరువుదూరమున యీంత చె
ట్లు వుండగాను. అకరిడ కొండరు. కాపులు చేరి వున్నందున యీ
దులపల్లె. అనినామము కలిగినది. అనాదియస్తిం.

1 యీపల్లెకు పడమర సాధారణ సం౹౹ లో దివాను సాహేబు.
అనే జాతవృత్తరం. బంట్రోతు అకరిడ. అతని కట్టుబడి చేను
వుండగాను. అకరిడ రెండు యిండ్లు. కట్టించినందున. అందుకు
దివాను సాహేబు. పల్లె. అని నామము కలిగె. అది పాడు అయి. యీ
దుయెండ్లు అయినది.

2. యిదిగాక గ్రామానికి పడమర నాగరెడ్డిపల్లె అనేది మ
జరా. అలాహిదా. మౌజే అయినది.

యీగ్రామానికి వుత్తరం. అనాదియస్తిం చెరువు వున్నది.
అందుకు బాహుదాన దీ కట్టు కొమ్మి. కాలువ వెయిటికి. ప్రవా
30 హం. వచ్చినప్పుడు. పడమర పాటూరి పొలంలో నుంచి. నాగిరెడ్డి పొ
లంలో వెళ్ళ వస్తున్నది. అనాదియస్తిం.

1 రాజుకాలువ అనేది. మట్లపెదవెంకటరామరాజుగారు. పడ
మర నాగిరెడ్డి పొలంలో నుంచి తవ్వించిన.

౧ దుందుభి సం॥ కుంపిణీ అమలులో గ్రామం పొలంలోనే కుం
పిణీవారు కాలవ త్రవ్వించుచుండగా. రక్తాక్షి సం॥ ఆశ్వీజ బ.౧౦.
శనివారము నాడు. పెద్ద వెల్లువ వచ్చి. కాలువ పూడిపోయినది.
అప్పుడు. గ్రామానకు నీళ్లు వచ్చి మాలవాండ్లలో. వాళ్లు యిండ్లు
వారు. పిల్లా పేతలతో ప్రవాహం వెంబడి. కొట్టుకపోయినది. అప్పు
డు చెరువు గండ్లు పడియు గ్రామాన వున్న కొంత్తమందిడి చేను. యి
సుకవల్ల పూడిపోయినది. ఆ సం. మే చెరువు మళ్లాది వాండ్లం వారు
మరమ్మతు చేయించినారు

౩ ఈ గ్రామాన వుండే వనాంతరములు.

ఈ గ్రామానికి వాయువ్యం చింతవనం. జ్ఞానా అనేది రాజు
వారి బోనకత్తె నూటయాభైయేండ్ల నాడు వేయించినది.

౧ గ్రామానికి వుత్తరం. కాజీ హుసేను సాహెబు. ముప్పైయేండ్ల
నాడు. రావి చింత నేరేడి వనం.

౧ గ్రామానికి దక్షిణం. బైరాగి బాబా ౨౦యేండ్ల నాడు. వేయించిన
చింత మామిడి నేరేడు. మర్రి నిమ్మ వనం.

౧ గ్రామానికి తూర్పు. వడ్డ చన్న అనేవాడు. ముప్పైయేండ్ల నాడు
వేయించిన నేరేడు. వనం.

౧ గ్రామానికి యీశాన్యం. యీదులపల్లె. ముజరాను పడమరనే
లందలూరి. పెరుమాళ్ల రెడ్డి నూరుయేండ్ల నాడు. ఒకకుంట కట్టించి
అకట డ చింత నేరేడు వనం. వేయించెను. ఇప్పుడు నాలుగు చెట్లు

మాత్రం వున్నవి.

౧ ఈవనానికి పడమర చేరినట్లుగానే యిమ్మడిరాముడు అనే గొల్లవాడు. వేయించిన నేరేడు. రావి వేపవనం.

౧ గ్రామానికి తూర్పు గ్లానైవారి సన్యాసి. అనే కట్టుబడివాడు. కుంపిణీ ప్రభుత్వం లోప్ర మొదూంత సు. వేయించిన. నేరేడు మామిడి. మర్రి వనం.

గ్రామానికి వుత్తరం. యిలాంకాళేశ్వరభట్లు. అనే బ్రాహ్మడు. ౪౦ యెండ్లనాడు. ఒకకుంటకట్టించి. కొన్నిచెట్లు. వేసి వుంచి పాడుఅయ్యింది.

3 గ్రామానికివుత్తరం. పిల్లతెట్టువద్ద. మట్ల పెదవెంకటరామరాజు వారు. కట్టించినకుంట.

యీ గ్రామం భూమిలో పండేది.

3 వరి.

౧ నల్లవడ్లు యిందుకు మురాదలి అనిపేరు. తెల్లబియ్యంవాసనకల్గదు
గరుడవడ్లు యర్రబియ్యం.
పంకివడ్లు. తెల్లబియ్యం.
యర్రవడ్లు. తెల్లబియ్యం.

అంతు 3.

౧ జొన్న ౧ కొఱ్ఱ ౧ సజ్జలు ౧ రాగలు ౧ నీలి ౧ నూలు.

యివిచేనులోనున్న తోటలో మడిలోను అవుతున్నది.

యీ గ్రామం భూమిలో చేను స్వల్పం మడివిస్తా

యీగ్రామమాన అపరంజీ ఆరుయాకలతోటి ముదుగుదుప్పట్లు న్నుజొరలున్ను అవుతున్నది.

యీగ్రామంపొలంలో వుండేపర్వతములు. తియ్యన్నమై వుండేది. అందులో వుండే కనములు సహాలు.

౧ గ్రామానికి తూర్పు. లోగడ లంజ చేయించిన లంజకనమకు తూర్పు ఆండవ్రాతి మార్గం యిందుకు దక్షిణం. తియ్యమై వుండే భైరవుని తిప్ప. యీతిప్ప తూర్పు. ఆండవ్రాతి పొతిమేర. ~~లిన్నసింహా~~ పడమర. నెలందలూరి పొలిమేర యీతిప్పకు పడమర. నెలందలూరి పొలిమేర. లొన్నసింహాసిగతి వున్నది

౧ యిందుకు వుత్తరం. మజరాయీదులపల్లెకు తూర్పుగాడిదెకనుమకు తూర్పు. పొయ్యే మార్గం.

౧ యిందుకు వుత్తరం బాపరాజ్లుకనమ. సట్టిగాడిపల్లెకు పొయ్యే మార్గం. అక్కడ తెట్టునున్న భావి వున్నది.

౧ యిందుకు పడమర నిలువరాతికనమ. కొన.రాజుపల్లెకు పొయ్యే మార్గము.

౧ యిందుకు పడమర వీర్లతెట్టు భూరాం మార్గం. పడమర దేశానకు. పొయ్యేది.

౧ యీ మారాలకు పడమర. బావపూనదినుంచి మట్లిపెద్ద అనంతరాజుగారు. తవ్వించి వంటిమెట్టు చెరువుకు నీరుపారేలాగున చేసి వుండి కొన్నిదినములు నీరుపారుతూ వుండే. కా

ఉపశిలమైనది.

గ్రామానకు తూర్పు పైనవాసిన భైరవఅప్పకు వుత్తరమాల
కొండ. యిందుకే మ(త్రి)కొండ అని నిన్నామము. యీరెండుకొం
డలమధ్య పైనవాసిన లంజకనుమ వున్నది.

యిందుకు వుత్తరం. అడ్డకొండ. యీమధ్య పైనవాసిన
బాపరాజుకనుమ. నిలువరాతికనుమ.

ఈపర్వతములలో. బాకలకొండయందు. తుంకి చం
దనం. యిప్ప. జీర. కాతెర. కొండలలో చందనపల్లి కొంచపా
టి చెట్లు గనుక. పనికివచ్చేదికాదు. విశేష వృక్షములు లేదు.

33 యీనెలందలూరి గ్రామానకు. తూర్పు కాలువ పరువు దూర
మున బిట్టివోలు తాలూకు పొత్తపినాటిలోని నెలందలూరి సము
తు బాహుదానదికి వుత్తరం తీరమున మోజె అండపూరి గ్రామం
కైఫియతు.

ʌ పూర్వమందు. చోళరాయలవల్ల ప్రతిష్టితంబైన బాహు
నదీతీరమున పాపనాధేశ్వరుని దేవాలయం కలదు. ఈదేవళం వ
ద్ద రెండుమూడు. శిలాశాసనము లువ్వున్నవి. దాని అన్వయం తె
లియలేదు. దేవాలయానకు. పడమట వుత్తర దక్షిణంగా భైరవుని
కొండ యీకొండ అడుగున తూర్పుగా వె శాస్త్రి ఆండరి గ్రామం

కట్టించినందున అండపూరు అనే గ్రామం. కలదు. యీగ్రామమంనే
లందలూరిలో గ్రామ గ్రామపల్లెగా వుండి. చూకరనాథస్వామికి.
తళిపాదీపారాధన పడితరానకు నడుస్తూ వుండెను. ఆండపూ
రుగ్రామానికి పశ్చిమవుత్తరం. లంజకట్టించిన లంజకనమ కలదు.
యీకనమకు వుత్తరం. యర్రమట్టికొండ. దీనికి వుత్తరంగా డిదెకను
మ. యీకనమకు తూర్పు. అడ్డతిప్ప దీనికి వుత్తరం. పెద్దకొండ యీ
గ్రామంనే లందలూరు. చూకరనాథస్వామికి నడిచినందున లెలం
దలూరికైఫియతులో సాంగంగా. వ్రాసివున్నది. రాయసంస్థానం
పోయి తురకాణ్యం అయినప్పుడు గ్రామం నగరకలసినది.

తరువాత మరికొన్ని దినములకు మట్ల అనంతరాజుగా
రి ప్రభుత్వంలో వీరిదాయాదులైన వెంకటకృష్ణమరాజుగారికి
అండపూరుగ్రామం. అమరంగా నడిచినది. మట్ల అనంతరాజువారు.
అశక్తత అయిచనిపోయి

3. తరువాత నలసం॥ లో. పెదవెంకటరామరాజుగారు ప్ర
భుత్వం చేస్తూవుండగా. అపరబింతలనారాయణరాజువారు
మట్లవెంకటకృష్ణమరాజువారు. దండుచేర్చి దేశం అంతా. దోచుకొ
నియిండ్లు తగలబెట్టియీప్రకారం. అరాచికం చేసిరి. పిమ్మట మ
ట్లవెంకటరామరాజువారు. కడపసుబేదారులైన మయానా
వారితట్టునుంచి. ఫౌజు తీసుకొనివచ్చి. దేశం కట్టుకొని. అపరబిం
తలనారాయణరాజువగైరా. పట్టుకొని యర్రగుంటకోటలో

కైదులో వుంచి. వెంకటకృష్ణరాజువారికి. అండప్పారుగలమం. అ
మరంగా నడిచినది. మట్ల అనంతరాజువారు. నడిచేరి. జపి. చే
సిరి. మరికొన్నాళ్లు మట్ల వెంకటరామరాజుగారు. ఖర. సం॥
ఆషాఢ బ. ౧౧ లు కాలం చేసిరి.

౪ యీ మట్ల పెదవెంకటరామరాజుగారి. కొమారుడు. మట్ల
తిరువెంగళరాజు. వారు ప్రభుత్వం చేస్తూ వుండి. విజయ సం॥
లో మట్లవారి దాయాదులైన కొండూరివారు. మట్ల వెంకటప
తిరాజువారికి అగ్రి అండప్పారుగలమం. జాగీరుగా యిచ్చిరి. గను
కవారికి నడుస్తూ వుండినది. వికారి సం॥ చైత్ర శు ౧౩ లు. బాహాద
రువారు కడప సుబా కట్టుకొన్నప్పుడు. తిరువెంగళనాధరాజు
గారు. వికారి సం॥ చైత్ర. బ ౩౦. బాహాదరువారి చేటి వోసుకొని వ
షకషీ రుటలు. వొప్పుకొనిరి. పిమ్మట వీరి దాయాదులు. కొండూ
రివారు. మట్ల వెంకటపతిరాజుగారి కొమారుడు. శేషమరాజు.
34 వీరి దాయాది పాపరాజు. రఘుణరాజు వీరు ముగ్గురు. బాహాదరు
వద్దకి చౌటికి పోయి పేషకష్పైకము. మేము జాస్తి యిస్తాము. అ
నిబడాయి చేసినందున. మట్ల వారు. వెంగళనాధరాజువారు.
ఆ జాస్తి సహా మేము యిస్తామని. కబూలు అ[illegible] కాని
బాహాదూరువారి లో కూడా [illegible] రంగపట్నానికి. పోయి వారి వెం
బడిగానే వుండిరి

౫ తరువాత తిరువెంగళనాధరాజు[illegible]రి కొమారుడు

వెంకటరామరాజుగారు యికర డవుండి ప్రభుత్వంచేస్తూవుం
డగాను. దండునుంచి తిరువెంగళనాథరాజుగారు. కొమారుడైన
వెంకటరామరాజుగారియేరటు అమరగ్రామాదులు అనుభవించే
అల్లుళ్లు కొమాళ్లవల్లనున్న దేశంమీదనున్న పైకంరాబెట్టిపం
పించేదని వుత్తరం వ్రాసిపంపించినంతట. అదే ప్రకారం వెంకటరా
మరాజుగారు వారివారి చేత పైకంరాబెట్టికొండూరివారికిన్ని రూ
కలు యియ్యమని వ్రాసిపంపిస్తే అందుకువారు రూకలు యిచ్చేదిలేదు.
అని తిర్గపడినందున సట్టి వెంకటరామరాజువారు తంగటూరి చేరి.
వికారి. సం॥ మార్గశిర శు ౧ నాడు. తెల్లవారే వేళకు కొండూరు
చేరి వీరి తట్టునుంచి దివాను. చక్రప్పనాయణిన్ని. యింకాకొందరు.
పెద్దమనుష్యులను. సంధానం అంపించితే. వారు రూకలు యిచ్చేదిలేదు
అనినంతట కుండూరివారికిన్ని వెంకటరామరాజుగారికి యుద్ధమై
కొండూరి. శేషమరాజువారికి యుద్ధములో తుపాకిగుండు. తగిలి
కాలంచేసెను. మిగిలినరాజులు. ఆడవాళ్లు. చిన్నవాండ్లను వెంకటరా
మరాజువారు. యుద్రగంటుకోటకు తీసుకపోయి. బందిఖానాలో
వుంచి వారికి భత్యాభరణాలు. నడిపిస్తూవుండిరి.

వారికినడిచే గ్రామాదులు. ౧ కొండూరు ౧ సిరియవరం ౧ లిం
డపూరు. యీ మూడు గ్రామములు. జప్తిచేసిరి. ఆ లాగాయతీ నగ
రిలోనే వుండెను. పరాభవ. సం॥ మాఘ బ ౪ అంగారకవారమునాడు.
మరాటి గుఱ్ఱాలువచ్చి యీ దేశంలో కొన్ని గ్రామములు దోచిపోయిరి.

౬ తరువాత ప్లవంగ సం॥ జ్యేష్ఠ శుగ్గ ॥లు. టిప్పుసులాను వారి
తట్టునుంచి మహమ్మదు మీర్జా ఖానుడు. యీ దేశం జాగీరు చేసుకొని.
వచ్చి ఆషాఢ మాసంలో బట్టి వాళ్లు బంగళా విరిగి. పడి చనిపోయెను.
పిమ్మట అమీలు దారు వచ్చి అధికారం చేస్తూ వుండిరి. అప్పుడు రా
జువారు దేశం విడిచి పోయినారు.

౭ తరువాత సాధారణ. సం॥ పుష్య మాసంలో మట్ల వెంకటరా
మరాజుగారు. తిరిగి వచ్చి దేశం తమ స్వాధీనం చేసుకొని దారుణా
నం చేస్తూ వుండగా వీరి తమ్ములైన కొమార వెంకటరామరాజుగా
రికి. పరిధావి. సం॥ లో అండపూరు గ్రామం. అపరంగా యిచ్చిరి. గనుక
అనుభవిస్తూ వుండిరి

౮ తరువాత యీ కొమార వెంకటరాఘవరాజుగారు. కడపను
జేదార్లైన బనగానపల్లె. అసదల్లీ ఖానునితో కలిసి. తమ అన్నలై
యున వెంకటరామరాజుగారి యుద్ధాన్ని- ఖానుమజకూరు. వా
రిదండు వెంట తీసుకొని వచ్చి. సిద్ధార్థి సం॥ చైత్ర. శు ౧ నాడు దేశం
కట్టుకొని ప్రభుత్వం చేస్తూ వుండెను.

౯ తరువాత దుర్మతి. సం॥ వైశాఖ మాసంలో కుంపిణీవారు. దేశం
35 కట్టుకొని. శాలివాహనశకవరుషంబులు ౧238 అంగీరస సం॥ వరకు.
యీ ప్రభుత్వం జారీగా నడుస్తూ వున్నది.

యీ గ్రామాన్ని. బాహునదీ కాల్వ. మట్ల పెదవెంకటరా
మరాజుగారు. తవ్వించి. కాలువ కెల [illegible]

రాతికట్టు కట్టించినారు.

యీ కట్టడం ఖిలమైతే మళ్లా వారివారి కమాతేసులేదు
రస్తు చేయుస్తూ వచ్చినారు. రాతి కట్లాలు రెండు గుదురస్తుగాని.

యీ గ్రామానకు చెల్లేమజరా వివరం.

౧ గ్రామానికి వుత్తరం కమ్మపేటుపల్లె లోగడన ౪ సం॥లో కమ్మవాండ్లు కట్టినది.

౧ దీనికి వుత్తరం- తూర్పు వెన్నురెడ్డి లోగ. పింగళ సం॥లో కట్టినది. రెడ్డివారిపల్లె అనే పేరు.

౧ దీనికి దక్షిణం గ్రామాన భటువృత్తి మాన్యం అనుభవించే బత్తువాళ్లున్న కరణాలున్న. తాము వెటి అంచున విరోధి సం॥. కట్టించరిగనుక అగ్రహారమనే నామము కలిగెను.

౧ యిందుకు తూర్పు మర్రిచెట్లవద్ద రాజులయిండ్లు కట్టుకొని వున్నందున మఠ్రి పల్లె అనే నామము. కలిగెనది. అనాదియస్థం.

౧ యిందుకు వుత్తరం. దోనేవారిపల్లె కాళయుక్తి సం॥లో కట్టినది.

౧ యిందుకు పడమట అద్దలూరి వారిపల్లె ౩౦ యేండ్లనాడు కట్టించినది.

౧ యిందుకు వుత్తరం మాలవాడా. అనాదియస్థం.

౨ గ్రామాన్ని వుండే దేవస్థానముల వివరము.

౧ గ్రామానికి తూర్పు గ్రామం రెడ్డి కరణాలు. పరాభవ. సం॥లో చెయించిన నేరా దివసం.

౧ దీనికి తూర్పు తిప్పరాజు. సాధారణ సం|| వేయించిన నేరేడివనం

౧ ~~దీనికి~~ యిందుకు తూర్పు. సాతెలవా బంచు సాధారణ సం|| వేయిం
చిన నేరేడివనం

౧ దీనికి తూర్పు యేటుకూరి సంజీవు అనేవాడు. విశ్వావ
సు సం|| వేయించిన నేరేడివనం.

౪ ఈగ్రామం భూమి కాదారంభం. స్వల్పం. జొన్నలు. సజ్జలు.
రాగులు. ఫులవలు. అవుతున్నది. నీరారంభంలోని వరి నీటిలోటులు. అవెన్నాది కలదు.

యీగ్రామానవ్వుండే శివాలయం. శిలమై బహుదినములు అయినది.

36 ౩ యీగ్రామానికి. తూర్పునా మాప్యమునవే. చిట్టివాలు
తాలూకు. పొత్తపి నాటిలోని నెలందలూరు సీమమెదు. మోజేయ
ల్లమరాజు. పల్లె గ్రామంకై ఫీయతు.

౧ పూర్వము నమట్లయల్లమరాజుగారు. తమ పేర యల్ల
మరాజుపల్లె అని గ్రామం కట్టించి. బాపలకు సర్వాగ్రహా
రంగా. యిచ్చిరి. గనుక యల్లమరాజుపల్లె. అనే గ్రామనామధేయం.
కలిగి మరి కొన్ని దినములుకు. బాపలుకు. పదికుంటలు భూ
మి మాన్యం. ~~యిచ్చినారు~~ గా యిచ్చి గ్రామ. గర

౨ తరువాత మరి కొన్నాళ్ళు మట్లపెదవెంకటరామరాజు
గారి ప్రభుత్వంలో వారి వద్ద కొలువుగా వున్న మరాటి కనకా
జిరావు అనే గ్రప్రస్వాయకు ~~జీతాను~~ గా నుజాగీరుగా

యిచ్చిరి గనుక. వారికి కొన్నాళ్లు. నడిచిన గరకవిసినది.

3 తరువాత పెదవెంకటల్మరాజుగారి కొమారుడు ముట్లు అప్పయరాజుగారి ప్రభుత్వంలో తన బావమరది అయిన నంద్యాల నారసింహరాజుగారికి అమరంగా యిచ్చిరి. పరాభవ. సం॥ వరకు నడిచినది.

4 తరువాత ప్రవంగ సం॥. టిప్పుసుల్తాను. దేశం కట్టుకొనెను గనుక జప్తి అయినది.

5 తిరిగి ముట్లు వెంకటల్మరాజుగారు. సాధారణ. సం॥ కట్టుకొని యీ. సం॥లోనే. వెలుగరాలు సంస్థానీకులైన రామప్ప నాయనింగారికి. అమరంగా యిచ్చిరి. పింగళ. సం॥ వరకు నడిచినది, కాళయుక్తి సం॥లో జప్తి అయినది. యీ వెంకటల్మరాజుగారి తమ్ముడైన ముట్లు కొమార వెంకటరాఘవరాజుగారు రౌద్రి. సం॥లో బనగానపల్లె అసదల్లీఖానుని వద్ద వుండే పడిగె కొండారెడ్డికి మూడు నెలలు జాగీరు నడచినది.

6 తరువాత దుర్మతి. సం॥ లాగాయతు. ఆంగీరస సం॥ వరకు నుంచి కోప్రభుత్వం జారీగా నడుస్తూ వున్నది. గాలి మంనగరిలోనే చెల్లుతూ వున్నది.

యీగాలి మాన్యపు కనకాద్రి మల్లి అనే శక్తికి మడి ... నడుస్తూ వున్నది.

యీ గాలి మాన్యం బావిదానరి కొల్లి ముట్లు యల్లమరాజుగారు తన్వించినది.

యీ ప్రకారం కైఫియతు వ్రాయించిన గాలి మకరండం సూరప్ప.

37 నెలందలూరి గ్రామము పడమర కాలుపరువుదూ
రమున చిట్టివోలు తాలూకా పొత్తపినాటిలోని నెలందలూరి
సముతు. మౌజె నాగిరెడ్డిపల్లె గ్రామం కైఫియతు.

పూర్వం యీపాలం నెలందలూరి గ్రామా
న అణకువ అయి వుండగాను. నాగిరెడ్డి అనేకాపు తానుసాగు
చేస్తూవున్న భూమిలో తన పేరిటు పల్లెకట్టినందు[illegible]వ నాగి
రెడ్డిపల్లె అని నామంకలిగె. నెలందలూరిలో వున్న దేవబత్రవృత్తులు
నడుస్తూవుండెను. ఆపల్లె పాడు అయిన పిమ్మటు. అందుకు పడమ
రగ్రామం కట్టుకొన్నారు. అందుకున్నూ నాగిరెడ్డిపల్లె అనేనామ
మే వాడుతున్నారు. దేశం తురకాణ్యం అయినప్పుడు. గ్రామం నగ
రకలసిన అలాయిదా మౌజె అయినది.

తరువాత కొన్ని దినములకు మట్ల పెదవెంకట్రా
మరాజుగారు ప్రభుత్వం చేస్తూవుండగాను. వారువుంచుకొ
న్న వేశ్యాస్త్రీ గౌరవిచెంచు అనే ఆమెకు. నాగిరెడ్డిపల్లెగ్రా
మం జాగీరుయిచ్చివుండిరి. వారిప్రభుత్వం ఆఖరు. ఖలాసు
వరకున్ను నడిచినది.

తరువాత అప్పయరాజుగారి ప్రభుత్వాన్ను. రాగావెగ్రా
మం జప్తిచేసి. తద్దారభ్యం గ్రామం నగరిలో చెల్లుతూ వున్నది

తరువాత పరాభవ సం॥ మరాటీగుఱ్ఱాలు వచ్చి కొన్ని గ్రామములు దోచినప్పుడు ఈ గ్రామమున్ను దోచినారు.

ఈ గ్రామానికి చెల్లో మజరాలు.

౧ గ్రామానికి వుత్తరం. అపరబింతల నారాయణరాజు గారి తమ్ముడు కృష్ణమరాజు గారు. తమ అన్న పేరను నారాయణరాజుపేట అని కట్టించి కొన్ని దినములు. అపరబింతల కృష్ణమరాజుగారికి ఆపల్లె. అమరం గా నడిచి. వారు చనిపోయిన తరువాత గ్రామం నగరకలసి తరువాత నారాయణరాజుకొమారుడు వెంకటమరాజువారి భార్య మంగమ్మవారికి కొన్ని దినవు పసుపు కుంకుమానకు గా నడచిన తరువాత జప్తి అయినది. వీరి కైఫీయతు. మందపల్లె కైఫీయతులలో సాంగంగా వ్రాసి వున్నది.

౧ గ్రామానికి దక్షిణం. యిసుకపల్లె అనేది. అనాదియప్పం. వెంటివడ్డన యిసుకభూమిలో పల్లె కట్టినందుచేత యిసుకపల్లె అనే నామము కలిగినది.

యిదిగాక కుమ్మరవాడు వుండేది. కుమ్మరపల్లె. గొల్లవాండ్లు వుండేది. గొల్లపల్లె. ఈ రెండు పల్లెలున్ను గ్రామంలోనే అడకువ అయివున్నవి.

ఈ గ్రామానకు వుండే కాలువలు.

౧ కయప్పం కాలువ అనాదియప్పం.

౧ యిర్వై యెండ్లనాడు గలమస్తులు తవ్వించిన కయ్య కాలువ.

౧/౩ బాహునదియొ టికాలువ అనాదియ్యిం.

వనాంతరములవివరం.

౧ గలమానికి దక్షిణం చినకృష్ణారెడ్డి ౨౦ యెండ్లనాడు వే
యించిన చింతవనం యిప్పుడు శిథిలమై మొదులుగా వున్నది

౧ ఇందుకు దక్షిణం. సాతగోపాండు ౬౦ యెండ్లనాడు వేయిం
చిననేరేడివనం.

౧ గలమానికి దక్షిణం రకా. క్షేసు. గోవిందసూరి వెంకన్న వేయిం
౩ చిననేరేడిచెట్లు

ఈ గలమాన వుండే శక్తిదేవాలయములు నడిచే మాన్యం

౧ మారెమ్మకు మడికు ౧.

౧/౦ గండాలమ్మకు [illegible] కు ౧ మడి ౧ వుభయం. కు ౨.


యిదిగాక ఆంజనేయదేవళానుకు మాన్యం లేదు.

యీ గలమానుకు వుత్తరం కొండ వున్నది. పూర్వాపశ్చిమంగా
వున్నది.

యీప్రకారం కైఫియతు వ్రాయించిన గలమా[illegible] నరసారెడ్డి

39 నందలూరి గ్రామానికి. పరమటు ౧ పరువు దూరము న బాహు నదికి వుత్తరం. తీరమున చిట్టివేలు తాలూకు నందలూరి సమతు. పొత్తపినాటిలోని మౌజె పాటూరి గ్రామం కైఫియతు.

౧. పూర్వమున బాహుదా నదీకి వుత్తరం కన్నెకుల చేత ప్రతిష్ఠితంబైన కన్నేశ్వరుడనే శివలింగం గట్టుపైన కలదు. యీ శివాలయానకు పశ్చిమంగా వెల్నూరి పట్టమనే పట్టణం కలదు. ఆ నాడే దేవాలయం కట్టించి వుండిరి అని జనులు వాడుతువున్నారు. ఈ దేవాలయానకు తూర్పు గట్టుయెక్కె సోపానాలకు పోచి నహాళ కన్నడ అక్షరాలలో ఒక పంక్తి మాత్రం వ్రాసి వున్నది. అది దిగువ వ్రాసినాము.



త్రిభువన సింగంబు.

ఈ అక్షరాల శాసనం యీ దేవాలయానకు పడమర సామీప్యమున నే పురిపత్తూరి గ్రామానికి. చెల్లెగూగరు పేటను పరమర దాసాల వద్ద దేవాలయానకు తూర్పు నిలవరాతి శాసనం వున్నది. అందులో మీరము వారి రాజు అని వున్నది గాని శకసంవత్సరం లేదు. ఈ శాసనం వేయి యేండ్ల నాటిది వుండవలెను.

౨. తరువాత మరికొన్ని దినములకు. చనుబోలి. తాలూకా
టూరు. అనే గ్రామాన. పాపిరెడ్డి అనే పాకనాటి కాపు. యల్లమ్మ
అనే యిలువేల్పు. శక్తి శిలావిగ్రహం. బండిపైన వేసుకొని తనకు
అనుకూలమైన గ్రామాన కాపురం వుండవలెనని. యీ యీశ్వర దేవా
లయాన్కు. తూర్పుగా వచ్చేటప్పుడు నేల రాగా అరణ్యములో బండివి
రిగి పడినందుచేత ఆ కాపు అక్కడనే నిలిచి శక్తి దేవాలయం కొం
చెపాటి. వికట్టించి తాను వుండడాన్కు న్ను. యిండ్లు కట్టుకొని
యింకా కొందరు కాపులున్ను. చేరి భూమి సాగుచేసినందున గ్రా
మాన్కి పాటూరు అనే నామధేయం కలిగినది

3 తరువాత యీ గ్రామాన్కి పడమరలో గడవున్న వెలూరి
పట్టణపాడు అయి అందుకు దక్షిణం సాముద్రమున వేనదికోద
క్షిణం పు లపత్తూరు అనే గ్రామం పాల బల్లెమై వుండుగాను. కవి
కాలకులరత్న ప్రదీపక కాంచీపురవరాధీశ్వరుండైన మధురాం
తకం పొత్తపి. వేలుతు వున్న పులుపత్తూరి బ్రహ్మయ చోళమహా
రాజుల కొమారుడు మనుమయ దేవ చోళమహారాజు రాజ్యంచేయు
40 చుండగాను. గ్రామాన్కి పశ్చిమంపైన వాలెసిన. కన్నేశ్వరునికి శివాల
యాన్కు. వుత్తరం యీ గ్రామం పొలిమేర వులు పొత్తుత్తూరి. పొలిమే
రసందున. భైరవేశ్వరుని ప్రతిష్ట చేసి శకవరుషంబులు ౧౨౩౬
అగునేటి భావ సంవత్సర భాద్రపద శు ౧౩ సోమవారం నాడు శిలాశాస
నం ఆ దేవాలయం వద్ద రెండు శాసనములు వేయించారు

౪ తరువాత వీరసావణరాజు ప్రథివీరాజ్యం చేయుచుండగా
ను శకవరుషంబులు 1124 అగునేటి నందన సం॥ మార్గశిర శు 14
లు మైలారగుడి పాలమ్మగారు కట్టించిన గాలమాన్యం దక్షిణం యెల్ల
మ్మశక్తి దేవాలయానకు తూర్పు శిలాశాసనం వేయించినారు.

౫ తరువాత శ్రీ మన్మహామండలేశ్వర వీరదేవరాయ ఒడయ
లు ప్రథివీరాజ్యం చేయుచుండగాను భండారం బప్పంణా
యనింగారు తాను ఎవి పోత్తపినాటిలోని పాటూరి పూరి పరమ
టను చెయ్యేటి గడ్డ ప్రత్తరాననె శకవరు 1166 యగునేటి విం
గళసం॥ చైత్ర శు 1 లు ధర్మశాటివనం వేయించి గలమాన్యపడమ
ర చెన్నకేశవస్వామి దేవాలయానకు దక్షిణం శిలాశాసనం వేయించి
నారు.

౬ తరువాత యీ పాటూరి గలమం ఖిలమై పోతే లోగడ వున్న
గలమాన్యం తూర్పున తిరుగ కట్టినారు.

౭ తరువాత మరికొన్ని దినములకు మట్లవారి ప్రభుత్వం
లో మట్లవారి వంశీకులైన మట్ల పెదవెంకటరామరాజుగారి ప్ర
భుత్వమున అపర బాంతలనారాయణరాజు అనే రాజుకు యీ
గలమాన్యం దక్షిణం కాలుపరువు మందపల్లె అనే గలమానప్పం
డి పులుపత్తూరు బోడు తుంటుపల్లె రేణుతలావ గ్రామ కొన్ని గ్రా
మములు అమరం అనుభవిస్తూ వుండే మట్లవారికిన్ని యీనారా
యణరాజుకున్ను విరుద్ధమై ౭౩ యెండ్లనాడు నసీస. ౭ కరువులో

పాటూరిగలమమున్న. యింకాకొన్నిగలమములు. దా...
కాలబెట్టెను. గనుకయీపాటూరిగలమం రెండుయేండ్లు
పాడుగావుండి మళ్లా బసి, అయినది.

౮ తరువాత మరికొన్నిదినములకు. విరోధి సం॥మున బాం
హాదురు. వంటిమెట్టుచెరువులో. షోజులోకూండా. దిగివుండగాను.
యీగలమం దోచినారు.

౬ తరువాత యీగలమం కుంపెణీ ప్రభుత్వంవరకున్న దో
చడంలేదు.

ఈగలనికి చెల్లె మజరాల వివరం —

41. ౧ గలమానికి పడమర. రెడ్డివారిపల్లె అనేదియిప్పుడు. గ్రామం
రెడ్డరికం. చేసే క్రిష్ణారెడ్డి తండ్రి రాచమరెడ్డి పైన వ్రాసిన. నళ
సం॥ గలమంకాలపెట్టినందున. కాళయుక్తి సం॥. గలమంకట్టించి
నందుచేత. రెడ్డివారిపల్లె అని నామాభిధానము కలిగినది. ఆ
పల్లెకట్టించి. 23. యేండ్లు. అయినది.

౧ ఇందుకు పడమర. కన్నెశ్వరంకి వాలయానికి తూర్పు
కన్నెశ్వరునిపల్లె అనేది. అనాదియగ్రహారంగావుండి. శాలివాహన శకవర్ష
ంబులు. ౧౭౧౬ అగునేటి రాక్షస సం॥. లో పాడుఅయినది.

౧ కసుబాకు తూర్పు. బాలయ అనేకాపు, పల్లెకట్టించినందు
న బాలయగారిపల్లె అనేనామం. అనాదియగ్రా.

- ౧ ఇందుకు తూర్పు పరిపాపయకట్టించినది. వెర్రిపాయపల్లె

అనాదియన్నాం.

౧ ఇందుకు దక్షిణం. కుమ్మరవాండ్లు వుండేది కుమ్మరపల్లె అనాదియన్నాం.

౧ పాటూరు కసుబా. కు యీశాన్యం. వెంకటరామాపురమనేది. ౧౦౦. యేండ్లనాడు మట్లపెదవెంకటరామరాజుగారి ప్రభుత్వంలో యీగలమానవున్న కట్టుబడి. యర్రగడి అప్పళరాజు. మట్ల వెంకటరామరాజుగారి పేరిట. వెంకటరామాపురమనే. కట్టించెను.

౬ పాటూరులోని కూడా 2

గలమానికి వృందావనాంతరాల వివరం

౧ లోగడ గలమానికి. పశ్చిమం వీర దేవరాయ. బడయలు రాజ్యం చేయుచుండగాను. భండారం చవ్వం నాయనింగారు. పాతపేటలు ఆమూవృందా. శకం ౧౬౬౬. పింగళ సం. చైత్ర. శు ౧లు. ధర్మతాటివనం వేయించినారు.

ఈవనం భేలపడిపోతే. గలమానవున్న యర్రగడి అప్పళరాజుగారు. ౧౦౦. నూరుయేండ్ల నాడు. వేయించిన తాటి న. ధర్మవనం

౧ గలమానికి పడమర. యీయప్పళరాజు వేయించి చింతవనం. మేలుటుగా వున్నది.

౧ యిందుకు పడమర గలమంరెడ్డి. కం చౌసె. కృష్ణారెడ్డి ౩౦ యేండ్లనాడు. వేయించిన నేరేడివనం

౧ గలమానికి. ఆగ్నేయం. గలమసులుకాపులు. వేయించిటెంకా

యనిమ్మ కిత్తవనం ౫౦. యాభై యేండ్లనాడు వేయించినది సరాల్గు
వనం

౪ యీగ్రామానకు వుండే కాలువ లోగడ వున్న కాలువ
లు పోతే. మళ్లా త్రవ్వించినది.

42౮ గ్రామానికి పడమర కన్నెశ్వరుని గట్టున దక్షిణం తవ్వి
రియేర్పరచినది. శాలివాహన శకవరుషంబులు ౧౫౬౬ అగు
నేటి ఆనంద. సం॥ ఆషాఢ బ.౫ గు. మొహానీనుసాహెబ్ ముతాలికుమ
ళ్లిగె తిమ్మని తిమ్మరుసు త్రవ్వించి యీ కన్నెశ్వరుని గట్టున తూర్పు.
యీ కాలువకు వుత్తరం. చింతల గట్టు బండను శిలాశాసనం వేసివున్నది
ఈ కాలువ ౭౦. డెబ్బై యేండ్లనాడు వెల్లువ చేత పూడిపోయెను
ఇందును దక్షిణం. ఈ గ్రామం రెడ్డిరికం. చేసే కృష్ణారెడ్డి ౫౦. యా
భై యేండ్లనాడు. త్రవ్వించెను. ఇందును యెగువ కాలువ అన్ని
కృష్ణారెడ్డి కాలువ అనిన్ని. వాడుతున్నారు.

౮౦ యీ కాలువకు తూర్పు గ్రామానికి దక్షిణం దిగువ కాలువ అ
నేది. యీ కృష్ణారెడ్డి ౫౦. యాభై యేండ్లనాడు త్రవ్వించినది.

గ్రామానికి యీశాన్యం. అనాదుల్గ్యాం చెరువు వున్నది.

యీ గ్రామాన వుండే దేవాలయములున్నది మాన్యములు
కన్నెకేశ్వరుని మడి కు॥ ౧౦. యల్లమ్మకు మడి కు॥ ౫ చెన్నకేశ
వునికి మడి కుం ౧౦ గంగమ్మకు మడి

ఇందులో కన్నెశ్వరుని లింగం యీ లింగోదరస. సం॥ చైత్ర...

సంలో. ఆ లింగం దిగువ ధనం. వున్నది. అనే భ్రమ చేత. జోగులు. బైరాగిగోసావులు. లింగం పెళ్లగించినారు. అవి యెవ్వరు చూడలేదు. సోమవారం నాడు. తమ్మళ్లవాండ్లు పూజ చేయడానుకు. పోయి చూస్తే లింగం పెళ్లగించి వుండెను. మళ్లా గాలమస్తులు స్థాపన చేయవలెనని వున్నారు.

ఈ గాలమానికి వుత్తరం. తూర్పు. ఆ దిగాను. పడమర కన్నేశ్వరుని. గట్టు వరుసాలు కొండ వున్న వాటి భిన్న నామములు. వుండేదిన్ని కనవల వివరం.

౧. చింతకనమ సిద్ధపట్టం. తా. ౠ. మండపం పల్లెను. పోయ్యేది. పెరికెల మార్గం యిందును పడమర పాటూరి కో. కొండ

౧ గాలమాన్ని పడమర కన్నేశ్వరుని గట్టు. అక్కడ పడమర వుల పత్తూరు పొయ్యే మార్గం. యీగట్టు కొంచె పాటి విగను కకనము అని నామం తోదు.

ఈ గాలమాన పండే ధాన్యాదులు.

౫. వరి ౧ వంకీ. ౧ ముర్రాడ్లు. ౧. సంబా వు. ౧ యర్ర వడ్లు నల్ల వడ్లు యర్ర బియ్యాలు.

౧ సజ్జలు. ౧. జొన్నలు. ౧ రాగులు. ౧ కొర్రలు. ఆరికెలు. ౧ కందులు. ౧ వులవలు. ౧ సామలు. ౧ బరగలు. ౧ ఆమిదాలు ౧ జనము. ౧ నోవ్వు నూలు. ౧ పొగాకు, లూటలూ టెంకాయ. కిత్తవి నిమ్మ మామిడి. పనస. అరటి. తమలపాకులు. అమ్మోది కలదు.

ఈప్రకారం కైఫియతు వ్రాయించినవారు.

౪ భటువర్తి బత్తివార్లు.

౧ కదరిశ్రీనివాసాచార్యులు. ౨ రెడ్లు

౧ నైషధం భార్గవభట్లు. ౧ యల్లారెడ్డి

౧ కందాళం వెంకటాచార్యులు. ౧ కోదండరామిరెడ్డి.

౧ చినవెంకటాచార్యులు.

౮ ౧ కరణం ఆదెన్న.

౮ తారీఖు. జులాయి సన్న ౧౮౧౨ యిసవి నారాయణరావు.

ముతస్సిద్ది.

45. పాటూరిగాలమాను - దక్షిణం.

బాహుదానదికి దక్షిణతీరమున చిట్టివోలుతాలూకు వెలందలూరు సముతు పొత్తపినాటిలోని మందపల్లెగ్రామం. కయిఫియ్యతు

పూర్వమందు నదికి దక్షిణం. గుంటకు పశ్చిమం. భీమరాజు కొండకు యీశాన్యం. అరవరుగున. పర్వతప్రదేశం. గనుక. యిప్పుడు యెత్తేరాజుల: లూ గణములకు తృణజలసమృద్ధిన్ని యందున. గోపాలకులు. గోవులను మేపుకుంటూ. తాము వుండడా

ను ౦ కొట్టాలువేసుకొని విస్తారంగా గోపాలకులు వుండేవారు
న్ను ఆ గోపాలకులువేసుకొన్న కొట్టాలవద్ద రాత్రి వేళను మంద
వుండేది గనుకయింకా కొందరు కాపులు ఆ కొట్టాలవద్దను యిండ్లు
వేసుకొని కొంత భూమి సాగు చేసినందున గరిమాను మందపల్లె
అనే సార్థకనామధేయంకలిగినది. యిందుకు పడమర పాలేశ్వరం
దేవాలయం గట్టుపైన .... కలదు అనాదియస్యం మంద
పల్లెగరిమాన. చెన్నకేశవస్వామిదేవాలయము. వున్నయిందుకు
వుత్తరం. కామేశ్వరిదేవాలయము వున్న. యిందుకు తూర్పు. య
ల్లమ్మ అనే శక్తిదేవాలయము. కలదు. చెన్నకేశవస్వామిదేవాల
యందగ్గర. దక్షిణం నిలువరాతికి. అరవగ్రంధాక్షరాలశాసనం వు
న్నది. ఆ అన్వయం మాకుతెలియలేదు.

౨ తరు. మరికొన్ని దినములకు పిట్టీవారలు సంస్థానికుల
యిన. మల్లయల్లంరాజుగారు. యీశీమప్రభుత్వం చేసేటప్పుడు.
యీమందపల్లెకు తూర్పు కొంచెపాటి గుట్టమీద కోటకట్టించి
గరిమం. బందోబస్తు చేయించెను. ఈకొన్ని దినములలో వేయి
యల్లమరాజుగారిబంధువులు. చతిమిళ్లదేవిరాజు కొమారుడు
వసంతరాజు. దేవిని మన్మథసంవత్సరశ్రావణశు ౧౫లు. ప్రతిష్ఠ
చేసిరి. ఆ చెన్నకేశవస్వామి. దేవాలయద్వారశాఖ చొకట్లకు
46 శాసనం వేయించినారు. ఆయల్లమరాజుదినములలో. యీస్థలమున
యుద్ధం అయినదని. స్థలీకులు వాడుకుంటూవున్నారు. ఈమల్లయ

క్షిమరాజుగారు యీ గ్రామానికి పడమర. ఫాలేశ్వరస్వామి దేవా
లయానకు వుత్తరాన పడమర వుల వుత్తారి పొలంలోని గా బావా
నదిలో నుంచి. దాసులమ్మ గట్టుకు పడమర నుంచి కాల్వ తరవ
రిశవాధ్ధునుంచి. యిసక కాల్వ తూర్పు సాలేశ్వరం గట్టు పరియం
తరం వచ్చి అకరుద వుల వుత్తారి. పొలిమేర సందున. బంపదొరిని గా
మ రిప్పించి. కాల్వ పొలం లోనికి. తూర్పు తవ్వించిరి.

3. తమ. మరికొన్ని దినములకు గ్రా॥ సంఖోలపడి. కోటు ఖోలవు
డినందున. పర్వాతసమీపం. అయినందున ఆ గ్రామానకు. బారి
వుపాధి కలిగినందున. వ్యాధి మనుష్యులకు సంభవించినందుచే
తను ఆ స్తలం. విడిచి. అందుకు వుత్తరం. నదీతీరమున గ్రామం తి
రగ కట్టుకొని. వుండిరి. యిందుకు తూర్పు. చేనిలో నిలువరాతిమీ
ద అరవగ్రంధాక్షరాల శాసనం వున్నది- ఆ అన్వాయం తెలియలేదు.
ఆ నకలు వహో లో వ్రాసినాను.

తరువాత నుశాలీవాహన శకవరుషంబులు ౧౬౨౧ అగు
నేటి విక్రమసంవత్సరంలో మట్టి అయ్యలరాజు గారి తోడబు
ట్టిన. యిచ్చివుండిరిగనుక ఆ వెంకటరాజుకు యీ బట్టివోలుతా
లూకాలో యీ మందపల్లె గ్రామానకు దక్షిణం ఆకేపాడు. అనే గ్రా
మమున్ను. ఆ గ్రామానకు మూడుపరుగుల దూరమున వత్తలూరు
నే గ్రామమున్ను. అమరం యిచ్చి వుండగాను. అకరుద వుదకసౌఖ్యం
లేనందున యీ మందపల్లెను పశ్చిమం నదీతీరమున నగళ్లు కట్టిం

చుకొని ఆ గ్రామములు అనుభవించుకొని వుండెను

47 వ. తరం. ఈ అపరబింతల వెంకటరాజు కొమారుడు నారాయ
ణరాజు కృష్ణరాజు. వుభయులు. యిందులో నారాయణరాజు
కుమట్ల పెదవెంకటరామరాజు వారి. ఆడబుట్టువును. యీ
అపరబింతల నారాయణరాజుకు యిచ్చివుండిరి. ఆమె పేరు.
మంగమ్మ. మట్ల పెదవెంకటరాజుగారి ప్రభుత్వంలో సుమ్మాలో
గడ అనంతరాజు. కుమారు. అనంతరాజువారి. దినములలో. ఆకె
పాడు వత్తలూరు. యీ రెండు గ్రామములు నడుస్తా వుండి అపరబింతల నారా
యణరాజు వారికి నడుస్తా వుండగా ఆతడు యీ గ్రామంలోనే
వుండెను. అంతట యీ నారాయణరాజు వారి. పినతండ్రి అప
రబింతల. బలపతిరాజుకు ఆకెపాడు వత్తలూరు. యీ రెండు
గ్రామములు. యిచ్చి. యీ అపరబింతల. నారాయణరాజువా
రికి యీ గ్రామానకు పశ్చిమం. అరపరుగన పుల్లుట్లూరు అనే గ్రామం
అందుకు దక్షిణం. రెండుపరుగుల దూరమున. బొడ్డుగుంటపల్లె
రేణాతుల. అందుకు తూర్పు. ఆరుపరుగుల దూరమున. దేవసముద్రం
అనే గ్రామం. యీ మూడు గ్రామాలు. అమరంగా యిచ్చినందున
అనుభవించుకొని. మందపల్లెలో కాపురం వుండెను. ఇతడు తన
మనగళ్ళ చుట్టూ రాతి గోడ వేయించి. రెండు బురుజులు దరవాజా
కట్టించినందున. కోట అందురు. ఇతని భార్య! మంగమ్మ. పుల్లు
ట్లూరి పొలంలో. బాహుదానదికి వుత్తరం. తన పేరిట పేట కట్టించెను.

ఆ పేటలో లూంగురు. బలిజలు వున్నందు చేత లూంగురుపేట అనే
వాడికె వున్నది. అప్పుడు మట్లవారికి. వీరికి విరుద్ధం చేత నళ సంవ
త్సరంలో బిట్టివోలు. తాలూకు లో కొన్ని గ్రామములు దోచి
కాలపెట్టినారు. అప్పుడు మట్లవారు యీ నారాయణరాజును.
పట్టి యుర్రగుంట్ల కోటలో కైదు నవుంచి వుండగా అక్కడనుం
చి తప్పించుకొని. కడప చేరి. అక్కడ మయానా వారితో కలసి
48 మట్లవారికి. విరుద్ధం అయిన పనులకు ప్రయత్నం చేస్తూ వుండగా మ
ళ్లీ తగువారిని పంపించి. అక్కడనుంచి పిలిపించి. దేవసముద్రం అ
నే గ్రామం. జప్తీ చేసికొని కడమ రెండు గ్రామములు వుల్పత్తూరు
బొడ్డుగుంట పల్లె జారీ చేసిరి.

తమ్ము యీ అపరంజితల నారాయణరాజు కొమారుడయిన
వెంకటరాజు వారికి రేణూతల వుల్పత్తూరు. యీ రెండు గ్రామాదు
లు నడుస్తూ వుండగా. ఖర సంవత్సరంలో మట్లి అప్పయరాజు వా
రి ప్రతినామం తిరువెంగళనాథరాజు వారితో బుట్టు. మంగ
మ్మను యీ యపరంజితల వెంకటరాజు వారికి. యిచ్చి వివాహం
చేసి ఆమెను పసుపు కుంకుమకు తంగటూరి కిత్తూర్పున కొమారుణి
పల్లె మంద పల్లెను యీ శాస్వమున. పరుగుదూరమున నాగిరెడ్డిపల్లె
లో చెల్లెమజరా నారాయణరాజుపేట యీ పేటకు ప్రతినామం.
క్రిష్ణరాజుపేట అని అందురు ఈ వెంకటరాజు పినతండ్రి క్రిష్ణంరాజు
కట్టించినందున. ఆయనను అమరంగా నడుస్తూ వుండెను. ఆయన

చనిపోయినపిమ్మటం ఆ పేట. జప్తీ అయివుండెను. తరిగి ఆ పేటయీ
కామారుణకపల్లె మంగమ్మగారికి శలవుయిచ్చిరి. ఈనాలుగుగ్రా
మాలు అమరంగానడుస్తూవుండెను. ఇదిగాక బిట్రవోలుతా
లూకాలో కొన్ని గ్రామాలలో కమతాలున్ను భావులు. దశమం
దాలున్ను గడ్డతీర్పులున్ను లోటులున్ను నడుస్తూవుండెను. ఇదిగాక
సిద్ధవటంతాలూకాలో చెల్లే. ఒంటిమిట్టకుతూర్పు. అపరబాంత
లనారాయణరాజు. తనపేర పేటకట్టించెను. గనుక ఆ పేట అ
మరంగా. వీరికి నడుస్తూవుండెను. ఇదిగాక బద్దెవోలుతాలూకా
లో కమలకూరికితూర్పు. యీనారాయణరాజువారు. తనపే
రపేటకట్టించి. ఆపేట అనుభవిస్తూవుండెను. ఈరెండుతాలూకు
49 ల్లో కమతం కట్లాలు. నడుస్తూవుండెను. ఇదిగాక నెల్లూరితాలూ
కాలో కలవాయి సమ్మతు మాగాణిలో రుసుములు కట్లాలు కమతా
లు సుంకం నడుస్తూవుండెను. ఇట్లా వెంకటరాజువారికి నడుస్తూవుం
డగా. మరికొన్ని దినములుకు యీ అపరబాంతల వెంకటరాజువారు శా
ర్వరి సంవత్సర. కార్తీకశు.ద్ధ 2 నాడు. చనిపోయెను. ఇతనికిసంతులేదు.
౬ తరువాత యీ యపరబాంతల. వెంకటరాజువారి భార్య మంగ
మ్మ తుమును వ్రాసిన గ్రామాదులు నడుస్తూవుండెను. ఈమె కాశీనుం
చి బ్రహ్మణీ చేత. లింగం తెప్పించి. తనకు సంతానం లేదు గనుక సా
ర్థకం కావలెనని. మందపల్లెలో వున్న తమన గళు. మహాళ్ళు. యివ్వించి-
మందపల్లెకు పశ్చిమం విశ్వావసు సంవత్సరమున. శివాలయం క

ట్టడం. ఆరంభం చేసినది. పరాభవ సం.వత్సర. మాఘమాసంలో మరా
టి దండు వచ్చినందున వారి పని నిలిచెను. ప్లవంగ సంవత్సర. జ్యేష్ఠమా
సంలో టిప్పుసుల్తానుకు దేశం ఆయెగనుక వారి గ్రామాలు జప్తీ
ఆయెను. తిరిగి సాధారణ సంవత్సరంలో. మట్ల వెంకటరామరా
జువారికి. రాజ్యం ఆయెను. అప్పుడు మంగమ్మగారి. 8 బూడ్దుగుంట
పల్లె మజరా రేణూతల సహా జారీ చేసిరి. ఆనంద సంవత్సరంలో. దేవా
లయానకు గిలాబు చేయించి శివప్రతిష్ఠ చేసేటప్పుడు. మట్ల వెంకటరా
మరాజువారున్ను వచ్చి వుండిరి. ఆ బూడ్దుగుంటపల్లె. రేణూతల మంగ
మ్మగారికి. రౌద్రి సంవత్సరం వరకు. నడిచినది. దుర్మతి సంవత్సరంలో
కుంపిణీ వారు. చిట్టివేలు తాలూకా. జప్తి చేసికొని. పోయినందు
న యీ మంగమ్మగారు దక్షిణం కావేటినగరం పోయి వున్నందున యీ
మంగమ్మగారికి. తవజీ మొకరరు. కాలేదు. మంగమ్మగారు. యిప్పు
డు చిట్టివేలు తాలూకాలో చెల్లె నగరి పాటిన వున్నది. ఆమెకు
50 బళ్లారిలో వుండే మట్ల వెంకటరఘువరాజుగారు. కొంచెంగా
ప్పులో ఖర్చుకు అంపిస్తూవున్నాడు. ఈ కాశివిశ్వేశ్వరుని. కి మంగమ్మ
గారి కమతాల్లో నడుస్తూవున్న మాన్యం కుంపిణీ వారి దినములలో
జప్తీ ఆయెను. ఈ కుంపిణీ ప్రభుత్వంలో నేరకాక్షి సంవత్సర. ఆశ్వీజ.
శు.౧౦ శనివారం నాడు బాహూనది విస్తారంగా వెల్లువ వచ్చి యీ మంద
పల్లె గ్రామం. ఇందులో వుండే మజరాలు సహా కొట్టుకపోయినారు.
నది. మనుష్యులు జీవాలు సహా. కొట్టుకపోయెను. పిమ్మట యీ గ్రా

నకు దక్షిణంగు గుట్టపైన లోగడ. పాడుబడిన కోటకు కోటమిట్ట
అని అందురు. ఆకోటకు పడమర తూర్పులో గడ పాతగ్రామం నే
త్రంలో బెతసంవత్సరం. యిండ్లు కట్టుకొనివుండిరి. ఆరిగి కరి ధనసంవత్స
రంలో. అకరుడవుదక సాంఖ్యం లేనందు చేత పూర్వం యెటివరద
కొట్టుకపోయిన స్థలంలో. తిరిగి యిండ్లు కట్టుకొనిరి. కాల్వపూడి
పోయివుండగా. కుంపిణీవారు కాల్వ చేయించిరి. ఈకుంపిణీవారి
దినములలో నేయీగ్రామానకు పశ్చిమంవున్న పాతేశ్వరస్వామివా
రికి. నెల ౧కి నైవేద్యపడితర దీపారాధనకు రూపాయలు ౩. జ్యేష్ఠమా
సంలో. తిరునాళ్లకు రూపాయలు ౨౧. పండుగపర్వాలుకు రూపాయ
లు ౧. అంతు రూపాయలు. ౯౨. రహాత్తి ౨౨।।౧ యిరువైరెండుర
హాతిలు. ఆరురూకలు. నడుస్తూవున్నది. ఇదిగాక పాతేశ్వరస్వామి
కి మాన్యం కుంటలు. ౭॥. బొప్పగుంట పల్లెలో వున్న సంగమేశ్వ
రస్వామికి కుంటలు. ౩ శక్తి. దేవాలయం. యల్లమ్మకు కుంటలు ౨।
గంగాలమ్మకు కుంటలు. ౪. మజరాలో వెంపల్లె. మ్మకు చేను కుంట
లు ౦. చెన్నకేశవస్వామికి. లోగడ మాన్యం. జప్తి అయినందున పూజ
నడవడం లేదు. కామేశ్వర స్వామి. దేవాలయం. శిథిలమయి వున్నందు
న పూజ లేదు.

51 ఈగ్రామానకు చెల్లే మజరాలు.

౧ ఈగ్రామానకు పశ్చిమం గొల్లలు. చేరివున్నందున గొల్లపల్లె అ
నే నామం కలదు. అనాదియ్యం యికరిడ ప్లవంగసంవత్సరం నటిప్పుసు

ల్తాను కమామీసున. మందపల్లెలో వుండే భటువృత్తిమాన్యాలు అ
నుభవించే బలువాళ్లు వున్న గాం మ కరణాలున్ను. యికరదయిండ్లు క
ట్టుకొని వున్నందున. ఆ ప్రకారం అనిన్ని గొల్లపల్లె అనిన్ని వాడుతూ
వున్నారు.

౧ ఇందుకు పశ్చిమం. సంగరాజు నారాయణరాజు. అనే రాజు
లు. టిప్పుసుల్తాను కమామీసులో అక్కడ పల్లె కట్టుకొని వున్నందున.
సంగరాజు నారాయణరాజు పల్లె అనే పేరు కలదు.

౧ ఇందుకు పశ్చిమం. కృష్ణంరాజు అనే రాజు. తన పేరట క్రిష్ణంరా
జుగారిపల్లె అని నూటయిరువై యేండ్లనాడు. కట్టించి వుండినది.
రక్తాక్షి సంవత్సరంలో. వెల్లువ వచ్చినదిలో కలసినందు చేత. ఆ పల్లె
వాండ్లు మనుష్యులు. పశువులు నదివెంబడి. కొట్టుకపోయినవారు గాక
హత శేషం నిలిచినవారు. అందుకు దక్షిణం. అడవివారి పల్లె. కట్టు
కొని వున్నారు.

౧ ఇందుకు తూర్పు యీడిగెవాండ్లు. ౧౩౦. యేండ్లనాడు. యిం
డ్లు కట్టుకొని వుండేదిగనుక యీడిగపల్లె అనే నామం.

౧ ఇందుకు దక్షిణం. గుట్టలసందున అనాదియ్యేం. కుంటదగ్గర ప
ల్లె కట్టుకొని వున్నందున. కట్టుగుంట పల్లె అనే నామధేయం. కలిగి వుండె.
రౌద్రి సంవత్సరాన పాడు అయినది.

౧. మందపల్లెకు ఆగ్నేయం వుండే. వాడ్డెవాండ్ల పల్లె అనాదియ్యేం. వా
డ్డెపల్లె అనే నామం. కలిగినది. వాడ్డెవాండ్లు వుండేదిగనుక

౯ అందురు

౧/2 ఖసుబా మందపల్లె.

52. ఈ గ్రామానకు వుండే దేవాంతరాలు.

౧ గ్రామానకు పశ్చిమం. షాలేశ్వరస్వామి దేవాలయానకు తూ
ర్పు అరువైయేండ్లనాడు. గ్రామకరణం దేవరకొండ పట్టాభిరాము
యవేయించిన. నేరేడు చింత అశ్వత్థ వృక్షాలు.

౧ యిందుకు తూర్పు. అపరచింతల రామరాజువారు. వర్తలూరు.
అమరం అనుభవిస్తూవున్న. అతడు. ౧౨౦. యేండ్లనాడు. వేయించిన తో
టివనం. సరకారు దాఖలా.

౧ యిందుకు దక్షిణం. టెంకాయమామిడి. కిత్తలీవనం. గ్రామం.
రయితులున్ను అపరచింతల వెంకటరాజువారు వేయించిన. తోట
సహా సరకారు దాఖలా.

౧ యిందుకు యీశాన్యం శార్వరిసంవత్సరంలో. అపరచింతల
మంగమ్మగారు. వేయించిన. నేరేడు చింత మద్దిచెట్లు.

౧ యిందుకు తూర్పు గొట్టిగుంట(పల్లె దగ్గర. ఆపైర) వెంకటరామ
రాజువారు. మట్లవారిదివాను. సిద్ధార్థిసంవత్సరం. వేయించిన నేరేడు.
చింత మామిడి. దిరిశనం వనం. ౧౦.

౧ గ్రామానకు దక్షిణం. మజరా కట్టుగుంటపల్లె దగ్గర అపర
చింతల రామరాజువారు. ౧౦౦ యేండ్లనాడు. వేయించిన చింతవనర్థ

౧౦

౧ ఈ గ్రామములో ముతక పోరువలు. ఆరురూకల పాటివి. అవుతు
న్నవి

ఈ గ్రామానకు నైరుతి భీమరాజు కొండ పల్లుతూరి గట్టున
న్ను. సందున రేణాతలకు పోవెన్ని. దోవ జొన్నదేవన గట్టు దగ్గర ప్రాం
సలపాటి చెట్లు.

53. ఈ ప్రకారం. యీ కయిఫియతు వ్రాయించినవారు. గ్రామకరణా
లు బలివళ్లు. రాజులు. తండాయీ వాడుపవోగాను. వ్రాయించినది.

౧ కరణం లక్ష్మీపతి.	యిజారాదార్లు రెడ్లు.
౧ గోపాల భట్లు.	గాడిము పతిరెడ్డి.
౧ రెడ్డిపల్లె నర్సింభట్లు.	వీరమరెడ్డి వెంకటరెడ్డి.
౧ రంగశాయిరాజు.	

౧ తండాయ సాంబ. యస్తెం సాంవి.

బతారీఖు. 13 జులాయి. సన్న ౧౮౧౨. యినవినారాయణ
రావు. ముతస్సదీ. దరియాప్తీ

ఈ గ్రామం భూమిలో పండేది.

౨ వర్రి	౧ సజ్జలు ౧ జొన్నలు ౧ రాగులు ౧ కొర్రలు.
౧ వంకి	౧ ఆరికెలు ౧ కందులు ౧ సామలు ౧ బరిగెలు
౧ సంబావ్రు. ౧ మురావడ్లి ౧ యర్రవడ్లు.	౧ ఆముదాలు ౧ జనుము ౧ నీలి ౧ నూలు ౧ పొగాకు ౧

౧/౨ నల్లవర్రి యర్రబియ్యం

తోటలు. అరిటికేతవి. మామిడినిమ్మ. అరికెఅవుతున్నది.
తమలపాకులు

54 ఈమందపల్లెకు పశ్చిమం. చిట్టివోలు తాలూ॥ నందలూరి సమీపమ. పొత్తపినాటిలోని. మోజేపుల్లపత్తూరు. అనే గ్రామం. బాహుదానదికి దక్షిణం. వుండేవాటికైఫియతు.

పూర్వమందు యీనదికి వుత్తరం. వేటూరుపట్టణమనే నామధేయం. కలిగిన పట్టణము వుండెను. ఆపట్టణమున రసుగాని వుత్తరం. వేలూరి కొండ అనే కొండ గలదు. ఆకొండకు దక్షిణం. వుత్తరం వుభయ. పార్శ్వములయందున్న యీవేలూరిపట్టణమే. ప్రబలతగాను వుండెను. అప్పుడు యీపట్టణమున శివవిష్ణుశక్త్యాలయములు విస్తారముయి వుండేది. అని స్తానికులు వాడుకున్నారు. ఆకాలములో శ్రీదానాల మల్లిదేవాలయానకు వుత్తరం యీగుట్టపయిన. వున్నతింగాను. లూర్పు నిలువ రాతికి. పెదచీనాన పొత్తకన్నడము శాసనము వున్నది. అందులో మారమహారాజు. శివాలయం కట్టించి. ధర్మం చేసినట్టుగా వున్నది. గాని శకసంవత్సరం వాయలేదు. ఈశాసనములో వుండే అక్షరాలు అనాదియైనం. వెయ్యిగoooసంవత్సరములనాటి విన్నుండవలెను. ఆశాసనము దిగవపలసినది.

ఆ కాలమందు నదికి దక్షిణం. భోగలింగం అనే శివా
లయం వుండగా పులుప్పుడు. అనే యానాదివాడు. దేవునికి చాలా భ
క్తుడై ఆ శివాలయం దగ్గిర యిండ్లు కట్టుకొని వుండెను. అక్కడ యింకా
కొందరు జనులున్ను యిండ్లు కట్టుకొని వున్నందు చేత. వారికి పు
ల్లపత్తూరు అని నామధేయం గద్ది. ఆ భోగలింగ దేవాలయానకు.
వర్తన చేసే దేవదాసీలు. యిండ్లు మున్నూటి అరువై 3 ౬౦. యిండ్లు
వుండిరి. ఈ గ్రామం వేలూరి పట్టణముకు అణకువ అయివుండెను.
ఈ నదికి వుభయ పార్శ్వములయందున్ను ఆ యొకటే పట్టణానికే పాళె
బల్యం. అయివుండెను.

తర్వాత మరి కొన్ని దినములకు. నదికి వుత్తరం వున్న వేలూరి ప
ట్టణం యేటి వెల్లువ వల్ల. కొట్టుకపోయెను. అప్పుడు నదికి దక్షిణం
వుండే. పులపత్తూరి గ్రామం. దినదినప్రవర్ధమానం అయినది. అం
తట కరికాల చోళమహారాజులుంగారి వంశీకుడయిన. కాంచీపు
రవరాధీశ్వరుండైన. మధురాంతకం పొత్తపి యేలుతూవున్న.
పులపత్తూరి బ్రహ్మయ చోళమహారాజులకొమారుడు.
మనుమయ దేవ చోళమహారాజులుగారు. శకం ౧౨౯౬ అగు
నేటి భావసంవత్సర. భాద్రపద శుద్ధ ౧౩ వ షి. సోమవారం నా
డు. యీ వేలూరు. వారికి తూర్పు కన్నేశ్వర దేవాలయానుకు

త్రరం. గుట్టపైన భైరవుని దేవాలయం ప్రతిష్ఠ చేయించి. రెండు శిలా
శాసనాలు. వేయించినారు. అవి దిగువ వ్రాసి వున్నవి.

ఆ భైరవుని దేవాలయం రాతికి వ్రాసి వుండిరాయి
దిగువ పడి వున్నది.

స్వస్తి చరణాసరోరుహ విహిత విలోచన ప్రముఖాఖి
ల పృథ్వీశ్వర. కారిత కావేరీ తీర. కలికాలకులరత్న ప్రదీపకాం
చీపుర వరాధీశ్వర.

రెండో రాతిమీద వుండేది.

మధురాంతక పొత్తపి చోళ వృలతూరి బ్రహ్మయదే
వ చోళ మహారాజుల కొమారుండు. మనుమయ దేవ చోళ మహా
రాజులు. స్వస్తి శ్రీ శకవరుషంబులు. ౧౨౭౬ అగు నేటి భావ
సంవత్సర. భాద్రపద శుద్ధ ౧౩ సో॥ నాటి శుభముహూర్తము
న భైరవ దేవర గుడి కట్టించి. ఆ చంద్రార్క స్థాయిగాను. ధర్మని
5 రతుండై సుఖమున. పృథ్వీరాజ్యము చేయుచూ నుండెను.
మంగళం మహా శ్రీ శ్రీ శ్రీ.

ఈశాసనము వద్దనే నిలువరాయి శాసనము. దేవాలయం
ద్వారాన తూర్పు నిలువరాతికి. వుండేది.

స్వస్తి శకవరుషంబులు ౧౨౭౬ అగు నేటి భావ సంవ
త్సర భాద్రపద శుద్ధ ౧౩ సో॥ నాటి శుభముహూర్తమునను స్వస్తి
శ్రీమన్మహామండలేశ్వర మధురాంతక పొత్తపి చోళ వృలతూ

రి(బ్రహ్మయ దేవచోళమహారాజులకున్ను ప్రత్యక్షలక్ష్మీమార
మదేవులకున్ను జన్మించిన పుణ్యమూర్తి మనుమయదేవమహారా
జులు భైరవునికిగుడికట్టించి శాశ్వతమై ధర్మమునను పృథివీ
రాజ్యము చేయుచునుండెను. ఇందీవరగర్భుండు. శశియు ద్విజ
మారా~~చుండు~~ బియు. భూతధాత్రి యన దేవగణంబులను బుధు.
ఆదికురు రులంగల యంతగాలయును. మంగళాంమహా(శ్రీ).

ఈ దేవాలయాన్ను పశ్చిమం వేలూరిపాటిలో ఆదినాథు
ని పిం గం. దగ్గర వున్న అరవ గ్రంథాక్షరశాసనము. వుండేది ప్రథ
మభాగం. అక్షరాలు. విలసినాము. అంత్యభాగము. అక్షరాలు
తెలియలేదు. ఈశాసనము. యిప్పుడు పశ్చిమం. యల్లమ్మదేవళం.
ముందరనాటి వున్నది.

3 తరువాత మరికొన్ని దినములకు పులపత్తూరు. గ్రామం
అగ్రహారమై వుండెను. మరికొన్ని దినములకు. విజయనగరసింహా
సనాధీశ్వరుండైన సదాశివదేవమహారాయలు విజయనగరసిం
హాసనాధీశ్వరుండై పృథివీరాజ్యము. చేయుచుండగాను. శ్రీమ
న్మహామండలేశ్వర. శ్రీరంగరాజు రామయ్య. దేవమహారాజులు
గారు. వారి తమ్ములు తిరుమలయ్య. దేవమహారాజులుగారు.
శాలివాహనశకవరుషంబులు. ౧౪౭౦. అగునేటి సాధారణసం
వత్సర. కార్తీకశుద్ధ ౧౨లు. పుణ్యకాలమందు సిద్ధవటము సీమకు
చెల్లే పొత్తపినాటిలోని పులపత్తూరి గ్రామం యిందులోపల

పల్లెలున్నూ. యీగ్రామానకు వుత్తరం ఆరుపరుగుల దూరం. సిద్ధవటం
తాలూకా ఒంటిమిట్ట శ్రీ రఘునాయకులస్వామివారికి. అష్టో
త్తరశతదీప చారాలకు అష్టభోగ తేజస్సామ్రాజ్యములకూ
డా దారబోసినదికి వుత్తరం. పేటలో చెన్నకేశ్వరస్వామి. దేవాల
యంలో. నిలువరాతి శాసనం వేయించినారు. ఈ గ్రామం ఒంటి
మిట్ట దేవళ్ళామున్ను. రఘునాయకులవారికే. ఆయన మన్యాంతరం
వున్న మట్టుకు నడిచినది.

57 ౪ తర్వాత మట్లయల్లమరాజువారి ప్రభుత్వంలో. గ్రామానకు
వాయువ్యం. కోటకొండపైన రాతికోట కొంబెం. ఆరంభం చేసి నిలిపి
నారు. గనుక దానికి. కోడకొండ అనివాడుకూ వున్నారు. వీరిప్రభుత్వ
ములోనే. కోటకొండకు లీయమై తూర్పునవుండే. మూఆకొండ అనే
నామం గల్గిన. కొండకున్నూ. వెలూరికొండకున్నూ. మధ్యే బాకుటకనమే.
కనమకు తెట్టు బెట్టించినారు. ఈ తెట్టుకు వాయువ్యాన అరపరుగుదూ
రాన. రోణిమాకులకుంటకు సిద్ధపటంతాలూకు చింతరాజుప
ల్లెకున్నూ. యీపులపత్తూరికి పోవి మేరకువాద్య యీమార్గం. సి
ద్ధవటము. కడపకు పోతూవున్నది. ఈ యల్లమరాజువారి ప్రభుత్వం
లోనున్ను యీగ్రామం ఒంటిమిట్ట రఘునాయకులవారికి నడిచినది.

7 తర్వాత మ.. ముభోజనం మట్ల కొమాంతరాజు వారి ప్ర
భుత్వంలోను. యీగ్రామం ఒంటిమిట్ట రఘునాయకులవారికి నడిచిన
ది. తర్వాత మరికొన్ని దినములకు. యీగ్రామం కొన్ని సంవత్సరాలు

పాడుగా వుండెను.

౬ తర్వాత అపరబింతల రామరాజుకొమారుడు. వెంకటరాజు
వారు. యీగ్రామం బంటిమిట్టదేవళం. వారి తట్టునుంచి. ముప్పై చకల
లుఋ. ౧౩౦౯. సత్తకు తీసుకొని గ్రామము జరాలు. బస్తీ చేసి. రఘునా
యకులపడితరానుఋ. ముప్పై చకాలలు యిస్తూవుండిరి. ఇట్లావుండ
గా. మరికొన్ని దినములకు మట్లవారికి. అపరబింతలవెంకటరాజు
వారికి విరుద్ధమై వెంకటరాజువారు. బంటిమిట్టలోవుండగా. మయా
నాతట్టువారండ్లు సావోర్లు చంపిరి. అంతటప్పులుపత్యారి గ్రామం. మ
ట్లవారు జప్తీచేసికొని. బంటిమిట్టచెరువుకిందమట్లవారివే వుండే
కమతాలు. రఘునాయకులవారు. నడిపిస్తూవుండిరి. ఈపులపత్యా
రిలోవుండే శ్రీచెన్నకేశ్వరస్వామివారికి. ముప్పైఆరు ౧.౩౬౦. చ
కాలలు. అపరంజినడిపిస్తూవుండిరి. ఇవిగాక తాయినాలుఋ. సంవ
త్సరంనకి. ౧౨౦౮౦. చకాలలు తాయినాళ్ళన్నిట్లు నడిపిస్తూవుండిరి.

2. తర్వాత యీయపరబింతల. వెంకటరాజువారి. కొమారు
డు నారాయణరాజువారికి. మట్లపెదవెంకటరమరాజువారి కూ
డబుట్టువును. మంగమ్మగారిని యిచ్చి వివాహం చేసి. యీపులపత్యా
రు బండ్లగుంటపల్లె. దేవసముద్రం యీగ్రామాదులు. మూడుఅ
మరము యిచ్చిరి. వుండిరి. ఈయపరబింతలనారాయణరాజువా
రి తండ్రి. వెంకటరాజువారు. మందపల్లెలో నగళ్ళు కట్టుకొని వుండ
గా. నారాయణరాజువారు. నగళ్ళుచుట్టూ కోట వెట్టించివుండెను.

58 ఈ నారాయణరాజు వారి భార్య మంగమ్మగారు పులపత్తూరికి
ఉత్తరం. నదీతీరమున తమ పేర మంగమ్మపేట కట్టించినారు. ఈ
పేటలో లింగరు బలిజవాండ్లు వున్నందువల్లను. లింగరుపేట అ
నిప్రఖ్యాతి నామధేయం వున్నది. మరికొన్ని దినములకు మట్లివారికి చిం
తలనారాయణరాజువారికి విరుద్ధమై అపరచింతలనారాయణ
రాజువారు. కడపలో వుండిరి. మరికొన్ని దినములకు తిరుగా సమాధా
నమయి. మందపల్లె చేరిరి. అప్పుడు పులపత్తూరు బాడ్డుసంటుపల్లె
యీరెండుగాలుమాదులు. అమరం యిచ్చివుండిరి. వీరికొమారుడు అ
పరచింతల వెంకటరాజువారికే మట్లి అప్పయరాజు తోడబుట్టు
వును. మంగమ్మగారిని. యిచ్చి వివాహం చేసిరి ఈరెండు గాలుమాదు
లు. అమరంగా కతంగటూరి వద్దవుండి. కొమారునిపల్లెనాగిరెడ్డిపల్లె
లో వుండె. నారాయణరాజుపేట అమరం యిచ్చిరి. ఇదిగాకయీరాయ
నే. తండ్రినారాయణరాజు. వారికి. పరాయతాలూకాలలో. కావిలి
రుసుంకట్లు. కమతాలు. గాలుమాదులు. నడుస్తూవుండెను. ఈ
యపరచింతల. వెంకటరాజువారు శార్వరి సంవత్సర కార్తిక శుద్ధ ౧మి
నాడు. కాలంచేసిరి. వీరికి సంతానం లేదు. వీరి భార్య మంగమ్మగారికే
లోగడనడచినప్రకారమే. గాలుమాదులు వగైరాన నడుస్తూవుండెను.
ఈవల ప్లవంగ సంవత్సరంలో నుసుల్తాను. ప్రభుత్వం అయినందున స.
జప్తీ ఆయెను. తిరుగా మట్లి అప్పయరాజువారి కొమారుడు. వెంక
టరామరాజువారు సాధారణ సంవత్సరంలో చిట్టివేలు దేశంక

ట్టుకుండిరి. గనుక అప్పుడు. అపరబింతల వెంకటరాజువారి భార్య మం
గమ్మగారికి బొడ్డు గుంటుపల్లె. గ్రామమున్నూ. పులపత్తూరు. పైకి
ఊగరు. పేట యింకా గ్రామములలోను. పరాయతాలూకా
లలోను. కమతంగడ్డతోర్లు. లోటులువ గయిరాన దుస్తూన్నం
డెను. వీరిదినములలో నేప్రమాదిచ సంII. మట్లి వెంకటరామరాజు
యితడితమ్ముడు వెంకటరాఘవరాజుగారి విరుద్ధమై యీపేట
కొన్నిపల్లెలు. దారి జరి.

౧ తరువాత దుర్మతి సంవత్సరంలో కుంఫిణీప్రభుత్వం అ
యినందున. చిట్టివాలుసీమ జప్తి చేసినందున. వీరిగ్రామములక
మతాలు. ఒవ గయిరాజప్తి ఆయెను. యీకుంఫిణీప్రభుత్వం
రక్తాక్షి సంవత్సరంలో బాహునది వెల్లువ విస్తారంవచ్చి. ఊగరు
పేట. యిందిరాజు. పల్లెలోకొన్ని. యిండ్లు జమీవెల్లువునకొ
ట్టుకపోయెను. గనుక తిరుగా యిండ్లు కట్టుకున్నారు.

ఈ గ్రామానకు చెల్లే మజరాలు.

గ్రామానకు తూర్పు పయిందిరాజు అనే రాజు. అనాది
య్నపల్లె కట్టినందున. పయిందిరాజుపల్లె అని నామధేయంగలిగెనది.

59 ౧ గ్రామానకు వాయువ్యం తాటి లోపున పశ్చిమం గట్టు
లసందున మడుగు వున్నందున. అందుకు మూతి అనిన్ని. కవికిలేరి అని
న్నివాడికె గలదు. గనుక బినమూతిపల్లె పేరు.

౧ ఈపల్లె వుత్తరం. నదికిన్ని వుత్తరం. పెద్దమడుగు గా..

లసందున వున్నందున అంకకాపు లుచేరి పల్లెకట్టినందున చేత పెద్ద
సూతి పల్లె అనే నామము గలదు.

౧ ఈపల్లెకు నైరుతిభాగాన. కపారు గడ్డిప్ప అనేయాంకరి వాండ్లు పల్లెగట్టుకున్నందున. కపారుగడ్డిపగారిపల్లె అనినామంగల్గినది. ఇందులోనే బగ్గడివాండ్లు. అనేరయితులు. బలిజవాండ్లు యిండ్లుకట్టుకున్నందున. బగ్గడిపల్లె అని పేరు.

౧ ఈపల్లెకు ఆగ్నేయంపరుగున కపారుకదిరయ అనేయాంకరివాడు. పల్లెకట్టినందున కపారుకదిరయ అనేపల్లెనామం కలదు. ఒకయిల్లు వున్నది.

౧ పులపత్తూరికి పశ్చిమం. బాంజివీంద గొల్లవాండ్లు. యిండ్లుకట్టుకున్నందున. గొల్లపల్లె అనేనామం కలదు.

ఈపైనవ్రాసిన ఆరుపల్లెలున్ను. అనాదియ్యేం

౧ పులపత్తూరికి నదికి వుత్తరం. యున భైలంసంవత్సరములనాడు. పైనవ్రాసిన అపరచింతలనారాయణరాజువారి భార్యే మంగమ్మగారు తమపేరిటు. మంగమ్మపేట అనికట్టించినారు. ప్రతినామం ఆగురుపేట

పులపత్తూరిలో కూడా. యిదిగాక పులపత్తూరిగ్రామానికి. దక్షిణం. లోకమూలకలికిరి అనేమడుగుకు దక్షిణంగుంపి జొన్న భూతన్యంలోను. ప్రజోత్పత్తి సం॥. ముసవడ్డెవాండ్లు చేరి యిండ్లుకట్టుకొని వున్నారు. గనుక వడ్డెపల్లె అనిన్ని లోకమూలపల్లె

అనిన్నీ పాడుతు న్నారు. ఇది పులపత్తూరి కసుబాలో అణాకువ
అయివున్నది. అలాయిదామజరాకాదు.

ఈ గాల మానుకు పశ్చిమం. యీ పూరి పొలం లోనే నది
లో పూర్వం. మల్లి మఱుగు భోజనం. కొమార అనంతరాజుగారి.
ప్రభుత్వంలో ఖసుబా పులపత్తూరికి వచ్చే కాలువగా నడిమినూ
తి పొలానుకు. నీళ్లు పారే కాలువగా. పెద్దనూతి పల్లెస్థలానకు పారే
కాలువగా. యీ మూడు కాలవలు. తవ్వించిరి. గనుక ఖసుబా. పులప
త్తూరి పొలానుకు. వచ్చే కాలవ. కురాజు కాలవ అని పాడుతూవు
న్నారు. తక్కిన రెండు కాలవలు. పెద్దనూతి కాలవగా. నడిమినూ
తి కాలువగా అని పేర్లు వున్నవి యీ మూడు కాలవలు. కుంపిణీ
ప్రభుత్వం. రక్తాక్షి సంవత్సరంలో. బావాన దివెల్లువవచ్చి.
కాలవలు తవమాము కొట్టుకపోయె. గనుక రక్తాక్షి సం
వత్సరం లో కుంపిణీవారు. ఆ కాలువలు రెండు తవ్వించి. తల
పరిచేతూర్వు. ఖసుబా పొలానకు నీళ్లు పారే కాలవ. బండలు
వుండగా. నాల్గుమట్లు మూడుమట్లు. బండలు నలుచే బారలు.
తెగగొట్టి కాలువ యేరుపరచినారు. గనుక యిందుకు కొత్తకాల్వ
అని పాడుతూవున్నారు.

60 తరువాత ప్రభవ సంవత్సరంలో కుంపిణీవారు పెద్దనూ
తి కాల్వ బండలు మూడు మట్లు రెండు మట్లు తెగగొట్టించి వదికీము
మ్నూరు బారలు ౹౹ రాతి కట్టుం. కట్టించి. కాలువ యేరుపరచి. ప్ర

భవసంవత్సరం విభవసంవత్సరం. యీ కాల్వ క్రింద జమీను నీళ్ళు పారెను. ఆవల శుక్లసంవత్సరంలో బహు నదీ వెల్లువవల్ల కొట్టుకపోయెను. కాలువ నికస్తు అయినది. ౧ పోగా దురస్తు కాల్వలు ౨

వనాంతరాలు. ధర్మవనాలు.

౧ అపరంజింతల చెల్లెమ్మగారు నూరు ౧౦౦. యేండ్ల నాడు గ్రామాన్కు తూర్పు వేయించిన చింతచెట్లు నేరేడి వనం. ౧ యీ వనంలో నేరేడి చెట్లు వెండి పోయిన మాకులు నరికి వేసినారు. గనుక ఖిలపడిపోయినది.

౧ గ్రామాన్కు పశ్చిమం. అపరంజింతల నారాయణరాజు వారు. వేయించిన తోటివనం నూరు ౧౦౦ సంవత్సరముల నాడు వేయించినది.

౧ ఈతోటివనాన్కు నదికి ఉత్తరం. నడిమి నూతి యిసుకగడ్డన గాడిగంగిరెడ్డి కరణం. అప్పన్న సుల్తాను ప్రభుత్వం ప్లవంగ సంవత్సరంలో వేయించిన తోటివనం.

౧ ఈతోటివనాన్కు. వాయువ్యం. బొంతల కనమువద్ద అపరంజింతల నారాయణరాజు వారు వేయించిన చింత నేరేడువనం.

౧ గ్రామానకు ఉత్తరం పేట ఉత్తరం. ఆరాటవెంకట నూరు ౧౦౦ సంవత్సరముల నాడు. వేయించిన నేరేడు రావివనం. ఖిలపడిపోయినది.

౯

దేవాలయాన్కు నడిచే మాన్యాలు.

కు ౧

౧.. శ్రీ చెన్నకేశ్వరస్వామికి బాగాయితి కు ౪ । తరికు ౪ ఉభయం ౹

౧ శ్రీ విఘ్నేశ్వరస్వామికి బాగాయతి కు 3 తరీకు ౹ ౽ అం ౹ కు 3 ౹ ౽

౧ శ్రీ ఆవుదేర యినాం చేనుకు ౩ బాగాయతి కు ౧॥౽ అ ... కు ౮॥౽
౧ శ్రీ దాసాలమ్మ దేవతా యినాం ।. తరీకు ౧౽
౧ శ్రీ యల్లమ్మ దేవతా యినాం తరీకు ।౽
ఈ గ్రామం భూములో పండేవి.

౧ వరి ౧ వంకి ౧ సజ్జలు ౧ జొన్నలు ౧ రాగులు ౧ కొర్రలు ౧ ఆరికెలు ౧ సామలు ౧ పొగాకు ౧ మిరపకాయలు ౧ వులవలు.

61 ఈ పేటలో కాపురు బలిజలు. వారి రెడ్డివారి సీమనుంచి చిర వేలు. తెచ్చుకొని. తెల్లమాలు. యగ్రుగా కాపురు. భాయ అద్దుతూ వున్నారు.

సాలె జాండ్రవాండ్లు. మూడు జేనల వెడల్పు పదిమూరని డివి. రెండున్నర రూపాయల పాటివి. రెండు రూపాయల పాటివి. రెప్పలీసులు. చేస్తూ వున్నారు.

ఇవిగాక ముతక బట్టలు. రూపాయన్నర పాటివి నేస్తూ వున్నాము.

ఈ వూరికి వుత్తరం వేలూరి కొండ యిందుకు పశ్చిమం చింతకన్న అనే కొండ. కోట కొండకు తీయమై వున్నది. ఆ చింతకొండ బాటు రాచవేటిదాలూకు గండికోటకు పోతూవున్నది.

ఈ కొండలో వుండే విశేష వృక్షములు. కొంచెం చందనం. చిన్న చెట్లు౧ వేపమానులు. ౧ చికిరి చెట్లు. ౧ చిల్ల చెట్లు ౧. వులంజి-యిందులో పెద్దపులి చిరతలు. అడివిపంది జింకలు. వగైరా సామాన్య మృగాలు. కలవు.

పూరికి దక్షిణం కొంచెపాటి గుట్టలు వున్నవి. అందులో బాపుగట్టు అనేది. యీగ్రామన్ను బాజుగుంటుపల్లె రేమాలకు పొయ్యేమార్గం అడవిలోనున్ను పైనవ్రాలసిన మృగాలు వున్నవి.

ఈ ప్రకారం వ్రాయించినవారు.

౧ గాడికంఠిరెడ్డి ౧ కరణం సింగయ.

౧ జ్యోమమారారెడ్డి.

బతారీఖు జులాయి. సన్న. ౧౮౧౯. యిసవి నారాయణరావు. ముత్సద్ది దరియాప్తు.

62. ఈపులపత్తూరి గ్రామానికి దక్షిణం కొండల మధ్య ౪ పరువుల దూరమున బాహునదాన దీన్ని రాబూటి సీమనుంచి పడమరగా వచ్చే. బిట్టెరు. వుభయనదిసంగమున్ను. దక్షిణం సంగమేశ్వర దేవాలయానకు చేర్పు చట్టివారు. నందలూరి సంయ. పాల్యపినాటిలోని. మోజె బాద్సుగుంటుపల్లె. నైకేగాల మంకైఫియతు.

౧ పూర్వమందుయీసంగమేశ్వరస్వామి దేవాలయానకు ఈశాన్యాన ౧ పరుగున బాహునదికి వుభయపార్శ్వములయందు పర్వతములు. అరణ్యము విశేషించి వున్నవి. నదికి దక్షిణము రాజ్య

ము రెయెలు తూవుండేరాయలు. యీనదికి వుభయ పార్శ్వములవుండే
పర్వతప్రదేశమున వేటమార్గాన వచ్చినప్పుడు. తాము వుండడాం
నకు. నగళ్లు కట్టించి. ఆనగళ్లు చుట్టూరాతికోట కట్టించి వుండిరి.
ఆతూర్పుకోనగలదు. ఆకోనలో వర్షాకాలము నీళ్లుప్రవహిం
చేదిగనుక దానిపేరు నూతి అనివాడుక. అందుకువుత్తరంజను
లు. యిండ్లుకట్టుకొని వున్నందున. రాయనూతల అనిగ్రామనామ
ధేయం గలిగినది. ఆనగళ్లకు దక్షిణం తీయమై వుండే చోటుపయి
నతుదుములు. వగైరా వాయిద్యములు వాయుస్తూ వుండిరి. గనుకతు
డుముల బోడు అని. నామం గలిగినది. ఈప్రకారం వుండగా మరి
కొన్నిదినములకు యీస్థలమున యుద్ధమై ఆనగళ్లుకోటపాడు అ
యినది. ఆనగళ్లు వుండే మిట్టకు నగళ్లమిట్ట అనివాడుతూ వున్నారు.
ఇందుకు వుత్తరము అరపరుగు దూరమున ఆయుద్ధములో నేబా
తినాయుడు అనేవాడు యుద్ధము చేసి చనిపోయినందున దానికి
బాజనగడ్డ. అనినామధేయం గలిగినది. ఆబాతినాయని పేర్ట రాతి
మీద వేష్ట్రప్రతిమ చెక్కినది. యిందుకు పశ్చిమం పరుగున కొండ
మీద యుద్ధములో చనిపోయిన జనులశిరస్సులు. గుట్టలుగా వేసి
నందున గుట్టలకన్ను అనినామధేయం గలిగినది. ఆమార్గం పరము టు
రాచవీటి తాలూకా గండికోట. ఆప్రాంతములకు పోతూ వున్నది.
తర్వాత ఆరాయనూతల. అనేగ్రామాను జనులు. రేణుంతలఅ
ని వాడుతూ వున్నారు. పైన వ్రాసినసంగమానకు. తూర్పుకోన

నీళ్లు వచ్చి గుండుగా నుంటు వున్నందున. జనులు బాండ్లు గుంట అని వాడినారు.
63. అకరాడ కొందరు కాపులు చేరి యిండ్లు కట్టుకున్నారు గనుక బాండ్లగుం
టుపల్లె అనిగాలమునామధేయం గలిగినది. అప్పుడు బాండు గుంటు పల్లె.
రేణూంతలలో అంకువగానుండెను. తరావాత పల్లెపాడు అయితేపి
రమటుగా రెండు మాల్లు ఆరగ గట్టుకున్నారు. రేణూంతల అనే గ్రామ
ము నున్న మును పుగాల మానుకు- వుత్తరం రెండు మాల్లు ఆరుగ కట్టు
కున్నారు.

౨ తర్వాత విజయనగరం. సింహాసనాధీశ్వరుండైన సదాశివరా
యలువారు. పృథ్వీరాజ్యము చేయుచుండగాను. శ్రీ మన్మహామండ
లేశ్వర ఆత్రేయగోత్ర పాండ్యకుల. మహా పత్నులైన శ్రీ రంగరాజు
వారికొమారుడు. యరతిమ్మరాజుగారికి. సదాశివ దేవమహారాయలు.
నాయంకరానకు పాలించిన. సీద్ధపటము సీమకు చెల్లే పొత్తపినాటిలోని
నిరేణూంతల గ్రామం. వొంటిమిట్టురఘునాయక. స్వామివారికి దీపా
రాధన. అంగరంగవైభవానకు అష్టభోగ తేజస్వామ్యములలోకూడా.
శాలివాహన శకవరుషంబులు. ౧౪౭౭ అగునేటి ఆనంద సంవత్సర
నిజ ఆషాఢ శుద్ధ ౧౦ లు దారబోసియిచ్చి రేణూంతల గ్రామానుకు- పరమ
రపుండే శ్రీ ఆంజనేయస్వామిదేవళంలోని నిలువరాతికిశాసనము వేయిం
చినారు. తదారభ్యం మట్లువారి ప్రభుత్వంలో నున్నూరు కొన్ని దినములు యీ
గ్రామం వొంటిమిట్టు రఘునాయకులస్వామివారికి నడిచినది.
3 తర్వాత. అప్పర చింతలనారాయణరాజు వారికి మట్లు

పెదవెంకటరామరాజువారి లోడబుట్టువును. యిచ్చి వివాహం చేసి
యీ గ్రామం పులపత్తూరు. దేవసముద్రం. యీ మూడు గ్రామాదులు
యిచ్చియుండిరి. మరికొన్ని దినములకు దేవసముద్రం జప్తి చేసి. రెండు
గ్రామాదులు నడిపిస్తూవుండిరి. తర్వాత వీరి కొమారుడు వెంక
టరాజువారికి ఆ మట్లు అప్పయరాజులోడబుట్టువును. మంగమ్మ
గారినియిచ్చి యీ గ్రామాదులు రెండు న్నూ కమతాలున్నూ యింకా
కొన్ని గ్రామాదులు. నడిపించిరి. ఆ కయిఫియ్యతు పులపత్తూరికయి
ఫియ్యతులో వ్రాసినది. వీరి దినములలోనే యీయన భార్య మంగమ్మ
గారు సంగమేశ్వరం దేవళానకు దక్షిణం విజయసంవత్సరంలో కోము
టిపేటకట్టించి మంగమ్మపేట అని నామం వుంచిరి. అప్పుడు బాండ్లు
గుంటుపల్లె సుబా అయిరేణింతలమజరా ఆయెను. వెంకటరాజువా
రు శార్వరి సంవత్సరంలో కాలం చేసిరి. ఆయనకు సంతానం లేదు.
ఆయన భార్య మంగమ్మగారు లోగడ ప్రకారమే. గ్రామాదులు
కమతాలు. నడుస్తూవుండెను.

64 ౪. తర్వాత యీ ప్లవంగ సంవత్సరంలో సుల్తాను ప్రభుత్వం
అయినందున. చిట్టివోలుసీమ జప్తి చేసిరి. గనుక వీరి గ్రామాదులు. కమ
తాలు. జప్తి ఆయెను.

౫ తర్వాత సాధారణ సంవత్సరంలో మట్లు అప్పయరాజువారి
కొమారుడు. వెంకటరామరాజువారు. చిట్టివోలుసీమ ముల్లాస్వాధీనం
చేసుకున్నందున. అప్పుడు ఆపరచాంతల మంగమ్మగారికి యీ గ్రా

ము౧. పులపత్తూరి పయికిపేట౧. కమ తాలుగడ్డదీరులు వగైరా నడుస్తూవుండెను. వీరిదినములలో నేత్రమాదీబసంవత్సరంమట్లు కొమారవెంకటరాఘవరాజుగారికిన్ని తమ అన్నగారు వెంకటరామరాజువారికిన్ని విరుద్ధమయి వెంకటరాఘవరాజు పాళెగాండ్లను అంపించియీపేట గరిమంపల్లెలుదోచి యిండ్లు తగలబెట్టిరి. అప్పుడుపేటపాడు అయెను. గరిమంపల్లెలు మళ్లా కట్టుకొనివుండగా తిరిగీ ఆనందసంవత్సరంలో గొల్లమడుగు చిటారెజ్జు మొరాపురినాయునికి పేశిపాంచిపాడు. బసినాయనికి కాక విరుద్ధమయి మొరాపూరినాయుడు. గరిమంపల్లాయించు తూగుంటుపల్లె చేరి. అకరుడపాళెలపాలెగాండ్ల వెంటబెట్టుకొని వచ్చి యీగరిమందోచి యిండ్లు కాలబెట్టి గరిమంలోవున్న ముసలిరెడ్డిని చంపిపోయిరి. అప్పుడు యీగరిమంతాలూకా లసరివాడ్డు స్తలం అని యీగరిమానకు పశ్చిమంబురుజు కట్టించి పదిమంది జవానులనిలిపివుండిరి. వరుషంచేతను రాక్షససంవత్సరంలో ఆబురుజు విరిగబడిపోయెను. ఈగరిమము పేటకమతాలు రౌద్రిసంవత్సరంవరకు ముంగమ్మగారికి నడిచెను.

౬ తరువాత దుర్మతి సంవత్సరంలో కుంపిణీ ప్రభుత్వంలో జప్తి అయెను.

కాలువల కైఫీయ్యతు:

౧ బొడ్డుగుంటపల్లెకు దక్షిణం బాహునది లోయిపుడు. రెడ్డితనం చేసేసరివిరెడ్డి తాత రెండె చెంచురెడ్డి నూరుసంవత్సరము

లనాడు. తవ్వించినాడు గనుక చెంచురెడ్డి కాలువ అనివాడుతూ వున్నారు. ఈకాల్వ కుంఫిణీ ప్రభుత్వం రక్తాక్షి సంవత్సరంలో నది వెల్లువనయీకాల్వ నున్నాం. పొలములు తమాము పోయెను. కుంఫిణీ వారు. కాలువ తీయించి. కామగావి. కొన్ని డాంకలు యిచ్చిరి. గనుక మళ్లీ తవ్వినారు. ఈ కాల్వ కింది పొలం రయితులు. కొం గద్దతీరువ తీయించుకొని. జమీను చేసుకున్నారు. దురస్తు

65. రేణూతల కోనకాల్వ అపరబింతల నారాయణరాజు వారు దినములలో తాంబై సంవత్సరములనాడు. మజరా రేణూతల దక్షిణం నదిలో కాలువ తవ్వించి రాతికట్టడం కట్టించి వుండగా యీవల కుంఫిణీ ప్రభుత్వం. రక్తాక్షి సంవత్సరంలో వెల్లువన కాలువ రాతికట్టడం. కొట్టుక పోయెను. తిరిగీ కుంఫిణీవారు. కామగారి చేయించి. కాలువ తవ్వించి రాతికట్టడం కట్టేస్తే నది వెల్లువచేత తిరుగా పోయెను. కాల్వ శికస్తు ౧.

కారామద కాల్వ బొడ్డుగుంటపల్లె మువుత్తరం. కుంఫిణీ ప్రభుత్వం. రుధిరోద్గారి సంవత్సరంలో చలపతిరాజు. ఈగలమంరెడ్డి కరణాలు. కాలువ తవ్విస్తే రక్తాక్షి సంవత్సరంలో వెల్లువన లోయను కాల్వ సికస్తు ౧

శిలాదురస్తు కాల్వ ౧. సికస్తు కాలువలు ౨

ధర్మవనాలు.

౧ ఖనుబాకు వుత్తరం. అపరబింతల నారాయణరాజువా

రు. ౧౦౦ సంవత్సరముల నాడు. వనం వేయించి సంగమేశ్వర స్వామి
అర్చకులు రామమాయదాసు. అక్కింబొట్ల గారికి ధారాగ్రహీతం
గాయిచ్చిరి. నేరేడు వనసరవు చెట్లు

ఈ ఊరు ఉత్తరం కూపాలమ్మ దేవళానకు యీశాన్యము
బద్దిరెడ్డి గంగిరెడ్డి ౧౦౦ సంవత్సరముల నాడు వేయించిన తాటి
వనం లొకాంజ వెల్లువున బోయినది.

౧ ఈ తాటి తోపు వాయువ్యం తాళ్లపల్లె వాయువ్యం దక్షిణా
య. అప్పయ్య ౧౦౦ సంవత్సరముల నాడు వేయించిన నేరేడు తోం
ద్రుమ ఈ వనం ౧ యీ వనం కొలతనికత్తు అయినది.

గ్రామానకు చెల్లే మజురాలు.

౧ గ్రామానకు యీశాన్యాన పరుసు దూరం రేణమాంతల
గ్రామం.

56 ౧ ఈ ఉత్తరం అరపరుసు దూరాన బాజనగడ్డ అకరడు ఒక
రాజుయిల్లు వున్నది.

౧ ఇందుకు నైరుతి మూల తాటివనం లోగడ వున్నప్పుడు అ
కరడ పల్లె కట్టుకున్నందున తాళ్లపల్లె అని నామం గలిగినది.

దేవాలయాలకు నడిచే మాన్యాలు.

౧ శ్రీ సంగమేశ్వరం స్వామికి చేనుకు ౹౭.. బాగాయతి
కు ౧ తరీకు ౬ అం. ౹ కు ౨౦. ౹౮ మాన్యములు నున్నా ఇదిగాక ఈ
కె పాటి గ్రామం యీంది స్వామి వారికి నిత్యనైవేద్య దీపారాధనకు

అపరంజీ గ ౩ ౬౦౦ పండుగ పర్వాలకు గలమాన గ ౬౦ ౨ లిరి ౬౦౦
ళ్లకు గ ౩౦౬౦. చకాలు. అంతు. గ ౬౨౬౨ ఈప్రకారం. మట్ల
పెదవెంకటరామరాజువారి ప్రభుత్వంలో దేవళంజీర్ణోద్ధారం
చేయించి. లాగాయతు పరాభవసంవత్సరం వరకు నడిచినది. తర్వా
త ప్లవంగ సంవత్సరం. సుల్తాను ప్రభుత్వమున. ఖుసుబాచట్టివారి
లు: శివస్థానానకు నడిచే శివుని మేరలలోను. గలమంలోను. లో
గడ ప్రకారమే నడిచినది. తర్వాత సాధారణ సంవత్సరం లాగా
యతు. శార్వరి సంవత్సరం వరకు. మట్ల వెంకటరామరాజువారి ప్రభు
త్వంలో తిరిగి పూర్వప్రకారం. నడిచెను. ఈవలకుంపిణీ ప్రభు
త్వంలో దుర్మతి సంవత్సరం. లాగాయతు. మాన్యం కు ౧ ౨.౧౮ న
డుస్తూవున్నది. రొఖం. గ ౨.౬౨ రూకలు నడవడం లేదు.

౧ శ్రీయల్లమ్మ మాన్యము తరికు ౬ ౯ బం. గలమాన గ ౨౬.౪
పూర్వం. మట్లవారి ప్రభుత్వంలో నడిచెను. ఇప్పుడు కుంపిణీ ప్ర
భుత్వంలో మాన్యం కు ౬ నడుస్తూవున్నది. రొఖ్ఖం నడువలేదు.

౧ శ్రీ కూపాలమ్మ మాన్యం. చేనుకు ౩ ౹౹౦. బాగాయతికు ౨౹౹౦.
తరికు ౨౹ — అంతుకు ౧౦౹ యిదిగాక నిత్యనైవేద్య దీపారాధనం
గ ౪౦. పండుగ పర్వాలకు గ ౨౬౦. తిరునాళ్ల గ ౩౦౬౦ చకాలు.
అంతు. గ ౩౦౬౦ చకాలు. యీప్రకారం మట్లవారి ప్రభుత్వంలో నడి
చినది. ఈవలకుంపిణీ ప్రభుత్వంలో మాన్యం కు ౧౦ ౨ నడిచెను.
రొఖ్ఖం. గ ౩౦౬౦. చకాలు నడువడం లేదు.

67 ౧ శ్రీఆంజనేయస్వామి. మాన్యము. చేనుకు౧. రొఖ్ఖములు. ౫...
చకాలు. మల్లవారి ప్రభుత్వంలో ప్రమాదీచ సంవత్సరంవర
కు నడిచెను. ఆవల దేవళం ఖిలపడిపోయినందున రౌద్రి సంవత్స
రంవరకు రొఖ్ఖం ౫౬౦. నడువలేదు. మాన్యం కుంటు౧. నడిచి
నది. తరువాత కుంఫిణీ ప్రభుత్వం. దుర్మతి సం॥. లాగాయతు అక్రో
ధన సంవత్సరంవరకు దేవళం ఖిలపడివున్నందున రొఖ్ఖం ౫౬౦
నడువలేదు. మాన్యం కు౧ నడిచెను. అక్షయ సంవత్సరం లాగాయతు
కుంఫిణీవారు దేవళం. జీర్ణోద్ధారం చేయించి మాన్యము కు౧.
తసద్దీకు సంవత్సరం౧కి. రూపాయలు ౧౨ యీ ప్రకారం. నడు
స్తూ వున్నది.

ఈ నదికి వుభయపార్శ్వములయందున్ను. కొండలు
వున్నవి. వులుపర్తి చింతకనుమ. కొండ మొదలుకొని వుండే కొం
డలలో ప్రసిద్ధనామములు.

చింతకనుమ కొండకు దక్షిణం. గుట్టలకొండ యీ దక్షి
ణంగా గంగదుకొండ యీ పరమటు రాచవేటి తాలూకా నుంచి చె
య్యేరు అనే నదిన్ని. యీ బాహు నది వుభయ నదులు. సంగమము
యీ పరమటు రాచవేటి తాలూకాలో నాతివేరు కొండ అని వు
త్తర దక్షిణముగా పెద్ద కొండ వున్నది. ఈ కొండ పొత్తున సానిపాయ
కనుమ అనేది. రాచవేటి తాలూకాకు పోతూ వున్నది.

18 గ్రామానకు తూర్పు వెలకిందికట్టువ అనే కొండ ఆవుత్తరంగు
దుమలబోడు. ఆవుత్తరంనగళ్ళుమిట్ట. ఆవుత్తరంయెద్దులకొండ
యీకొండలో గాడిదె కనుమ. అనేది వున్నది. రాజంపేటకు పోవ
తూవున్నది.

ఈకొండలలో వుండే విశేష వృక్షములు.

౧ వేపమానులు ౧ చందనం చిన్న చెట్లు ౧ దేవదారి చెట్లు ౧ చి
ల్లచెట్లు ౧ చికిలి చెట్లు ౧ చంద్రు ౧ వుసింద ౧ జాలకరి ౧ యిప చె
ట్లు వగైరా వున్నవి.

ఈగ్రామానకు పడమట రాచవేటిపాలూరు గావిమేర
కొండన చందనం చెట్లు వున్నవి.

ఈకొండలలో వుండే విశేష మృగాలు.

౧ పెద్దపులి ౧ చిరతపులి ౧ పందులు ౧ గణ్ణంగులు ౧ జింకలు.

ఈగ్రామం భూమిలో అయ్యేది.

౧ సజ్జలు ౧ జొన్నలు ౧ రాగి ౧ వరి ౧ కొర్రలు ౧ ఆరెకలు ౧ వు
లవలు ౧ కందులు ౧ పొగాకు ౧ మిరపకాయలు

ఈప్రకారం వాలి ఉలు చూవావారు.

అర్జునులు రామాయణం నాగప్ప గురివిరెడ్డి కరణం
సింగయ కొత్తపాటి వేంకటరాజు.

బతాకేషు ౧౨ జులాయి సన్న ౧౮౧౨ లునవి నారాయ
ణరావు ముతసద్ది దరియాప్తు

(శ్రీ) శేషాచలపర్వతానకు వుత్తరం అయిదు
ఆమడ కసుబా చిట్టివేలుకు పశ్చిమం మూడు ఆమడ రాచవే
టి తాలూకా. రాయవరం గ్రామానకు. తూర్పు ఆమడ ఘుండిబా
వానదికి దక్షిణం బొందుగుంటపల్లె గ్రామానకు వుత్తరం మూ
డుపరువులు చిట్టివేలు తాలూకా చిన్నవోరంపాడు సమ్మతు పా
త్తపినాటిలోని మౌజె రోడ్లమడుగు గ్రామం కైఫియతు.

(శ్రీ) వెంకటాచలపతిస్వామి వున్న శేషాచ
లపర్వతములో వేయిమైళ్ళుండేటువంటి వృక్షదళములు అనేనా
మధేయం గలిగిన పర్వతానకు వుత్తరం మూడుపరువులు రాళ్లకో
డయా పర్వతానకు వుత్తరం. పాలుకొండమల వేయిమైళ్ళున్నది. ఉం
దుకు దక్షిణం రాచవేటి తాలూకా మడుంపాటి పొలిమేర చిట్టివే
లు తాలూకా. సూకనపల్లెవగైరా పొలిమేర్లసందున వుత్పత్తి అయి. రా
ళ్లవంక అనే నామధేయం. గలిగి వుత్తరం రెండు పరువులు. చిట్టివే
లు తాలూకా వత్తలూరి గ్రామం. పొలిమేర బాకిరేవులకొండకు తూర్పు
వుత్తరం. సాగివచ్చి పూర్వం యీ పర్వతంపైన యీ కొండకు తూర్పు.
వుటుపర్తి పట్నం అని వుండిన స్థలానకు పశ్చిమాన వుటుపర్తి మధ్య
లోకి వచ్చినందున వుటుపర్తి యేరు అనే నామాభిధానము కలిగి
వుత్తరాభిగమని అయి. రోడ్లమడుగు గండిబావానదిలో సంగ

మయ్యేన స్థలాన్కు. పశ్చిమం. యీ పుటపర్తి. నదికి వుత్తరం. రొళ్ల
మడుగు అనే గాలుమం కలదు.

ఈ గాలమానకు వుత్తరం గావున్న బాహూనది. యొకరు వుత్పత్తి
౹౹ గాలుమానుకు. పశ్చిమం. ఆమడ గుర్రకొండ తాలూకా. తిమ్మప్పసముద్రం.
వానిస సముద్రం గాలుమాందుల చెరువుల మరువనం. నుంచి. పూర్వభా
గమిని అయి. వచ్చే మార్గంలో బిల్లరవంకలు సహా కలసి రాచవేటి తాలూ
కల కడ సిద్ధేశ్వరస్వామి దేవాలయం. దక్షిణభాగమందు. వెల్లిరాయ
వరం గాలమానుకు. దక్షిణభాగమందు. రాగా దక్షిణం. ౧ ఖ-ఆమడ
దూరాన వుంగమారి తాలూ. ఆవులపల్లె గాలమాన వుత్పత్తి అయి వుత్త
రాభిగమిని అయి పింఛేరు అనే నామము కలిగి రాయవరానుకు ద
క్షిణాభాగాన వచ్చి పైన వాలసిన బాహు నదిలో సంగమం అయి. రాయ
వరం గాలుమంలో చెల్లెకావలిపల్లెకు వుత్తరాన వుండే తమటం బోడు.
మొద్దుకొండ అనే పర్వతము. శేషాచల పర్వతము నలియమైన
టువంటిది. పర్వతము భేదించి. పర్వతమధ్యమున కొంత దూరం
వుత్తరం కొంత దూరం తూర్పు సాగి వచ్చి రొడ్డమద్దుకు వచ్చిన దం
దున రొళ్ళమడుగు ఘుండి అనే నామము కలిగినది. రాయవరం గాలు
మం మజరా కావలిపల్లెకు రొళ్ళమద్దుకు సందున గాలమము వుండ
70 దాన్కు. నదీతీరమున స్థలం లేదు. రొళ్ళమడుగుకు తూర్పు పైన వాలసిన
పుటపర్తి నదిలో సంగమమై వుత్తరం. పర్వతములు భేదించుకొని
యీ రొళ్ళమడుగు గాలమం మజరాలపైకి భూమి వున్న పల్లెలు గడ్డలు.

అనుకొని పర్వతములమధ్య రాచవేటి సీమనుంచి వచ్చె చెయ్యేరులో బాం
డ్లగుంటుపల్లెవద్ద సంగమమయి. ఆగ్రామాదుల మజరాలకు కాలువలు
అయి. పులపత్తూరుగ్రామం మజరాలు. నదీ కాలువలు పారి పూర్వో
భాగమిని అయి. శేషాచలపర్వతాలనుంచి వచ్చె గుంజన అనేనది. పొత్త
పిగ్రామంవద్ద సంగమమయి యీ రొళ్ళమడుగు గ్రామాన్కు. అయిదు
ఆమడ సో మెశలవద్ద పినాకినిలో సంగమమవుతున్నది. పడమరరాయ
వరం ఆదిచేసుకొని రొళ్ళమడుగు పరియంతరం. పర్వతములు సరు
సుకొని నదివస్తూ వున్నది. రొళ్ళమడుగునుంచి పులపత్తూరు పరియం
తరం. స్వల్పవుభయ పార్శ్వము..... స్థలం విడిచినదిపోతున్నది. పులప
త్తూరు తూర్పున పర్వతములు నదికి యెడమభాగాన వున్నది. గనుక స్థ
లాలు. విశాలంగా వున్నవి.

^ పూర్వం యిప్పుడువున్న రొళ్ళమడుగు గ్రామానికి దక్షి
ణం పర్వతంపైన ఆమడదూరాన బొందరాయలనాడు పుటపర్తి అనే
పట్నం వుండెను. ఆపట్నానకు చుట్టూ కోట వెట్లువుండేది. ఈపట్నా
నకు దక్షిణం. వత్తలూరు. యీ రొళ్ళమడుగు గ్రామం పొలిమేరలు. దం
డుకురువ అనే కొండకు దక్షిణం. రణమండలమనే వెట్లు కలవు. ఆపట్నా
న్నుంచి కొండదిగే. యెనుగులు నీళ్లు తాగడానకు. బాహునదికి రావడా
నకు. కొండదిగడానకు. సోపానాలు చేయించినారు. గనుక యీగ్రామా
నకు రెండు పరుగుల దూరాన అంధఘురి అనే పేట అనుకొని యెనుగుల
మెట్లు శల అనే నామధేయంగా పిగివున్నది. యీపట్నంలో వున్న బాకల

వాండ్లు యీ పట్నానకు ఆగ్నేయం. మూడు పరువుల దూరమున వత్తలూ
రిపాలంలోని సింగమేదిపట్నమనేది. వుండగా అకరుడ వున్న బాకల
వాండ్లున్ను వస్త్రాలు వుతకడానకు యీ వుటుపర్తి పట్నానకు
మూడు పరువులు పశ్చిమానకు వచ్చి వుతికే వారు. గనుక అందు
కు బాకేరేవుల కొండ అని వాడుతున్నారు.

ఇప్పుడు వున్న రాళ్ళ మడుగుకు తూర్పు పశ్చిమం బాహూ
నదిలో వుత్తర వాహిని అయివచ్చే స్తలంలో పరువు నతోటున
తోనె వుండగా. ఆ పెరతి సేనిమిత్తం యానాదులు యిద్దరు అన్నదమ్ములు
వీరిలో దుప్పట్లు కయీ ముగ్గురు ఆతోన పెరతియ్యడానకు పోయినంత
ట ఆపెటు గొప్పది గనుక మొగవాండ్లచేత అసాధ్యమై ఆ ఆడబిన్నది.
నేను తీస్తానని చెప్పి మీదుగా దిగి పెరతోనె తీసినందున యీ వుభ
71 యులకు అసాధ్యమైనటువంటి పని ఆడదానిచేత అయినది. అని రోషం
వల్ల చెట్టె తేరుకొని నంత ఆ డదానిల వడానకు ఆధారం లేకనదిప్రవా
హం. లోపడి అకరడనుంచి. కొట్టుకొనివచ్చి. బాహూనది వుటుపర్తి నది
సంగమం. గడ్డను వచ్చి. అకరడ యానాది వాండ్లయిండ్లు వుండగా అకరు
డ బియ్యం రాతిరాళ్ళు పోసి దంచుతూ వుండినంతటులు ఆ అన్నదమ్ము
లు వుభయులు చూచి యిది బ్రతికినది అని. ఆ రాతిరాళ్ళు దానిమె
డను కట్టి వుటుపర్తి మడుగులో తోసినందున ఆ యానాది బిన్నది మరణా
న్ని పొందెను. ఆ మడుగుకు రాళ్ళమడుగు అనే నామాభిధానం గలిగినది. లో
గడ యీ యానాది (ఆడ) బిన్నది. తోనె తెరతిసేటప్పుడు. చెట్టి తెగిన పడి

నస్థలానకు అందచెరిపేటు అని వాడుతున్నారు.

ఈప్రకారం పైన వ్రాసిన పుటపర్తి పట్నం కొన్ని దినాలుకు పాడు అయినదిగనుక ఆ స్థలం పాడు అయినది. ఈ రొళ్ళమడుగను వుత్తరం బాహూనదికి దక్షిణం. ఆ పట్నం పాడు అయినప్పుడు. కొందరుజనులు యిండ్లు కట్టుకవుండినందుచేత గ్రామానకు రొళ్ళమడుగ అనే నామధేయం గలిగినది. ఆ పుటపర్తి పట్నం పాడుపడిన స్థలానకు. పుటంగెర్లెలు అనే నామధేయం గలిగె భూమి సాగు అయి. రొళ్ళమడుగ పొలిమేరలో అణకువ అయివున్నది.

12 తర్వాత యీ స్థలం. పర్వత ప్రాంతం అరణ్యంగనుక వుత్తరాదిబందరుతట్టు నున్న యాకర్లు అనేయింటి పేరుగలిగిన సదాశి.. శ్రీవం. బసవశంకరబిరుదు. యర్రమనాయడు అనే వాడు. యీ స్థలమున చేరి. అగ్రహారం అనుభవించే వారిని చోరోపాయము వల్ల నిల్వనియ్యక తాను వుపద్రవం చేసినట్లు తెలియకుండా వుపద్రవం. చేస్తూ వున్నందువల్ల. అగ్రహారికులు గ్రామాన వుండడానకు. అసమర్థులైరి రాయవరంలో నేవుండి. ఆ గ్రామం అనుభవిస్తూ వుండిరి. తర్వాత మరికొన్ని దినములకు యీనాయుడు కృష్ణదేవమహారాయుల వారి వద్ద విజయనగరానకు యీయర్రమనాయడు. పోయి కనిపెట్టుకొని వుండేటప్పుడు రాయలవారు తిరుమలయాత్రకు పోతూ యీమార్గాన వచ్చి నదిగడ్డన దిగివుండి యీ స్థలంలో చోరవుపాధిలు జనులకు. సంభవించకుండా వుండడానకు

గానుయీయక్రమనాయక్ని వెంబడి వుండగా యీమార్గం కాపాడమని.
సెలవుయిచ్చినందునయీయక్రమనాయడు రాయలుతిరుమలకు సాగిన
పిమ్మటయీనాయడు రొడ్లమడుగు ఉత్తరాన బావునదికి తూర్పు.
కోటరాతినికాంచెపాటి వికట్టుకొని అకరడ యల్లమ్మఅనేశక్తి దేవాల
యంకట్టించి. ఆశక్తియులవేల్పు దేవరగాపూజచేసుకొని యీగాల
మంత్ర ప్రబలంచేసి తాను జాగీరు అనుభవిస్తూవుండిరి. యీయక్రమ
నాయనికొమాళ్లు

౧ రామినాయడు ౧ తిమ్మనాయడు ౧ బోడినాయడు.

అంతుముగ్గురు. యిందులో రామినాయడు అనేవాడు. విభాగం
అయియీకోటకు దక్షిణం రొడ్లమడుగువద్ద కొన్నియిండ్లు వుండగా అ
73. కరడతాను నివిచెను. తిమ్మనాయడు బోడినాయడు ఉభయులు విభా
గాలు అయి ఆకోటలోనే వుండిరి. మరికొన్ని దినములకు కోట విడిచి
ఆరామినాయడువున్న రొడ్లమడుగును చేరిరిగనుక కోటపాడు అయి
నది. ఆరామినాయనికొమారుడు భైరినాయడు. బోడినాయనికొమా
రుడు చిన్నమనాయడు. ఆముగ్గురిలో చిన్నమనాయడు ప్రబలుడై యీ
గాలమంత్రం అమరంమూడుపాళ్లు పంచుకొని కనుమలో కావలి అనుభవించు
కొని వుండేవర్తకులు భారామార్గం దేశాలవారు. తాము యీమార్గాన
వస్తూపోతూ బారరవుపాధిలేక వుండగలందులకు గానుశాలివాహన
శకవరుషంబులు ౧౪౮౩ అగునేటి విజయ సం॥ జేష్ఠ శు ౬ ఆదివారాన
రాచవేటి వీరేశ్వరుని ముఖమంటపంలో మహానాడు దేశాలవారు

శెట్టి పెకలంద్రులు. వారిసీయిచ్చిన తెనుగు తామ్రశాసనం పలకలుమూ
డు. అందుల అన్వయం. యీ చన్నమనాయనికి మార్గంకా పడజాలక
గాను. రసవర్గం పెరికె ౧ కి ౬॥౦. దోవసం పెరికె ౧ కి ౬।౦. యెద్దుపెనకు ౧
దూడినగ ౧ కి ౩ ౧. యీప్రకారం. మఘ నిర్ణయం చేసియిచ్చి యిందు
లో బూరభయాలచేతగాని అవాంతరాలచేతగాని సామ్యసంబం
ధాలు. పోతే అందులో అర్థం వీరు యిచ్చేలాగున నిర్ణయం చేసి వ్రాసి
యిచ్చినారు. ఈతామ్రశాసనంలో శకానుక విజయ. స॥. అని వ్రాసి
వున్నది. ఈశకానుక విషసం॥. వుండవలెను.

ఈప్రకారం అనుభవిస్తూ వుండిరి.

తరు. చిట్టివోలు. సంస్థానీకులైన మట్ల తిరువెంగళనాధరాజువారి
ప్రభుత్వంలో తిరువెంగళనాధరాజుగారు. కందమ్మవోలు. మీదను.
దండుయెత్తిపోయి వుండగా. యీనాయండ్లు వెంబడిపోయివుండినందున
యధాప్రకారం వీరిగ్రామం. వీరికినడిపించిరి. తదారభ్యం మట్లపెదవెం
కటరామరాజు ప్రభుత్వం సరికి రామినాయని యల్లమనాయనికొ
మారుడు తిమ్మనాయడు కొమారుడు. యెదమనాయడు. చిన్నమ
నాయుని కొమారుడు. మోఘరాణినాయడు. యితనికొమారుడు వోబ
ళినాయడు. వీర్లకొన్ని దినాలు గ్రామం. జాగీరు కొన్నిదినములు నడి
పియీమట్లపెదవెంకటరామరాజు వారిప్రభుత్వంలో రాళ్లపుడుగ
మజరాలు. సహా యెద్దు ౧ కి అపరంజి ॥౦ యాభై చకరలు యిచ్చేలా
గున నిర్ణయం చేసినారు.

తఝ. మట్ల అప్పయరాజుగారి ప్రభుత్వంలో గ్రామం జప్తీ చేసిరి.
74 యీనాయండ్లకు కొంత భూమి యినాముతి చెప్పి గ్రామంకనుబడి
అయినప్పైకం. మట్లవారి దివాణానుకు. చెల్లుతూవుండెను. తదారభ్యం.
జారామార్గం. రుసుము మాత్రం వీరికి నడుస్తూ కుంపిణీప్రభుత్వం.
దుర్మతి. సం॥. లో. వీరికి నడిచే రుసుము. జప్తీ అయినది. పైనవదలిన
యినాముతి భూమి మాత్రం. నడుస్తూ వున్నది. ఈనాయండ్ల వంశీ
కులు. యిప్పుడువున్నవారు.

౧ రామినాయని వంశీకుడు బసినాయడు

౧ యదులనాయని వంశీకుడు యెదులనాయడు.

౧ పెంపూరినాయని వంశీకుడు పోబళనాయడు.

-3 ఇందులో మొగలాయివారు. కడపసుబా చేస్తూ వుండ
గా ప్రమాదీచ. సం॥లో మట్లవెంకటరామరాజుగారికిన్ని యిత
ని తమ్ముడు. మట్లవెంకటరాఘవరాజుగారి . విరుద్ధమై వెంకట
రాఘవరాజు కొందరుపాళెగాండ్లు చేర్చుకొని బిట్టివోలు. తాలూ.
లో కొన్నిగ్రామములు. దోచినప్పుడు యీరోళ్లమడుగు మొపూరినా
యడు బొడుగుంటపల్లె వగైరా దోచియిండ్లు కాలబెట్టి కొందరుజ
నులను సంహరించినారు.

ఈ గ్రామాన వున్న దేవాలయాలుకు నడిచే మాన్యాల వివరం.


౧ దిగువరోళ్ల మడుగులో వుండే యల్లమ్మకు చేను కుంచా
గాయితికు 3 అంతుకు ౭ మడిగెలు అంతుకు ౬

పెదశలగొందిలోవున్న మల్లికార్జునస్వామికి చేనుకు ౪ మడిమాగ వుభయం ౩

ఈగ్రామం పొలాన పండేది

౧ సజ్జలు ౧ జొన్నలు ౧ రాగి ౧ వులవలు ౧ పొగాకు ౧ వర్రివం కి అనేది. యర్ర బియ్యం ౧ ౪ మిదాలు స్వల్పం. ౧ జలాదిలో అరి టి తోటలు తమలపాకులు. అమ్మేది కలదు. స్వల్పం - ౧ నూలు స్వల్పం

75 ఈగ్రామ మదుగు నాయండ్ల వంశావళి ముఖ్యమైన వారి పేర్లు



ఇవిగాకవీరి అన్నదమ్ములు పెద్దయపిన్నయ కొమాళ్ళు కొం దరువున్నారు.

ఈగామానికి చెల్లే మజరాల వివరం

౧ గ్రామానికి వుత్తరం ఫూర్వ్యం. యాకరి యర్రవునాయడుక ట్టిన కోట శిలమై పోయి వుతరువాత అందుకు పడమర పెద్దపూ రు అని నామధేయం వుండేది. రొళ్ళమడుగుకు దిగువ వున్నందున దిగు వరొళ్ళమడుగు అని వాడుకనలకొండ అనే గొల్లవాడు పెద్దకాపు అయివున్నందున నలకొండు వారిపల్లె అనిన్ని దిగువరొళ్ళమడుగు అ నిన్ని వాడుక కలదు. లెఖ్ఖలలో నలకొండువారిపల్లె అని వ్రాస్తున్నారు. యిందుకు యెటికాలువ వున్నది.

౧ యిందుకు పశ్చిమం యేటికి పశ్చిమం. గొల్లవాండ్లు వుండినందు న గొల్లపల్లె అని నామం కలిగినది.

76 ఇందుకు యీశాన్యం. ౮౦ యేండ్లనాడు బాలరాజు అనే రాచ వాడు వచ్చి ఆస్తలాను మజరా గొల్లపల్లెకు తూర్పు తలపరశ చేసి కాలువ తవ్వించి పొలం యేర్పరచి. పల్లె కట్టినందున అందుకు బాల రాజుగారిపల్లె అనే నామం.

౧ ఇందుకు వుత్తరం అనాదియ్యం వడశలగొంది అనే మూలకో నవున్నందున అకరడగ్రామం కట్టించి. వడిశలగొంది అనే నామంక లిగినది.

౧ ఇందుకు పశ్చిమం యేటికి పశ్చిమం. మడుగు వుండి ఆ మడుగు న జాలగబెండు. విస్తారం వుండగాను. ౧౦౦ యేండ్లనాడు రాచవాండ్లు వడిశలగొందిలో వున్నవారు ఆమడుగు పూడ్చించి జాలగపాళెలు

నరికించినదికాలువతవ్వించి.స్థలంయేర్పరచి.రాచవాండ్లు పల్లె
కట్టించిన చౌత జలాది అనేనామంకలిగినది.

౫ కసుబా రోళ్లమడుగు లూకూడా ౬

ఈమజరాలలోవున్న భూమికుంపిణీ ప్రభుత్వం.రక్తాక్షిసం॥
మున బాహునదివెల్లువవచ్చి కొంతసాగుభూమి కొట్టుకపోయిపో.
యబావి అయినది కాలువలుసికస్తు అయివుండగా. కుంపిణీవారుస్వకం
యిచ్చి తవ్వించినారు.

ఈగాలమానవుండే ధర్మవనాంతరాలు.

౧ రోళ్లమడుగు తూర్పుయిప్పుడువుండేబసినాయని తంద్రి
తాతినాయుడు.అనేవాడు ౧౦.యేండ్లనాడు.వేయించిన చింతవే
రేడివనం

౧ ఇందుకు వుత్తరం.మజరాబాలరాజుగారిపల్లెకు దక్షిణం౧౦౦
యేండ్లనాడు అయితాపెరుమాళ్లు అనేకోమటివాడు వేయించిన
తాటివనం

77 ఈకొండలోవుండేకనములవివరం

౧ రోళ్లమడుగుపడమరనుంచి రోళ్లమడుగు గండిపడమరసీమ
నుంచితూర్పువచ్చేమార్గం.నదిదాటియల్లమకొండకుతూర్పుశ్రీ
రంగరాజుకనుమ అనినామం. . . . .

౧ తూర్పుదేశాన్నుంచి రాచవేడు(రం) కొండసీమలకుపొయ్యే
కాలువనడవుట్టుంగి బైలుమార్గాన పొయ్యేది. మొగదలకనమమార్గం

౧ యల్లకొండ శ్రీరంగరాజుపాలెంకనమకు వుత్తరం. బి
ట్టివాలు తూర్పుసీమనుంచిరాచవేటిసీమకు పొయ్యేదియల
యలకిశకనమపెరికలమార్గం.

౧ ఇందుకువుత్తరం తూర్పునుంచిరాచవేటితాలూ. పొ
య్యేదిసానిపాయనుంచిపొ. య్యేదిసానిపాయకనమ. పెరికె
లమార్గం యిక్కడ పడమరవున్న కొండపేరుతుమ్మకోనబోడు.
దిగువరోళ్లమడుగుకుపడమరవుండేది. మేళ్లకొండ

౩ ఇదిగాకసానిపాయకనుమను కలిసేది తూర్పునుంచి వ
చ్చేది జలాదికనమపెరికెలమార్గం.

ఈకొండలలోవుండే విశేషవృక్షాలు.

౧ చందనం, స్వల్పం	౧ మజ్జి	౧ మోంది
౧ సారెపప్పు అయ్యేది	౧ మొదుల్గ	౧ నగరగంధం
స్వల్పం, సానిపాయలోవిస్తారం	౧ రేల	చత్ర వాసన
౧ వేపి	౧ తంగేడు	అనేదిలేదు.
౧ బికిల	౧ బందారు	
౧ చంద్ర	౧ బొకరేగి	
౧ పరికి	౧ యర్రపాలుడు	
౧ యిప్ప	౧ వెలమ	
౧ దేవదారు	౧ మద్ది	

౧ టేకుస్వల్పం పనికివచ్చేదికాదు. ౧ మారేడు

ఈ పర్వత ప్రదేశమున తోనే విస్తారం అయ్యేది కలదు. అ
యితే పోటలలో తోసేది. .... తప్పితే వస్తాయి. ఇకట
78 డబుత బెంబువాడు వున్నాడు. వాడు సేద్యం చేసుకొని జీవనం
చేస్తున్నాడు.

ఈ పర్వత ప్రదేశంలో వుండే విశేషమృగాలు.

1 పెద్దపులులు 1 చిరతలు 1 పందులు 1 కణుతులు
1 ఎలుగుగొడ్లు 1 గండంగులు 1 కోతులు.

ఈ ఆకొండమదుగుగట్టమానికి తూర్పు జరుగుమలలో
యినుము అయ్యే రాళ్లు కలదు. ఆ రాళ్లుతె బ్రిపొడి చేసి మూసలో
వేసి వుంటితే. నాల్గు ఝాముల్లో దిగుతున్నది.

ఈ ప్రకారం వాలయించినవారు.

3 నాయకులు
1 బసినాయుడు
1 యుద్ధమనాయుడు
1 ఓబళనాయుడు

3 పెద్దయకొమారుడు. సిద్ధపనాయుడు.

ఇప్పుడు యీ ముగ్గురు గారు వుండు యిజారా చేసినారు.

1 కరణం వెంకటాచలం

బటారోస్తుం. జిలాయిసంన్న గాగ్గా యిసవిదరియా
పి. నారాయణరావు మొతస్పది.

79 ఈరోళ్ల మదుసగలమాన్యానికి తూర్పు - పడమర దూరమున కసమదినువ బిట్టివోలు తాం. పొలిసము త పోత్రపేనాటిలోని మౌజే శ్రీరంగపాళెం కైఫీయతు.

పూర్వం శ్రీరంగరాజు అనేరాజుకు యీగ్రామం అమరంగాయిచ్చి యీస్థలం పర్వతప్రదేశంగనుక అకరడ తన పేరిట శ్రీరంగరాజు పాళెం అని కట్టించి కొన్నిదినములు అనుభవించి అంతట మట్లవారు కట్టుకొని జప్తీ చేసిరి. ఈశ్రీరంగరాజు యీపాళెం కట్టించినప్పుడు ఈ యీపాళెనకు తూర్పు పడమర దూరమున తన పేరిట శ్రీరంగపురమని కట్టివుండిన్ని. తానే అనుభవిస్తూవుండెను. మట్లవారు జప్తీ చేసినప్పుడు బలివర్మలుకు అగ్రహారంగాయిచ్చివుండి మట్లవారు మల్లాయిది పాళెం స్థలంగను కనగరి కట్టుకొని శ్రీరంగరాయపురం జగతాపిరాజులుకు అమరంగా నడుస్తూవుండగా ఆ బలివర్మజికి ఆ శ్రీరంగపురం అగ్రహారంగాయిచ్చివుండిరి. ఈశ్రీరంగరాజు పాళెనుట. వాయువ్యం చవి విందల వేసివున్నందున అది ఒకమజరా అయినది. మరి కొన్నిదినములకు శ్రీరంగరాజు పాళెం గావుండేది. బలపడికాపులు మాత్రం పైరు చేసుకొనివున్నారు

ఈగ్రామ మానవుండే వసాంతరాలు.

౧ గాలమానకు వుత్తరం మట్లకొమంతరాజుగారునాటు
యాంభైయెండ్లనాడు చింత వేప. మామిడి. మద్దివనం.

౧ ఇందుకుదక్షిణం అపరచింతలచలపతిరాజుగారు
యనభై సం।।నాడు. కుంటకట్టించి. చింత. వేప. నేరేడువనం

౧ ఇందుకువుత్తరం యిరువై సం।।నాడు పాకనాటి
.కాపునల మాయు వెంగన్న వేయించిన చింత నేరేడు మామిడివనం.

౧ ఇందుకు దక్షిణం గాలమం రెడ్డితనము చేసే వెంకట
రెడ్డి తండ్రి జంగమరెడ్డి యిరువై సం।।నాడు వేయించిన చింత
వేప. రాగివనం.

80 ఈగాలమానవృండే.

౧ ఈగాలమానికి పడమర శ్రీభాగాదేవమ్మశక్తి మాన్యం చేసు
కుంటు మట్లవారిప్రభుత్వం లోతిరునాళ్లకు గ౩ ౬ పండుగవ
రాలు. గ౧౯ వుభయం ౭. ఈప్రకారం మట్లవారిప్రభుత్వం
వరకు నడిచి కుంపిణీప్రభుత్వం మాన్యం మాత్రం జారీచేసి కడమ
జప్తిఅయినది. ఈగాలమం చెటా మార్గం గనుక పడమరనుంచి తూర్పు
వచ్చేవారు తూర్పునుంచి పడమటదేశాలకు పొయ్యేవర్తకులు రస
వర్గం గాని కి అపరం ౫౯... జులుకి. ౯ - యీప్రకారం మట్ల
వారిదినం వరకు నడిచినది.

ఇందుకు మరుసంవత్సరం చింతమానయ్య సరునాథుడు.
నడిచే మాన్యం చేసుకు ౩ నడుస్తున్నది.

ఖిలమైన దేవళాలు. ఆంజనేయులు. యల్లమ్మ దేవళం.

ఈగ్రామం పొలం పండే ధాన్యాలు. జొన్న, రాగి, కొఱ్ఱ, బా
మ, వులవ, కంది ఆరుక బరిగె

ఈగ్రామాన్ని పరివేష్టించివుండే కొండలలో భిన్ననా
మము గలిగిన పేర్లు గ్రామానికి దక్షిణం. అయినతన. కొండల
నేది. ఆ కొండపైన శ్రీ వెంకటేశ్వరుల పాదాలు వున్నవి. అయి
తన అనే భక్తుడు పూజచేసుకుంటూ లోగడ వున్నందున అయి
తన కొండ అనే పేరు కలిగినది. ఇందుకు పరమటు కదిరబోడు
అనే కొండ ఆ కొండ మీద పెద్దపులి కదిరయ అనే వాడ్ని చంపి
నందున కదిరయ బోడు అనే పేరు. ఇందుకు పరమటు గాడిదె
న బొల్లు అనే కొండ. ఆ కొండల నడుమ గాడిగాదొన వున్నదిగ
నుక గాడిదొన బొళ్ళకొండ అనే వాడుక. గ్రామానికి పరమ
టు పిల్లగోవుల కొండ అందు పయిన వెదుళ్ళు వున్నవి. ఆ వెదుళ్ళు
పిల్లగోవులుకు పనికి వచ్చేదిగనుక పిల్లగోవుల కొండ అని వా
డుక.

ఇందుకు దక్షిణం. తూర్పు దేశాన్నుంచి పరమటికి పొయ్యే
భారి మార్గం కనుక పాళెంకనమ అని పేరు.

81 ఇందుకు దక్షిణం. ఈ. చిన్నయెల్ల కొండ యిందుకు దక్షిణం
తూర్పుదిక్కున ధనం తీసిన కొప్పు. ఈ కొండన లోగడ బైరాగు
లు ధనం తీసుకొని పోయెదిగనుక ధనంతీసిన కొప్పు అని పేరుగ

విగెనది   ఇందుకు తూర్పు మంగలవాండ్ల పల్లె వుండెను గనుక మంగలబోడు అని పేరు.

ఈ కొండలమీద వుండే విశేషవృక్షాలు.

సన్నపాటివి. చందనం. వేపవి. అల్లి బేర. చేకిరేణు తుమ్మ తూంకి రేలశాలు.

ఈ పర్వతములో వుండే విశేషమృగాలు

1 కుందేళ్లు 1 పందులు. 1 తోడేళ్లు. 1 చిరతలు 1 పెద్దపులులు. యెలుంగొడ్లు

1 నలమారురామిరెడ్డి అనే రయితు. — వెంకటరెడ్డి

1 కరణం గరుడాచలం

2

82 ఈ శ్రీ రంగరాజుపాళెనకు యీశాన్యం. — పరువులదూరమున బిట్టివోలు. తా॥. పొదిసమ్మతు. పొత్తపినాటిలోని మౌజే ఆకెపాడు గ్రామమునకై ఫియతు.

π

1   పూర్వమందు బోడరాయల ప్రతిష్టితంబైన శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం కలదు. అక్కడయీ దేవాలయానకు తూర్పు భాగాన ఆకెన అనే కిరాతకుడు బోయవాలంవాడు పాలెంకట్టుకొని వుండెను గనుక గ్రామానికి ఆకెపాళెము అని

నామధేయంకలిగినది. ఈదేవాలయమువద్ద అరవగ్రంధాక్షరశా
సనంవున్నది అవివహోలోననఖలు. వ్రాసినాను. దానిఅన్వయముమా
కుతెలియలేదు. అదికొన్నిదినములకు పడమరసాకి బండముల్లా
రు. ఆతట్టునుంచి పాళెగాండ్లు వచ్చియికరడయుద్ధముచేసి పాళెం
కాలపెట్టిరి. ఆయుద్ధముయికరడను అయి. యికరడనుంచిపడమ
ర౼ పరువులదూరమునగుట్టలకనుమ వద్దయుద్ధమై అకరడ
యీయుద్ధములో మృతమైనవారిశిరస్సులు. గుట్టగాపోసువేసి
నందునగుట్టలకనుమ అనేనామధేయంగలిగె. ఆకనమనుపడమ
రరాచవేటిసీమకు మార్గంపోతూవున్నది. ఈగ్రామం యీయు
ద్ధముసంభవించకతపూర్వం. గొప్పపాళెమనిపించుకొని వుండ
గాపయికముకాబట్టి బావడివద్దమున్నూరుమందికాపులు నిత్యా
పయికంచెల్లించేటందుకు. వచ్చేవారుఅనిన్నియీగ్రామంలోవున్న
కాపులు. యీగ్రామానికినైరుతిమూల ౧॥ పరుగున్నరదూరమునకొం
డదిగివచ్చినార్ల చేనుపెదార్ల చేను. అనేనామంకలిగినభూములుసాగు
జేయడానుకు-ముదకిలుకట్టుకొనిపోయ్యేటప్పుడు. అకరడపర్యా
తముసాంప్రాయముగనుక బోరవుపాధులుగనుక ఆకాపులవెంబడి
యీపాళెములోవుండేకొంతమంది ఆయుధాలతోనుండాపో
య్యేటప్పుడుకొమ్మువాడ్లుయీగ్రామానకుపడమరగుట్టలకొ
డపైనకొమ్మువాడ్లువుంచి పడమరతట్టునుంచిబల్లరపాళ్ళాలవా
రువచ్చేజాడ అగపడితేకొమ్ము పెట్టుమనిచెప్పివుండిరి. ఆకొమ్ము

వాడు పరాకు అగునిద్ర పోయినందున పడమటి తట్టునుంచి పైన వారసి
న పాళెగాండ్లు వచ్చియీ పాళెములో యుద్ధము చేసి గలమంకాలచె
ట్టి తిరిగి పరమటికి పోయ్యేటప్పుడు. కొమ్మువాడు యచ్చరికె కొమ్ము
పెట్టెను. ఆ మదకలవద్దవున్న మంది గలమంతట్టు చూడగా తుపాకి
మొదలయిన వేట్లు విని గలమంకాలచెట్టిన పొగచూచి అడ్డంగా పడ
మరబావునదివద్ద యుద్ధము. చేసి గుట్టలకోనము వద్ద మరణాన్ని
పొందిరి. అంతటయీ ఆకెన పాళెము పాడు అయినది. అనిస్థవేకు
లు. వాడుతున్నారు. యిక్కడవున్న దేవాలయములు మన్నాశిల
పడిపోయినది.

౮3 ౨ తరువాత మరికొన్ని దినములకు కొందరు కాపులు యీస్థ
లమున చేరి యిండ్లు కట్టుక భూమి సాగు చేసుకొని వున్నందున గల
మానికి ఆకెపాడు అనే నామం కలిగినది.

3 తరువాత శ్రీ వీరప్రౌఢ దేవరాయలు పృథ్వీరాజ్యము చేయు
చుండగాను శ్రీమన్మహామండలేశ్వర జగతాబిబాచిరాజు తి
ప్పయదేవచోళమహారాజులుం గారి కుమారుడు అనిశకవరుషం
బులు. ౧౩౭౬. అగునేటి ఆనంద సంవత్సర పుష్యశుద్ధ ఆదివారం పు
ణ్యకాలమందు. శిలాశాసనం వేయించినారు. ఆశాసనం ప్రథమభా
గం వకతునకమాత్రం గల మానికి తూరుపు బాకలివాని బాగా
యుతిలూటలులో వున్నది. అంతే భాగము రాయిపోయినది. గనుక
చేసిన ధర్మము తెలియలేదు. అయితే జగతాబివారికి యీ గలమన

డిచిపుండునను.

4 మరికొన్ని దినములకు శ్రీమన్మహామండలేశ్వర మిాసరగం
డకడారిసాళువ సాళువనరసింగరాయమవారాయల కొమా
రుడు యిమ్మడినరసింగరాయమవారాయలు. సకలసేనాధీశ్వర
సామ్రాజ్య హస్తుండై విజయనగరమందు రాజ్యము. పరిపాలన
చేస్తున్ననరసానాయకవడయలు. ఆజ్ఞ ప్రతిపాలక తొండమండల
స్థాపనాచార్య ఆదివంశావతార వాళపందివిగోత్రిద్నపుండై
యుండి కోటరాజధానింగాను. సిరివాళ్లసిద్ధపటంసహా పొత్తపినా
టిరాజ్యాలు యేలుచున్న సన్నపనాయని చెవినాయనింగారికొ
మారుడు. పర్వతనాయనింగారు తనకు సిద్ధపటం స్వాయిగాను. సక
ల పొత్తపినాటిసీమ ఆజ్ఞపాలనం చేస్తూవుండి తిమనాయంకరాన
కు చెల్లే పొత్తపినాటిరాజ్యములోని ఆకెంపాడు అనే గ్రామమున
రసానాయంకవడియలకు పుణ్యముగాను నెలందలూరిబొక్కనా
థదేవునికి పాత్రత: కాలదత్త్విదసం అవసరానకుసమర్పణార్థ ఉ
దకదానధారాపూర్వకంగాను అష్టభోగతేజస్వామ్యమై సర్వా
మాన్యముగాను ధారబోసి యిచ్చిన వివరము. ఆగ్రామానకుతూ
ర్పునకు రెడ్డిమ. రెడ్డిపాపిరెడ్డి అనమేరగానున్న పరమటికిగుం
డాలభావి ॥ మందపల్లె వం.. దూపతిప్పసరిలకొండ పడమర
విరాతిగుంటు సరసుకొని ఆకెంపాటిపావిమేరగానున్న దక్షిణానకు
84 మంగలమెరము. కాకర్ల కొండ నడుమబావిసంధ్లుసరసికొని

సుబ్బరాయని కుంటకు తూర్పు తిప్ప మెరగా నున్న వుత్తరానకు వాట్లు
గంగువూట్లు జువ్విమాను గెరుసు నారగానున్న. అయినయల్లచేతు సీమాం
బుట్టిన సకలసువర్ణా దాయ. ధాన్య ఆదాయాలు. గలంత పట్టున్న ద
ర్మోదన పట్టెలు ౼ంకి. బియ్యియె నిమిది. ముంతలు పెరుసునాలుగు
ముంతలు నెయ్యి అరముంతెడు. గంధం అరపలిమెడు. వక్కలు పది.
ఆకులు యిరువై. శాలివాహనశకవరుషంబులు. ౧౪౨౩. అగునేటి
దుర్మతిసంవత్సర ఆషాఢశు ౧౦. సోమవారం పుణ్యకాలమందు. యీ
గ్రామానికి యీశాన్యమున రెండు పరువుల దూరమున నెలందలూ
రు గ్రామాన బూకటనాథస్వామి దేవాలయం. తూర్పు పెద్ద గోపురం.
వుత్తరపు తట్టున నిలువరాతి. కిశిలాశాసనం వేసి వున్నది. తదారభ్యం
మట్లవారి ప్రభుత్వంలో కొన్ని దినములు యీ గ్రామం నెందలూరి బూ
కటనాథస్వామి వారికి నడిచినది. మధ్య తురకాణ్యంలో జప్తి అయినది.
7 తర్వాత మరి కొన్ని దినములకు అపర బింతల. రామరాజు
వారి. కి మట్లవారి కొమార్తెను యిచ్చి వివాహం చేసి యీ ఆకెపాటి
గ్రామం. అమరంగా యిచ్చి వుండిరి. ఈ యపర బింతల రామరాజుగారు.
యీ గ్రామాన నగళ్లు కట్టుకొని వుండిరి. ఇతని కొమారుడు వెంకటరాజు
ఒకడు. చలపతిరాజు ఒకడు. వుభయులకును యీ గ్రామం నడుస్తూ
వుండగా. వెంకటరాజువారు. యీ గ్రామాన వుదకం మంచిది కాదని
యీ గ్రామానికి వాయువ్యాన పరుగు దూరమును బాహు నదీ తీరం
మందపల్లె. అనే గ్రామాన నగళ్లు కట్టించుకొని వుండిరి. చలపతి

85 రాజుగారు యికరడనేవుండిరి. ఈ వెంకటరాజుకొమారుడు. నారాయ
ణరాజు మట్లువారి పదుచును యిచ్చి పుల్లపుత్తూరి రేజింతల. బొడ్డుగుం
టపల్లెవగైరా యిచ్చిరి. ఈ చలపతిరాజుకు ఆకెపాడు వత్తలూరు నడు
స్తూవుండెను. ఈ యపరచింతల నారాయణరాజుకు నళ సంవత్సరంలో
మట్లువారికిన్ని విరుద్ధం అయినందుకు నారాయణరాజు చిట్టివేలు
సీమలో కొన్ని గ్రామాలు దోచికాలచేసెను. అప్పుడు యీ చల
పతిరాజుకు ఆకెపాటి గ్రామం. జప్తీచేసి వత్తలూరు. మాత్రం జారీ
చేసినారు. నారాయణరాజువారికి. పులపత్తూరు వగైరా గ్రామములు
నడుస్తూవుండెను. ఈ నారాయణరాజువారికి కైఫియతు మందపల్లె వు
ప్పుటూరు కైఫియతులో వివరంగా వ్రాసివున్నది.

~~ఈ గ్రామానికి చెల్లెమజరాల వివరము~~

౬ తరువాత మట్లువారి ప్రభుత్వంలోను. సుల్తాను ప్రభుత్వంలోను
న్నుమళ్లా మట్లువారి ప్రభుత్వంలోనున్ను. కుంపిణీ ప్రభుత్వం అంగీరస
సంవత్సరం వరకు సరకారులోనే గ్రామం నడుస్తూవున్నది.

ఈ గ్రామానికి చెల్లేమజరాల వివరము.

గ్రామానికి వుత్తరం యనభై సంవత్సరముల నాడు. చమర్తి. తిప్ప
రాజు అనే రాచవారు యిక్కడ భావి తవ్వించి తన పేరిట తిప్పరాజుపల్లె. అని
కట్టించెను

౭ ~~ఆకెపాటికి దక్షిణా లచ్చిరెడ్డికి అనే~~ పాకనాటి కాపు భావి
తవ్వించి తన పేరిట లచ్చయగారిపల్లె. అని కట్టించెను. యీ పల్లెల నాదిగ్రామం

౨ ఈపల్లెకు తూర్పు యీపల్లె గట్టిన మరి రెండు యేండ్లకు చను
క్తినారాయణరాజు అనేరాచ ఆయన భావితవ్వించి తన పేరట నారా
యణరాజుగారిపల్లె అని కట్టించెను

3 ఆకెపాటికి దక్షిణం. లచ్చిరెడ్డి అనే పాకనాటి కాపు. భావి
తవ్వించి తన పేరిట లచ్చయగారిపల్లె అని కట్టించెను. ఈపల్లె అ
నాదియ్యం

౪ ఇందుకు దక్షిణం అనాదియ్యం యీగాలమంరెడ్డి కరం. చేసే
గంగిరెడ్డి అక్కడ వుండేవాడు గనుక గంగిరెడ్డిగారిపల్లె అనే నామధే
యం గలిగినది యిక్కడనే గాలమ కరణాలు వుండేది ప్లవంగసంవత్సరం.
సుల్తాను యీదేశం కట్టుకొనేటప్పుడు. మట్లవారు దేశం విడిచి పా
86 వ్వేటప్పుడు యీ పల్లె కాలబెట్టిరి గనుక కరణం యింట్లో వున్నందున కా
పత్రాలు కాలిపోయినవి.

౭ ఇందుకు దక్షిణం నూటయాభై సంవత్సరములనాడు. అబ్బన
అనేవాడు పాకనాటి కాపు వచ్చి భావితవ్వించి తన పేరిట పల్లె కట్టించి
నాడు

ఇందుకు వుత్తరం కమ్మవారు పల్లె గట్టినందున యీపల్లెకు స్వామి
లాతు కమ్మపల్లె వున్నది.

౬ ఇందుకు పరమటు యనభై సంవత్సరములనాడు. పాకనాటి
కాపులు వగైరా. చెరువు కట్టివుండగా కట్టకింద పల్లె గట్టినందున కట్టకింద
పల్లె అనే నామం కలిగినది.

ఈగ్రామమునవుండేవనాంతరాలు.

౧ ఖసుబాకు దక్షిణము. గంగిరెడ్డివారిపల్లెకుఉత్తరము అరువై సంవత్సరములనాడు. యీగ్రామంరెడ్డితనంచేసే వెంకటరెడ్డితాతనారాయణరెడ్డివేసిన ధర్మవనము చింతమామిడి వున్నది. యిది ధర్మవనము.

౨ గంగిరెడ్డిగారిపల్లెకు పడమర అరువై సంవత్సరములనాడు. యీగ్రామంరెడ్డితనంచేసే వెంకటరెడ్డి తాతనారాయణరెడ్డి సరకారుజిరాయతీలోతోట యీతోటలో మామిడి టెంకాయ నిమ్మ కిత్తలి అరిటెయివి వున్నవి

౩ ఈతోటకుతూర్పు యాభైసంవత్సరములనాడు. పాకనాటికాపు చిన్నార్పగారి గెరదయ వేసినతోట జిరాయతీతోటలో మామిడి మినవాళ్ళకిరన చెట్లు పయినతోటలో వాలేసినప్రకారము వున్నవి.

ఖసుబాకు మజరాలు తగ్గెరం భావి భావి దగ్గర నాలుగు అయిదు రాగి యాప వున్నవి.

ఈగ్రామంభూమిలోపండేధాన్యాలు.

౧ వరివంకెలు సప్పిల్లము ౨ జొన్నలు ౩ రాగులు ౪ కొర్రలు ౫ సజ్జలు ౬ వరిగెలు ౭ సాములు ౮ ఆరికెలు ౯ వులవలు ౧౦ కందులు ౧౧ మిర్చాము ౧౨ పొగాకు ౧౩ వంకాయలు.

87 దేవస్థలాలు

శ్రీవేణుగోపాలస్వామిదేవళం ఖిలపడిపోయినది. మాన్యంనగరిజ

ప్తి అయినది

౧ ఇందుకు వుత్తరం నీలకంఠరాయని దేవళం ఖిలపడి పోయినది వూ
న్నంనగర జప్తి అయినది

౧ శ్రీ వెంకటేశ్వర్లు పేరిట బ్రాహ్మణ సమారాధనకు గానుండే చేమా
న్యు బాగాయతీస్తలం కుం౧ కుంటలు ము పొలతికే నడుస్తూ వున్నది.

౧ గ్రామానకు దక్షిణము శ్రీయల్లమ్మ మాన్యము. ౨౨ పికి కుంటలు
౨౮... రెండుకుంటలు మూడువీసాలు బాగాయతీకు ౧౻ వు
భయంకు ౩౻ నడుస్తూ వున్నది.

నిత్యనైవేద్య దీపారాధనకు రాజ్యం అపరంజి గ ౧౦ చకరాలు
పండుగ పర్వాలకు అపరంజి గ ౨౬౪ యిరవై నాల్గు రూకలు ఆరు
బోళ్లకు గ ౩౦౬౦ ముప్పై చకరాలు.

వుభయం గ ౪ ౨౬౪ నలుభై రెండు చకరాలు నాలుగు రూకలు
మట్లవారి ప్రభుత్వం లగాయతు నడుస్తూ వుండెను. దుర్మతి సంవత్సరం ల
గాయతు కుంఫిణీ ప్రభుత్వం లగాయతు రాజ్యం నడువడం లేదు. మాన్యం
నడుస్తూ వున్నది

౧ ఇందుకు దక్షిణం. శ్రీ మారమ్మకు మాన్యం ఆధారభ్యాము
లేదు. మట్లవారి ప్రభుత్వం లగాయతు పండుగ పర్వాలకు అపరంజి గ ౧౬౦
ఆరుబోళ్లకు గ ౪౬౦ వుభయం గ ౫౬౦ అయిదు చకరాలు నడుస్తూ
వుండెను దుర్మతి సంవత్సరం లాగాయతు కుంఫిణీ ప్రభుత్వం లగా
నడవడం లేదు.

ఈగలమానను చుట్టూవుండే కొండలు

౧ గలమానను పశ్చిమంగ జ్రాలకొండ అనేది. లోగడ పాళెం వుండేటప్పుడు గుర్రాల అక్కడ మేపుతూవున్నందున అందుకు జ్రాలకొండ అనే నామం కలిగినది.

౧ ఇందును వుత్తరం కొర్లకనమ బిట్టివోలు తాలూకా తూర్పు నుండి పడమరగ ట్టలకనమనుంచి రాచవేటి సీమకు పోతున్నది. ఈ కొర్లకనమ అనేది కారణం యేమంటే పాళెం నిండుగా వున్నప్పుడు దొంగలు చిక్కితే అక్కడ క్రొత్త వేస్తూవచ్చినారు గనుక కొర్లకనమ అనే నామం కలిగినది.

౨ ఇందును దక్షిణం రాజులయ్య కొండ అనేది లోగడ పాళెగాండ్లయుద్ధంలో రాజులిక్కడయుద్ధం చేసి చచ్చి. వీరుడై నిలిచినందున రాజులయ్య కొండ అని నామం కలిగినది. ఈ కొండను దక్షిణం. సరసు కొని అనాదియ్యం చెరువు వున్నది.

3 ఈ పడమర గుండలబోళ్లు అని నామం కలిగినది.

౪ ఇందును తూర్పు అయిదన కొండ అనేది. ఆ కొండ మీద (శ్రీ) వెంకటేశ్వర్ల పాదాలు వున్నందున అక్కడ అయిన దన అనే వక భక్తుడు లోగడ పూజ చేసుకుంటూ వున్నందున అయిదన కొండ అనే నామం కలిగినది.

88 ఈ కొండలను సామీప్యమున గాగలమాదులు వున్నవి గనుక విశేషమై వృక్షములు వుండదానుకు ఆస్పదం లేదు. అయితే సన్నపాటివి వేప

చందనం చికిలి చంద్ర. వుతింద సాల. తంగేదు బందారి కరియాపచి కిరేని బలుసు యివి వున్నవి.

ఈకొండలలో వుండే మృగాలు.

పందులు ౧ జింకలు ౧ కుందేళ్లు ౧. యీ జీవరాసులు వున్నవి.

ఈప్రకారం. కయిఫియ్యతు. వ్రాయించినవారు.

భటవృత్తి మన్యం లింగంబొట్లు. ౧ కలుబడి ముప్పాల వెంగరాజు.

౨ రెడ్లు	౪ కరణాలు.
౧ సిద్దారెడ్డి	౧ కరణం గంగయ
౧ నేదివెంగారి వెంకటరెడ్డి	౧ కరణం గరుడాచలము
	౧ రాముడు
	౧ లచ్చయ

బతారిఖు ౨౩ మాహె జులాయి. సన ౧౮౧౧ యిసవిదరి యాప్పినారాయణరావు ముతస్సది.

శ్రీరంగరాయపురం.

89 ఈయూరికే పాదుగాల మానికి దక్షిణం అరపరువు శ్రీరంగ రాజుపాళ్యానకు తూర్పు ఒకపరువు దూరమున చిట్టివోలు తాలూ. పొత్తపినాటిలోని శ్రీరంగరాయపురం. గ్రా॥ కయిఫియతు.

పూర్వం శ్రీరంగరాజుగారు కట్టించిన గ్రామం. మళ్లు పెదవెంకటరా
మరాజు గారి దినములలో జగతాపి చలప ఆరాజుగారికి యీ శ్రీ
రంగపురం గ్రామం. అమరంగా మళ్లు చనరాజు గారు. శాలివాహన శక
వరుషంబులు. ౧౬౪౬ శోభకృతు నామ సం॥ జేష్ఠ బ ౯ లు. ఆలూరి
సుబ్బా శాస్త్రులు అనే బ్రాహ్మణ్ణి లోగడ శ్రీరంగరాజుపాళెం. అనే
గ్రామం కొన్నదినములు. అనుభవించి కాశియాత్రకు పోయిరిగనుక
గ్రామం జగతాపి) అగ్రహారంగా నడిచె. ఆ గ్రామం. కనమకావటి నిమిత్తం.
తీసుకొని అందునుబదులు. శ్రీరంగపురం గ్రామం యిచ్చిరి. ఈ బ్రాహ్మ
డు కొన్నిదినములు. అనుభవించి కాశీయాత్రకు పోయిరిగనుక గ్ర
మం జగతాపి పైన వ్రాసి. చలరాజుగారున్ను వారి కొమాళ్లు బైరాజు.
౧ నారాయణరాజు ౧ అయ్యవారురాజు వీరున్ను యీ గ్రామం. అ
మరంగా అనుభవించిరి. ఈ బైరాజు కొమాళ్లు తిరునాధరాజు.
పాపరాజుగారు అనుభవిస్తూవుండిరి. పాపరాజు. మళ్లు అప్పయరా
జుగారి. . శ్రీరంగపట్నానకు పోయి. అక్కడనే చనిపోయెను తి
రునాళ్లరాజులక్కడనే వుండి మళ్లు వెంకటరామ. రాజుగారికిన్ని (వి
రుద్ధమై / యితని తమ్ముడు. మళ్లు వెంకటరాఘవరాజుగారికిన్ని
విరుద్ధమై వెంకటరాఘవరాజుగారు కడపసుబేదారుడైన అప
దల్లిఖానుని ఆసరాచేసుకొని సిద్ధార్థి సం॥ చైత్రమాసంలో నందలూ
రికి వుత్తరం. వీర్లతెట్టు వద్ద వెంకటరామరాజుగారికిన్ని. వారికిన్నియు
ద్ధమై ఆయుద్ధంలో శ్రీరంగపురం అమరం అనుభవించే జగతాపి

తిరునాధరాజు చనిపోయెను ఇతనికి సంతానం. లేదుగనుక దా యాదిశేషమరాజు అనేవాణ్ణి దత్తుతీసుకొనిరి. ఈగ్రామం అగ్రహారీకం అనుభవించిన సుబ్బాశాస్త్రులవారి. వంశీకులకు ఆగ్రామం జగతాపివారికి మట్లవారుయిచ్చినందుచేత యీచెక్కవాళ్లు మట్లవారు. అపరంజినూటయెనిమిది చకాలు పరుసాచనం. గా యిస్తూ వచ్చిరి.

సిద్ధార్థిస ॥ మట్లకొమార వెంకటరామరాజుగారు వీరికినదీ చేవరుసాచనం. జప్తీచేసి శాలివాహనశకవరుషంబులు. ౧౭౦౧ అగునేటి సిద్ధార్థినామ సం॥ జ్యేష్ఠ బ ౧౧ లు వారి తండ్రిగారి పిండప్రదానం కాలమందు శ్రీరంగపురం గ్రామం యెదుట అపరంజి యిరవై చకాలు. శ్రోత్రియంగా దానపత్రం వ్రాసి యిచ్చి జారీ చేసినారు. జగతాపివారికి అలాయిదాయిసూత్రం జేరి. తమ యితని తమ్ముడు. కొమార వెంకటరాఘవరాజుగారు దేశంకట్టుకొనివారున్ను శాలివాహనశకవరుషంబులు ౧౭౦౧. అగునేటి సిద్ధార్థినామ సం॥ శ్రావణ బ ౧ లు అపరంజి ౧౫ పదిహేను చకాలు. శ్రోత్రియం నిర్ణయం చేసి దానపత్రం వ్రాసి యిచ్చినారు.

తరువాత దుర్మతి సం॥లో కుంఫిణీవారి ప్రభుత్వం అయినందున దరియాప్తి చేసి ఆయన చేరిజుకు చాతుర్భాగం. శ్రోత్రియదారు నియిచ్చేలాగున నిర్ణయం చేసి తదారభ్యం అంగీరస సం॥ వరుకు నడుస్తూ వున్నది. శ్రోత్రియదార్లకు చాతుర్భాగం

పోగానిచిన చేరిజులో జగతాపి శేషమరాజుగారు నెల ౧కి కందిరాలు ౧౫. వరహాలప్రకారం. ఇస్తూవున్నారు ఈ జగతాపివారు యీగ్రామమందేవున్నారు.

ఈగ్రామమందు దేవనాంతరాలు.

౧ గ్రామానికి దక్షిణం జగతాపి అయ్యవారు రాజువే యించిన చింతవనం.

౧ గ్రామానికి ఆగ్నేయం. గ్రామస్తులు వేయించు చింతవనం.

ఈ ప్రకారం వేయించినవారు. సోత్రియదారు పద్మనాభసోమయాజులు.

శేషమాంబాపురం.

94 ఈ శ్రీరంగరాయపురగ్రామానికి దక్షిణం ౧॥ దూరమున బాహునదికి దక్షిణం తీరమున చిట్టివారిలు. తా॥ పోతవీనాటిలోని. శేషమాంబాపురం. అగ్రహారం సోత్రియగ్రామం కైఫీయతు.

పూర్వ్యమునయీనదికి దక్షిణం సామాన్యమునవనే తూర్పు పడమర గాకొంచపాటి కొండగలదు. ఈ కొండమద

క్షిణం. వీయపైవుండే భీమేశ్వరుని గట్టు అనే కొంచపాటి గుట్టక
లదు. ఈగుట్టపైన అగస్త్యప్రతిష్ఠ భీమేశ్వరుని దేవాలయం కలదు.
ఇందుకు నైరుతి కాలువ పరువు దూరమున మట్టితం బత్తులు అనే లింగబ
లిజవాండ్లు కొండకు దక్షిణం పాలెం కట్టుకొని వుండేవారు గనుక
గ్రామానికి మడితం అనే నామాభిధానము గలిగినది. యీలింగవత్తు
శివపూజాధురంధరులు గనుక నిత్యం యీశివాలయాన్కు పడమర
నదిలో మడుగు వుండగా అక్కడ స్నానాది అనుష్టానములకు
వచ్చువారు. వీరే యీదేవళం జీర్ణోద్ధారం చేసినారు. ఒకనాడు వారు
అనుష్ఠానములకు వచ్చివుండగాను యేటికి ప్రవాహం వచ్చి వారున
దిపాలు అయిరి. అప్పుడు యీ భీమేశ్వరుని గుట్టపైన పెటకం టికాపు
పొకనాటి కాపు ౧ గొల్లవాడు ౧ మాదిగవాడు ౧ దొమ్మరివాడు ౧
వీరు వుండగా న్నదికి వెల్లువ వచ్చేది చూచి ఆ జంగాలకు యెరుకచే
కనే వుండిరి. తరువాత ఆ జంగాల స్త్రీలు తమ భర్తలు నదిపాలు అయి
రి. వీరు చూచి చెప్పక పోయినారని యీదేవాలయాన్కు తూర్పు నదీ
తీరమున గుండాల పడేటప్పుడు శాపం పెట్టిన వివరం పైన వ్రాసిన నా
ల్గు కులాలవారు. యీ గ్రామాన వున్నట్టు అయితే కులనాశనం అవుదు
రు అని శాపం పెట్టి గుండాన పడిరి అక్కడ గ్రామాన వున్న కాపులు యీ
కులం వారు తేచిపోయిరి. గనుక యీ మడితం వారికి నడిచే గ్రామం. నగ
రకలిసి గ్రామం పాడు అయినది తరువాత పైన వ్రాసిన నాల్గు కులాలవా
రు. గాక తెనుగు బలిజవాండ్లు యీదేవాలయాన్కు తూర్పు గ్రామం

కట్టుకొని దివాణానికి హైకం చెల్లిస్తూ వుండేవారు. ఈగ్రామానికి న్ని
మడితం అనే నామాభిధానమేకరిగి వుండెను. లోగడ వున్న మడితం. వా
రి పాళెం పాడు అయిన. నెల్లూనకు బూడిదెపాటిచేను అని వాడుకు
న్నారు. అక్కడ . . డమైన పెంకులు. యినుము పోత చిట్టెం పడివున్న
ది. ఆనాడే యీగ్రామానకు పడమర యీగ్రామం. పొలిమేరనే నదిలోత
95 లపేరు యేర్పరచి. తూర్పుగా యీ భీమేశ్వరుని గట్టు రంబారలుని
డి విన్నిలోతు నాలుగు మెట్లు బండపగలగొట్టి కాలువ యేర్పర్చి యీగ్రా
మానకు ఆగ్నేయం రెండు పరువుల దూరమున మన్నూరు అనే గ్రామం. చెరు
వు నీరు పారేలాగున తవ్వించగా ఆ చెరువు. మిట్టగనుక నీరు యెక్కక ఆచె
రువు నీరు [illegible] యెక్కట. రాగానే యీ కాలువ మడితం. గ్రామానికి యేర్పరచి.
యీ భీమేశ్వరుని గట్టుకు తూర్పు గుండ్లూరు యీగ్రామం. పొలిమేరయే
టిలో కాలువ తవ్వించి మన్నూరి చెరువుకు నీరు పారించేలాగున క
ట్టుకొమ్మ కాలువ యేర్పర్చినారు. ఈ రెండు కాలువలు ఫలాణాకమా
విసున తవ్వించినది. అని తెలియలేదు. పైన వేసిన బండపగలగొట్టి
యేర్పరచిన కాలువను జనులు రాళ్లకాలువ అని. వాడుతున్నారు.
ఈ గ్రామానికి తూర్పు. మడిలో అరవగ్రంధాక్షర శాసనం. శిలవరా
తికి వేసి వున్నది. వాటి అన్వయం మాకు తెలియలేదు. దానిన కలువపో
లో వేసినాను. పైన వేసిన రాతికాలువ రాళ్లు పగలగొట్టిన బా
గాన బండలను వేసి వుండేది

జన్న మత్తం ౨౩   ఋ ౨౧.   ౫౧౩   వి ౨౦
౧౦   ౧౦   ౧౦
౨౦   ౧౦   ౧౦
~~౪౦~~   ౧౩   ౧౦
౨౦   ౧౦   ౧౦.

ఇందుకు తూర్పు యీ బంటులకే వుండేది.

ప్రయ ౧౦.   చయ్యె పాలితయు విరకు

౧౦   ౧౪
౧౦.   ౧౦

ఈ ప్రకారం వ్రాసివున్నది. యీ సంఖ్య యేమి అనేదిన్ని తెలియలేదు గ్రామస్థులు చెప్పేదియేమంటే బండలు పగలకొట్టేటప్పుడు పులవలు. పుడక పెట్టి కట్టుపోసి పగలగొట్టేటప్పుడు పులవలు పుట్లు తెల్ల అని వాడుతున్నారు.

2 తరువాత మల్లి తిరుమలరాజువారి ప్రభుత్వం గుండ్లూరి వారాకాలువ తలపెరిసె పైన వేసిన గట్టు పదకొండు బారలు
96 వుత్తరం తవ్వించేలాగున నిర్ణయం చేసి యీ దేవాలయానకు వుత్తరం బండపైన పింగళ సం॥ మార్గశిర శు ౨ లు శాసనం వేయించినారు. ఆ శాసనం వద్దనే బారసంఖ్య బెత్తె గీట్లు వున్నది. ఆ గీట నా మూరలు నాల్గు మూరలున్న బెత్తెడు వున్నది.

3 తరువాతను మల్లికొమార అనంతరాజుగారి పౌత్రులు వెంకటరామరాజుగారి పుత్రులు మల్లికొమార అనంతరాజు దేవచోళమహారాజులుగారు. శాలివాహన శకవరుషంబులు ౧౬ ౪౨

అగునేటి వికారినామ సం॥ మాఘ శు ౧౧ .. మడిఅంగల మాన్యం
ప్రతినామంతమ పల్లి పేరిట శేషమాంబాపురమనే నామాభిధా
నము చేసి శ్రీవైష్ణవులు. సార్వత్రలు ౧౬ వృత్తులు. సర్వమాన్యం
గా గృహోపకరణాలు కూడా ఆయా వృత్తి వారికి. దానప
త్రం ప్రత్యేకప్రత్యేకం. వ్రాసియిచ్చి సహిరణ్యోదక దానధారా
పూర్వకంగా ధారబోసి దానపత్రం వ్రాసియిచ్చిరి. తదారభ్యం
వికృతి సం॥ వరకు సర్వమాన్య అగ్రహారంగా నడిచినది.

౪ తరువాత ఖరసం॥లో మట్ల వెంకటరామరాజుగారి
ప్రభుత్వంలో కడపను చేదారుడైన ఖలీంఖానుడు. పేష్కస్తుపై
కం జాస్తి చెల్లించరిగనుక అప్పుడు.. అని అగ్రహారాలున్నూ
మాన్యాలున్నూ నిర్ణయం చేసిరి గనుక అప్పుడు. యెదు ౧కి. అప
రంజిగ ౬౦. చకరాలు తీసుకొంటూ వుండిరి.

౫ తరువాత టిప్పుసులతాను ప్రభుత్వంలో ప్లవంగ
సం॥ లగాయతు సౌమ్య సం॥. వరకు మూడు సం॥ ములు
యెదు ౧కి అపరంజిగ ౫౦ యాభై చకరాల ప్రకారం. చెల్లిస్తూ
వుండిరి.

౬. తరు సాధారణ సం॥లో మట్ల అప్పయరాజు యితనికి
తిరువెంగళనాథరాజు అని పేరు. యితని కొమారుడు వెంకట
రామరాజు. గారు దేశం తమ స్వాధీనం చేసుకొని. సాధారణాల
గాయతి కాళయుక్తి సం. వరకు యెదు ౧కి. అపరంజిగ ౭౦ అదు

పై చకతెల ప్రకారం చెల్లిస్తూ వచ్చిరి.

౨ తరువాత యీ వెంకటరామరాజు తమ్ముడు కొమార
వెంకటరాఘవరాజు. దేశం కట్టుకొని. దండు ఖర్చు యెక్కువ అ
యినదని. సిద్ధార్థి రౌద్రి. యీ రెండు సం॥ ములు యేడు ౧కి. అపరం
జొచకతెలు. ౧౨౦. నూటయిర్వై ప్రకారం తీసుకొనిరి

౩ తరువాత దుర్మతి సం॥. కుంఫిణీవారి ప్రభుత్వం అయిన
ప్పుడు దుర్మతి సం॥ లగాయతు. రక్తాక్షి సం॥. వరకు యేడుకి
రహాతిలు. ౮౬. యనభైఆరువంతున తీసుకొనిరి. ఈ
తేదీ క్రోధన సం॥ తరం అయిన తరు యేడు ౧కి కాయం
జోడిరహాతిలు ౧౧౨ ప్రకారం నిర్ణయం చేసి. తదారభ్యం తాంగీ
రస సం॥. వరకు నడుస్తూ వున్నది.

97 ఈ అగ్రహారం మూడు మాట్లు దైవగతిగా యిండ్లు కాలిపోయి
నందున దానపత్రాలు కాలిపోయె. యిప్పుడు ముగ్గురి దగ్గర మాత్రం.
దానపత్రం పైన వ్రాసినది వున్నది.

ఈ గ్రామానికి చెల్లే మజరాల వివరం.

౧ గ్రామానకు పడమర యల్లమరాజు పాపరాజు అనే రాచ
ఆయన నూరు యేండ్ల నాడు. కట్టించెను. అందుకు పాపరాజుపల్లె
అనే నామం కలిగినది.

౨ యిందుకు దక్షిణం కలిగిరి అనే మద్దుకు పడమట సంగరా
కాపు
జు. గురువరాజు. అనే రాచ ఆయన ౫౦ యేభై యేండ్లు కట్టించెను

గనుక అందుకు పెదకాపుపల్లె అనినామము.

౧ ఇందుకు తూర్పు చినకోపు అనేది గాదిరాజు సురవ రాజు అనే రాచ ఆయన కట్టించెను. అందుకు చినకోపు అనిన్ని రాచ పల్లె అనిన్ని వాడుతున్నారు. ఈ పల్లె కట్టించి యిరువైన్నై యేండ్లు అయినది.

౧ గాలివానికి తూర్పు అమరస్థాని తిమ్మారెడ్డి అనే బలిజ వాడు. ఊగడ లింగబలిజవాండ్లు కట్టిన పాళెం పాడు అయినప్పుడు కట్టినది. అనాదియస్నాం. బలిజపల్లె యిందుకు మడితం. అని అనాది యస్నాం నామం.

౧ ఇందుకు తూర్పు గుండ్లూరి పొలిమేర సరిహద్దు యేర్పరచిన ప్పుడు గాదెరాజు పెదవెంకటరాజు అనే రాచ ఆయన నూటయా భై యేండ్ల నాడు. అందుకు గాదెరాజువారి పల్లె అని పేరు. తమ.యీ యగ్రహారం. ధారాదత్తం చేసిన మట్లు కొమార అనంతరాజు గారు అగ్రహారం చేసిన స॥ మెగటూ గాదెరాజుపల్లెను చేరినట్టుగానే గుండ్లూరి. శేషమాంబాపురం. పొలిమేర సందున పేటు కట్టించిరిగ నుక అనంతరాజు పేటు అని వాడుతున్నారు. పేటు అనే నామం. కొ న్నాళ్లకు మట్లు వుండి ఆసలం విడిచి. తూర్పు గుండ్లూరికి పడమ ర పేటు శార్వరి స॥ మట్లవెంకటరమరాజు పేటు కట్టించినందున. అకరడకు మట్లు చేరిరి. పైన వ్రాసిన అనంతరాజు పేటులో కోమ టి యిల్లు సహా లేదు.

౩. అగ్రహారంలోకూడా ౬ ఊరు.

ఈగ్రామానికి పడమరనుంచివచ్చే కాళ్ళకాలువ ౧ యీగ్రామానికి పడమర కరిగిరి అనే దేవఘూతను కట్టి ౪౦ నలబైయేండ్లనాడు. అగ్రహారీకులు. కట్టవేయించినారు. యీగ్రామానికి పడమరగట్టు పైన భీమేశ్వరుని దేవాలయం. పాడుగావున్నది. మాన్యం సహా బలి వ్యాలపాలు అయినది. గనుక పూజనడవడంలేదు.

౧౪ ఈగ్రామానికి చేరినట్లుగానే తూర్పు పడమరగా కొంచెపాటి గుట్టవున్నది. అందుల భిన్ననామము. కనమ తూర్పు ఆదిగాను.

విఘ్నేశ్వరుని కనమ ఆదిగాను కెపొండు మీదుగా పడమర చావిటికి పోవ్వేమార్గం యిందుకు పడమర నడిమిబోడు యీపడమర చకలీల బోడ్డు యీపడమర చింతాలమ్మ బోడు చకలీల బోడికి వుత్తరం భీమేశ్వరుని గట్టు యీకొండ కొంచెపాటిది గనుక వృక్షాలు వుండడానుకు. ఆస్పదంలేదు.

ఈగ్రామం భూమిలో పండేది.

౧ వడ్లు ౧ జొన్నలు ౧ సజ్జలు ౧ రాగి ౧ ఆరికెలు ౧ యర్రవడ్లు తెల్లబియ్యం. ౧ వులవలు ౧ నూలు ౧ జనుము ౧ కందులు స్వల్పం. ౧ వంకి తెల్లవిబియ్యం.

గ్రామానికి వుత్తరం యీ యగ్రహారం చేసిన మల్లికొమార అనంతరాజు వేయించిన నేరేడివనం.

ఈప్రకారం వ్రాయించినవారు అగ్రహారీకులు వృత్తులవారు.

౪ శ్రీవైష్ణవులు.

౧ మట్లవారిగురువులు తాదప్పాచార్యులగుమాస్తా అనంతాచార్యులు

౧ పురాణం తిరువెంగళాచార్యులు.

౧ పుకరడం రంగాచార్యులు.

౧ భోజనపల్లె నరసింహాచార్యులు.

౪

౧౨ స్మార్తులు.

౧ సర్వాభట్ల పేరుభట్లు యజమానులు.

౧ నైషధం శ్రీనృసింహాలు.

౧ సురానారాయణరాయడు.

౧ మట్లపల్లె శేషంభట్లు

౧ కాచునరసంభట్లు

౧ ధుండియారం బ్రహ్మంభట్లు

౧ నిట్టలనరసంభట్లు

౧ చకరాల బుచ్చన్న.

౧ ధుండికోటిపాపావధానులు

౧ పెనుపర్తి రుప్పాభట్లు

౧ గట్లపల్లె వెంకటరామాభట్లు

౧ అనుమల నరసంభట్లు

౧౨

౧౬ బతారీఖు ౪ అగోష్టు సన్న ౧౮౧౨ యిసవి నారాయణరావ్రుము ఆస్పది.

శేషమాంబాపురం

౧౦౦ ఈ శేషమాంబాపుర గ్రామమునకు తూర్పు అర పరువు దూరమున బాహునదికి దక్షిణ తీరమున చిట్టివోలు తాలూ. నందలూరి సముతు. పొత్తపినాటిలోని మౌజే గుండ్లూరి గ్రామంకైఫియతు

౧ పూర్వము నదీతీరమున అగస్త్యేశ్వరుని చేత ప్రతిష్ఠితం అయినటువంటి అగస్త్యేశ్వరుని లింగం కలదు. ఇందున ఉత్తరం లక్ష్మీనారాయణస్వామి కలదు. చోళరాయల నాడు. యీ దేవాలయములు. జీర్ణోద్ధారం చేయించినారు.

౨ తరువాత దక్షిణాది పాదరాపల్లె నుంచి పాకనాటి కాపులు ముష్టిడివారు. న్ను పడమర శా. మలాపురం తాలూ తుమ్మలూరునుంచి పాకనాటి కాపు సోపావారు తమయిలువేల్పు తుమ్మలూరియల్లమ్మ అనే శక్తిని బండ్లపైన వేసుకొని యీ ప్రాంతానకు వచ్చిరి. దక్షిణాదినుంచి వచ్చిన ముష్టిడివారున్ను బండ్లపైన శక్తిని తీసుకొని యీ వుభయులు మార్గస్తులై యీ నదీతీరం దేవాలయం వద్ద దిగి వుండి బండ్లు విరిగి ఆవేశం వచ్చి యిక నాకు దేవాలయం కట్టించి మీరున్ను యిక్కడనే కాపురం చేసుకవుండమని శెలవు అయినందున యీ నదీతీర అగస్త్యాశ్రమం నదీతీరమున పుట్టుశిలలు గుండ్లు వుండినందున గ్రామం కట్టించి లింగనుక గ్రామానకు గుండ్లూరు అనే నామము కలిగినది. పూర్వీకి యీశాన్యాం అగస్త్యేశ్వరుని దేవ

ళానుకున్నైరుతి తుమ్మలూరి యల్లమ్మ దేవళమున్ను యిందుకు ద
క్షిణం మాళెమ్మ దేవళం. కట్టించి అందుకు గుండ్లూరి మాళెమ్మ అ
నినామము యీ ఆలా ప్రకారం. గ్రామం నెగడి వుండగాను. చోళరా
యలనాడు. అగస్త్యేశ్వరని దేవళం. రెండు అరవ గ్రంధాక్షర శిలాశా
సనములున్ను గర్భగుడికి కొన్ని శిధిలమై శాసనములున్ను లక్ష్మీనా
రాయణ స్వామి దేవళం. లో ఒక శిధిలమైన శాసనమున్ను గ్రామానికి
దక్షిణం మడిలో ఒక శాసనం యీప్రకారం శాసనములు. వున్నవి. అం
దులో శిధిలం అయినది. వోగాదురస్తుగా వుండే శాసనములు వహీలో
వ్రాసినాను. గాని వాడి అన్వయం. నాకు తెలియలేదు.

3 తరువాత మరి కొన్ని దినములుకు ప్రౌఢ దేవరాయలు రా
జ్యం చేయుచుండగాను. శ్రీమన్మహామండలేశ్వర అర్వంబరగండ
సమ్మెటలకటయ దేవమహారాజుల కొమారుడు. రాయదేవమహారా
యలు పొత్తపినాటిలోని గుండ్లూరు యేలుచుండగాను. వారి ప్రధాను
లు నరసింహా గండంగాడు గుండ్లూరి లక్ష్మీనారాయణ పెరుమాళ్ల
కు తిరుణాళ్ల మహోత్సవానకు రావికాలువగాను నీరుపారే క్షే
త్రం. ప్ర తికు ౧. టు ౯. ౧కి బొప్పు చెఝ్ఝను పెరుమాళ్ల అమ్మ
తపడి అవసరాల మూటికిన్ని. అఖండ దీపారాధనలకున్ను
అంతవట్లున్ను క్షేత్రం గుండ్లూరి. అరుగురు రెడ్లున్ను సమస్త ప్రజలు
న్ను అంతవట్లు నలకు బోగాలు. మూటికి వచ్చేటటువంటి గుత్తకా
లున్ను శిద్దాయం. కట్టుగలత లోకమగ్గమువినిం. గ్రామ ప్రయస

వాంతంగాను బాహానదీతీరమందు. మకరసంక్రమణ పుణ్యకా
లమందు. శియ్యాపి. అమ్మగారికిన్ని అద్దేయమవారాజులకున్ను
పుణ్యంగాను. చెల్లింగలది. అని లక్ష్మీనారాయణస్వామిదేవాలయం
యెదుటనిలవరాతికి శిలాశాసనం వేయించి. ఆశాసనం ప్రధమభా
గం రాయిపగిలిపోయినది. గనుక శకం. తెలియలేదు.

౪ తరువాత మల్లువారి ప్రభుత్వంలో యీదేవాలయము
లున్ను నడుస్తూవున్నవివరం.

చికటి అగస్త్యేశ్వరునికి బకటిలు. అపరంజి.	లక్ష్మీనారాయణస్వామికి అపరంజి బకటిలు.
౧౬ అంబడాములు. సు...	అఖండాములు సు ౧కి
౧౬ నిత్యదీపారాధన ... సం౧కి	౧౬ నిత్యదీపారాధనకు సుజతి.
౧౧౦ కార్తీకమాసం అభిషేకాలున్ను.	౧౦ పరావిలున్ను.
౧౧౦ ధనుర్మాసాలున్ను.	౧౧౦ ధనుర్మాసాలున్ను.
౧౬ వసుధారకు	౧ కార్తీకమాసం దీపారాధనకు
౧౦ శివరాత్రి అభిషేకం సంతర్పణకు	౩ వస్త్రాలకు
౦౬౪. వస్త్రాలు. సు౧కి.	౬౦ జేష్టమాసం తిరుణాళ్లకు
యివిగాకమాన్యాలు. మడికు ౬	యిదిగాకమాన్యం మడికి.
చేనుకు ౬ వుభయము ౧౦	చేనుకు ౬ వుభయం ౧౪

102 యల్లమ్మ మడికు ౩ చేనుకు ౪
వృభయంకు ౨. యిదిగాక సంధ్యా
దీపారాధనకున్ను. ఆరుదెరాళ్ల
జ్యేష్ఠమాసంలో చక్రాలు ౩

మారెమ్మకు మడి ౪ చేను.
౪ వృభయం.కు ౧. అదిగాక
దీపారాధనకున్ను. జేష్ఠమా
సం ఆరుదెరాళ్లకు చకరేలు
౪.

విఘ్నేశ్వరుని మాన్యం మడి
కుం చేను కుం వృభయం. కు ౪.

ఈప్రకారం మల్లవారి ప్రభుత్వం. ఆఖరువరకు
నడిచినది.

ఈగాం పందోచిన వివరం.

౧ సాసరజంగం పోదాయతు. మొహదీనుఖాను. అవాంతరం.
౧ కడపసుబేదారుడైన మజీదఖానుని అవాంతరం.
౧ బాహాదురు అవాంతరం. విరోధిసం॥.
౧ మరాటీలు పరాభవసం॥. మాఘ ౪ మంగళవారం వచ్చినంద
లూరినాగిరెడ్డిపల్లె గుండ్లూరు. రాజంపేట మన్నూరు. దోచిరి. అప్పు
డు యీగుండ్లూరిలో బహు అలాకి చేసిరి. రాచవాడు తమ మా
న్యం పోతున్నదని అండంగులు యింట్లో వేసి క్రిచ్చు పెట్టిరి గనుక
౧ మొగలాయి తట్లున అసదల్లిఖాను దుకాళ్లయుక్తి సర్వధా
ల్గుణమాసమున దోచిరి.
౧ మల్లాయియాయసదల్లిఖానుడున్ను మట్లవెంకటరాఘవరాజు వచ్చి దోచెను

103 కుంపిణీ అమలులో రక్తాక్షి సం॥ మున యేటి వెల్లువ చేత గ్రామం అయ్యేది గనుక దేవునికి నడిచే మాన్యం భూమి యిసుక పూడి పోయెను. కొంత పైమాయి షీలో దాఖలు. అయినది. కుంపిణీవారు మొకరరు చేసినది.

ఈశ్వరునికి

౦॥౧౹౹౹ నెలంకి. పొలరు.

౬౪ పర్వంకి

పర్వాలు యెన్ని అయినాను అన్నిటికి న్నియిస్తున్నారు.

౬౪ శివరాత్రి పుల్లపానుౕ.

౦ వస్త్రాలుౕ.

లక్ష్మీనారాయణ స్వామి.

౦॥౧౦. నెలంకి రహాలరు

౬౪ పర్వాలుౕ.

కార్తీకమాసం దీపాన్కి

జ్యేష్ఠమాసం తిరుణాల్లకు

౧ వస్త్రాలుౕ

యివిగాక పూజార్లు. మడి

చేను ౧ పుభయం కు

మాన్యాలు వెల్లువల చేత ప్రమాయి షీలో దాఖలు. అయినది. పోగా మడి కు ౨. చేను కు ౧॥ నడుస్తూ వున్నది.

యల్లమ్మకు చేను కు ౧ మడి కు ౹౹ పుభయం కు ౧॥ మాత్రం నడుస్తూ వున్నది.

మారెమ్మకు మడి కు ౧ మాత్రం. నడుస్తున్నది.

104 ఈ గ్రామానికి వుండే కాలువలు బాహునదిలో వచ్చేవి.

౧ రావికాలువ అనాదియ్యేగా గుండ్లా కాలువ అని వాడుక

౧ గుంటుకట్ల వెంకటరామరాజు. నూరుయేండ్ల నాడు త్రవ్వించిన దశబంధం నడుస్తూవున్నది. కు ౨౪ మడి చేను సవా

౧ మన్నూరి చెరువు కట్టు కాలువ అనాదియ్యేం. యీ గ్రామం భూమికి పారి నివిచిన నీళ్లు మన్నూరి పోతున్నది. వెల్లువ వచ్చినప్పుడు. విస్తారంగా చెరువుకు పోతున్నది.

౭. యీ కాలువలకు దశబంధాలు. మడి. చేను ౧౨ చెడ్లకు నడుస్తూవున్నది.

ఈ గ్రామానకు చెల్లే మజరాలు.

౧ గ్రామానికి దక్షిణం. కోనరాజుపల్లె అనేది. మట్లు కోనరాజుగారు కట్టినది.

౧ గ్రామానికి ఆగ్నేయం. తాళ్లపాక యీ గ్రామం పొలిమేర సందున అనాదియ్యేం క్రిష్ణపల్లె.

ఇది గాక కసుబాలో దాఖలు అయివుండేది

౧ గ్రామానికి పడమర మట్లు వెంకటరామరాజు గారు. శార్వరి. సం॥ కట్టినది పేట.

౧ ఇందుకు దక్షిణం గొట్టికంటి వెంకటరామరాజుగారు వుండే వెంకటరామన్నపల్లెం యనభై యేండ్ల నాడు కట్టినది.

౧ ఇందుకు దక్షిణం. నూటయాభై యేండ్లనాడు. రాచపల్లె పేరు

మాళ్లరాజు అనేరాచఆయన కట్టినదిరాచపల్లె.

౧ ఇందుకుపడమర సూరుయెండ్లనాడు. యర్రమరాజు అనేరాచ ఆయన కట్టినదిరాచపల్లె.

౧ ఇందుకు ~~పడమర~~ దక్షిణం. ఆంభైయెండ్లనాడు మల్లు అనంత రాజుపేటు అగ్రహారంపొలిమేరసందున కట్టినది.

౧ గణమాన్యదక్షిణంపోపావారు అనేరెడ్లు యినూర్లరుయెం

'05 డ్లనాడు. కట్టినపాపావారిపల్లె.

౬ యివిఆరున్ను కసుబాలోదాఖలు. అయివున్నవి.

ఈగణమాన్యవృందేవనాంతరాలు.

౮ ధర్మవనాలు.

౧ గణమానికిపడమర కరమలవాడు.౧౦. యేసుభైయెండ్లనాడు. వేసిననేరేడువనం.

౧ ఇందుకువుత్తరం. శేషారెడ్డి ౫౦యెండ్లనాడు వేసినతాటివనం. సరకారువారికి

౧ పేటుకుపడమర గొట్లుసుంటువెంకటరామరాజు పల్లెకట్టినప్పుడు. వేసిననేరేడివనం.

౧ ఇందుకువుత్తరం. బాలయగారివెంగళరెడ్డి ౪౦నలుభైయెండ్లనాడు. వేయించిననేరేడివనం.

౧ కోనరాజుపల్లెవద్దగోవ్రగారిముసలయ. అనేకాపు ౪౦నలుభైయెండ్లనాడు. వేయించిన నేరేడిరాగిచింతవనం.

౧ రాజుపేట మార్గగుట్టవారసు. సొప్పు చిన్నప రెడ్డి యిరువైయేం
డ్లనాడు. వేయించిన సాలు చింత చెట్లు

౧/౪ ఇందుకు వుత్తరం. రావివనం. యీ చిన్నప రెడ్డి వేయించినది.
ఇవిగాక అక్కడక్కడ బావివద్ద రావి వృక్షాలు వున్నవి.
సరకారు జమీనుకు దాఖలు పైకం యిచ్చేది.

౧ గ్రామానికి తూర్పు అనాదియ్యం. టెంకాయపోకమామిడి.
నిమ్మ పనస వగైరా తమలపాకులు.

౧ గ్రామానకు దక్షిణం సదరివనం.

౧/౩ ఇందుకు దక్షిణం సదరి ప్రాకారం వనం.
ఈవనాలు సరకారు అపనం భూమి. గ్రామమస్తులున్నూ. కాపులువే
సినది.

ఈగ్రామం భూమిలో పండే ధాన్యాదులు వగైరా.
౧ వడ్లు ౧ యర్రవడ్లు ౧ వంకీ ౧ మినుదారవల్లి ౧ మణికలాలు
౧ జొన్నలు గుజ్జలు ౧ రాగి ౧ కొర్ర ౧ జనుము ౧ నీలి
తోటలలో టెంకాయపోకలు నిమ్మ కిత్తలి మామిడి. పనస
అరిటి తమలపాకులు. అవుతున్నది.

ఈగ్రామన సాలెవాడు. పాగాలు. సెల్లాలు. కూలి
కి నేస్తున్నాడు. మూడురూపాయలపాటివి అవుతున్నవి.

ఈగ్రామానికి తూర్పు అల్లపాక యీగ్రామం సందున వు
త్తరదక్షిణంగా కొండవున్నది. గ్రామానికి దక్షిణం కొర్పకొండ

వున్నది.

ఇందుకు అగ్రహారం పొలిమేరదాకా అందకొండ వున్నది.

కొండలలో విశేషవృక్షాలు వుండడానికి ఆస్పదం లేదు. కారణం ఏమంటే గ్రామములు సామాన్యంగా వున్నవి.

ఈ గ్రామాన బరదా కాగితాలు అవుతున్నది.

ఈ ప్రకారం వ్రాయించినవారు గ్రామం రెడ్లు

౧ చినరెడ్డి ౧ వెంగన్న

బహారేఖు ౪ ఆగోష్టు సన్న ౧౮౧౭ యిసవి నారాయణరావు ములతస్పది.

కొత్తపల్లె

107 ఈ గుండ్లూరు గ్రామానికి నైరుతి పరువు దూరమున బిట్టివాలు తా॥ పోలిసముద్రం. పొత్తపినాటిలోని కొత్తపల్లె గ్రామం కైఫియతు.

పూర్వం యీ గ్రామం భూమి గుండ్లూరిలోది వుండగాను. మట్లి వెంకటరామరాజుగారు శాలివాహనశకవరుషంబులు ౧౭౦౦ అగువేటి శార్వరి సంవత్సరం గుండ్లూరి పడమర ఒకపేట కట్టించినాటి యికరడను. కొంత భూమి యేర్పరచి తమబా

కరసానకు గాలమం కట్టించి అందుకు వెంకటరామరాజువారి పల్లె అని నామాభిధానము చేసిరి. గనుక అలాయిదా మౌజే అయినది. పడమట సీమనుంచి కొందరు కాపులు. బలిజెలు చేరిరి. కొత్తగా కట్టిన పల్లె గనుక కొత్తపల్లె అనే నామము ప్రసిద్ధమాయెను. మల్లువారి ప్రభుత్వం వున్న పర్యంతం. బూకరసానికి చెల్లుతూ వుండెను. కుంఫిణీ ప్రభుత్వం. దుర్మతి సం|| నగరకలసినది.

ఈ గాలమానికి చెల్లె మజరాల వివరం.

౧ గాలమానికి తూర్పు అనాదియన్నం లో గడమల్లెవారి పల్లె వుండిపోదు అయిన తరువాత యాభై సం|| నాడు మల్లువారు. కమ్మతం వేసివున్నందున కమ్మతంపల్లె అని నామం.

౧ ఇందుకు ఆగ్నేయం. అరువై యేండ్ల నాడు. కీర్తిపాటి పెద కొండరాజు అనే రాచ ఆయన సందిమండలం వారు. తన పేర కీర్తి వారి పల్లె అని కట్టించెను.

౧ ఇందుకు దక్షిణం. అయ్యప అనే రాచ ఆయన తన పేర అరువై యేండ్ల నాడు. అయ్యపగారి పల్లె కట్టించెను.

౧ గాలమానికి వాయువ్యం. దొమ్మరాజు వో బళరాజు అనే రాచ ఆయన కొత్తపల్లె కట్టిన శార్వరి. సం|| తన పేర దొమ్మరాజపల్లె అని కట్టించెను.

౧ గాలమానికి దక్షిణం ౨ ఇరువై యేడు యేండ్ల నాడు. పరాభవ సం|| జంగం వీరప్ప అనే వాడు తన పేర జంగంపల్లె కట్టించెను.

౧ గ్రామానికి తూర్పు మాలవాండ్లు కొత్తపల్లె కట్టినప్పుడు కట్టిన మాలపల్లె మాలవాండ్లువుండేది.

108 గ్రామానికి దక్షిణం ౨౧ యిర్వై యొకటి యేండ్లనాడు మల్లి వెంకటరామరాజు గారు చెర్వుకట్ట కొత్తగా వేయించిరి. ఇందువల్లయీ గ్రామానికి. తూర్పు హాస్తవరం చెరువు వచ్చే వంకలింగి ఆప్పినందువల్ల హాస్తవరం గ్రామం బాకీ. ఆగ్రామం చెరువు నిండదని మళ్లీ కొత్త కట్టవేసినది. దివాణంవారు తీసి కొట్టించిరి.

ఈప్రకారం కైఫీయతు వ్రాయించినవారు గ్రామ కరణం గుల్లయ్య.

౧౬ హాస్తవరము

ఈగ్రామానికి తూర్పు కాలు పరువు దూరమున చిట్టివాలు తాలూ॥ పాలిసమ్మెటు పొత్తపినాటిలోని మౌజే హాస్తవరం కైఫీయతు.

౧ పూర్వమున ఋషులు. యీస్థలమున తపస్సు చేసుకొని యాగములున్ను చేస్తూవున్న యాగం కాలమందు - కుండంలో అయిన యీభూతి తెల్లవర్ణంగా గడ్డలు. అయి. శిలవలె నౌఅయి హాస్తిరూపంగావుండేది. అక్కడ కొందరు కాపులు చేరి పల్లె గ్రామం కట్టుకొని వుండిరి గనుక గ్రామానకు హాస్తిపురం అనే నామాభిదానము కలిగినది. ఆయీ భూతి సంబంధమైన శిలలు కేవలం దా

వళంగా వుండేదిగనుక యీసామాన్య స్థలమున వున్న గ్రామములు. వాటిని యీభూతిధారణ చేసేదిన్ని మిగిలినసుద్దనూరిగా డలుటవ్రాసేది కలదు. శుభ్రంగా వుంటున్నది.

తరువాత బోళరాయలప్రభుత్వంలో గ్రామానికి వుత్తరం శివాలయమున్ను విష్ణ్వాలయములున్ను కట్టించి వుండిరి. యీగ్రామం యీగ్రామానికి వుత్తరం ౧ పరువుదూరమున నెలందలూరు అనేగ్రామములో అణాకువఅయి గ్రామగ్రా సీపల్లెగా అకెట వున్న బాలవ్యాలుకు ఆనెలందలూరు అగ్రహారంగా వుండినందున యీగ్రామమున్ను అందులోనే చెల్లితూవుండెను. ఇందుకు దృష్టాంతరం దిగువ వ్రాసినాను.

3 తరువాత కాకతీయప్రతాపరుద్రమహారాజుగారు. వోరుగంటిపట్టణమందు. రత్నసింహాసనాధీశ్వరుండై పృథివీరాజ్యం చేయుచుండగాను. శాలివాహనశకవరుషంబులు. ౧ ౨ ౩ ౧. అగునేటి కీలకసంవత్సర ఆషాఢశు ౧ సు. నాడు. నెలందలూరి మహాజనాలనా వతిత్రుర్త్థి. నెలందనూరను గ్రామగ్రాసీపల్లెలు. ౧ ఆండపూరు. ౧ మందళం. ౧ మన్నూరు ౧ ఆస్తాపురం ఈయయిదు వూళ్ల సుంకిమూను సాదమూను మొదలయిన అపనాయాలును క్రీగమున వలినవారుకొందరు విద్వాంసులు మాకుంజెప్పిరి. వారుం గొంట అన్వయ
109 ముగానమె మాను సుంకము సారము అవనాయాలు. లోనైనఅష్టభోగతేజస్వామ్యసహితముగాను సర్వమాన్యంగాను యిస్తి. ఇ

ఈప్రకారం శిలాశాసనం. నెలందలూరి గ్రామాన చూకరనాధ దేవ
ళం వద్ద గోపురం వద్ద వెలపటి వేపున దక్షిణపార్శ్వం. నిలవరాతికి వ్రా
సివున్నది. ఈప్రకారం కొన్ని దినములు. నెలందలూరి గ్రామాన అణ
ువ అయి. దేవ బ్రాహ్మలకు సర్వమాన్యంగా నడుస్తూవుండెను.
దేశకాల విభ్రమానముల చేత నగరకలసి హాస్తవరం గ్రామం ప్రత్యేకం
అయినది.

తరువాత మరికొన్ని దినములు. మట్లయల్లమరాజుగారి
కొమారుడు శ్రీమన్మహామండలేశ్వర అనంతరాజుదేవచోళ మహారా
జులుంగారు. యీసీమ యేలుతూవుండగాను. హాస్తవరం గ్రామమందు
తూర్పు శివాలయం కట్టించిన మాన్యం యిచ్చి. శాసనం వేయించినారు.
అది యిప్పుడు శిలమై వున్న శివాలయం వద్ద శాసనం రాయి పగిలి మూడు
వొప్పులు అయివుండెను. వాటి సారాంశం దిగువ వ్రాసినాను.

స్వస్తి శ్రీశాలివాహన శకవరుషంబులు ౧౪౪౨ అగు
నేటి శార్వరిస ॥ కార్తీకశు ౧౨ పుణ్యకాలమందు. శ్రీమన్మహామం
డలేశ్వర మట్ల అనంతయ్యదేవచోళ మహారాజులుంగారు. యిచ్చి
న ధర్మశాసనం హాస్తవరం గ్రామమందు. సిద్ధిరాజు పెద్దిరాజు కట్టిం
చిన కాశీవిశ్వనాధుని గుడికి పూజనడిచేటందుకు హాస్తవరం గ్రామ
మందు. తమ్ముళ్ళమడిస్థలమందు. కు ౩ న్ను. కట్టకిందిస్థలంలోన్ను.
కుం ॥ — న్ను. ఉభయంకు ౩ ॥ — మూడుకుంటలు. అరవీసము న్ను
తమతండ్రి యల్లమరాజుగారికి పుణ్యంగాను. యీ పుణ్యకాలమందు

ప్రవాచకముగాను. యిస్తిమి. అని వ్రాసివున్నది.

౩. తరువాత మరికొన్ని దినములకు మట్ల వెంకటరామ రాజుగారు వచ్చి దేశం కట్టుకొని యర్రగుంట్ల కట్టుకొని మళ్లా దేశం కట్టుకొని ప్రభుత్వం చేస్తూ వుండగాను యీ వెంకటరామరాజు గారి తాత సహోదరుడైన యల్లమరాజుగారి కొమారుడు. కొమార అనంతరాజుగారి కొమాళ్లు

౧ వెంకటకృష్ణమరాజు ౧ వెంగమరాజు

ఇందులో కృష్ణమరాజుగారి కొమాళ్లు వెంకటు చలపతిరాజు వోబళరాజు. వీరికి తెంబాకగలమం అమరంగాయిచ్చివుండిరి. తరువాత పైన వ్రాసిన యర్రగుంట్ల కట్టుకొన్ని వెంకటరామరాజుగారన్న అనంతరాజుగారి కొమారుడు. తిరువెంగళనాధరాజుగారు ప్రభుత్వంలో నున్ను పైన వ్రాసిన పెరుమాళ్లరాజు వోబళరాజుకి తెంబాకగలమం నడుస్తూ వుండెను. అంతట మట్లవారిదాయాదులైన మట్ల చనారాజు. శింగరాజుగారు ఆ ముపట్నాలు అధిపతులు కావలెనని కాంక్షచేత తెంబాకగల మాన్యం తూర్పు తరుపున తంగటూరి వద్ద యుద్ధమై తిరువెంగళనాధరాజుగారిన్ని యుద్ధములో చంపి తాము ప్రభుత్వం చేస్తూ వుండిరి. అప్పుడు తెంబాకగలమం పెరుమాళ్లరాజుగారికి నడుస్తూ వుండెను. తరువాత పైన వ్రాసిన మట్ల వెంకటరామరాజు కొమారుడు. కొమార అనంతరాజుగారి ప్రభుత్వంలో యీ పెరుమాళ్లరాజుగారున్న

తెంబాకగాలమం. అమరం అనుభవిస్తూవుండి ఆగాలమాను పడమ
రలాగడ బాచర్సులిమళ్లర్సు గారితవ్వించిన చెరువు. ను దక్షిణం తూ
ము లేకవుండగాను. ఆ తూమ్ము కట్టించి. కాశ వానికి కు1. మడియిచ్చి
ఆతూము పైనశాశ్వితా పాన్నశకవరుషంబులు. 1634 నందన సం॥.
చైత్ర బ 12 శుక్రవారం నాడు శాసనం వేయించినారు. ఈప్రకారం పె
దమాళ్లరాజు వారు లంబాలు. వెంకటచలపతిరాజు. యీమున్గురున్ను
తెంబాకగాలమం అనుభవిస్తూవుండిరి. ఇదిగాక యీతెంబాకను ప
డమర ఆండపూరు అనే గాలమమున్ను అనంతరాజుగారు యిచ్చిరిగనుక
ఆగాలమమున్ను అనుభవిస్తూ వెంకటచలపతిరాజు కొమారుడు.
వెంకటకృష్ణంరాజు గారి తరువాత. మరికొన్ని దినములకు మళ్లి
పెదవెంకటరామరాజు గారి ప్రభుత్వంలో యీమళ్ల వారిదాయా
దులైన కొండూరి వారువుత్తరదేశాను. చనార్జునరసింగరాజు.
గారు తామదేశం. కట్టుకోవలెననిరాజువలోకూడా. తంగటూరు
చేరివుండగా పెదవెంకటరామరాజుగారు. దండులోకూడా తంగ
టూరికి పోయి. ఆ చనార్జునరసింగరాజు. గార్ని చంపిరి. అప్పుడుతెం
బాక అమరం అనుభవించే వెంకటకృష్ణరాజు పెదమాళ్లరాజుగారు.
కొండూరి వారితో విరోధంగా వున్నారనిషా భావం పెద్దవెంకటరా
మరాజుగారికి అయివుండెను గనుక వీరు గ్రామం విడిచి తిరుపతికి
పోయివుండిరి. గనుక తెంబాక ఆండపూరు రెండు గ్రామములున్ను
నవరకలసినది. తరువాత పెద్దవెంకటరామరాజు గారు. వెంకట

కృష్ణమరాజుగార్ని పిలవనంపించి యీ వాసవరం గ్రామం మాత్రం యి
చ్చినారు గనుక యీ వెంకటకృష్ణమరాజుగారున్ను వీరి కొమారుడు వెం
కట బలపతిరాజుగారున్ను యితని కొమారుడు. వెంకటరామరా
జుగారు మళ్లీ వారి ప్రభుత్వం ఆఖరువరకు వాస్తవరంగ్రామం నడి
చినది. ఇదిగాక ఆయా గ్రామాల కమ్మతాలున్ను గడ్డతీర్వలున్ను
నడుస్తూవుండేది. వీరు వుండడమున్ను నగళ్లు నారా వెల్లారిలాక
ట్టుకొని వుండేవారు. సులతాను దేశం జప్తీ చేసినప్పుడు ష్ష వం గసు
111 రాగాయలతి సామ్సేసం॥ వరకు గ్రామం జప్తీ గావుండెను.

2 తరువాత మళ్లా పెదవెంకటరామరాజుగారి కొమారు
డు అప్పయరాజు యితని కొమారుడు వెంకటరామరాజుగారు.
సాధారణసం॥ దేశం కట్టుకొన్నపైన వారి చినబలపతిరాజుగారి కొ
మారుడు వెంకటరామరాజుగారికి మళ్లా వాస్తవరంగ్రామం యిచ్చిరి.
3 తరువాత దుర్మతిసం॥రం పిజిటివారు దేశం కట్టుకొని గ్రా
మం జప్తీచేసి యీ గ్రామం లోగడ అమరం అనుభవిస్తూవున్న వెంక
టరామరాజుగారికి యెదుటకి రహాతీలు ౧౨౦ నూటయిరువై వర
హాలు తప్పజో నిర్ణయం చేసి యిస్తున్నారు. వారి నారా వెల్లారి
వున్నారు.

ఈ గ్రామ మాన్యం చెల్లేమ జరా.

1 గ్రామాన్యం తూర్పు కరణం పల్లెలాం భైమొండ్లనాడు కరణాలుక
ట్టించినది.

౧ ఇందుకుదక్షిణం కరమలశివన్నలం యేండ్లనాడు కట్టించినది.

౧ ఇందుకుదక్షిణం సంగరాజు అయ్యప్పరాజు అనేరాచఆయన కట్టించినది అనాదియ్యం

౧ ఇందుకుపశ్చిమం దొమ్మరాజుపల్లె ౧౬౦ యేండ్లనాడు

౧ ఇందుకువుత్తరం నాగరాజు అనేరాచఆయనకట్టించిన ౧౫౦ యేండ్లనాడు.

౧ ఇందుకువుత్తరం చలమన్నగారిపల్లె ౧౦౦ యేండ్లనాడుకట్టించినది.

౧ ఇందుకుపశ్చిమం ౧౦౦ యేండ్లనాడు రాచచమర్తి వెంగరాజు కట్టినది. చమర్తిపల్లె

౧ ఇందుకువుత్తరం ౧౦౦ యేండ్లనాడు వెంకటరెడ్డిగారిపల్లె

ఈ వాస్తవరంలో వుండే హరిహరాదుల దేవాలయములు శిధిలమై పోయినది. యల్లమ్మకు మాన్యం మడికు ౧ నడుసున్నది. లోగడ రాజుగారి కమాలీసులో పడితరాసుకనెల ౧కి. అపరంజీ ౦౹౹౦. [illegible] వుత్సవానకు లోంమ్మికి. చకలెలు నడుసూవుండెను.

అనంతపురమ్మశక్తికి మడికు ౹౹౹౦. బాగాయతికుం ౹౹౹౦ వుభయంకు ౧౹౹౹౦ యిదిగాక లోగడ రాజువారి కమాలీసులో వుత్సవానకు మూడు చకలెలు యిసూవుండిరి.

ఈ గ్రామమానకు పడమర అనాదియ్యం చెరువు కలదు యిందుకు

ఉత్తరం వాస్తవరం బోడు అనిన్నీ యీ బోడుపైన కంబదీప పెట్టే
ది వున్నదిగనుక కంబం బోడు అనిన్ని వాడుకున్నారు. యీ బోడు కొం
చెపాటివి గనుక వృక్షములు లేదు. వనాంతరములు వుండేది.

౧ గ్రామానికి దక్షిణం ౧౦౦ యేండ్లనాడు గంగిరెడ్డి వేయించిన
చింతవనం పాడు అయినది.

112 ౧ ఇందుకు దక్షిణం వెంకటురెడ్డి గారి పల్లెకు ఉత్తరం వెంకట
రెడ్డి ౬౦ యేండ్లనాడు వేయించిన చింతవనం యీ భూమి బండగను
క వృక్షములు గొప్పగా పెరగలేదు.

ఇవి రెండు ధర్మవనములు యిదిగాక సరకారుకు పన్ను అచ్చే
ది గ్రామానికి దక్షిణం గంగిరెడ్డి టెంకాయ నిమ్మ పనస మామిడి అ
రటి తమలపాకు యివి ౯౦ యేండ్లనాడు వేయించినాడు. ఇందుకు
దక్షిణం సదరి వాలసిన వృక్షముల వనం సిద్దారెడ్డి ౬౦ యేండ్లనాడు వే
యించిన వనం సరకారుకు న్ను.. అచ్చేది ౨ అంతు పన్ను అచ్చే వనములు.

ఈ వాస్తవరం గ్రామానికి దక్షిణం కాలుపరువు దూరమున
యీ గ్రామం పొలంలో బైరాజు అనే రాచ ఆయనకు కట్టుబడిగా
భూమి రాజువారి ప్రభుత్వంలో యిచ్చివుంచిరి గనుక అతడు అక్కడ
పల్లె కట్టినందున అందుకు బైరాజుపల్లె అనే నామము కలిగి ప్రత్యేక
మౌజె అయినది. అది వారి కట్టుబడి కిందనే వున్నది. అవాదియ్యం.

ఈ ప్రకారం కైఫియతు వ్రాయించినవారు వాస్తవరం వారు.
౧ గంగిరెడ్డి ౧ చినపరెడ్డి ౧ కరణం పుల్లయ.

మదనగోపాలపురం.

113 ఈ గుండ్లూరి గ్రామానికి తూర్పు పరువు దూరమున బాహూనదికి దక్షిణం తీరమున బిట్టివోలు తాలూ పొత్తపినాటిలోని సందలూరి సమ్మతు మోజే మదనగోపాలపురం. అగ్రహారం. సోత్రియం కైఫియతు.

పూర్వమున యీనదికి దక్షిణం అరపరువున తాళ్లపాక అనే గ్రామం పాలంలో అనాకువ అయినదీతీరమున తోటివనం వుండగా యీఆంద్ర వాండ్లు మన్యూ యిండ్లు కట్టుకొని వున్నందుచేత యీఆంద్ర జంగంపల్లె అనే నామం కలిగి తాళ్లపాకలో మజరాగా వుండెను.

తర్వాత మరికొన్ని దినములకు స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౬౩౦. అగునేటి సర్వధారినామ సంవత్సర ఆశ్వీజ శు ౧౫ లు. కాస్యప గోత్ర ఆపస్తంబసూత్ర యామునాచార్యులైన శ్రీమన్మహామండలేశ్వర మట్లబసి అనంతరాజుగారి నప్తలైన రాజయ్యగారి రాజ పౌత్రులైన కామారఅనంతరాజుగారి పుత్రులైన తిరువెంగళనాథరాజు దేవచోళమహారాజులుగారు. కౌండిన్యసగోత్ర ఆపస్తంబసూత్ర యజు: శాఖాధ్యాయులైన కైపనాగాపండితులగారి నప్తలైన పాపాపండితుల వారి పౌత్రులైన నరసాపండితులవారి పుత్రులైన నాగాపండితుల

వారికి వ్రాయించి యిచ్చిన యేకభోగ సర్వమాన్య అగ్రహార భూ
దాన ధర్మశాసన పత్రిక క్రమమెట్లన్నను శ్రీగిరి ద్వారమునకు
ఉపద్వారమైన సిద్ధవటం రాజ్యమునకు చెల్లె మాయేలుబడి పొత్తపినా
టి సీమలో తాళ్ళపాక పొలంలో యింద్రజంగంపల్లె అనే నామ
ధేయం కలిగిన స్థలమునకు తాళ్ళపాక చెర్వుకి పోయ్యే కాలు
వకు వుత్తరంగాను ప్రవాహమందు మొగాళం యేర్పరచి కాలువ
త్రవ్వించి కాలువకింద యెంత పొలం అచ్చుకట్టు తేలుతూవు
న్నదో ఆ యచ్చుకట్టు తేలిన పొలంలో సమాంశం దశబంధం మడిస
గం పోగా నిలిచిన మడిసగమున్ను చేనికి తూర్పు కోచమాంబాపు
రం దక్షిణభాగమునకు లోటుతువ్వయపల్లె చేలకు నీళ్ళు పారే గ్ని
114 పాలసాచి మి,
కాలువ ఆదిగాను పశ్చిమం దిక్కుగాను బాహుదానది కాలువ వా
రగా నెలందలూరికి పోయ్యే మార్గమునకు తూర్పు ఆదిగాను వుత్త
రమునకు బాహుదానది యీ ప్రకారము. చతుర్ధిశలు హద్దులు
యేర్పరచి యీలోగావున్న చేనున్ను తాళ్ళపాక గ్రామంలో ఖం
డికయేర్పరచి అఖిలాండకోటి బ్రహ్మాండనాయక వేదాంతవేద్య
పురాణపురుషులైన శ్రీమ   వారి పేరిట శ్రీమద
నగోపాలపురమనే సర్వమాన్య అగ్రహారం అనే గ్రామం కట్టించి
యీ సోమోపరాగ పుణ్యకాలమందు సహిరణ్యోదక దానధారా
పూర్వకంగాను యిస్తిమిగనుక మీ పుత్రపౌత్రపారంపర్యం

తరం ఆ బందోబస్తుస్థాయిగాను అనుభవించుకొనిసుఖానవుండేది.
ఈప్రకారం దానపత్రం వ్రాయించియిచ్చిరి. గనుక అగ్రహారప్రతి
గ్రహం చేసిన క్షేపనాగాపంజీతులవారు యిరువై వృత్తులు చేసి అందు
లోయజామానవృత్తులు తమకునాలుగువుంచుకొని మిగిలినపదహ
హారువృత్తులున్నూ పదహారుగురికి బ్రాహ్మలకు ధారాగ్రహీతం
చేసిరాజులు కట్టించిన యింద్రజంగంపల్లెసుప్రతినామధేయ
మైన మదనగోపాలపురమనే అగ్రహారమందు నివాసులైసర్వమాన్య
అగ్రహారంగాపైన వ్రాసినశాలివాహనశకవరుషంబులు ౧౬౭౦
అగునేటి సర్వధారినామసంవత్సర ఆశ్వీజ శు ౧౫ ఆరంభం శాలి
వాహనశకవరుషంబులు ౧౬౯౦. విక్రుతిసంవత్సరం వరకు సర్వమా
న్యంగా నడిచెను. తదారభ్యం అలాదామోజే అయినది.

౩ తర్వాత యితనికొమారుడు మట్లపెదవెంకటరామ
రాజువారు ఖరసంవత్సరమున కడపసుబామయాంజావారికి పేష్క
షీపైకం చెల్లడానకు అయివేజు తేనందుచేత పడితిని. అపరంజిగ౬౦
అరువైచకాలు నిర్ణయంచేసిరి.

౪ తర్వాత యితనికొమారుడు మట్లఅప్పయరాజు (యితని
కొలితిరువెంగళనాథరాజు అనికూడను) వారిప్రభుత్వం లోనున్ను గ౬౦
అరువైచక్రాలప్రకారమే ప్లవసంవత్సరం వరకు చెల్లిస్తూవచ్చిరి.

115 ౫ తర్వాత యితనికొమారుడు మట్లవెంకటరామరాజువా
రిప్రభుత్వం పరాభవసంవత్సరంవరకు లోగడప్రకారమే చెల్లి

స్తూవచ్చిరి.

౬ తరువాత ప్లవంగసంవత్సరం టిప్పుసుల్తాను దేశం. కట్టుకొని సౌమ్యసంవత్సరంవరకు యీమూడుసంవత్సరములున్ను అపరంజిగద్యాల ముప్పైయెనిమిది చక్రాలుప్రకారం. నిర్ణయించేసిరి. తీసుకుంటూవచ్చిరి. సాధారణసంవత్సరములో కొంతపైకం సుల్తాను తట్టువారు తీసుకొనిరి.

౭ తరువాత మల్లు అప్పయరాజు కొమారుడు వెంకటరామరాజువారు దేశం తిరిగిసాధించి రెండువటేలు అని అపరంజిగ౧౦౦ నూరు చక్రాలు యీసాధారణసంవత్సరములో తీసుకొనిరి. విరోధికృతుసంవత్సరంలాగాయతు కాళయుక్తిసంవత్సరంవరకు యేండ్లు ౧౦కి మొదలుగకి అపరంజిగ. ౬౦ అరువై చక్రాలప్రకారం చెల్లిస్తూవచ్చిరి.

౮ తరువాత సిద్ధార్థిసంవత్సరం యీవెంకటరామరాజువారి తమ్ముడు మల్లు వెంకటరాఘవరాజువారు దేశంకట్టుకొని రౌద్రిసంవత్సరంవరకు యేండ్లు ౨౦ మొదులకి రెండుపటేలు. అని అపరంజినూరు చక్రాలప్రకారం తీసుకుంటూవచ్చిరి.

౯ తరువాత దుర్మతిసంవత్సరం కుంఫిణీవారు. దేశంకట్టుకొని నడిపించిన వివరము.

వరహాలు.	దుర్మతిసంవత్సరం
౬౧౮౦.	దుందుభిసంవత్సరం

రుధిరోద్గారి సంవత్సరం.

రక్తాక్షి సంవత్సరం. రావు నదికి వెల్లువ విస్తారం వచ్చి జనులు పాయమాలి అయిపోయినందున దివాణానకు రూకలు చెల్లలేదు. రక్తాక్షి సంవత్సరం లో పైమాఫీ చేసి అయిన చేలజుమపది ఖండ్లులు సరకారుకున్ను ఆరు అణాలు శ్రోత్రియదార్లకు

111 యీ ప్రకారం. పోస్తా నిర్ణయం చేసినది. ఆదారభ్యం ఆంగీరస సంవత్సరం. వరకు నడుస్తూ వున్నది.

ఈ గ్రామానకు చెల్లే మజరాల వివరము.

1 గ్రామానకు వుత్తరం పందివిటి బాలరాజు రాచ ఆయన యాంభై యేండ్లనాడు పాపరాజు పెదపల్లె కట్టించెను.

గ్రామానకు యీశాన్యాన సాంగిరాజు వెంకటరాజు గారి పల్లె ముప్పై సంవత్సరములనాడు రాచ ఆయన పల్లె కట్టించెను.

1 గ్రామానకు తూర్పు. చెమిష్టి వెంకటరాజు అనే రాజు తన పేరిట యిరువై అయిదు సంవత్సరములనాడు. పల్లె కట్టించెను.

ఈ యీ యంతు. యీ మూడు పల్లెలున్ను. పయిన వ్రాసినకుం పిణోపాది.. రక్తాక్షి సంవత్సరం. యేటి వెల్లువ విస్తారంగా వచ్చినప్పుడు. పసుదూడ... శిశుబాలాదులతో కూడా నిర్ధిపాడు అయిపోయిరి.. అనగా నదివల్ల కొట్టుకపోయిరి. గనుక ఆ మూడు పల్లెలున్ను. వున్న స్థలంలో యిప్పుడు. నదీప్రకారం వాహంస్థలమై వున్నది.

ఈగ్రామానకు పడమర ౪౦ నలుభై సం|| ములనాడు. సూకా నారాయణ వేయించిన నేరేడివనం. ౧ ఈగ్రామానికి తూర్పువుండే వనం. ఆళ్లపాకవనంలో పొలంలో చేరినది.

ఈప్రకారం కైఫియతు వ్రాయించినవారు అగ్రహారీకులు.

. . . . రామాభట్లు. కరణం శివా రాముడు.

117 అత్తిరాల

అభినవ జంబూ ద్వీపమునకు దక్షిణ వారాసి కర్నాటదేశమునకు తేయవై వుండేటువంటి శ్రీశైలక్షేత్రము నకు దక్షిణపుద్వారమైన సిద్ధవటు మహాక్షేత్రమునకు ఆగ్నేయం పదిపరువులు బాహుదానదీ దక్షిణ తీరము. దక్షిణకాశి అవిముక్తక్షేత్రమున.. నేటి పరశురామ మాతృహత్యాన వారణ భృగ్వాశ్రమ స్నానం నందలూరికి ఆగ్నేయం ౧ ప. దూరమున బిట్టివోలు. తా|| పొత్తపినాటిలోని పావిసముతు. మౌజే అత్తిరాల అగ్రహారం హోత్రయం కైఫియతు.

(బ్రహ్మాండ పురాణం లో చెప్పబడిన ప్రకరణం

పూర్వాం దక్షిణ తీరుపతి శేషాచల పర్వతము యందు. ఉత్పత్తి యయి. వుత్తరాభిగామియయి. అత్తిరాలకు తూర్పు పరువు దూరమున బాహుదానదిలో సంగమం అవుతూవుండెను.

ఈనదీతీరమందు భైరవుడునివాసంగా. ఒకపర్వతంపొందను వుండి
నందున ఆపర్వతానకు భైరవాచలమనే నామాభిధానము కలిగి
నది. ఇందుకు పడమర భృగుమహాముని తపస్సుచేసుకొనివుండి
నందుచేత ఆనదికి భృగునది అనేనామం. సార్థకం అయినది. గనుక
యీస్థలం భృగాశ్రమం. అనిప్రసిద్ధిపొందినది. తరువాత బ్రహ్మదే
వుడు చిత్తశుద్ధికొరకై యీపర్వత పడమర నితంబ భాగమందు.
యజ్ఞం సేయుడాముకు. ప్రారంభంచేసివుండగాను. అర్హావద్యం. దక్షి
ణాగ్ని అవానివాస్యం. ఈ త్రేతాగ్నులు. ఏకీభవించి జ్వలించి.
అందులో యీశ్వరుడు లింగరూపముగా వుద్భవించి చిత్తశుద్ధి కలి
గినట్లుగా బ్రహ్మకువరము యిచ్చినవాడై యీభైరవాచలమనే ప
ర్వతంపైన నివాసంచేసినందున త్రేతాగ్నియందు వుద్భవం అయినందు
చేత త్రేతేశ్వరుడనే నామాభిధానము. కలిగినది. తరువాత
త్రేతాయుగం ఆదిలో పరశురామునికి మాతృహత్యాప్రాప్తి అయి
కాశిగయాదిదివ్యక్షేత్రముల యందసంచరించినప్పటికిన్ని హత్యా
విమోచనంకానందున యీక్షేత్రమునకు వచ్చినదిలో స్నానంచేసినం
దున బాహులు చక్కగావచ్చినందున యీభృగునదికి వుత్తరంగా
పశ్చిమదేశాననుంచి వచ్చేనదికి బాహుదానదీ అనే నామధేయంకలి
గినది. తెనుగుప్రాకృతం. దేశియ్యభాషవల్ల. చెయేరు. అనివాడు
తున్నాను. పరశురాముడు త్రేతేశ్వరుని దర్శనంచేసినందున మా
118 తృహత్యావిమోచనం అయినది. గనుక యీస్థలానకు హత్యారాల

అనే నామాభిధానము సార్థకాన్ని పొందినది. యీ పరశురాముడు యీ పర్వతానుకు పశ్చిమంగా. భృగునదీ తీరమందు. బాట్లవేలు పారాగ్రం మీద పశ్చిమాభిముఖమై నివాసం చేసినందుచేత పరశురామక్షేత్రమని ప్రసిద్ధి అయినది. త్రేతేశ్వరునికి వుదగ్భాగమందు. గదాధరస్వామి వుద్భవించినందున వుత్తరాభిముఖమై నివాసం చేసినందున. యీ క్షేత్రం గయాక్షేత్రముకు. సమానంగా అయినది. గయాక్షేత్రం అనిన్ని వాడుతున్నారు. ఈ మహాత్మ్యం. ౧౨౦ అధ్యాయాలు. వున్నది. ఆ పురాణం హాజరు లేదు

2 తరువాత కలియుగంలో జనమేజయమహారాజు... రాజు యీ త్రేతేశ్వరుని. పరశురాముని దేవాలయాలు కట్టించెను.

3 తరువాత మరి కొన్ని దినములకు ఒడ్డెరాజులు రాజ్యం చేయుచుండగాను పరశురాముని దేవాల. వద్దగలత. ఆ కారంగాను కట్టించి త్రేతేశ్వరుని దేవాలయమున్ను గదాధరస్వామి మొదలైన దేవాలయములు జీర్ణోద్ధారణం చేయించిరి. అని జనులు వాడుతున్నారు. [illegible]గ్రామం పాలం యీ గ్రామానికి దక్షిణం. అరపరువు దూరమున పాలి[illegible]గ్రామంలో అణకువ అయివుండెను. ఈస్థలమున భృగునది అగాధ[illegible]మడపరువు నేల. పూర్వపశ్చిమంగా. వుండేది. ఈ రేవున జనులు దిగిపోవడం. అరతం గనుక యీ స్వామిసన్నిధి రేవుకు అరతు రేవుల. అనే నామం [illegible]దు కొనేవారు. [illegible] లో మూడు [illegible] గ్రంధాక్షరశాసనములు వున్నది. అవిన[illegible]లు నకలు దాఖలు. చేసినాను. వాటి అన్వయం నాకు తెలియలేదు.

౪ తరువాత శకవరుషంబులు. ౧౧౬౮. నేటి ధాతు సంవత్సర పుష్య

మాసము. సంక్రాంతినాడు. పొత్తపినాటిలోని. అరుతురేవుల భైర..

దుంకుపల్లె భోగానకు బస్వంధా భైరవునకు పొత్తపి చెరువు కిందను.

ముదయ. నినల. పర్మటి వరిచేను. రామనాధునికి గుడి సంతర్పణానికి

న్ని. అంగరంగ భోగానకు పొత్తపినాటిలోపల. బుట్టిన సుంకము.

. . . కాలమాను చెల్లినట్లుగాను. ధారాపూర్వకము చేసితిమి. అని

త్రేతేశ్వరుని దేవాలయానకు పుత్తూరు ౧ (టి) కిరాతికి వాకిసివ్వ

స్తంభందులో పకను రాయి పగిలిపోయినది. గనుక రాజుపేరు తెలియ

లేదు. శ్రీమన్మహామండలేశ్వర దేవమహారాజులుగారు అనివున్నది.

౫. తరువాత మండలిక బ్రహ్మరాక్షస గండ పండరి అంబదేవమ

హారాజు. వల్లూరిపట్టణమందు. రాజ్యం చేయుచుండగాను. అతని ప్ర

ధాని గంగిదేవయ్యగారు. శకవరుషంబులు. ౧౨౦౮ అగునేటి సర్వ

119 జిత్తు సంవత్సర పుష్య బ౯ శుక్రవారమునాడు పొత్తపినాటిలోని అరుతురే

వుల. పరశురామేశ్వరు గుడి చుట్టు మంటపాలు. కట్టించి నారికేళముల

వనం. వేయించి దేవునికి. కొంతమాన్యం. భూములున్ను ఇచ్చి మహేశ్వర్లు

కు అన్నసత్రం పెట్టించి పరశురాముని దేవాలయం గోపురానకు. వెలపటి

వైపున శాసనం వేయించినారు. అని దిగువ వ్రాసినాను. ఈ రాజునాడే భూ

ములన్ని. కొలిపించినారు.

స్వస్తి సమస్త అనేక నామావళీ విరాజమాన మానోన్నత

అతివిషమహాయూధరాఢ ప్రిడరేఖ సేవంతలబద్ధయలక్ష్మీకాంత పరబ

లక్ష్మీకాంతపకాంగ వీరవీరావతార పశ్చిమరాయదామోదర సైనదిరి
పట్టవైరిఘురట్ట ఒడ్డియదళ్ల కవలూరిమన్నె మల్లరాయసహస్ర మల్ల
వృత్తమగడ్డడి భయరగండ గండభేరుండ తొండనంక కాంచిపుర
స్వాతిమనో శ్రీ భండారభూపుకాళ. యెలువభూదేవపరసైనకో
దండగండ కలుకడపురవరాధీశ్వర భుజబలనారాయణా విస్వంక
పరాపరశివదేవనిలకల ప్రదిశాపట్టలబ్ధంగరావుత్తరాయస్థా
పననిస్సంకధరమల్లికార్జున సమానమదభంజనసూర్యాభరిశే ప్ర
తిష్టప్రతిపాలన తినిరాయజగదళ అన్మనధరకాళ. సరస్వతివి
లాసశ్రీ జనార్దన దేవదివ్యశ్రీ పాదపద్మారాధక పరబలసాధకరా
మాదిసమస్త ప్రశస్తసహితం శ్రీమన్మహామండలేశ్వర మండలీకబ్ర
హ్మరాక్షసగండ పెండార అంబదేవమహారాజులు. వృత్తరోత్తరా
భివృద్ధిప్రవర్ధమాన మాచంద్రతారారకంబు వల్లూరిపట్టణంబు
రాజధానిగాను ఘుండికోటమునాడు. రేనాడుపేనాడాడి పెడక
ల్లు కవియే ఉవపొత్తపినాడులోను. గాగలసకలదేశములు. నే
సుఖసంకథా వినోదంబుల రాజ్యం చేయుచుండగాను తత్పాద
పద్మోపజీవి యోనలమహాప్రధాని ఘోడెరాయ గంగిదేవయ్య
తన్నేలినయంబదేవమహారాజులకు ఆయురారోగ్య ఐశ్వర్యా
భివృద్ధియు నిష్టార్థసంసిద్ధియుంగా శకవరుషంబులు. ౧,౨౦౮ అ
గునైటిసర్వజిత్తు సంవత్సర పుష్య బ ౯ శుక్రవారమునాడు మకరసం
క్రమణ కాలమునం పొత్తపినాటిలోను ఆరు రేవుల మహాస్థానము

నం పరశురామేశ్వర దేవరకు నొకటపాలు ఇందవి సత్రము నిత్యాము
ప్పంద్ర 30 దేశాంత్రాలకు బెట్టను రెండు పూటలు ఉంగాను. పెత్తి కొండూ
రు మూడు వాండ్లను. ఊరి గంగి సాహాతియె చ్చైనట్టి సర్వమాన్యము
గా చెల్లించెను. పరశురామేశ్వరు గుడి మంటపము ందర చుట్టూ
వలయం కట్టించెను. గుడి చుట్టూ నారికేళములు వేయించెను. రామ
120 నాధునికి. భైరవునికి పూర్వము నుంచెల్లి మగమతె చెల్లించెను. భూ
మివారిచ్చే సుంకాలు చెల్లించెను. అరుతు రేవులు సర్వమాన్యము
చేసి పూర్వము నడిచే గం. మాడలు విడిచెను. రామనాధునికి—
అంగరంగభోగములు వొకటటుం గొరతకాకుండా నడుచునట్టు
గా చేసెను. సోమవారము నాడు.

ఇకట డరాయి పగిలి పోయినది.

ఈ రాతికి రెండోపకటను వుండేది.

పొత్తపినాటికి వెలగొంది చెకొలగొలప్రోలి కాటు
మరెడ్డి అడుగున ముప్పై రెండు 3౨ కొలుకట్టించెను. తెంబాకను
అంత్ర గంగను. రాయసహస్రమల్లు కాలువ దవ్వించెను. తాడపా
కను గంద్రపెండర కాలువ త్రవ్వించెను. బుడ్డి విని లంబ సముద్రము నిచె
ర్వు గట్టించెను. కెదప గుడియాడను. అంబాపురము నేయురు గకట్టించె
ను. యగ్రహారంబుగా జేసెను. విరాటికప్రకివిసి వప్పురము చేసెను.
మొప్పూరేలకంపనములోని బొజ్జదేవరపాడు అగ్రహారముగా చే
సెను. రాలలోని అంబాపురి ప్రరము. శివపురము చేసెను. ఆదర్శ

ముసకు యెవ్వరైనాను సాహాయ్యము చేసి ప్రతిష్టించినవారు. అనం
తపుణ్యసంపదలననుభవించే దేవేంద్ర పదవి వదయంగలవారు. ఈధ
ర్మానకు యెవ్వరైనాను వక్రము చేసి చెఱిపినవారు పంచమహాపా
తకంబు చేసి తమపెద్దకొడుకు కపాలము నందు గిచేగంగ కరుత
వేయి గపిలం జంపిన పాపమునం బొవ్వవారు. మంగళం మహాశ్రీ
శ్రీ. శ్రీ. దిగువ వ్రాండే శ్లోకాలు.

స్వదత్తం పరదత్తం వా   స్వదత్తా ద్విగుణం పుణ్యం.

సామాన్యోయం ధర్మసేతుం. నృపాణాం

ఈశ్లోకాలు సాంతంగా వాసివున్నది.

ఈశాసనము కరికి తికరణము. భీమరాజుకొడుకు జొన్న
ఆసిద్ధవటునాథుని పేరిట లిసి ద్ధయవాలెసెను. అఅయురోవ్వులనకీర్తి
మంత . తు యనాడ చవిద్ధింబంధించె చంగలువకొలను చేయిం
120 చెప్రొతికొండూరి చెరువు వెనక నీరు నేలాను ఆ భైరవప్రతిష్టచేసెను.

అరటురేలస్థానము వారిచే తాను దారబోయించుకొనియుం
[illegible]చట్లాను. వీరమహేశ్వరులు నిత్యోజనగిదకు అరగింపులసత్రము
వేయించెను. ఈధర్మము మూడులోకము చి. . . గించపలు
వీరమహేశ్వరులు . . వేతినరాజు ప్రతిష్ఠింపగలవారు. ము
[illegible]దుముడిగంపదునవాడుండు ట్టెంచిన పాటాసెలయేరు యూంవీర
మహేశ్వరమఠము ముసకు రెండుపాళ్లునుశ్రీత్రిలేశ్వరదేవర అం
గరంగభోగమునకు వాకిట పాలుమన్నని చ్చియిచ్చు.

౬ తరువాత కొన్ని దినములకు విజయనగరమందు న్రుసింహాదే
వమహారాయలు రత్నసింహాసనారూఢుండై పృధివీరాజ్యం సేయు
చుండగాను వారివద్దనున్న మునిపల్లె ధర్మాజీపంతులవారు సోమో
పరాగపుణ్యకాలమందు రాయలవారికి మనవిచేసి సిద్ధవటం సీమ
లో చెల్లే పొత్తపినాటిలోని పొత్తిగారమం చెరువుకింద మడి ౩౦౦
మున్నూరుకుంటలు పంచి బ్రాహ్మలకు ౪౦॥ం నలుభైన్నర వృత్తులు
సర్వాగ్రహారంగా యిచ్చినందున బ్రాహ్మలు యీ భైరవపర్వతానకు
వుత్తరం సామీప్యమున అగ్రహారం కట్టించి యిచ్చినందున సర్వమా
న్యంగా అనుభవిస్తూ వుండిరి.

యీ రాయలవారి వేలుబడిలోనే పరశురాముని దేవాలయ
గోపురం వెలపటి తట్టు వేయించిన శాసనము యొక్క సారాంశము
శకవరుషంబులు ౧౩౯౯ అగునేటి హేవిళంబి సం॥ శ్రావణ బహుళ శ్రీ
మన్మహామండలేశ్వర మేదినీమీసరగండ కఠారి. సాళువ సాళువ
నరసింగయదేవమహారాజుల అవసరం అణమరుసయ్యంగారు
సిద్ధవటాన వేంచేసి వుండి గోకులాష్టమి పుణ్యకాలానకు అరత్తు
రేవులకు వేంచేసి అరుత్తురేవుల త్రేతేశ్వర పరశురామేశ్వర భైరవే
శ్వర యీ దేవళ్లకు పూజనైవేద్యాలు నడిచే పూర్వమర్యాద విచారించి
నడుమంత్రాన. సందటివారు అన్యాయం చేసిన స్థానాలకు ఆళ్వా
యీదు అఘోర సుంకం నిమిత్తానను కానికకట్నం గానని మిత్తం
దేవస్థానాలు వెంగలి పూజనైవేద్యాలు నడవకుండాగాను పరామ

రిసించినరసింగయదేవమహారాజులకు ఆయురారోగ్యైశ్వర్యా
భివృద్ధి అవ్వనట్టుగాను న్ను పుత్ర పౌత్రాభివృద్ధి అవునట్టుగాను న్ను యి
ష్టార్థసిద్ధి అవునట్టుగాను న్ను దేవస్థానాలు ౧. పూజ. నైవేద్యా
122 లు నడిచేటట్లుగాను. అరతు దేవుదేవస్థానాలు పొలం జెల్లవరి
మడి కొండచేని స్థలానకు ౩ న్ను అంకనికాలువ స్థలానకు ౧౩౪
న్ను ఉభయమున్ను స్థలాలు రెంటు కు గ ౬౬ గం.

ఈప్రకారం దేవస్థానాలకు నడిపించినారు. శాస్త్రాల అ
ప్రకారం. బ్రాహ్మలుకు పైన వ్రాసినప్రకారమే నడిచినది

2 తరువాత కృష్ణరాయలవారున్ను అచ్యుతరాయలున్ను స
దాశివరాయలు వారు విజయనగరమందు రాజ్యం చేయుచుండ
గాను. దేవ బ్రాహ్మలుకు యధాప్రకారంగానే నడిపించిరి. ఈసదాశి
వరాయలనాడే మల్లికోనమరాజుగారు యీదేశం. యేలుతూవుం
డగాను న్ను నడిపించిరి.

3 తరువాత శ్రీరంగరాయలు. పెనుగొండపట్టణమందు
రాజ్యం చేయుచుండగాను న్ను పిమ్మట వీరవెంకటపతిరాయల
వారున్ను మల్లియల్లమరాజుగారు యితనికొమారుడు. మల్లఅ
ప్పంతరాజుగారున్ను యధానుక్రమంగానే నడిపించినారు.

4 తరువాత మిరాజుములాన బాబులు యీదేశం సా
ధించినప్పుడు అప్రకారం నడిచినది. ఆయవారాలున్ను ముల్కీ పరగణా
మునిసిమూలాల విప్రహాములున్ను విమానాన్ను పూండి బ్రాహ్మలుకు వారిచ్చి

న్నం చేసి పోయినందున పరశురాముని దేవాలయం. శిలమైనది. పూజనడువలేదు.

౧౦ ఈ మల్లి వారి వంశీకులైన మల్లి వెంకటరామరాజు దేవచోళమహారాజులుగారు యీదేశం యేలుతూవుండగాను. త్రితేశ్వరునికి పొత్తపినాటిలో చెల్లెగొల మములును అయిన సీస్తుఘట్టివరహా ౧కి అపరంజి పొంతికె లెకటను. నిర్ణయంచేసి ఆయా గ్రామంరెడ్డికరణాల వల్లలో శాలివాహనశక వరుషంబులు ౧౬౦౬ అగునేటి విభవ స॥ కార్తీక శు ౧౦లు తెనుగు తామ్రశాసనం వ్రాయించియిచ్చినారు. ఆ తామ్రశాసనం యీత్రితేశ్వరుని అర్చకుని వద్ద వున్నది.

ఈశక స॥లో యీరాజు గదాధరస్వామికి పులగలునాటిసీమలో చెల్లెగొలమాదులలో అయిన సీస్తుఘట్టివరహా ౧కి
123 అపరంజి పొంతికె లెకటయిచ్చేలాగున నిర్ణయం చేసి ఆయాగ్రామం రెడ్డికరణాల వల్లలో వ్రాయించి యిచ్చిన తెనుగు తామ్రశాసనం గదాధరేశ్వరుని అర్చకుడు నంబివానివద్ద హాజరు వున్నది. ఈరాజువారి దినములలో మన్నె బలవన్నాలు పైన వాలెసిన ప్రకారం పొలిగొలమానయిచ్చిన భూమి సర్వమాన్యంగా నడిచినది.

A ౧౧ తరువాత మల్లి బిన అనంతరాజుగారి ప్రభుత్వంలో పరిపాదారి సంవత్సరియం తంనడిచినప్పుడు వారు అగ్ర వారికు యెకువోడు ౧కి ఆపరంజి యిరువైనాల్గు చక్రాలు. సెటు(ల)

యం నిర్ణయం చేసి సన్నదు వ్రాసి యిచ్చిరి.

12 తరువాత యితని కొమారుడు పుట్టిన వెంకట రామరాజుగారు జయ సం. చేరినప్పుడు క్షయ సం. అదే ప్రకారం నడిచినది.

13. తరువాత విభవ సం. లో పెద్ద వెంకటరామరాజుగారి వద్దనున్న ప్రభుత్వంలో విభవ సం. ఆరభ్య పది సం. ములు సర్వమాన్యంగా నడిపించి అనంతరం రాజుగారి వద్దనున్న చుండూరి ముసవినాయుడు ఉపద్రవం చేసినందున అగ్రహారికులు దొర గారి దగ్గరికి పోయి పూర్వోత్తరం మనవి చేసుకొన్నందున వీరికు సర్వమాన్యము నడిచేది కష్టము అని లోగడ నిర్ణయం చేసి 24 యిరువైనాల్గు అపరంజి చక్రాలు ప్రకారం వారియనుభవ సన్నదు వ్రాసి యిచ్చినది పించిరి

14 తరువాత యీ పుట్టిన పెద వెంకట రామరాజుగారు నుండగానే ఆయన కొమారుడు అప్పయరాజు యితనికే తిరువెంగళనాథ రాజు అని పేరు. వీరి ప్రభుత్వం ప్లవ సం. పర్యంతం యిరువైనాల్గు చక్రాల ప్రకారం నడిచినది.

శ్రీ తేశ్వరునికిన్ని గదాధరస్వామికిన్ని లోగడ వ్రాసి యిచ్చిన తామ్రశాసనము ప్రకారం ఆ ఆరభ్య అప్పయరాజుగారి ప్రభుత్వం వరకు వర్తింపచెట్టుకొని ఆపైకం దేవాలయముల యొకర ఖర్చులకు ప్రత్యేక అమాలు మొకేరరు

చేసినడిపించిరి.

౧౫ తరువాత ఊతయూం మట్ల అప్పయరాజుకొమా రుడు వెంకటరామరాజుగారు పరాభవ సం॥ వరకు అగ్రహారీకు లు లోగడ ప్రకారం నడిచినది. దేవాలయాలున్ను పైన వ్రాసిన ప్రకారమే నడిచినది.

124 ౧౬. తరువాత ప్లవంగ సం॥ టిప్పుసుల్తాను దేశం కట్టు కొని సౌమ్య సం॥ వరకు ఏలినందున్ను. అగ్రహారీకులకు లోగడ ప్రకారం నడిచినది. దేవస్థానాలకు నడిచేవర్తు. అర్ధం. సరకా రు అర్ధం. దాఖలా. చేసుకొని అర్ధం దేవాలయములకు నడి పించిరి.

౧౭ తరువాత మళ్లా సాధారణ సం॥ లో మట్ల వెంకట రామరాజుగారు దేశం సాధించి కాళయుక్తి సం॥ వరకు అగ్రహారీ కులు లోగడ నడిచిన ౨౪ చక్రాలున్ను ప.. ౪౦. నలుభై చక్రా లు ఉభయం ౬౪ అపరంజి చక్రాల ప్రకారం తీసుకొంటూ వచ్చిరి.

౧౮ తరువాత యితని తమ్ముడు మట్ల కొమార వెంకటరా ఘవరాజుగారు దేశం కట్టుకొని సిద్ధార్థి రౌద్రి రెండు సం॥ములు ౬౪ చక్రాలూ నడిపించిరి. దేవాలయాలకున్ను అర్ధం నడిపించిరి

౧౯ తరువాత. దుర్మతి సం॥ కుంపిణీ వారు దేశం కట్టుకొని. అగ్రహారీకులు కంది రాయి ౬౨ ౬౨ అయవే రెండు వరహాలు రెండు రూకలు నిర్ణయం కాయం చేసిరి ఇందులో రుధిరోద్గారి సం॥ పొవి

చెరువుకు నీళ్లు లేక పోయి సాగుబడి కాలేదు గనుక పైకం దివాణం
వారు రహాలు 30 ముప్పై వరహాలు తీసుకున్నారు. రక్తాక్షి సం॥ వెల్లి
వచ్చి పోలం నీరు మునుక అయినందున రహాలు ముప్పై వరహాలు
తీసుకున్నారు. తరువాత క్రోధన సం॥ లగాయతు. అంగీరస సం॥
వరకు యేడు 1కి రహాలు ౬౧౬ నిర్ణయం చేసి కాయం జాడీ
చేసినారు. అదే ప్రకారం నడుస్తూ వున్నది. అగ్రహారం లోగడ
దైవికం చేతకాని పోయినందున సన్నదు పత్రాలు కాని పోయినవి.
దేవాలయాలకు నడిచే వర్తన జప్తీ చేసి తసద్దీకు నిర్ణయం చేసిన
కం॥ రాయలు

౧౨౧౬౩ త్రేతేశ్వరునికి

౭౫॥౧ నిత్యపడితరానుకు గాను నెల 1కి ౬ పల్లకి సావరు

౬౩ అంతు ౬౬౩ ప్రకారం యేడు 1కి

౬౬౩. పర్వకట్లాలకు. యేడు 1కి

౮౦ పండుగ వస్త్రాలు కున్ను. మాఘమాస బ్రహ్మోత్సవాలు
షాల్లు ౪ వరకు దినాలు ౬కి.

125 ౧౧౦౮ జీతాలవాండ్లు. యేడు 1కి

౨౦౮ అర్చకునికి

౧ మంత్రపుష్పం వానికి.

౧ వేదపారాయణం జనం 1కి

౩ మేళగాండ్ల జనం 3కి.

16-2 పారపల్లెగాని

11-2 ఝూండమాంతికి.

66-2 అంతునెలలు 1-2కి 11064

112114 గదాధరస్వామికి

27114 1 పాలురు తసదీకు

30 హాలుజాసి

107114 1 =

1-2 హనుమంత దేవుని వాయుసుత్రకి

112114 1 =

కి వివరం.

21 64 నిత్యపడితరం వేదు 1కి

363 దేవాలయంపడితరం. నెల 1కి

2 11 1 11 0. జోతాలవాండ్లకు

16 జివతు ఐరావు వాయుసుత్రకి

7114 11 యూం 16 అర్చకునికి.

ప్రకారం నెల 1-2కి 6 2 11 0. సహస్రనామ అర్చకునకు

64 బంట్రోతుకు

2 11 1 11 0

2 11 -2 పర్వకట్లు లుల. వేదు 1కి

30 సంవత్సరోత్సవ వైశాఖ శు

౪ వరకు దినాలు ౬కి.

౮॥౩।= హనుమంతునివాయుస్తుతికి యేడు౧కి

౨౬ ౢ వస్త్రాలు.

౧॥౧। హనుమంతరాయనికి

౮॥౩।=

౧౧౨॥౪।=

౩౬౦ ౬ౢ = - —

ఈప్రకారం కుంపిణీవారు యిచ్చినడిపిస్తూవున్నారు. యిదిగా

126 కవులుటం చేసేవానికి పోల చెరువుకింద. మడికు చేసుకొని

దారిగవాండ్లకున్ని మాన్యం. నడుస్తూవున్నది

ఈ స్థలానవుండే దేవాలయాలు.

౧ కొండపైన త్రితేశ్వరస్వామి యీగోపురం. కుంపిణీవారిది

వంశాది దివాణం వారుపైకం. యిచ్చి క్రోధ సం॥ కట్టించిరి

ఈ పటికారం లో యీదేవునికి వుత్తరం భైరవస్వామి

౧ యిందుకు వుత్తరం. దుర్గాంబా.

యిందుకు వుత్తరం. గదాధరస్వామి.

౧ త్రితేశ్వరస్వామి దేవళానకు పడమర ఖిలమై పరశురామస్వామి

౩ ఈగాలమంవద్దవున్నమద్దివిక్రమ సం॥ లో కొంత శాంభ

క్తతు సం॥. న కొంతరకాక్షి. సం॥ కొంతయీప్రకారం. వెళ్లువ

బాహునదికి విస్తారం. వచ్చి మద్దుఫ్రాడి బాహునదీ యీపర్వ

తం అనుకొని వుత్తరంగాప్రవహిస్తూవున్నది. కొంతమడి చెను

వనాలు సహా పోయినది.

ఈ ప్రకారం కైఫీయతు వ్రాయించిన వారు.

1 అగ్రహారీకులు అప్పాశాస్త్రులు

1 శివబాల కృష్ణుడు అర్చకుడు పావన్న

1 సంబత్తి కృష్ణమాచార్యులు

3

127 కిచ్చమాంబాపురము

ఈ యుత్తరాల యగ్రహారానికి తూర్పు సామీప్యమున నౌబావానదికి దక్షిణం తీరమున బట్టేపాలు తాలూకు పాలిసమ్మతు. పొత్తపినాటిలోని కిచ్చమాంబాపురం అగ్రహారం. మెట్రియం కైఫీయతు.

పూర్వమందు యీనదీ తీరమున కొన్ని విష్ణుశివాలయముండగా అందుకు జనులు దేవమందిరం అని వాడుకొనే వారు. మరి కొన్ని దినములుకు అతడ కొందరు కాపులు చేరి భూమి సాగు చేసినందున యీ భూమి నందలూరి పొలంలో అయుకువ అయి గాలిముగాలిసిపల్లె అని పిలుచుకొని చెల్లుతూవుండెను. అప్పుడు మందళం

ఆవేనామం కలిగినది వుండెను అప్పుడు నందలూరులో అకరూడప్ప
న్న బోలి వాళ్ళు సర్వాగ్రహారంగా నందలూరు నడుస్తూ వుండెను.
ఇందుకు దాఖలా. నందలూరిలో బొంకరనాథస్వామి దేవాలయం
నకు తూర్పుగోపురం వెలపట ప్రతాపరుద్ర మహారాజు రాజ్యం
చేయుచుండగాను. శకవరుషంబులు ౧౨౩౧ అను నేటి కీలకనము.
ఆషాఢ శుద్ధ గురువారం నెలందలూరి మహాజనాలు నానతి నెలంద
లూరి నగరము గాలిసిపల్లెలు. అందపురు మండలము మనుష్యుల
స్వాఫురం ఆయయుదు... సుంకములును సాదములను మొదలు అ
యిన అవనాయములను క్రితమున యేలినవారు. కొందరసి వి
దాళ్ళసులకు - జప్పిరివారు, గాంట అన్యాయముగాను కొంద
రు చెప్పినందున మేము యింకు సుంకె సాదము అవనాయములగాని
న అష్టభోగ తేజస్వామ్యసహితముగాను సర్వమాన్యము
గాయిస్తేమి.. అని శాసనం వేసి వున్నది. ఈ పైన వ్రాసిన గ్రామ
లు నందలూరిలో చెల్లుతూవుండెను

2 మరికొన్ని దినములకు యీమందళము అనే గ్రామము
నందలూరిబొంకరనాథస్వామికి చెల్లుతూవుండెను. మరికొన్నిదిన
ములు నగరకలిసినది. అని వాడుతున్నారు.

3 తరువాత మరికొన్ని దినములకు చక్రవర్తులు అ
నేత్రి వైష్ణవ బలవళ్ళులు యీమందళము అనే గ్రామాన్ని
మందరం అని వాడుకయి. అగ్రహారంగా కొన్నిదినములు నడిచి

నగరకతిసినది అతరడవున్న దేవాలయాలు బీలపడి ఆరాళ్లు
చుట్టూ పల్లెలవారు.తీసుకపోయినారు.

128 ౪ తరువాత మల్లవారి ప్రభుత్వంలో కొన్ని దినములు జరిగిన పిమ్మట మల్ల వెంకటరామరాజుగారి ప్రభుత్వంలో తమతల్లి పేరిట క్రిష్ణమాంబాపురమని యీ మందశం పొలంలో అగ్రహారం కట్టించి. పాతి చెరువు కింద మడిఖండి కైన్నియిచ్చి. శాలివాహన శకవరుషంబులు. ౧౬౧౨ అనేటి ప్రమోదూత సం॥ చైత్ర శు.౧౪ లు. సర్వమాన్యంగా. బత్తి వాళ్ళకు. ౨౪ యిరువైనాల్గు వృత్తులు ధారాగ్రహీతంగా.యిచ్చి తెనుగు అక్షరాలతో. సంస్కృతంలో తామ్రశాసనం వ్రాయించియిచ్చినారు. ఆతామ్ర శాసనంలో యీ మల్లరాజులవంశావళి చెప్పినది. దేవబాల్లమహారాజుల. వంశీకులైన మల్లయ్యరాజు

౧ ఇతని కుమారుడు పెద్ద అనంతరాజు

౧ ఇతని. కుమారుడు తిరువెంగళనాధరాజు

౧ ఈ తిరువెంగళనాధరాజుగారికి అయిదుగురు కొమార్లు అందులో కొమార అనంతరాజు చిన్న అనంతరాజు యీ చిన్న అనంతరాజు ముఖ్యస్తుడు.

౧ ఈ చిన్న అనంతరాజు కొమారుడు కొమార అనంతరాజు యితనిభార్య క్రిష్ణమాంబా.

౧ ఇతని కొమార్లు అనంతరాజు ౧ వెంకటరామ

రాజు అంతు యిద్దరు. యిందులో యీ గ్రామంలో అగ్రహారం చేసిన వాడు వెంకట్రామరాజు

ఈ ప్రకారం వ్రాసివున్నది. ప్రతిగ్రహం చేసిన ఆ యాపుత్రులవారి త్రిపురుషోద్దేశంగా పేర్లు సూత్రగోత్రాలలో కూడా వ్రాసివున్నది. ఈ ప్రకారం బాపన్నలు. సర్వమాన్య అగ్రహారంగా యిరువైయయిదు సం॥ పరియంతం సర్వమాన్యంగా నడిచినది. మందరం అనే గ్రామం. యీ కృష్ణమాంబాపుర అగ్రహారంలో మజరాగా చెల్లుతూవుండెను

7 తరువాత యీ యగ్రహారం చేసిన మల్లు వెంకట్రామరాజు కొమారుడు కొమార అనంతరాజువారు ప్రభుత్వం చేస్తూవుం
129 డగాను యెదుగకి ౧౦౦ సాలు యిరువై అపరంజి చక్రాలు దివానాలు యిచ్చేలాగున శ్రోత్రియం నిర్ణయం చేసిరి. ఈ గ్రామానికి కృష్ణమాంబాపురమనే నామాఖ్య సామాన్య జనులవల్ల కిష్ణమాంబాపురమనే వాడుకలయినది.

8 తరువాత యీ యనంతరాజుగారి పినతండ్రి కొమారుడైన తిరువెంగళనాధరాజుగారున్ని యీ తిరువెంగళనాధరాజుగారి కొమారుడు వెంకట్రామరాజుగారు. యితనికొమారుడు అప్పయరాజు యితనికే తిరువెంగళనాధరాజు అని నామ. వీరున్నులోగడ చేసిన శ్రోత్రియం ౧౦౦ సాలు యిరువై అపరంజి చక్రాల ప్రకారమే తీసుకొంటూవచ్చిరి ఇంతలో విరోధి సం॥ బాహాదరు యీ సంస్థానానిరూపకం.

పేష్కషు అధికం మొతరరు చేసినందుచేత తిరువేంగళనాధరాజుగారు
అగ్రహారీకులుగా బాలాబాదు షోత్రియం పట్టి అని ౪ గ్రాం ననూర్లి
టయరాభైరూపాయలు నిర్ణయం చేసి తీసుకుంటూవుండిరి. తమ వికా
రిసం|| చైత్రమాసంబ వాదూరు వారుకడపమ చేదారుడైన వాతింఖా
నునిపట్టుకొని కలుపరాజ్యం కట్టుకొని మళ్లి. యీదేశానుకు వచ్చి పే
షకషి యెంకువ చేసి తిరువేంగళనాధరాజువార్ని కూడా పిలుచు
కొని శ్రీరంగపట్నానికి పోయెను.

2 తరువాత ~~సాధారణ~~ సం|| యీ తిరువేంగళనాధరా
జు కొమారుడు వెంకటరామరాజు వారున్ను అదే ప్రకారం షోత్రియంజా
స్తీపట్టి తీసుకొంటూవచ్చిరి.

౩ తరువాత ప్లవంగ సం|| టిప్పుసుల్తాను తట్టుమించి మ
హా మీర్జాఖానువచ్చి దేశం కట్టుకొని ౧౮౦ అపరంజి చక్రాలుకు షోత్
రియం నడిపించిరి.

౬ తరువాత సాధారణసం|| తిరుగాపైన వ్రాసిన వెం
కటరామరాజుగారు దేశంకట్టుకొని లోగడ తమ తండ్రి తిరువేంగళ
నాధరాజుగారు షోత్రియం పట్టి తీసుకుంటూ వచ్చిరి.

౧౦ తరువాత సిద్ధార్థి సం|| యీ వెంకటరామరాజుగారి
తమ్ముడైన వెంకటరాఘవరాజుగారున్ను తమ అన్నగారు నడిపిం
చిన ప్రకారం నడిపించిరి.

౧[illegible] తరువాత దుర్మతి సం|| లో కుంపిణీవారు దేశం క

ట్టుకొని కర్ణాలు మున్సఫ్లు సాహెబులవారు. యేడు౧కి కందా
యంబు ౩౮౦ వరహాల ప్రకారం నిర్ణయంచేసి రుధిరోద్గారి సం॥.
వరకు అదే ప్రకారం నడిచె. రక్తాక్షి సం॥ బాహునదికి వెల్లువ
130 విస్తారంగా వచ్చి గ్రామం సాగుపొలములున్ను కొన్ని యీ గ్రామానికి
చెల్లే పల్లెలు అగ్రహారం సహా పశువులు. మనుష్యులు సహా కొట్టు
కపోయినందున గ్రామానదివాణానికి పైకం చెల్లించడానకు అయి
వేజు లేనందున ౮ సం॥ దివాణంవారు పైకం తీసుకోలేదు. కలి
ధన సం॥ రవాంతిరి ౯౦. సాగుబడి ప్రకారం తీసుకొనిరి. క్షయ సం॥.
అయిన జమాబందికి దివాణానికి ౧౦ పాళ్లు అగ్రహారీకులకు
౬ పాళ్లు నిర్ణయంచేసిరి. తదారభ్యం హాస్సి ప్రకారం ఆంగీరస
సం॥ వరకు నడిపిస్తూ వున్నారు. పోలచెరువు కింద రెండుఖండికల
మడిమ ౩౦౦ న్ను అగ్రహారం చేసినలాంగాయతీ నడుస్తూ వున్నది.
రక్తాక్షి సం॥ వెల్లువచేత సాగుకాక పూడెమడికు ౧౨౦ గాత బా
కీ చెర్వు నిండితే సాగు అవుతూ వున్నది.

ఈ గ్రామానికి చెల్లే మజరాల వివరం.

౧ గ్రామానికి తూర్పు పాటి చీన గ్రామం మందరం

౧ గ్రామానికి వాయువ్యం అనాదియ్యం పూకెపల్లె

౧ యిందుకు దక్షిణం నూటపదిహేను యేండ్లనాడు అకర
డ చిమడివారు వుండిరిగనుక చిమడిపల్లె అనే నామం.

౧. యిందుకు తూర్పుగా దిరాజు వెంకటు అనే రాచవారు తన

పేరిటు గాదిరాజు వెంకటరాజుపల్లె యిరువై యేండ్లనాడు కట్టించెను.

^ ఇందుకు యీశాన్యం ఆమెల వారు అనే యింటి పేరుగలిగిన పాతనాటి కాపులు వెంగన్న అనేవాడు తన పేరుతో వెంగన్నగారిపల్లె అని కట్టించెను. యిది కట్టించి యాభై యేండ్లు అయినది.

^ ఇందుకు దక్షిణం అట్లూరి పెరుమాళ్లరాజు అనే రాచ ఆయన యిరువై యేండ్లనాడు తన పేరిటు పెరుమాళ్లరాజుపల్లె అని కట్టించెను.

^ ఇందుకు తూర్పు అగ్రహారం అయినప్పుడు అగ్రహారం చేయించిన మట్లవారి పురోహితుడు నిట్టల బుచ్చభట్లు తన పేర నిట్టల బుచ్చనభట్లపల్లె. యిందుకు ఉత్తరం అణుకువగా దొమ్మరాజు తిప్పరాజు యాభై యేండ్లనాడు కట్టించెను.

^ యీ ఇందుకు ఉత్తరం ౩౦ ముప్పై యేండ్లనాడు కొండూరి ము
131 సలిరాజు. అనే రాచ ఆయన తన పేరిటు ముసలిరాజుపల్లె అని కట్టించెను.

^ ఇందుకు తూర్పు దొమ్మరాజు పెద్దిరాజు ౨౦ యేండ్లనాడు తన పేరిటు పెద్దిరాజుపల్లె అని కట్టించెను.

^ ఇందుకు పశ్చిమం మాదిగవాండ్లపల్లె యాభై ౫౦ యేండ్లనాడు. కట్టినది.

^ ముందరం గలమానిరు. యీశాన్యం మాలవాడ అనాదియిన్ని

^ ఇందుకు దక్షిణం. అగ్రహారం అయినప్పుడు. బలిజవాండ్లు

కట్టించిన బలిజపల్లె

౧ ఇందుకు పశ్చిమం అప్పలరాజు అనే రాచ ఆయన ౨౦డె బ్బెయేండ్లనాడు తన పేర అప్పలరాజుపల్లె అని కట్టించెను.

౧ ఇందుకు యీశాన్యం కుంఫిణీ(ప్ర)భుత్వం క్రోధన సం॥ కట్టిన కొత్తపల్లె మందరం కాపులు కట్టినది

౧౪

ఇందులో యిప్పుడుండే పల్లెలు ౧ మందరం ౧ బలిజెపల్లె ౧ అప్పలరాజుపల్లె ౧ కొత్తపల్లె అంతునాల్గు పల్లెలు వున్నవి కడమ పల్లెలు కుంఫిణీ(ప్ర)భుత్వంలో రక్తాక్షి సం॥ వెల్లువవచ్చినప్పుడు కొట్టుకపోయి భూమి సహా లేకయేరు అయినది.

మునుపటి అగ్రహారం యీ వెల్లువున కొట్టుకపోతే అత్తిరాల భైరవాచల పర్వతముకు తూర్పు కట్టుకొనివున్నారు.

ఈ గ్రామానికి వుండే వనాంతరములు. ధర్మపురి.

౧ అగ్రహారానికి యీశాన్యం మట్లపెదమాల్యరాజు పదహారుయేండ్లనాడు వేయించిన చింతనేరేడువనం. వెల్లువలో పగం పోయినది.

౧ అగ్రహారానకు దక్షిణం జంగం రాచయ్య అనేవాడు
౧ పదిహేనుయేండ్లనాడు వేయించిన కొంచపాటివనం.

౧ అగ్రహారానికి చేరినట్టుగానే తూర్పు పులివెందుల చన్న
దిహేనుయేండ్లనాడు కాళయుక్తి సం॥ వేయించిన నేరేడివనం.

కొంచెపాటివి.

3.

ఇదిగాక గ్రామానికి ఉత్తరం చింతనేరేడి వనాలున్నా
132 వుండగా రాక్షసనామ సం॥లో కొట్టుకపోయెను.

ఈ మందరం గ్రామాన వున్న పాత చిన్న దేవాలయాలు శిథిలమై పోయినది. గంగమ్మ అనే శక్తికి చేసును నడుస్తూవున్నది.

ఈ గ్రామం భూములలో పండే ధాన్యాదులు

1 జొన్న 1 సజ్జ 1 కొఱ్ఱ 1 రాగి 1 ఆముదాలు 1 స్వల్పం 1 నూలువి అవుతున్నవి. వర్రిమడి అయ్యేటందును ఒక చిన్న కుంట వున్నది. అందులోని నీరు విస్తారం వుండేది లేదు. గనుక వరి పండడం తరచు.

ఈ ప్రకారం కైఫియతు వ్రాయించినవారు

అగ్రహారీకులు

1 అప్పయశాస్త్రులు నిడిగంటివారు
1 మధురభారతం వెంకటభట్లు
1 వెల్లాల కృష్ణంభట్లు
1 వుద్రిష్ట అబ్బన్నభట్లు
1 దేవరకొండ వెంకటనారాయణభట్లు
1 చక్రవర్తి రంగాచార్యులు
1 వారణాసి పుట్టుశాస్త్రులు
1 వెల్లాల పాపాజోస్యులు

ఇదిగాక యింకా కొందరు వృత్తుల వారువున్నారు.

కరణం నకల. లక్ష్మీపతి.

ఆ తారీఖు ౧౨ ఆగష్టు స౧౮౧౭ యిసవి.

133 నారాయణ నెల్లూరు.

అత్తిరాలకు యీశాన్యం పరువు దూరమున బాహుదానదీ తీరం చిట్టివేలు తాలూకు పొత్తపినాటిలోని నందలూరి సమీపముతు మోజే నారాయణ నెల్లూరికైఫీయతు.

పూర్వం నారద మహాముని వల్ల ప్రతిష్ఠితంబైన వరదరాజస్వామి మూర్తి కలదు. ఇందుకు దక్షిణం చోళరాజు గారి వల్ల ప్రతిష్ఠితంబైన మూలస్థానేశ్వరుని శివాలయం కలదు. ఈ రాజుల నాడే విష్ణుదేవాలయమున్ను జీర్ణోద్ధారణం చేయించినారు. ఈ గ్రామానికి నారాయణ నెల్లూరు అనే నామం కలగడానుకు కారణం యేమంటే నారద మహాముని యాశ్రమంగ నుతనున్న నెల్లూరు సీమనుంచి కొందరు కాపులు వచ్చి చేరి వుండినందున నారాయణ నెల్లూరు అనే గ్రామనామధేయం ప్రశస్తమైనది. తదారభ్య గ్రామం నగరిలోనే చెల్లుతూవున్నది. శివాలయంవద్ద

ఒక అరవ గ్రంధాక్షర శాసనం అక్షరములు శిధిలమై వున్నవి.

ఈ గ్రామానికి చెల్లే మజరా వివరం.

౧ గ్రామానికి దక్షిణం యెసకపల్లె అని అనాదియన్నింగా వుండి కుంపిణీ ప్రభుత్వంలో రక్తాక్షి సం|| మున బాహుదానదికి వెల్లువ విస్తారం వచ్చినప్పుడు ఆ పల్లె శిశుబాలలు పశువులతో కూండా కొట్టుకపోయెను. తరువాత అరిగె ఆ పల్లెను ఆయూశాస్యం అరిగె కట్టినారు.

౧ గ్రామానికి దక్షిణం భగవంతుగారి పల్లె భగవంతరాయడనే వాడే పాళెతన మాన్యంలో యిల్లు కట్టించి మరిన్ని నల్గురు కాపులున్ను చేరియిండ్లు కట్టుకొని వుండేరి. గనుక భగవంతుగారి పల్లె అని నామాంక విగినది. ఈ పల్లె కట్టించి ౩౦ ముప్పై యేండ్లు అయినది.

వనాంతరముల వివరం గ్రామానికి వుత్తరం మట్ల రామరాజుగారు ౨౦౦ యేండ్ల నాడు వేయించిన నేరేడివనం ౧ యింకా రెండు మూడువనములు వుండేది. శిలమై పోయినది.

ఈ గ్రామాన తూర్పువైపున మట్ల చలపతిరాజుగారు ౩౦ యేండ్ల నాడు తాము వుండడానకి నగళ్లు కట్టించినారు. వారి కొమారుడు మట్ల రామరాజుగారు యిప్పుడు ఆ నగళ్లలోనే వున్నారు.

ఈ ప్రకారం కైఫియతు వ్రాయించిన గ్రామకరణం వోబళనరుసు

ఈ గ్రామానికి అనాదియన్నిం బాహుదానది కాలువ వున్నది.

134 అంతు దశాంకి గ్రామములకైఫియతులు ౨౦. యీరువై.

135 మేనెల ౨౭ తారీఖు.

౧౮౧3 సం॥.

చిట్టివోలు తాలూకు లో పొత్తపినాటి లోని కొన్ని గ్రా
మములకైఫియతు వగైరాకి గ్రామాల వివరం

౧ మోజే లెంబాక

౮ శ్రోత్రియం అగ్రహారముల గ్రామములు

౧ మోజే వెంగమాంబాపురం.

౧ మోజే బింతకుంట అగ్రహారం

(ఈ మూడు అగ్రహారములు లోగడ లెంబాక లో మజరాగా వుండెను.)

౧ బోయనపల్లె అనే మజరాదాఖలు లెంబాక

౧ మోజే మంగమాంబాపురం అగ్రహారం లోగడ లెంబాక

౪ మజరా.

౧ మోజే కొమారయనిపల్లె

౧ మోజే కుందానెల్లూరు జాగీరు రామారావు

జాగీరుకృష్ణరాయనికి నడిచేది గ్రామములు.

౧ మోజే నూకినాయనిపల్లె

౧ మోజే యింటిమార్పురు.

లోగడ వెల్లచర్లలో అలాయిదా అయిన శ్రోత్రియం అగ్రహారములు

౧ మోజే మంగమాంబాపురం. ౧ మోజే దామనచర్ల బిరాకు

౧౩

లెంబాక

కైఫియతు మౌజె లెంబాక తాలూకె బిట్టివోలు

అభినవ జంబూద్వీపమునకు దక్షిణ వారాసి శ్రీశైలక్షేత్రమునకు దక్షిణపు ద్వారంబైన సిద్ధవటక్షేత్రమునకు ఆగ్నేయం ౧౦ పరువులు పరశురామక్షేత్రంబైన అత్తిరాలకు యీశాన్యం పరువు శ్రీనివాసక్షేత్రంబైన నెలందలూరుకు పశ్చిమభాగం రెండుపరువులు కసుబా బిట్టివోలు వాయువ్యం ౫ అయిదు పరువులు బాహూనదికి ఉత్తరపు గడ్డన బిట్టివోలు తాలూకు పొత్తపినాటిలోని తంగటూరి సముతు మౌజె లెంబాక గ్రామం కైఫియతు.

పూర్వమున త్రేతాయుగమందు యింద్రపుత్రుండైన కాకాసురుడనే రాక్షసుడు నివాసమైన కాకాసుర పర్వతము గలదు ఆపర్వతమున పశ్చిమభాగం పరువున యీ త్రేతాయుగంలోనే ఖరదూషణాదుల వల్ల ప్రతిష్ఠితంబైనటువంటి యీ దండకారణ్యమందు ఖరేశ్వరుడనే నామాభిధానం కలిగిన లింగం కలదు.

తరువాత కలియుగమున జనమేజయ మహారాజుచేత పైన వ్రాసిన లింగానకు సామీప్యమున ఆగ్నేయ భాగమందు శ్రీ చెన్న కేశవస్వామిని ప్రతిష్ట చేయించినారు.

తరువాత మరికొన్ని దినములకు యీ పారిహారాదుల సామీప్యమున పరివేష్టించుకొని కొందరు కాపులు యిండ్లు కట్టుకొని భూమి సాగు చేసుకొని విస్తారంగా ఫలపర్చుకొని వున్నందున యోగ్యమైన భూమి గనుక ద్రావిడ భాషలో నెప్పాకమని గ్రామనామధేయం కలిగినది.

తరువాత రాజేంద్ర చోళరాయలనాడు పారిహారాదుల ఆలయములు యింకా కొన్ని ఆలయములున్ను కట్టించి వాటికి తళిగె దీపారాధన వుత్సవములు మొదలైన వాటికి నిర్ణయం చేసి ద్రావిడ గ్రంధాక్షరములలో శివకేశవాలయములలో శిలాశాసనములు వేయించినారు. అవి మాకు తెలియదు. ఒక ద్రావిడ శ్రీవైష్ణవ బ్రాహ్మణపురుషులైన తిరుమణి మల్లి. కందాళ కృష్ణమాచార్యులు అనే బ్రాహ్మడు ఘటేశ్వరుని దేవాలయ గర్భగుడికి యీశాన్యభాగ తట్టు ద్రావిడ గ్రంధాక్షరముల శాసనం వుండగా నాల్లు దినములు బహు పరిశోధించి చదివినాడు. అందుల అన్వయం.

పాండ్యరాజులను రాజేంద్ర చోళరాజు వారు శిరచ్ఛేదం చేసి యీ నెప్పాక గ్రామాన వున్న దేవాలయములున్ను కట్టించి యీ రాజు వద్ద వున్న వారి పరంగా పనులు సాగి ఆ దేవాలయములకు నైవేద్య దీపా

రాధనవృత్తివాలు మొదలైనవాటికి యీనెప్పాకగ్రామం యిచ్చి
నట్లుగా వ్రాసివున్నది. అయితే కొన్ని అక్షరములు శిధిలమైనవి గను
క భూమియిచ్చినదిన్ని గ్రామం యిచ్చినదిన్ని సాంతంగా విశదంకా
లేదు. ఐతే సర్వశిద్ధాయం అని వ్రాసి వున్నది. గనుక గ్రామమే సర్వమాన్యకి
ధారాగ్రహీతం చేసివుండవలెను. ఆశాసనంపైన వ్రాసిన బలివర్మడు
బదివినది గీర్వాణాంధ్రవిడబ్భాషలున్నూ వుండేవి. తెనుగు అక్షరముల
తోదిగువ వ్రాసినాను.

139 స్వస్తిశ్రీ జగదేకవీర ఖడ్గైకవీర రాక్షస విఖ్యాత మహోద్ధార
లంకారరామ మనకూల సమూర్ధ్ధరణ ప్రచండరణముఖ సమ్ముఖ రాజప్ర
చండ మారుత భూషకుల పరిభవ నిరాకరణ విక్రమ త్రిపురుష ధారి
తమకుటు ధ్వజ రాజరాజసన్ని శాసన పాండ్య కేరళ శాళవిద్య మాంచవాము
రయుగళ పాండ్య మండలాఖండల పాండ్య మణిమకుట శిరఃఖండన మండి
త మండలాగ్ర పాండ్య మణిమకుట పీఠప్రతిష్ఠిత పాదారవింద కర్ణాట
రాజాంకాలంకరాలయం జితకవి బలగిరిదుర్గ మల్లవీర మాహేశ్వర కర
ముక్తపాద వీరాభరణ రాజపరమేశ్వర రాజనారాయణ సకల సమ
యస్థాపక భోళ్ళకుంజర మల్లసేనా సమూహ రక్షక సేనాపాలన ప్ర
తి శయాంతరాజపాలన గానవిద్యావల్లభ ప్రతిరాజవ్యాదయ. శల్యమ
హారాఖ్యాయరాజ త్రిభువనచక్రవర్తి పురవరపాండ్యర్ ముడిత్త
లైకొండు కొన్నేరివె కొండాన వుడైయర్ తిరుచ్చిత్తం బలముడైయార్
కొటయిలె పత్తపాత ములె వృట్టె. శావురారరి యులైతె వరికు నమ్మకో

యిత్కాం శికుల చక్రవర్తి రాజేంద్ర చోళ మండలత్తు పొత్తపి నాట్టు రెన్న ప్పాకమాన కొట్టైములాళం పట్టు నిలత్తిల్ ప్పుష్పగిరి త్తేవర. కళో దేవత్తానముం శమ పరిత్తినవ జ్రైరట్టుముం తిబ్బ్లైయారిముం బిడారి పొత్తియముం. నికిట నికిట నినట నెలయుండై యార్తిరుప్పిత్తం బలముడైయార్ కుట సర్వసిద్ధాయముం ము. ప్పడత్తైవత.

వియాక ఇట్టు ఇప్పడిక ణకాళుం.

మట్టు కొళంవతాక వరి. యలాకంకు వరికుటర్ కుటుం శైవరా కళుకుటర్ శోనాళ్లం. యిప్పడి శైయ్యపంణవట్టు = స్వహస్తత్తు మెళుతారావే. తిరుమరు తిరుమ వైపిర ళారం పిర మారాళ్ల ఇవై పొందుతరాయన్ మెళుత్తు యెవై ప్పిర కొరం ప్పిరం. మర్మరాయన్. యళుత్తు యివై వీళుపొంతరాయన్ యెళుత్తు యివై మునియాతరా యన్ మెళుత్తు ॥ వృషభం వున్నది.

ఇదిగాక యీ ఖరేశ్వరుని దేవళం గర్భగుడి దక్షిణం పార్శ్వం. అరవగ్రంథాక్షర శాసనం యీ పైన వ్రాసిన రాజేంద్ర చోళరాజు నాడు రక్షాక్షేసలు. ముందు యీనాటి రెడ్లు ఖరేశ్వరునికి తూర్పు దికలాలున్న వియ్యేశ్వరునికి తూర్పు దికలాలు యిచ్చి శాసనం వేయించినారు. ఆశాసనం పైన వ్రాసిన శ్రీవైష్ణవాచార్యులు పురుషుడైన బ్రాహ్మడు చదివి చెప్పినది. అరవశబ్దములతో తెనుగు అక్షరములుతో దిగువ వ్రాసినాము.

స్వస్తి శ్రీ త్రిభువనచక్రవర్త్తిగళ్ శ్రీవీరరాజేంద్రచోళ
దేవర్కు యాండు పట్టుకవర్.తు. రక్తాక్షినామ సంవత్సరత్తిల్
అతిరాజాన తిరుమండలత్తు మేర్పాకరనాట్టు నెన్పాక్కైయి
లంనాట్టువార్కళ్ నావిరెడ్డియారుం యివాతంబి మారమిరెడ్డియుం
అన్నమిరెడ్డియారుం యివాతంబి పొత్తిరెడ్డియుం యివాతంబి
కావిరెడ్డియారుం రెన్నమారమిరెడ్డియుం యివాతంబి విడువి
రెడ్డియుం శోమిరెడ్డియుం రామిరెడ్డియుం యివాతంబి కావిరె
డ్డియారుం యిప్పరైవోరం యివర్కాల్ వాయభద్రియెవ్వడైయాన్.
కరవేశ్వరముడైయార్కురవాన్ పలుకలంశమ వృశారిగళ్ నాప
తియార్కురవాన్ పలుకలంశమ యిప్పటి ఘూరాల్ప్రతిష్ఠైప్ప
ణ్ణిచందాదిత్తవర్ శెల పతాకతీరరూరుండా కీళ్ గంగైకరయిల్
మరాదువకొరలిన్న ళామందునిపాపత్తిలెఘోవాన్ శివమస్తు
140 కన్నిదుత్తైపారకివతు. శిత్తిరైమాసంప్రయంసేవవారుమురనెన్
పాకరయిల్ నాందువార్కర్నైవ . . . బళ్ గడార్జ . . . ప
డ్డయిల్ క్షేకరైముతవికుర. యిట్టువరైయుళ్ యిడుమాడై. . రాస
తరిత్తిత్తైశైరారం . . . వతాకనాయనార్ కురుట్టానిశి
వమస్తు.

ఈరెండు అరవగ్రంథాక్షరశాసనములు మాత్రంపె
నవాఱసిన శ్రీవైష్ణవాచారపురుషుండైన తిరుమమెట్టికందాళ
కృష్ణమాచార్యులవారు ఆ రూ దినములు పరిశోధించబడివి.

నారు గనుక అన్వయం తెలిసినది. ఇంకాయీ గ్రామంన ౧౩ శాస
నములువున్న వి. వాటినిన్ని వారిచేత పరిశోధించి చూడడానుకు
ఆ బత్తవాళ్లు లుకు. వారి యొంగ్యతానుసారంగా పూజ సేయడానుకు మా
వద్దద్రవ్యం లేదు. గనుక సాధనం కాలేదు. ఆశాసనం లోవున్న అరవ
గ్రంథాక్షరములో వున్న ప్రకారం శాసనం వహీలో వ్రాసినాను.

తరువాత యీ గ్రామానికి నెక్ పాకం. అనేనా మా
న్నుజనులు తెంబాక అనివాడుకొనేవారు. ఈప్రకారంవుండగా
శ్రీమన్మహా మండలేశ్వర మండలిక బ్రహ్మరాక్షస గండ పెండేరలం
బదేవమహారాజులు వలూరి పట్టణంబున రాజధానింగాను ఘంజి
కోట ముళికినాడు రేనాడు పెనాదాడి పెడకల్లు సకలి. యేరువపా
త్తపినాడులోను గాంగల సకలదేశములున్ను నేలిసు ఖసంకథా వి
నోదంబు రాజ్యంచేయుచుండగాను. అతనిప్రధాని ఘోడెరాయగం
గిదేవయ్యగారు. తంనేలినయంబదేవ మహారాజుకు పుణ్యముగాను
శకవరుషంబులు ౧౨౦౬ అగునేటి సర్వజిత్తుసంవత్సర పుష్య
బ ౩ శుక్రవారమునాడు మకరసంక్రమణపుణ్యకాలమందు అత్తి
రేలలోవున్న పరశురామేశ్వరుని దేవాలయంబు ట్టుమంటపములు
కట్టించి నారికేళముల వృక్షములున్ను వేయించి ఆదేవునికి మాన్య
మున్నుయిచ్చి ఆస్తలమున మహేశ్వర్లకు అన్నసత్రమున్ను వేయించి
యింకా కొన్ని గ్రామములలో కాలువలు చెరువులున్ను తవ్వించి.

యీతెంబాకగణమానకు బావునదిలో ఆషాఢజలం ప్రవహించే
అంతరగంగ కాలువరాయసహస్ర మల్లికాలువన్నుండేలాగున కాలువ
త్రవ్వించెను. ఇదిగాక పొత్తపినాటికి నెలకొలిపించి ప్రోలికాటురె
141 డ్డి అడుగున ముప్పైరెండు ౩౨ కోట్లు. కట్టించెను. ఈప్రకారం అత్తిరే
లలో పరశురామేశ్వరుని దేవాలయం గోపురంవద్ద తెనుగు అక్షరము
లలో శాసనం వున్నది. ఈయంబరాయలనాడే ఆ కాలువ ఆదరువు జేసి
తెంబాకగణమానికి ఉత్తరం చెరువు త్రవ్వించినారు.

తరువాత మరికొన్ని దినములకు విజయనగరసిం
హాసనాధీశ్వరుండైన బుక్కరాయలు. యితనికొమారుడు హరిహర
రాయలు యితనికొమారుడు ప్రౌఢదేవరాయలు. యీరాయలరాజ
రికంలో అద్దంకి సింహాసనాధీశ్వరుండై అనవేమారెడ్డి మనమడు మల్లా
రెడ్డి యీప్రదేశం యేలుతూవుండి యీగణమాన శివకేశవులకు
కొంత భూమిన్ని యిచ్చె చేయించిన కైంకర్యముల శాసనముల వివ
రము.

గణమాన తూర్పు చెన్నకేశవ స్వామి దేవాలయం గోపు
రానకు. వెలపటి నిలవరాతి శాసనం..

స్వస్తిశ్రీ శకవరుషంబులు ౧౩౨౮ అగునేటి సర్వజిత్తు
సంవత్సర జ్యేష్ఠ శు ౧౫ సు. సోమగ్రహణపుణ్యకాలమందు శ్రీమతు జగ
నొబ్బగండ రేడాదిరాయ. అనవేమరెడ్డి నిజకరగండ అప్పయగారు. ప్ర
ధివీరాజ్యం చేయుచుండి. మహాదేవరణాన్

త్తుమనారాయణం భుజబలభీమపాండ్యరాయగజకేసరిపరిధరవే
మాద్రి దానచింతన జేసి యెన శ్రీమతువేమ రెడ్డిగారి మనుమడు.
మల్లారెడ్డింగారు. తమ తండ్రి అన్నారెడ్డింగారికి సుకృతంగాను తెంబా
కఖరవేశ్వరదేవరకు ౨౦ కుంటలు చెన్నకేశవదేవరకు మడి ౨౦.గుం
టలు మహోత్సవాలు- కాలువ పొలంసహా ఆ చంద్రార్క స్థాయిగాను.
యిస్తిమి. ఇది యెవ్వరైనా మానిపి నన. కపిలె గోవును చంపినవాడు
మం.గళం. మహా. శ్రీ శ్రీ శ్రీ.

ఈ దేవాలయంలో గోపురంలో తట్టువుండే నిలవరాతి
వుండేది.

స్వస్తి శ్రీ శకవరుషంబులు ౧౩౩౫ అగునేటి విజయసం
వత్సర ఆషాఢ శు ౧౧ శు. తెంబాక కేశవపెరుమాళ్ళ తిరుమధుళ్ళు
అన్నారెడ్డింగారి కుమారుడు మల్లారెడ్డింగారు. యేతేటి కాలముందు
దక్షిణం విభాగం కోట నెల్లూరి వ్యావహారివెటుందుగోత్రుం పాదెవిల్ల
సింగమరెడ్డి కొమారుడు మల్ల తమ తల్లిదండ్రులకు సుకృతంగా
ను కోట కట్టించెను. మంగళం మహా శ్రీ శ్రీ శ్రీ

ఇందులో కోట కట్టించెను. అని వున్నది. అవి కోట కట్టి
నది కాదు. ఈ గ్రామంలో గడ కోట వుండ లేదు. అని స్త్రీలు
వాడుతున్నారు. ఈ తేయిం శాసనంలో తెంబాక కేశవపెరుమాళ్ళ
తిరుమధుళు. అని వాసి వున్నది ద్రవిడ శ్రీ వైష్ణవ పరిభాషలో పాత్ర
కారాను- తిరుమధుళ్ళు. అనే వాడుక గనుక చెన్నకేశవస్వామి మీదే

వాలయం చుట్టూ ప్రాకారం రాతితో కట్టించినాడు

తరువాత పైన వ్రాసిన వీరప్రౌఢ దేవరాయల కొమారుడు విజయదేవరాయలు కొన్ని దినములు ప్రభుత్వం చేసినారు. తదనంతరం యితని కొమారుడు ముమ్మడి వీరప్రౌఢ దేవరాయలు రాజ్యం చేయు
142 చుండగాను యీ చెన్నకేశవస్వామి దేవాలయంలో పైన వ్రాసిన శాసనానకు దక్షిణం అక్షరములు శిథిలమై వుండేది.

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శకవరుషంబులు ౧౩౭౧ అగు నేటి సాధారణ సంవత్సర శ్రావణ శు ౧౨ సోమవారాన శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప దేవరాయలు విజయనగరమందు. సింహాసనారూఢులై పృథ్వీరాజ్యం చేయుచుండగాను శ్రీ మన్మహామండలేశ్వర అత్యంబర గండ. సమ్మట. లక్ష్మయదేవ మహారాజుల కొమారుడు రాయ ముమ్మడి దేవమహారాజులు పొత్తపినాటిలోని తెంబాక

ఇక్కడ అక్షరములు బొత్తిగా శిథిలమైనది.

గనుక చేసిన ధర్మము విశదంగా తెలియలేదు. ఇతే సమ్మట. లక్ష్మయ రాజు కొమారుడు ముమ్మడి రాజులు. యీ ప్రదేశం యేలుతూ వుండెను.

తరువాత విజయనగర సింహాసనాధీశ్వరుండైన సాళువ నృసింహరాయలు రాజ్యం చేయుచుండగాను. యీ తెంబాక గ్రామం యిర్ర మనాయని తిమ్మనాయని గారి నాయంకరముగా చెల్లుతూ వుండగా

శివకేశవులకు కొంత భూమి. మాన్యం యిచ్చి చెన్నకేశవుని దేవాలయం వెలపటి తట్టు నిలవరాతికి శాసనం వేయించినారు. వాటి సారాంశం దిగువ వ్రాసినాను.

స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు. ౧౪౨౪ అగునేటి దుందుభి సంవత్సర ఆషాఢ శు ౧౧ స. పుణ్యకాలమందు. దేవినాయనింగారికి పుణ్యముగాను. యర్రమనాయని తిమ్మయగారు. తెంబాక చెన్నకేశవదేవునికిన్ని ఖరవేశ్వర దేవునికిన్ని. మహోత్సవములకు నిపర్యతిధులుకు చెరువు కిందను. జమ్మివాని. వాంకి మొదలస్థలం. పరిమడి చెన్నకేశ్వరదేవునికి కు ౨౦ ఖరవేశ్వరదేవునికి కు ౧౦ వృత్తియంనలు చేసుంటు ఉన్న ధారాపూర్వకంగాను. అష్టభోగ తేజస్వామ్యాలుగాను యిస్తిమి. అని వ్రాసివున్నది.

తరువాత పైన వ్రాసిన నృసింహరాయల కొమారుడు. కృష్ణదేవ మహారాయలు విజయనగరమందు రత్నసింహాసనారూఢుండై. కొన్ని దినములు రాజ్యం చేసెను.

తరువాత యీ నృసింహరాయల కొమారుడు అచ్యుతరాయలు విజయనగరమందు రత్నసింహాసనారూఢుండై పృథ్వీరాజ్యం చేయుచుండగా వెల్లాటి బాలేవర్లు తిమ్మప్పచెంచరప్పగారు రాయలవారి వద్ద అధికారదర్పులై యుండి తాయము ఒక అగ్రహారం బాలేవర్లకు ధారాగ్రహం చేయవలెనని మనవి చేసినందున రాయవారు మీరు కావలసిన గ్రామం చెప్పితే యిస్తామని సెలవియ్యినందు

న పేరు ప్రభయులుం తెంబాకగ్రామం. రాయలవారిచేత సెల్వుతీసు
కొని తమస్వాధీనం చేసుకొనిరిగనుక వారియేలుబడిలోదత్తం
వుండగా వారు యీగ్రామానికి వచ్చి కొన్ని దినములు అనుభవించి
గ్రామానకు వుత్తరం వుండే మూరెమ్మ చెరువులు. శిలమై వుండగా
గ్రామానికి పడమర చెరువు తవ్వించి యీచెరువుకు మూడుతూము
లున్నవి యేర్పర్చి గ్రామానికి నైరుతి అంద పెరు. పాలం బావావనది.
143 వెల్లు వవచ్చినప్పుడు ఆనీరు చెరువులోకి వచ్చేలాగున కట్టుకొమ్మ
కాలువ పవర యేర్పర్చి లోగడ వున్న కాలువ పవర జీర్ణోద్ధారం చేయించి
ఆకాలువవల్ల నున్ను మడిసాగు తూవుండేదిగా చేసెను. చెరువుకిందను
న్నకాలువవల్ల నున్ను నీరారంభం సాగు అవుతూవుండెను. అప్పుడు తెంబా
కగ్రామాన వున్న నల్లతిమ్మయ అనే కాపు యీగ్రామానికి నైరుతి భాగం
అరపరువున అక్కడ కొంత కాలువ ఆధారం చేత మడిసాగు చేసుకుం
టూ నల్లురు కాపులు చేరి యిండ్లు కట్టుకొని వుండినందున అందుకు
నల్లతిమ్మయపల్లె అనే నామం కలిగి తెంబాకలో చెల్లుతూవుండెను.
పైన వ్రాసిన తిమ్మర్సు బాచర్సుగారు గ్రామానికి పశ్చిమం చెరువు త
వ్వించినందున అందుకు జనులు బాచర్సు తిమ్మర్సుగారి చెరువు అని వా
డుతున్నారు. గాని యీచెరువు తిమ్మర్సుగారే తవ్వించిరి. ఈ తెంబా
కగ్రామం బలివర్తులుంగా వృత్తులు. సర్వాగ్రహారంగా దారాగ్ర
హారంగా ధారబోసియిచ్చిరి. అనిస్థలికులు వాడుతున్నారు.
బాచర్సుగారు యీచెరువుకు వుత్తరం అరపరువున

ఈ చెరువు బహు విస్తారంగా వున్నది గాని శిలమై పోయినది. ఈ చె
మర్మాకట్టిస్తే విస్తారంగా రెండు మూడు గ్రామముల పొల
144 నీరుసాగి విస్తారం భూమి సాగు అవును.

తరువాత సదాశివరాయలు విజయనగరము
రత్నసింహాసనారూఢులై పృథ్వీరాజ్యం చేయుచుండగాను.
యల ఆళితి గుండా రామరాయల ముందలను రాద్దాను సురవ
జు చినసంగయదేవమహారాజులుగారు శాలివాహనశకవరుష
ఉ. ౧౪ ౭౪ అనేటి పరాభవసంవత్సర జ్యేష్ఠశుద్ధలు తెంబా
లో చెన్నకేశవుని దేవాలయము వెలపటి గోపురానకు ఉత్తరం శాస
వేయించినారు. అంత్యభాగం అక్షరములు శిథిలమైనవి గనుక చేసి
ధర్మము తెలుపడలేదు.

లోగడ కృష్ణరాయలవారి రాజరికంలో గుత్తిసీమ
చినకలరాజు తిరుమలరాజు వారి విరోధంచేత వంగవి కోనమరా
జున్ను అతనిభార్యయయిన పోబాంబానున్ను కొమారుడైన యల్ల
రాజుగారున్ను వచ్చి రాచవేటి సీమ మట్ల అనే గ్రామమున దేవాల
లో దిగి వుండగా. వారి యెద్దు ఆ మంటపంలో శిలానంది కంఠాన
కట్టుగా రాత్రికాలమందు యెద్దు కుంజులాడితే కంఠము విరిగి ఆ
లానంది గర్భంలో వున్న ద్రవ్యం బయలుపడెను. అది కోనమరాజు చూ
చి తీసుకొని ఆ గ్రామానే నివశించి కొంతమందిని వుంచి ఆ గ్రామం
మస్వాధీనం చేసుకొని అందుకు తూర్పు పొత్తపినాటిలో కొన్ని గ్రా

మములున్ను తమసార్వదీనం చేసుకొని మల్లిగ్రామాన ప్రబలుండై
వుండేవాడు గనుక మల్లివారని యింటి పేరు గలిగినది. వీరు బొ
లవంశీకులు గనుక బొలరాయలు అనిన్ని వాడుక కలదు. ఈకొ
నమరాజు కొమారుడు యల్లమరాజుగారి ప్రదేశంలో కొన్ని గ్రా
మములు తమసార్వదీనం చేసుకొని సదాశివరాయలనాడున్న వుండె
ను. ఈయల్లమరాజు కొమారుడు తిరుమలరాజు. ఈసదాశివరా
యలగారు. పొత్తపినాటిలో కొన్ని గ్రామములు నాయంకరా
నకు. యిచ్చివుండిరి గనుక ఆ మల్లి తిరుమలరాజు ఆగ్రామము
లనుభవిస్తూ వుండెను. అంతట అళియరామరాజు సదాశివరాయల
వద్దయువరాజత్వం వహించి కార్యదక్షుడైయుండి దక్షిణబాదశా
హాలు 7 గురున్ను యేకస్తులై అళియరామరాజును దండుతో కూడా
కృష్ణాతీరమైన రాక్షసతంగడివద్ద నుంచి ఆనెగొంది విరూపాక్షం
స్థలంలో వున్న దేవాలయములు కాలపెట్టి విజయనగరం దోచి అప్పు
డు రాజ్యమంతా తురకలు దోచిరి. గనుక లోగడ నడిచే అగ్రహారము
లు నగరకలిసెను గనుక యీతెంబాక అగ్రహారమున్ను నగరకలిసినది.
అయితే రాజులు నడిచే అమరనాయంకరానకు నడిచే గ్రామములు
ఇచ్చినడుస్తూ వుండెను. అప్పుడు తురకలు సదాశివరాయలకు విజ
యనగరం రాజ్యమిచ్చిరి. గనుక కొన్ని దినములు సదాశివరాయలు యే
లినారు అప్పుడు పైన వ్రాసిన మల్లి తిరుమలరాజుగారు యీతెంబాక
గ్రామానకు ఆగ్నేయం పరువున్నర దూరమున పొందలూరులో వరద

రాజస్వామి దేవాలయం యందు. శాలివాహన శకవరుషంబులు 1486
ఆషాఢ బ 1 లు. వేయించిన శాసనం సారాంశం సదాశివరాయలు విజ
యనగరమందు రాజ్యం చేయుచుండగాను. శ్రీమన్మహా మండలేశ్వర
మల్లికోనమరాజుగారి పౌత్రులైన యల్లమరాజుగారి పుత్రులైన
145 తిరుమలరాజు దేవచోళ మహారాజుగారి నాయంకరానకు పొంద
లూరు గ్రామం చెరువు వుండగా ఆ పొందలూరిలో వున్న వరదరాజు
స్వామికి 20 కుంటలు. మడి ధారబోసి యిచ్చినారు ఇదిగాకయూ
మల్లి తిరుమలరాజుగారి శాసనం యీ తాలూకం లోనే సిద్ధవటం తాలూకు
పొన్నపల్లెలో నున్న ఒక శాసనం వున్నది.

తరువాత శ్రీరంగరాయలు పెనుగొండ దుర్గమందు
రత్నసింహాసనారూఢులై రాజ్యం చేయుచుండగాను సిద్ధవటంలో కొం
డ్రాజు తిరుపతిరాజుగారు వుండిరి.

తరువాత వీర వెంకటపతిరాయలు చంద్రగిరిలో
నున్ను పెనుగొండలో నున్ను వుండి రత్నసింహాసనారూఢులై రాజ్యం
చేయుచుండగాను సిద్ధవటంలో వున్న కొండ్రాజు తిరుపతిరాజుగారు
తిరుగబడి వుండగా వెంకటపతిరాయలవారి తట్టునుంచి పైన వ్రాసి
న మల్లి యల్లమరాజుగారు జంబులమడక వద్ద నంద్యాలరాజులతో
యుద్ధము చేసి జయప్రదం పొంది నంద్యాల కృష్ణమరాజుకు అభయమి
చ్చి అక్కడ నుంచి సిద్ధవటంలో కన్న. కొండ్రాజు తిరుపతిరాజుగారు
దండులో కూడా యీ తెంబాక గ్రామానకు నైరుతి 4 పరువులదూ

రమున పొటుకూరు అనే గ్రామం వద్ద యల్లమరాజుగారు వారితో యుద్ధము చేసి జయప్రదాన్ని పొంది సిద్ధపటము స్వాధీనం చేసుకొని సిద్ధపటంలో సిద్ధేశ్వరుని దేవాలయానికి చుట్టూ ప్రాకారము కట్టించి తూర్పు ద్వారం వద్ద శాలివాహన శకవరుషంబులు ౧౪౨౮ విశ్వావసు సం॥లో శాసనం వేయించినారు. ఈ మల్లయల్లమరాజుగారి కొమారుడు మల్లి అనంతరాజుగారు యితని కొమారుడు తిరువెంగళనాధరాజుగారు ఆ ప్రాకారం పనులు సాంతంగా చేయించెను. ఈ తిరువెంగళనాధరాజు కొమారుడు కొమార అనంతరాజు యీం నలుగురున్ను ౧౪౭౫ విజయ సంవత్సరం వరకు యేలినారు. ఈ అనంతరాజుగారు సిద్ధపటం యేలుతూ వుండగా చంద్రగిరిలో వెంకటపతి రాయలుగారు రాజ్యం చేయుచుండగాను ఆ ప్రదేశంలో వున్న సంస్థానికులు విజయదశమినాడు రాయలవారి దర్శనార్థమై సమ్ముఖానకు వచ్చే సమయమందున ఆయా సంస్థానికుల వద్ద వున్నటువంటి భటులు కవీశ్వరులు వారి వారి యొక్క ప్రతాపములు పొగడుతూవుండినంతట మల్లి అనంతరాజువారు సిద్ధపటంలోనే వుండిరి. మల్లివారియొక్క కవీశ్వరుడు నక్కలపాటి పెదసంజీవప్ప అనే ఆయన ఆ విజయదశమినాడు అక్కడనే యుండి తమ యొక్క ప్రభువులైన మల్లి అనంతరాజుగారి ప్రభావం పొగడినది. (వృత్తపద్యం)॥

ఉ॥ కొద్దినరాడు బెట్టురికి కోటలు కొండలు గొన్న శూరుడా
గద్దరి గబ్బిరాచపులి గండరగండడు మల్లినంతుడే

ప్రౌఢ్డున వచ్చి భూభుజుల పాంక్తములార్పగ పుట్టినాడు మీ
పెద్దరికాలు సాగవిక పేలకు డీగడి మన్నె భూపతుల్ (లో)

146

ఈప్రకారం మల్లవారి ప్రభావం కవేశ్వరుడు పొగిడినంద
టు అతరడవున్న సంస్థానికులలో వెంకటగిరి సంస్థానికులైన వెలుగో
టి యాచమనాయనింగారికి వినపరించక బలివాడా మీదార ప్రభా
వం బహు హెచ్చుగా పటికేలితే మేము పంచహజారి మనసుబుదార్లు
ము అంత పౌరుషము మీదారయందు వుండినట్లయితే మాలో కా
ర్యం చేసి జయించినప్పటికి యీ పద్యం చెల్లును. అంతపర్యంతం యీ
పద్యం చెల్లనేరదు. మేమున్ను చతురంగబలసమేతంగా సిద్ధపటుంటా
ము దొంగలసాని వద్దకు తర్లి వస్తున్నాము. మీదారవారిని సమరసన్న
హంలో కూడా తర్లిరమ్మని వాలియించి అంపించమని ఆ కవేశ్వరునితో
మందలించినందున ఆ కవేశ్వరుడు వున్న వాస్తవ.. అర్థమున్ను తమయొ
క్క కీర్తిప్రతాపములు నిలుపవలసినవారైతే సైన్యంతో కూడా దొం
గలసాని వద్దకు వచ్చి వారితో యుద్ధము చేసి. జయప్రదం పొందవ
లసినది. అని వాలెసి పంపించినందున ఆ దేశప్రకారం అనంతరాజుగారు
కార్యసన్నద్ధులై గుండ్లమడ దగ్గిర పినాకినే బాహు నదీసంగమం అ
యిన స్థలాన దిగిరి.

వెలుగోటివారు యీ గుండ్లమడకు వుత్తరం తూర్పు
ఆ దినుంచి నపయువునే అవేమళ్ళగొంది అనే గ్రామం వద్ద దిగిరి. మల్లవారికి

చెప్పి పంపించిన వివరం మేము పంచహజారీ మనుసుబుదార్లు అయి
నవారము గనుక మేము ఖాసాలము యిందులో యుద్ధానుకు రాము.
మీదగ్గిర వుండే వాజిగెలను యుద్ధానుకు పంపిస్తున్నాము. అనిసమా
చారం పంపించినందున మల్లువారు చెప్పిపంపించిన వివరం మీరు వాండి
గెలను పంపించినట్లు అయితే మా అందలం మోసే బేస్తబోయుడు అ
నే పెద్దబసవన బోయుణ్ణి అంపిస్తున్నాము. మీరు అంపించేవాళ్ళి దాం
గలసాని వద్దకు పంపించమని చెప్పి అంపించిరి గనుక ఆదేప్రకారం వె
లుగోటివారు వాండిగెలను సేనాధిపత్యం నిర్ణయం చేసి సేనతోనూడా
పంపించి మల్లువారున్ను బసవనబోయుణ్ణి సేనానాయకుణ్ణిగా చేసి.
సైన్యంతోనూడా యుద్ధానుకు పంపించి దాంగసాని వద్ద దగ్గర
వు భయదళాలున్ను యుద్ధమైనంతలో మల్లువారి తాలూకు బ
సవనబోయుడు జయప్రదాన్ని పొంది వెలుగోటివారి ముఖ్బి
రుదైన కరిసింహాదాలు తీసుకొని మల్లు అనంతరాజుగారి సమ్ము
ఖాన పెట్టి మొక్కిరి నిల్వగా అప్పుడు పైన వాలేసిన కవీశ్వరుడు చెప్పిన
పద్యం. ।కం।।

కం।। బసవనబోయుడె బస్వడు
బసవని పైనెక్కినట్టి భవుడవు నీవే. ।।
కసువైరి పెలమ వెళ్లను
రసికాగ్రణి మల్లునంతరణ జయవంతా।।

అప్పుడు రాజుగారు బసవన బోయుని చూచి తాను రావసురు. మెచ్చి నీకు యేమి కావలెనని అడిగినందున వాడు మనవి చేసినది. యేలినవారి యేలుబడిలో భూమియిస్తే పల్లె కట్టుకొని వుండెద. మని మనవి చేసినందున యీ తెంబాక పొలంలో వుత్తరం పరువు దూరమున యెఱ్ఱచెరువు పల్లె పొలిమేరకు వుత్తరం భూమి చెప్పిరి. గనుక ఆ బసవని బోయుడు పల్లె కట్టించి సర్వమాన్యంగా అనుభవిస్తూ వుండెను గనుక ఆ పల్లెకు బోయని పల్లె అనే నామము కలిగినది. ఇదిగాక సిద్ధవటం తాలూకాలో నున్న భూమి యిచ్చినందున అతడును న్ను బోయని పల్లె అని కట్టించుకొని సర్వమాన్యంగా అనుభవిస్తూ వుండెను. ఈ తెంబాక పొలాన వున్న పైన వ్రాసిన బోయన పల్లె
147 కు వాయువ్య కోణదసందున చింతవనం. కుంటు వుండగా. చింతకుంటు అనే నామము వాడుకొనే వారు. రెండ్లముకరరెడ్డి కట్టించినాడు. అతనికి పల్లె కట్టు మాన్యం కు 3 నడుస్తూ వున్నవి.

పైన వ్రాసిన మట్లయల్లమరాజు గారి నాలుగో పురుషుడు ముమ్మడి అనంతరాజు యితనికి చిన్న అనంతరాజు అనిన్ని పేరు. ఇతడు పైన వ్రాసిన యెఱ్ఱచెరువులో వున్న భూమి చక్రవర్తి చనాజుకు కొల్లబడికి యిచ్చి వుండుగాన అతడు పొలం సాగు చేసుకొని కొన్ని దినములు అనుభవిస్తూ వుండెను.

తరువాత కుతుబుశాహావారి తట్టున నబాబు మీరు జుమ్లా సైదు మహమ్మదు గారు వచ్చి లోగడ యితడె గండికోటసా

ధించి అకట డనుంచి సిద్ధవటానుకు వచ్చి ఆ తాలూకా జప్తి చేసి యీ దే
శమున్ను జప్తి చేయడానుకు సుబేదారు జిల్లో అంపిస్తే కొమార అనంత
రాజు ఆ వచ్చిన సుబేదారు జిల్లో తల కొట్టి కొమార అనంతరాజు దేశం వి
డిచియెకెరి హొసకోట సీమకు పోయెను. రాజ్యం మ్లేచ్ఛాక్రాంతం అ
యినది. ఈ మీరు జుమ్లాన బాబు లోగడ సిద్ధవటం మట్లివారు
సిద్ధేశ్వరుని దేవాలయానుకు ప్రాకారం కట్టించియుండిరి. ఆ ప్రాకారా
నుకు కొమ్ములు బురుజులు. యేర్పరచి కోట ఆకృత్యాగా చేయించెను.
అప్పుడు యీ ప్రదేశం సుబేదారుని సైదు మీరా సాహెబుగారికి సుబేదారి
అయినది. ఈ సైదు మీరాసాహెబుగారి శాసనములు. కామలాపురం
తాలూకాలో వున్నవి. మీరు జుమ్లాగారు యీ చిట్టివేలు తాలూ
కులో వేచిన వొద్దం పాటి చెరువు కట్టుమీద వున్న శాసనం సారాంశమిది
వ్రాసినాను.

శాలివాహన శకవరుషంబులు ౧౬౨౭ అగునేటి జయ
సం॥ ఆశ్వీజ శు ౧౩లు. సులతాను అబ్దుల్ కుతుబ షహా గోలకొండ సిం
హాసనస్థుండై యుండగాను బాబు మీరు జుమ్లా సైదుమహమ్మదుగా
రు కర్నాటరాజ్యం చేయుచుండగాను. త్ర్యంబకశంకరాజీ పంతులు
మట్లివారి రాజ్యానుకు అధిపతి అయివుండగాను. పారుపత్యం గంగో
జీపోరోగారు. పెద్దవోరంపాటి చెరువుకు పెద్దవొరంపాడు చినవొ
రంపాడు రెండ్లు వూళ్ల రెడ్లు చేత అల్లురాతికి కట్టు కట్టించి ౩౦ కుంట
మడి మాన్యం దస బంధం యిచ్చినారు. ఈ తరకాణ్యంలో యీ ప్రదేశ

మున కొందరు రాజులు నడిచే గ్రామములు నగరకలిసినవి గనుక తెం
బాకలో చెల్లెమజరా బోయినపల్లె బోయిలను నడిచేదిన్ని యర్రచెరు
వుపల్లె బత్రాజులు నడిచేది రెండున్ను నగరకలిసి ఆ చెల్లోపల్లె అడివి
బలిసిపోయెను. ఈ దినములలో నేయీ తెంబాక గ్రామాన్కు పశ్చిమం
పరువుదూరం తెంబాక గ్రామ కరణం గోటూరి రామన్న అనే బ్రాహ్మడు
తన పేరలు రామన్నపల్లె అని కట్టించెను.

148 తరువాత షాహా ఆలంబాదశాహా వారి ప్రభుత్వంలో హాది
వింగప్ప అనే బ్రాహ్మడు యీ పరంతానుకు చేదారుడు వుండెను. అప్పుడు
శాలివాహనశకం ౧౭౦౦కి మీదప్పులుగల నాటికి నలుమారు చిన్నప
రెడ్డి పొత్తపినాటికి నాగనారాయణరెడ్డి దేశాయిలు అయి అధికారం
శాలివాహనశకవరుషంబులు ౧౬౦౮ శుక్లసంవత్సరం వరకు చేసిరి.
అప్పుడు తెంబాక పొలాన చెల్లోపల్లె మామిడి అడివి బలిసి వుండగాను.
సిద్దవటం తాలూకు మండపంపల్లె ~~అనే నామముకలిగినది~~. నుంచి రయితు
లు బొమ్మవరం తిమ్మయ్య. గండం కోటులు వగైరా. నాల్గు అయిదు యిండ్ల
వాండ్లు వచ్చి ఆ భూమికి కౌలుకు తీసుకొని. బావి తవ్వించి పల్లె కట్టించి
నందున యర్రచెరువుపల్లె అనే నామము కలిగినది.

తరువాత యెకేరి తల్లు నుంచి మట్లు వెంకటరామరాజు
గారు వచ్చి యర్రగుంట కట్టుకొని మళ్ళా యీదేశం స్వాధీనం చేసుకొని
శాలివాహనశకవరుషంబులు. ౧౬౨౭ పార్థివసం॥ వరకు యేలెను.
అప్పుడు యీ మట్లు వెంకటరామరాజుగారి [illegible] సహోదరులైన యల్లి

మరాజుగారి కొమారుడు కొమార అనంతరాజు యితనికి కొమాళ్లు

౧ వెంకటకృష్ణమరాజు ౧ వెంగమరాజు

ఇందులో క్రిష్ణమరాజుగారికి కొమాళ్లు

౧ వెంకటచలపతిరాజు ౧ పెరుమాళ్లరాజు ౧ వెంబళరాజు

వీరికి తెంబాకగాలమం అమరంగా పైనవాలెసినయ

క్రుసుం ట్లు కట్టుకొని దేశం సాధించిన వెంకటరామరాజుగారు యి చ్చియుండిరి. గనుక యిందులో చెల్లెపల్లె లున్న నల్లతమ్మయపల్లె మజు రాసహా వీరికి నడుస్తూ వుండెను.

తరువాత పైనవాలెసిన వెంకటరామరాజుగారి అన్న కొమార అనంతరాజు యితనికొమారుడు తిరువెంగళనాధరాజు ప్రభుత్వం చేసినది. శాలివాహన శకవరుషంబులు. ౧౬౩౧ విరోధి సం॥ వరకుయేలెను.

అంతటయీ మట్లవారి దాయాదులైన మట్లచన్నంరాజు నరసింగరాజు తాముపట్టానికి అధిపతులు కావలెననిన వాంఛచే తతలా తెంబాకగాలమాని తూర్పు అరపరువున తంగటూరిగాలి మంపద్ద తిరువెంగళనాధరాజుతో యుద్ధముచేసి తిరువెంగళనా ధరాజును చంపి తాముప్రభుత్వం చేసినది. శాలివాహనశకవరు షంబులు. ౧౬౩౩ ఖర సం॥ వరకు చేసినారు

49 తరువాత పైనవాలెసిన మట్లవెంకటరామరాజు కొమారు డు కొమార అనంతరాజు శాలివాహనశకవరుషంబులు. ౧౬౪౯ సౌమ్య సం॥ వరకు యేలెను వీరిదినములలో తెంబాకగాలమం అమరంగా

నుభవించే పైన వ్రాసిన మట్ల వెంకటకృష్ణమరాజుగారి కొమారులు
వెంకటచలపతిరాజు పెరుమాళ్ళరాజు వారి బుచ్చిరాజుగారు యీ తెంబా
కగ్రామం అనుభవిస్తూ వుండీ తెంబాకగల మాన్యం పరమయిలో
గడశి తిమ్మక్కర్సుగారు తవ్వించిన చెరువుకు దక్షిణభాగం తూము లేక
అరవ తవ్వితే నష్టం అవుతూవుండగా పెరుమాళ్ళరాజుగారు తూము
కట్టించి యీతూముపైన వ్రాయించిన శాసనం దిగువ వ్రాసినాను.

స్వస్తిశ్రీ విజయాభ్యుదయశాలివాహనశకవరు
షంబులు ౧౭౩౪ అగునేటి నందన సంవత్సర వైశాఖ శు ౧౫ శుక్రవా
రం శ్రీమన్మహామండలేశ్వర మట్ల వెంకటకృష్ణమరాజు దేవచోళమహా
రాజుగారి పుత్రులైన పెరుమాళ్ళరాజుగారు సిద్ధవటాన్యం చెతిపోల్య
పినాటిసీమలోని తెంబాకగ్రామాన ఖ. బా చరుసు తిమ్మక్కర్సు కట్టించిన
చెరువుకు దక్షిణభాగమందు తూము లేక అరువు తవ్వితే చెరువు కట్టు
కునష్టం అవుతూవుండగా యీదినమందు తూము కట్టించి వ్రాయిం
చిన ధర్మశాసనం కాశరామతిం గాన్యం యీ తూము కింద మా
న్యం కు ౧.

వీరికమాతీసులలోనే తెంబాకగల మాన్యం వాయువ్యం సా
మిండ్ల వలస బంటిమెట్టనుంచి తెనుగు బలిజ దేవిశెట్టి చిన్నయ అనే వా
డు వచ్చి రాజుగారి వద్ద కౌలు తీసుకొని నాళ్ళు యుండ్ల సంసార్లకు దిరించి
తనపేరు ఊరు చిన్నయగారిపల్లె అని కట్టించినాడు ఆపల్లెకు యీ
శాన్యం తూర్పు విదుమయినయిదిగె కులం దాసరి అనేవాడు నాళ్ళు

యిండ్లు యీడిగవాండ్లను పిలుచుకవచ్చి యిండ్లు కట్టించుకొనివున్నం
దున యీడిగెపల్లె అనేనామంకితమిగినది. యీపల్లెకు పశ్చిమం యీలెం
బాకరెడ్డితనంచేసే పెరుమాళ్లయెరెడ్డి యీతవనం వేయించినాడు.
గనుక ఆయీడిగవాండ్లు వుద్యోగం చేసుకొనివుండేవారు గనుక యీ
డిగెపల్లె అనిపించుకొనెను. ఈపెరుమాళ్లరాజుగారి తమ్ముడు వోబు
ళరాజుగారు యీలెంబాకగ్రామాన గడ్డలువుండగా తవ్వించి భూ
మిసమంచేసిసాగుచేసినందున ఆభూమిగడ్డతీర్లు వోబళరాజుగారిది.
అనిపాడుతున్నారు. ఈగ్రామం యీపైనవ్రాసిన పెరుమాళ్లరాజు వోబ
ళరాజు వెంకటచలపతిరాజుగారికొమారుడు యీముగ్గురున్ను
అనుభవించినారు. తరువాత యిందులో చలపతిరాజుగారి కొమా
రుడు వెంకటకృష్ణమరాజుగారికి యీలెంబాకగ్రామమున్ను యీగ్రా
మానకు నైరుతి ౧౭౧౦. దూరమున వుండే అండపూరు గ్రామము. యీ
రెండుగ్రామములు అమరంగానడుస్తూ వుండెను. పైనవ్రాసిన కొమా
రఅనంతరాజుగారు మజరామన్నపల్లెకు పశ్చిమం సిద్ధపటం తాలూ
కా కోనరాజుపల్లెసరిహద్దునవరుడు తిప్పకుపశ్చిమం చెరువుకట్టించి
సిద్ధపటం తాలూకాలో కొండలవంకలవరువు నీళ్లు వచ్చి చెరువు నిండు
తున్నది. ఈనీళ్లు లెంబాకగ్రామములో చెల్లేపల్లెలు బాగాయతి
స్థలాలు పారేదిగలదు. ఈ చెరువులో నీరుమునాకభూమి సిద్ధప
టంతాలూకాకు కోనరాజుపల్లెవారికి అనుభవం యీచెరువుకు తూము
కుకట్టిన సిలవర్ణ్యాలో గద అచ్యుతరాయలవారి ప్రభుత్వము

సబాచర్సు కట్టించినయిర్రు చెరువు ఈ శిథిలమై పోయివుండగా ఆ చెరువు తూములకు వేయించిన రాతిస్తంభములు పొడుగ్గా వుండినందున ఆ స్తంభములు తెప్పించి యీ చెరువు తూముకు వేయించి కట్టించినారు. అకరడ రామనపల్లె అనే మజరా వున్నందున రామనపల్లె చెరువు అనిన్ని కద్మ చెర్వులకు తరువాత అయినది గనుక కొత్తచెరువు అనిన్ని వాడుచున్నారు.

తరువాత పైన వ్రాసిన మల్లుకొమార అనంతరాజు తమ్ముడు అనంతరాజు కొన్నిదినములు ప్రభుత్వం చేసెను.

తరువాత యీ యనంతరాజు కొమారుడు చిన్నవెంకటరామరాజు పదినెలలు ప్రభుత్వం చేసెను.

తరువాత యీ చినవెంకటరామరాజుగారి తాత వెంకటరామరాజుగారి సహోదరుడైన అనంతరాజు కొమారుడు తిరువెంగళనాధరాజుగారి కొమారుడు పెదవెంకటరామరాజుగారు ప్రభుత్వానకు వచ్చెను. అప్పుడు యీ మల్లువారి జ్ఞాతులైన కొండూరివారు వుత్తరం యిడుపలవాయు స్థలాన చేరి వుండి తామూ దేశం స్వాస్వగతం చేసుకోవలెనని కొంత రాయివసు కూర్చుకొని చన్నరాజనరసింగరాజు అనే యిద్దరు అన్నదమ్ములు. తంగటూరు చేరి దేశంలో వున్న సంస్థాల వద్దవున్న ధాన్యములు తీసుకపోయి రాయివసులు బలాన్వితయున్నూ తంగటూరిలో వుండగాను. నళ సంవత్సరంలో పెద్దవెంకటరామరాజుగారు కడపసుబేదారులైన మయాంనా వారిలో మనవిచేసి

లాదుమహమ్మదు అనే జమేదునిన్నిలో ఫబానా లోకూడాయిం
కా భ్రుంగమారిసంస్థానీకులైన చికురాలవారి ప్రజలు కుమ్మక్కితో
సకొనియీ తెంబాక గ్రామం చేరినంతలో యికర డల అమరంగా
అనుభవిస్తూ వున్న మల్లు వెంకట కృష్ణమరాజుగారు. కొండూరివా
రిలో విహితంగా వున్నారని పెదవెంకట రామరాజుగారికి భావం అయి
నందున యికర డవుం డ డంవు బితం కాదని క్రృష్ణమ రాజుగారు పెరు
మాళ్ళరాజుగారు తిరుపతికి లేచిపోయిరి. గనుక యీ తెంబాక ఉండవ్రూ
రు రెండు గ్రామములున్న నగర కవిసినది.

పెద్ద వెంకటరామరాజుగారు. యీ గ్రామానపాల్యుదినా
లు వుండి జమాయిం బిఫిరంగులు సైన్యములో కూడా తంగటూరి వ
ద్దతిప్ప మీద ఫిరంగి యెక్కించి యుద్ధము సాయగాను ఆ ఫిరంగి
దెబ్బ తంగటూరిలో వున్న. చెన్నకేశవస్వామి దేవాలయాను పశ్చిమం
151 బొడ్డురాతికి తగిలి ఆ రాయి పగిలి వారిలో కొంతమంది చనిపోయిరి
తంగటూరిలో వున్న వారి సైన్యం నిభాయించలేక పలాయనం చేసిరి.
ఆ యుద్ధములో చనాల జు నరసింగరాజు ప్రభయులు కాలం చేసిరి. తరు
వాత పెద్ద వెంకటరామరాజుగారు. యర్రగుంట్ల కోట చేరి ప్రభు
త్వం చేస్తూ వుండగా లోగడ తెంబాక అమరం అనుభవిస్తూ వున్న
వెంకట క్రృష్ణమరాజుగారికి హాస్తవరం గ్రామం మాత్రం యిచ్చిరిగ
నుక ఆ క్రృష్ణమరాజున్ను అతని కొమారుడు చలపతిరాజు అత
ని కొమారుడు వెంకటరామరాజుగారు హాస్తవరంగ్రామం అమరంగా

అనుభవిస్తూ వుండినారు కైఫియతు వాస్తవరంగా లమకైఫియతులో
వ్రాసి వున్నది.

పైన వ్రాసిన పెద్ద వెంకటరామరాజుగారు ప్రభుత్వం చే
స్తూ వుండి తన కొమారుడైన తిరువెంగళనాధరాజుకు ప్రతినామం అప్ప
యరాజుగారికి పట్టం కట్టి పెద్ద వెంకటరామరాజు శాలివాహనశకవ
రుషంబులు. ౧౬౯3. అగునేటి ఖర. సం॥ ఆషాఢ శు ౧౧లు. కాలంచేసిరి.
వీరి ప్రభుత్వంలో తెంబాకలో వున్న మజరా నల్లతిమ్మాయపల్లె పెద్ద
వెంకటరామరాజుగారి వద్ద అధికారదస్తుతో వున్న చుండూరి తుల
సినాయనిగారు వ్యయ సం॥ ఆ నల్లతిమ్మాకు నాల్గు మేటిలు నలుగు
రు రెడ్లను నిర్ణయం చేసి ప్రత్యేకంగా గ్రామం చేసినారు. యేటి పూర్వం
కైయ్యం కాలువ ఆగ్రమాని ఆధారం చేసినారు

తరువాత తిరువెంగళనాధ రాజుగారికి ప్రతినా
మం అప్పయరాజుగారు ప్రభుత్వం చేస్తూ వుండగాను బాహాదురు
వికారి సం॥ చైత్రమాసమున సిద్ధవటంలో వున్న మయానా హాంఖాను
ని పట్టుకొని కడపసుబా తమ స్వాధీనం చేసుకొని హాంఖానును వెం
బడి శ్రీరంగపట్నానకు తీసుకపోవేటప్పుడు యీ అప్పయ్యరా
జుగారు సిద్ధవటానకుపోయి బాహాదురు వారి దర్శనం చేసుకోగా
వీరిని కూడా శ్రీరంగపట్నానకు పిలుచుకపోయెను. యీ. అప్పు
డు అప్పయరాజుగారు తమకొమారుడైన వెంకటరామరాజుగారికి
బట్టిపోలు దేశం ప్రభుత్వం చేస్తూ వుండి పైకం బాహాదురు వారికి

ఖండితప్రకారం పంపించమని చెప్పి అప్పయరాజుగారు బాహాదరువా
రి వెంబడివుండిరి. అప్పుడు యిక్కడ మల్లువారి జ్ఞాతులైన లోగడ పెద్ద
వెంకటాద్రిరాజుగారితో యుద్ధము చేసి తంగటూరిలో చనిపో
యిన చన్నరాజు నరసింగరాజుగారి కొమారులు రఘుపతిరాజు వెంకట
152 పతిరాజు అప్పంరాజు వీరి పెద్ద వెంకటాద్రిరాజుగారు ౧ కొండూరు
౧ కొమ్మూరు యీ రెండు గ్రామములు యిచ్చివుండగా తరువాత అ
ప్పయరాజుగారితో కొమ్మూరు ~~గ్రామములు యిచ్చివుండగా~~
విడుదలచేసి వేరే గ్రామం యియ్యమని అర్జీ నందున్ను అండప్రాయ గ్రా
మం విజయ సం॥ లో యిచ్చినందున కొండూరున్ను అండప్రాయ అనుభవి
స్తూవుండిరి. అప్పయరాజుగారు బాహాదురు దండులోనుంచి ఖండని
పైకం విశేషంగా యియ్యవలసియున్నది గనుక అక్కడ దేశములో అల్లుడు
కొమాళ్లు మొదలైన అమరగ్రామముల వల్ల సహా పైకం జమచేసి
పంపించమని వ్రాసినంతట వారు అప్పుడు అప్పయరాజుగారి కొమా
రుడు వెంకటాద్రిరాజుగారు దేశంలో వున్న అమరగ్రామముల వారి
చేత పైకం తీసుకొని యీ కొండూరు అండప్రాయ అనుభవించే వెంక
టపతిరాజుగారికిన్ని పైకం పంపించమని వ్రాసినంతట వారు పైకం
యియ్యనందున యిదిగాక యీ కొండూరివారు బాహాదరువారికి జాస్తీ పైకం
యిస్తాము దేశం తమస్వాధీనం చేయవలెనని వ్రాసినందున యీ అర్థం
బాహాదురువారు అప్పయరాజుగారితో యెరుకచేసినందున ఆ జాస్తీ
తామే కబులు అయి యీ సమాచారం తమ కొమారుడైన వెంకటాద్రి

రాజుగారికి వ్రాసి పంపించినంతట వెంకటరామరాజుగారికి వారు పైకమున్ను యివ్వక పితూరిన్ని చేస్తూ వున్నారని దండులో కూడా తగటూరికి వచ్చి వికారి సం. మార్గశిర శు ౨ లు. రాత్రి తంగటూరిలో నేవుండే వుదయం అయ్యేవేళ కొండూరి చేరి వెంకటపతిరాజు యీతని కొమారుడు శేషమరాజు రఘుపతిరాజు వీరిలో యుద్ధము చేసి వారిని చంపి రెంద్రాజు పాపరాజుగార్ని యిద్దరు సంకెళ్ళు కోటలో కైదులో వుంచి వారి గ్రామములు కొండూరు ఆండపూడి సిరియవరం యీ మూడు గ్రామములు జప్తీ చేసినారు బాహాదురు దండులో కూడా వున్న అప్పరాజుగారు శాలివాహనశక వరుషంబులు ౧౭౦౪ శుభకృతు సం॥ జ్యేష్ఠ శు ౧౧ లు. కాలం చేసిరి.

ఇకటడయీ అప్పయరాజుగారు దండులోకు పోయినదారభ్యం వీరి కొమారుడు వెంకటరామరాజుగారు ప్రభుత్వం చేస్తూ వుండగా పరాభవ సం॥ మాఘ బ ౪ లు. మరాటి కైదు నాల్గువేల గుర్రాలు దేశానకు వచ్చి నెలందలూరు రాజంపేటు గుండ్లూరు మందపల్లె నాగిరెడ్డిపల్లె పాటూరు వగైరా గ్రామములు దోచికాలపెట్టి పోయిరి. గాని యీ తెంబాక గ్రామానకు పోతేదు తరువాత ప్లవంగ సం॥ చైత్ర మాసంలో టిప్పు షుల్తాను తట్టు నుంచి మహమీర్జాఖానుడు యీ బట్టివోలు తాలూకు జాగీరు చేసుకొని రెండువేల గుర్రాలు నాల్గువేల బారు రెండువేల సిబ్బంది తో కూడా సిద్ధ
153 పటుం తాలూకు మందపంపల్లె గ్రామానకు రాగానే వెంకటరామరా

జున్న దివాను సరవప్పనాయడు వీరప్ప బయలు ఆడంగలలో కూడా
దక్షిణం మేకరాజుగారి సంస్థానం కావేటినగరం చేరిరి శ్రీవెంకటరా
మరాజుగారు ప్రభుత్వం శాలివాహనశకవరుషంబులు 1602 ప్ల
వంగ సం॥ వైశాఖమాసం వరకు చేసి కావేటినగరం చేరెను

తరువాత టిప్పుసుల్తాను తట్టునుంచి వచ్చిన జాగీరుదా
రుడై మహమ్మీర్జాఖానుడు కసుబా చిట్టివేలు చేరి తాలూకాజ
ప్తీ చేసి 13 దినములు ఖానుమజకూరు చిట్టివేలు లోలోగడరాజు
లు కట్టించిన బంగళాలో వుండగా ఆ బంగళా విరిగిపడి చనిపోయెను.
తరువాత యితని వద్దవున్న శేఖు యిమాము అధికారం చేస్తూ వుండె
ను జాగీరు జప్తీ అయ్యెను అప్పుడు యీ చిట్టివేలు తాలు॥ రెండు తూ
కడీలు చేసిరి

1 కసుబా చిట్టివేలు ఝాడితూకడీ అని పేరు అరణ్యప్రదేశంగను
1 నెలందలూరు బైలు దేశంగనుక మైదానంతూకడీ అనే నామము
చేసెను

చిట్టివేలుకు ఘజరల్లి అమీలు నెలందలూరి మీర్జమహమ్మ
దల్లీ యీ ప్రకారం ఆమీలులున్న రెండు సిరస్తాదస్తరాలు తాలూకా
1కి వగైరా మొకరరు చేసిరి. గనుక రెండు తాలూకాలకున్న నలుసరుసి
రస్తేదార్లు వగైరా వుండేవారు. యీ రెండు తాలూకాలకున్న ఫౌజుదా
రుడు వల్లీమహమ్మదు అనేవాడు రెండు వేల గుర్రాలున్న శిబ్బంది రెండు
వేల శిబ్బందిలో వుండేవాడు యీ సలతాను ప్రభుత్వం శాలివాహన

శకవరుషంబులు ౧౭౧౨ సాధారణ సం॥ మార్గశిరమాసం వర్కు చేసిరి.

తరువాత కావేటినగరంలో చేరివున్న వెంకటరామరాజుగా రు యింగిలీసు కుంపిణీవారున్ను మరాటీలు నిజామల్లిఖాను వీరు సైన్యం టిప్పుసుల్తాను మీదయెత్తివచ్చి బెంగుళూరు తీసుకొని అప్పుడు టిప్పుసుల్తాను కౌలు చేసుకొని కొంత దేశం వారివారికి యిచ్చినం దున కడపసుబా నిజామల్లిఖానునివారికి యిచ్చినందున వారిదండు వచ్చి కడపవగైరా రాజ్యం కట్టుకొనిరి. అప్పుడు యీ సంధిసమయం వెంకటరామరాజుగారు చూచి సాధారణ సం॥ మార్గసిరమాస మందు సైన్యంతో కూడా చిట్టివోలు తాలూకాకు వచ్చి కొన్ని గ్రా మములు మార్గసిరమాసములోనున్ను కొన్ని గ్రామములు పుష్య మాసంలో జప్తి చేసి తమ స్వాధీనం చేసుకున్నారు పేషకషీపైకం నిజా మల్లిఖానునితట్టునుంచి కడపలో వున్న సుబేదారులు యిరువై వేల రూ పాయలు యిస్తూవుండిరి. ప్రమాదీచ సం॥ అసదల్లిఖానుడు కడ పసుబేదారీ చేస్తూవుండి లక్ష రూపాయలు పేషకషీ యివ్వమని తగాదా శాయగాను వెంకటరామరాజుగారు ౭౦ వేల రూపాయలు యిస్తా మని జబాబుసాల్లు అవుతూవుండగా పైకం కొంత యిస్తూ వచ్చిరి. గనుక అసదల్లిఖానుడు కాళయుక్తి సం॥ ఫాల్గుణమాసాన దండుతో కూడా వచ్చి పైకం వొప్పించుకొని పోయెను

154 తరువాత యీ వెంకటరామరాజుగారి తమ్ముడు వెం కటరాఘవరాజుగారికి అన్నదమ్ములకు విరోధి అయినందున పైకము

న్ను అసదల్లీఖాను బాకీవున్నందు చేత వెంకటరాఘువరాజు అసదల్లీ
ఖానుని లోకవిసితాను ప్రభుత్వం చేయవలెననే కాంక్షచేత అసద
ల్లీఖాను తట్టునుంచి సైన్యం తీసుకొని మండపంపల్లెకు సిద్ధార్థి సం॥
చైత్ర మాసంలో రాగానే వెంకటరాజున్ను దివాను సరవప్పనాయని
తమ్ముడు జంగమనాయడు సహా కావేటినగరం చేరిరి. వెంకటరాఘు
వరాజు అసదల్లీఖానుని కుమ్మకి చేసుకొని వెలందలూరి కిదక్షిణరి.
వీళ్లు తెట్టువద్ద రాగానే ఆ తెట్టువద్ద వెంకటరామరాజుగారి మందిపం
డగా వారిలో యుద్ధము చేసి వెంకటరాయవరాజు దేశంలో దండు
లోకూడా ప్రవేశించి కొంతగలిమమలు దోచి వెంకటరాఘువరా
జుపట్టుంకట్టుకుని అసదల్లీఖానుని తట్టునపడు కొండారెడ్డి అనేవా
డు అసదల్లీఖాను చెల్లించే పైకం వసూలు చేయడానకు వచ్చియాలా
లూకాబవరు వాలాంకిచేసి దండుగలు తీసి మానుషంగా వున్నవాడు
మానం కాపాడుకొనే నిమిత్తం బిచ్చుపెట్టుకొని బచ్చినారు. వెంకట
రాఘువరాజు లక్షరూపాయలు యిచ్చేలానవనిర్ణయమున్నుయే
ర్పరచి పడుకొండారెడ్డియీ దేశంలో ౧౨ దినములువుండి కడపకు
పోయెను. తరువాత కడపకు చేదాయుడైన చందూలాలా కడప
లోవుండగా వెంకటరామరాజుగారు తన దివాను అయిన జంగ
మనాయణ్ణి అంపించినంతట అతడు చందూలాలా వద్దకుపో
యి చందూలాలాను దండులో కూడా మంగంపేటకు రాగా వెంక
టరాఘురాజు కున్ను చందూలాలాకును యుద్ధంవై వెంకటరాఘు

వరాజు నిభాయించలేక కాళహస్తి దామర్లవారి సంస్థానం వద్దకు
పోయెను. వెంకటరామరాజు చెట్టికుంటకు వచ్చి చందూలాలా భేటి
చేసుకొనెను. అప్పుడు చందూలాలా నలుభైవేల రూపాయలు యి
య్యమని అడిగినందున వీరివద్ద పైకం లేకవుండెను గనుక చందూలా
లా వెంకటరామరాజును నీవు పైకం యియ్యకుంటే దేశం నీ స్వాధీనం
శాయడానుకు వల్లకాదు పొమ్మని సెలవియ్యిచ్చెను. అప్పుడు వెంకట
రామరాజుగారు చందూలాలాగారి వెంబడిగా కడపకు పోయిరి.
అప్పుడు వెంకటరాఘవరాజు చందూలాలాకు నలుభైవేల రూ
పాయలు యిచ్చి దేశం తన స్వాధీనం చేసుకొని (ప్ర)భుత్వం చేస్తూ
వుండగా లోగడ అసదల్లిఖానునకు వెంకటరామరాజు ఏ పేషకషి పైకం
బాకీ యియ్యవలసినది ~~అని~~ వున్నది అని వెంకటరాఘవరాజు ఫిర్యా
దిచేసి అసదల్లిఖానునకు వ్రాసి పంపించినంతట అసదల్లిఖాను
దునబాబు నిజామల్లిఖాను వారికి అర్జీ చేసి వెంకటరామరాజు
లక్షరూపాయలు యియ్యవలెను గనుక వార్ని విడవకుండా పైకం
తీసుకొనేది అని నిజామల్లిఖానువారు చందూలాలాకు . . . వా
నా వ్రాసిపంపించినందున వెంకటరామరాజుగారు పాతకడపలో
చందూలాలా రెండువేలబారు పంపించి వెంకటరామరాజుగార్ని
ఖైదు చేసిరి.

తరువాత శా(ప్ర) సం॥ కడప రాజ్యం కుంఫిణీవారికి
155 అయినందున చందూలాలా కడప సుబా కుంఫిణీవారి తట్టునుంచి

వచ్చిన కర్నల్ మన్రోలు సాహెబు వారి వశం చేసి తాను హైదరాబాదుకు పోగా వెంకటరామరాజు గార్ని వెంబడి తీసుకపోయెను.

తరువాత కుంపిణీవారు రౌద్రి సం॥ లో కడప సుబా జప్తి చేసి ఆ రౌద్రి సం॥ చిట్టివోలు సీమ వెంకటరామరాజు గార్కి నడిచెను. అప్పుడు కుంపిణీవారికి లక్ష రూపాయలు యిచ్చేదానికి వెంకటరాఘవరాజు గారు ముప్పై వేల రూపాయలు మాత్రం చెల్లించి యీ ప్రకారం పైకం ఝూడాగా చెల్లలేదు.

తరువాత దుర్మతి సం॥ లో కర్నల్ మన్రోలు సాహెబులు కలక్టరు గారు కడప వగైరా పైకం వెంకటరాఘవరాజు చెల్లించక పోయిరి గనుక మన్రోలు సాహెబు వారు అప్పాసామి దాదారావు అనే యిద్దరు బిరివాళ్లు ముత్సద్దీలున్న వారి వెంబడి కొంత సిబ్బంది జవానులను యిచ్చి చిట్టివోలు రాజువారి వద్దికి పంపించిరి గనుక వారు చైత్రమాసం చిట్టివోలు ప్రవేశించి దేశం లెక్కలు విచారిస్తూ వుండి. దేశం జప్తీ చేయమని కర్నల్ సాహెబు వారి హుకుం వచ్చినందున అదే ప్రకారం వారు చిట్టివోలులో తోరణం కట్టగానే వెంకటరాఘవరాజు గారు వారు కట్టిన తోరణం తెంపివేసిరి గనుక యీ యర్థం అప్పాసామి దాదారావు వారు కర్నల్ సాహెబు వారికి అర్జీ వ్రాసినందున వారు జనరల్ ~~మన్రోలు సాహెబు~~ కేమలు సాహెబు వారికి వ్రాసినందున కేమలు సాహెబు వారు పడమర నుంచి మూర్పు గురీలున్న బారున్న తోఫఖానాతో కూడా నెల్లందలూరి వద్ద బాహుదానది తీరమున దిగిరి. అ

ప్పుడు అప్పాసామి దాదారాయలున్ను జర్నల్ సాహేబు వారి భేటి చేసు
కొనిరి. అప్పుడు అప్పాసామికి పొత్తపినాడు దాదారాయనిం ప్పలగల
నాడు యీప్రకారం బిట్టివాండ్లు తాలూకు రెండు భాగము . . . .
ద్దురు తహసీల్ దార్లను. ముకరరు చేసిరి. యిద్దరుంన్ను బిట్టివాండ్లు శా
శ్వా వుంచిరి. వెంకటరాఘవరాజు కాళహస్తి చేరెను కెమలు సాహే
బులవారు కాళహస్తి సంస్థానీకులను మట్లు వెంకటరాఘవరాజుమీ
ఆసరాన చేసుకున్నారు. గనుక భూమిలో పంపించేది అని వ్రాసినారు.
ఇతని అన్న వెంకటరామరాజు హైదరాబాదు నుంచి కందనవోలు
సీమ బాగల మర్రి కిరాగానే వార్ని కైదు చేసెను. గుత్తిలో.. చేరిరి. కా
ళహస్తి నుంచి వెంకటరాఘవరాజుగార్ని పిలువనంపించి గుత్తిలో
నే వెంకటరామరాజు గారు వున్న యింట్లోనే కైదు చేసి వుభయులు-
మెదునికి యిరువై వేల రూపాయల జీతం యిస్తూ వున్నారు. వారి
దాయాదులు మన్ని- అల్లుడు కొమాళ్లు మొదలైన వారికిన్ని వా
రిది హాను వారికిన్ని అల్పస్వల్పం జీతం యిస్తున్నారు. వారు బిట్టి
వాండ్లు సీమలో వున్నారు. వెంకటరామరాజు యితని తమ్ముడు వెం
156 కటరాఘవరాజుగార్ని కొన్ని దినములు గుత్తిలో వుంచి అరెడినుంచి
బళ్లారిలో వుంచి వుండగా వెంకటరామరాజు కాలం చేసెను. యి
ప్పుడు వెంకటరాఘవరాజుగారు బళ్లారి వద్ద మరుట్ల అనే గ్రామాన
వున్నారు. కుంపిణీవారు తవజి యిస్తూ వున్నారు. ఈ కుంపిణీవారి
ప్రభుత్వం దుర్ముఖి సం॥ ఆరభ్య సాలివాహన శకవరుషం బులు.

౧౨౩౪ అంగీరసనం. వరుకు ప్రభుత్వంచే
స్తూవున్నారు.

ఈతెంబాకగ్రామాన వున్న దేవాలయములకు పూర్వం
మల్లవారి ప్రభుత్వాలనడుస్తూ వున్న వివరం

౧ ఖరేశ్వరస్వామి మడికు ౮. ౧ చన్నకేశవస్వామి మడి
కు ౮ –

ఇదిగాక రాజ్యం యిచ్చేది దేవాలయములు ౧కి యేడుగ
కినడిచేది.

౩ ౮ నిత్యపడితరం దేవస్థానములు ౧కి దినం ౧కి అపరంజి ౬౧.
వంతున సం. ౧కి

– నవరాత్రులుకు

౧॥౦ కార్తీకమాసంలో దీపారాధనకు వగైరా

౩ ధనుర్మాసానకు

౧ ముక్కోటి యేకాదశికి

౦॥౩ శివరాత్రికి

౦॥౩ సంవత్సరాది

– ౪౩౬౧

ఈప్రకారం నడుస్తూ వుండగా యీవలకుంపేణీ దొర
తనంలో పైనవ్రాసిన మాన్యాం ౧౨ కుంటలు యిదిగాకతసర్దేకు
౬॥౪ చెన్నకేశవస్వామి నెల ౧కి రూపాయి (~~౪౬~~ వంతున యేడుగకి,

౦౹౹౩౹౦ వంతున సం॥కి

౪౹౹౪౹౹౦ ఖరేశ్వరుని వెల ౧కి రహాతి ౬౮౬ వంతున యేడు ౧కి ౧౪౹౹౩౹౹౦. రహాతిలు రుధిరోద్గారి సం॥ లాగాయతి నిర్ణయించే సియున్నారు ఈ రెండు దేవాలయముల ప్రాకారములు గోపురములు శిధిలమై వున్నవి ఈ స్థలం అనాదియగ్రహారం గనుక కలిగడరాయ. మన్వంతరములలో విస్తారంగా ప్రసిద్ధం మెదలైనదని దుస్తా వుండెను.

ఈగ్రామ మాన్యపుం దేవస్థానాంతరములు.

ఈగ్రామమాన్యపు తూర్పు లోగడయోగాలమం అమరం అను భవించే మల్లు వెంకటకృష్ణమరాజుగారు వేయించిన నేరేడు చింతవనం ౧౦ యెండ్లనాటివి.

౧ పొలికి దక్షిణం మరాటి కనకాజిరావు అనేవాడు మట్లు వారి ద్వారా తాల జమేదారుడు ౭౦ యెండ్లనాడు వేయించిన నేరేడి చింతవనం

౧ ఇందుకు పడమట కనిగిరి గరుడంభొట్లు అనే బ్రాహ్మణుడు ౫౦ యెండ్లనాడు వేయించిన నేరేడు చింతవనం

౧ ఇందుకు పశ్చిమం పెన్నబడి చెంచురెడ్డి ౮ యెండ్లనాడు వే యించిన నేరేడు వనం

౧ ఇందుకు దక్షిణం గ్రామకరణం (గుంటూరి చంచన్న) వేయించిన నేరేడి చింతవనం ౧౦) గోటూరి రాగన్న యెనిమిది యెండ్లనాడు వేయిం చిన నేరేడివనం

౧ ఇందుకు దక్షిణం గాను మకరజంగం గుంటూరి చంచన్న వేయించి
ననేరేడి చింతవనం ౧౦. యేండ్లు

౧ పూరిటి పరమటలెబాక ముసలిరెడ్డి ౧౦ యేండ్ల వేయించిన చిం
తవనం.

౧ ఇందుకు యీశాన్యం యీ ముసలిరెడ్డి ౩౦ యేండ్లనాడు వే
యించిన నేరేడి వనం.

౧ ఇందుకు ఆగ్నేయం సాతానిరంగమన్నారు ౩౦ యేండ్లనాడు
వేయించిన నేరేడివనం.

౧ ఇందుకు తూర్పు కుసులూరులచ్చి ౩౦ యేండ్లనాడు వేయిం
చిన నేరేడి వనం

౧ ఇందుకు తూర్పు మరాటి పెదఅప్పారావు వేయించిన నేరేడి
వనం.

౧ మజరా చన్నయగారిపల్లెకు దక్షిణం చన్నారెడ్డి నారాయణ
రెడ్డి రేవిశెట్టి .... చన్న ౬౦ యేండ్లనాడు వేయించిన నేరేడి వనం.
ఇందుకు తూర్పు చన్నారెడ్డి వెంకటరామిరెడ్డి వేయించిన నే
రేడు చింత ౧౪ యేండ్లనాడు

తిమ్మక్కసముద్రమను వాయువ్య భాగమందు రాజ
కోట అనే తరి. . . . . లో చన్నారెడ్డి నారాయణరెడ్డి గడ్డ
తోర్లతోర్పి పైకం(వ)యం చేసి ఉం. . . . ట్లు ౩౦ వేయించి యీ
భూమి సరాటరుల పైకం యిస్తున్నారు. యిది . . . ౨౨ —

వేంద్లు అయినది

ఈ సెంబాక గ్రామములో లోగడ మజరా అయిన నలతిమ్మ
యపల్లె. . .దిగను కస్బా ఆశ్రయం అయిన చింతలకుంటు సహా పొలాన
వుండే పర్వతము వియ్యమై అందులో వుండే చిన్ని నామములున్న కనుమ
లున్నవుండేది. గ్రామానికి నైరుతి నల్ల తిమ్మయపల్లెకు పశ్చిమం య
15 ల్లమరాజుపల్లె పొలిమేర ఆది పశ్చిమం పూరబాండు యీ వుత్తరం వూ
ట్లవంక యీ వుత్తరం ఆమ్మల్ల చెరువు. పశ్చిమం ఆదెయపల్లె. . . యీ
వుత్తరం బసిద్దవంక యీ వుత్తరం కాకాసురపర్వతం. యిందుకు సామా
న్యజనులు కాకుల కొండ అనివాడుతున్నారు. ఇందుకు వుత్తరం నందిఅ
దుసల కనుమ తూర్పునుంచి శిద్ధపటానుకు పొయ్యే మార్గం యీ కనమప
రమతు దిగిపోగా వరుడు తిప్పకు పశ్చిమం అనంతరాజు వారి చెర్వు తూర్పు
రామన్న వారి పల్లె తట్టుబురుజు నవున్న శిద్ధపటంతా లూరాటు కా॥
సరిహద్దు యీ వుత్తరం వెలుసకోనకు పశ్చిమం గట్లమల్లియ కొండక
నమ కొండ్రాజ్జుకు పొయ్యే మార్గం యీ పశ్చిమం ముంబు కొన కొండ యీ
వుత్తరం చింతలకుంటు అగ్రహారం మర్రిమాకులకుంటకు వుత్తరం మా
మిడిగుండం బాముగుండం యీ రెండు గుండాలలో నీళ్లు కలదు. యీ కోన
లో కొండమల్లేశ్వరుని దేవళం వున్నది. ఇందుకు రెండు కుంటల చేను ఆదె
వస్థానం సామాన్యమందు చేను సాగేది కలదు. యీ వుత్తరం మొట్టిమల
మీద యినమద్దికోష్టు నిమ్మ చెట్లసంత బొల్లెదుసంత ఆసామాన్యమం

దుప్రూర్వం యీ తెంబాకకాంప్రులు చేసిన కాదారంభం యర్ర చెలుకో
మటికుంటు అనికుంటువ్వుండి జలమై భూమిసాగుయూవ్వుండి అడివిబవి
సినది ఈ తూర్పుపోత్తపికోన కడపపరియంతం వాద్దు అక్కడ
గొప్ప నల్లబండలు వున్నది ఈకోనకు వెలుగ్గొడ్డు కోన అని వాడుకకలదు
ఈకోనకు తూర్పు కొండ గొర్లబండ అనేజాగాన కలజువ్విమాని వద్ద
బలము వున్నది. ఇందుకు వుత్తరం బల్లుకనము మీద వుత్తరం పోయేకు
రుగుంటు పల్లెబద్దవారిలు పోయేమార్గం బల్లుకనము చెంకి యీ తూర్పు
చింతలకుంటకు తూర్పు బాల్లోవ్రిపాయలో వీరభద్రుయ తావ్వెంబ
న భావికా ముక్కాలుకోసాపురం మార్గం యిందుకు దక్షిణం యెరుకొండ
బోయినపల్లెనుంచి గాడిదెకనమకొ ముక్కాలికి పోయేమార్గం దక్షి
ణం రాగెల్లకోనతంగటూరి పొలిమేరసరికి యీ తూర్పు ధనంతేసినప
డె యీ స్తలానలో గడధనంతీసినారు అని వాడుకకలదు. యీ తూర్పు
కలువలకుంటు యీ వుత్తరం పందులతిప్ప.

ఈ పర్వతములలో తెంబాకగ్రామానుకు పడమరవుం
డేది. వుత్తరదక్షిణంగా వుండే పర్వతముయందు వున్న విశేషవృక్షజాతు
లు

౧ వేపవి ౧ జీరవి ౧ చందనం కొంచపాటివి ౧ బికిరి ౧ తూకి
౧ తప్పిశ ౧ చీకరేణి ౧ రేల ౧ తుమ్మ ౧ వేప ౧ యిప్ప ౧ తాంద్ర ౧ చిల
మామిడి ౧

ఈ వృక్షములలో వాసాలుకు మాత్రం వుపయోగం అయ్యే

విగాని దూరాలు లుఁ - - - - ములుఁ పనికివచ్చేది
కాదు

ఇందులవుండే విశేషమృగాదుల వివరం

౧ అడివిపందులు ౧ జింకలు ౧ కుందేళ్లు ౧ చిరతలు ౧ గుడ్లంగు
లు ౧ కొర్నపోతు అనే యనుబి తానేది.

159/149 ఈ తెంబాకగల్లుమండలం లోనే అగ్రహారములు అయినవాటి
కైఫియతు

తెంబాకగల్లు మాన్యం యాకాలపు వెంగమాంబాపురం అ
గ్రహారం కైఫియతు దానపత్రం

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవరుషం
బులు ౧౬౪౦ అగునేటి ప్లవంగనామ సంవత్సర మాఘశు ౧ లు సోమో
పరాగ పుణ్యకాలమందు శ్రీమన్మహామండలేశ్వర మన్నె పెదవెంక
టరామరాజు దేవచోళమహారాజుగారి పుత్రులైనను మారం అనం
తరాజుగారు తమ తల్లి వెంగమ్మగారి పేరట ను. అగ్ర.
చేసిన వృత్తులు ౧౪ వివరం

౧ శాకల్య నృసింహావధానులవారికి వృత్తి

౧ ఈ కృష్ణశాస్త్రులు వృత్తి

౧ శాకల్య వెంకటావధానులు వృత్తి

౧ కోరటబ్బి మిద్దెనర ~~సింహావ~~ సింహావధానులు వృత్తి

౧ రేవణూరి వెంకటగిరి దీక్షితులవారికి వృత్తి
౧ ఆ రేవణూరి నారాయణావధానుల వృత్తి
౧ వెల్లాల అయ్యవారి సోమయాజుల వృత్తి
౧ రామాంభట్ల సోమేశ్వర సోమేశ్వ సోమయాజుల వృత్తి
౧ నందెల రమణ సోమయాజుల వృత్తి
౧ గోదాపాపావధానుల వృత్తి
౧ కాచు అబ్బన్న భట్లు వృత్తి
౧ పైడిపాటి అయ్యవారి భొట్లు వృత్తి
౧ పాలపర్తి గంగాధర భట్లు వృత్తి
౧ కొల్లం అప్పన్న వృత్తి
2

ఉభయం వృత్తులు ౧౮ నిర్ణయం చేసి సర్వాగ్రహారంగా మీంపుత్ర పౌత్ర పారంపర్యంగా ఆచంద్రార్క స్థాయిగాను అనుభవించుకొనేది. ॥ యిందుకు పల్లెహద్దుల వివరం॥ తంగటూరికి పశ్చిమంగా వుండే కొత్త కాలువ యూడల ఆరంభం చేసి చక్రంగా బాహునదిపర్యంతం తూర్పు హద్దు ౧ దక్షిణం బాహునదీ హద్దు ౧ దీనికి సరిగట్లు పరమటి వెంబాక కరణాల మాన్యం చేను సుంకసలమాని గడ్డ హద్దు ౧ వాయువ్యం కమ్మవారి కుంటు హద్దు ౧ వుత్తరం కమ్మవారి కుంటు హద్దు చేసుకొని కోనాపురం దోవ హద్దు ౧ యిందుకు వుత్తరం తూర్పు కలవకుంటు మూలవుండే కడపవాని

వంకపాడ్డు

ఈపొలం తెంబాకలోదే అయితే పడమర కొత్తచెరు భూమి తంగటూరి పొలములున్ను చేసియిచ్చినారు

ఈ ప్రకారం అగ్రహారం చేసియిచ్చినందున ప్రత్యేకం మౌజే అయినది అగ్రహారం చేసినదారభ్యం సర్వధారి సం॥ పర్యంతం సర్వాగ్రహారంగానే నడిపించిరి

తరువాత విరోధి వికృతి రెండు సంవత్సరాలు మొదలుకొని అమరం జిల్లా పంద్రెండు చక్రాలు శ్రోత్రియం తీసుకున్నారు ఆ తాగాయతి అప్పయరాజుకు ప్రతినామమైన తిరువెంగళనాథ రాజు ప్రభుత్వం వికారి సం॥ పర్యంతం సర్వాగ్రహారంగా నడిపించిరి.

తరువాత వెంకటరామరాజుగారి ప్రభుత్వంలోను
160-150 న్నూ సుల తానుకమామీసులో నున్ను అమరం జిల్లా చక్రాలు ప్రకారం నడిపిస్తూ వచ్చిరి.

తరువాత మళ్లారాజువారి ప్రభుత్వంలో గు॥ చక్రాలు ప్రకారం శ్రోత్రియ స॥ పర్యంతం నడిచినది

తరువాత దుర్మతి సం॥ తాగాయతి అంగీరస సం॥ వరకు యేడు నకీరవాతి గ॥ ౨౬౦ పదిహేను రవాతి రెండు రూకలు ప్రకారం నిర్ణయం చేసినారు. గనుక అదే ప్రకారం నడుస్తూవున్నది.

ఈ ప్రకారం అగ్రహారీకులు వర్తియించినారు. యీ అగ్ర

వారికను లవర్ద దానపత్రం అగ్రహారం పరశురామప్రీతి అయినప్పు
డు దగ్ధమై పోయినది
౧ తెంబాకగల్లు మాన్యానికి వాయువ్యం పరువు దూరమున బం
తకుంటు అగ్రహారం శ్రోత్రియంకై వేయుడు
౧ పూర్వము న బంతకుంటు అనే గ్రామం పుడగాను అగ్ర
హారం అయిన దానపత్రం యొక్క సారాంశం.
స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవరు
షంబులు ౧౬౭౭ అగునేటి శాంద్రి నవు కార్తీకశుద్ధ ౧౫ లు శ్రీ
మద్విజయ జనార్దనయన అధ్యాపక దాన దానప్రు ఆగ్రహా షట్క
ర్మనిరతులయిన భారద్వాజసగోత్ర ఆపస్తంబసూత్ర యజుశ్శా
ఖాధ్యాయులయిన షడ్దర్శనాన్వయ వెంకటు పౌండరీకయజ్వపౌ
త్రులయిన వెంకటు గిరిశ్వ యజ్వపుత్రులయిన సరస్వతి సర్వతో
ముఖ సాగ్ని చిత్ర పౌండరీక మహావ్రత యాజులవారికి కాస్యప
గోత్ర ఆపస్తంబసూత్ర యజుశ్శాఖాధ్యాయులైన శ్రీమన్మహా
మండలేశ్వర మల్లుకొమార అనంతరాజుగారి పౌత్రులయిన తిరు
వెంగళనాధరాజువారి పుత్రులయిన వెంకటరామరాజు గారు దేవచోళ
మహారాజులుంగారు వ్రాయించి ఇచ్చిన భూదాన ధర్మశాసనప
త్రిక శ్రీగిరిదుర్గరమునకు ఉపదుర్గమైన సిద్ధవటంరాజ్యంలోకి చెల్లే
హరాయేలు బడిపొత్తపి నాటి సీమలో తెంబాకగల్లుమంలోకి చె
ల్లే బంతకుంటు అనేపల్లె మాన్యంకావలెనని వేడ్చుకొస్సిరి గనుక అది

కారణంగా ఆ పల్లెస్థలం నిధినిక్షేప జలపాషాణాద్యష్టభోగతేజస్వా
మ్య అపునల్లుగాను దానవినిమయవిక్రయములూ యోగ్యమై
నట్టుగాను యీ సోమోపరాగపుణ్యకాలమందు శ్రీ స్వామికి
అర్పితంగాను సహిరణ్యోదక దాన ధారాపూర్వకంగా యిస్తిమి
గనుక మీ పుత్రపౌత్రపారంపర్యంగా ఆచంద్రార్కస్థాయిగా అను
భవించుకొని సుఖాన వుండేది. అగ్రహారానికి హద్దులనిర్ణయం పూ
ర్వభాగానకు బోయినిపల్లె పొలిమేర హద్దువుండే జువ్విమాను దక్షి
ణానకు యెర్రగొండ పశ్చిమానకు చామకోన మామిళ్ళ చెలిమె
ఉత్తరానకు పొత్తపికోన బయ్యన్నరకోనవమీద చౌకి యీ ప్రకారం
చతుర్ద్దిక్కులు నిర్ణయం చేసి యీ మధ్యవున్న పొలం అగ్రహారం అయినది,
యిస్తిమి గనుక అనుభవించుకొని సుఖాన వుండవలెను

అగ్రహారం అయినది గనుక అలాయిదా వోజే అయినది.

161 తాగాయితు నుంచి ఆ వెంకటరామరాజుగారి కమావీసు
లోను వారి కొమారుడు తిరువెంగళనాధరాజుకు ప్రతినామం అప్ప
యరాజువారి కమావీసులు ఏకారి సబ్బ పరియంతం సర్వమాన్యంగా
నడిచినది

తరువాత అప్పయరాజుగారి కొమారుడు వెంకటరామ
రాజుగారి కమామీసులో రెండు సంవత్సరములు అపరంజి ౧౦ పంద్రం
డు చక్రాలవంతున తీసుకున్నారు అటుతరువాత సర్వమాన్యంగాన
డిచినది.

3 తరువాత సుల్తాను కమాలీసు ప్లవంగ సం॥ తాగాయతి సో
మ్నీసు వరకు మూడు సం॥ములు సం॥౧కి అపరంజి ౧౨ చక్రాలు
చొప్పున శ్రోత్రియం నిర్ణయం చేసి తీసుకున్నారు

4 తరువాత మళ్ళా వెంకటరామరాజుగారి ప్రభుత్వంలో
ఆశ్రోత్రియం ప్రకారం నడిపించినారు

7 తరువాత కుంపిణీ ప్రభుత్వం దుర్మతి సం॥ తాగాయతి
అంగీరస సం॥ వరకు యేడు సం॥కి రహాతిలు ౨౦ యిరువై వరహాలు
నిర్ణయం చేసినారు. అదే ప్రకారం చెల్లిస్తూ వున్నారు.

ఈ ప్రకారం వెలయించిన వారు అగ్రహారీకుల్లో వారి వ్రా
త్తలు వివరం

౧ సుబ్బరామ సోమయాజులు
౧ సాంబశాస్త్రులు
౧ వెంకటరామ శాస్త్రులు
3 అన్నయ సోమయాజులు
౬

౨ సర్వేశ్వర శాస్త్రుల
౧ వెంకటేశ్వర శాస్త్రులు
3 చూడామణి సోమయాజులు
౬

ఈ యగ్రహారపొలంలో వుండే దేవస్థానం పొత్తపికోన
లో కొండమల్లేశ్వర స్వామి మిప్పాయం వుద్భవం యీదేవుని అగ్రహారా
సమాన్నిన నడుస్తూ వున్నది.

3 లెంబాక గట్టు మాని పుత్తరం బోలియని పల్లె అనే మజరా
కై పీయతు అగ్రహారం అయినది రాత్రి సం॥ బాద్రపద శు 3 లు

కన్నెలూరి గోపాళునకు శ్రీమన్మహామండలేశ్వర మల్లు వెంకటతిమరా
జులగారు నమస్కారం రామభట్టుల సోమేశ్వరశాస్త్రులవారికి తెం
బాకపోలంలో భోయినపల్లె శెల్వు యిచ్చినారు. సర్వమాన్యము
గా నడిపించేది తారేకు వ్రాసుకొని అనువతిరుగా యిచ్చేది
ఈప్రకారం సన్నదు వ్రాసి యిచ్చినారు. యిందులో శకం లేదు.
యిందుకు శాలివాహనశకం ౧౬౯౭ అవుతున్నది తాంగాయతీ
162 యీబ్రాహ్మణ్ణి డిక్కిన్ని యితనికొమారుడు రామసోమయాజులున్ను
సహానలు భైయేండు అనుభవం అయి సంతతిలేనందున యితని భా
ర్యాదత్తు చేసుకోగా వారు తవ్వించిన బావుల కింద పొలం మాత్రం యి
చ్చి సరకారుకు శ్రోత్రియం నిర్ణయం చేసి కడమ పొలం సరకారు కలిపినది.
మల్లు అప్పయరాజుగారి ప్రభుత్వాన అయినది తాంగాయతీ ఆ బావి
కిందపొలం అనుభవించుకొని వెడిసెయిస్తున్నారు కుంపిణీ ప్రభుత్వం
లోనున్ను అదేప్రకారం నడుస్తూవున్నది. ఇందులో వేదుండు భిసల ఆ
భోయినపల్లె పాడు అయి కాపులు యర్రచెరువుపల్లెలో చేరినారు.
ఈపల్లె తెంబాకలులోను జరాంగావున్నది
౮ తెంబాకగాలిమానికి నైరుతి సామాన్యమున నేబావున దిమ
ద్దీగడ్డ వుండగా ఆ భూమి బత్తవ్యాలురా అగ్రహారం యిచ్చి మంగమాం
బాఘరమనే నామం కలిగిన అగ్రహారం శ్రోత్రియం కైఫియతు

స్వస్తిశ్రీ శాలివాహనశకవరుషంబులు ౧౬౨౩

అగునేటి అంగీరస సం॥ ఆషాఢ శు ౧౫ లు శ్రీమద్విజయరాజ న
అధ్యయన అధ్యాపక దాన ప్రతిగ్రహ షట్కర్మనిరతులయిన మం
గమాంబాపుర అగ్రహారస్థితాశేష విద్వన్మహాజనులకున్ను
కాశ్యప గోత్ర ఆపస్తంబ సూత్ర యజుశ్శాఖాధ్యాయులైన శ్రీ
మన్మహా మండలేశ్వర ముల్ల అనంతరాజువారి పౌత్రులైన తిరు
వెంగళనాథరాజువారి పుత్రులైన వెంకటరామరాజు దేవచోళమ
హారాజులుంగారు వ్రాయించి యిచ్చిన భూదాన ధర్మశాసన పత్రికె
శ్రీగిరి దావిరమునకు పడావీరమైన సిద్ధవటం రాజ్యంలో చెల్లేమా
యేలుబడి పొత్తపినాటి సీమలో తెంబాకగ్రామానకు చెల్లేనడిగె
డ్డ స్థలానకు నమాంతరిగా పేరిటు అగ్రహారం చేసి గ్రామసంఖ్య వృత్తులు
౧౦కి నిర్ణయం చేసి మీకు చేనుమడిన్ని బాహుదనది మధ్యమందు వెలు
దుగల గడ్డ స్థలం చేనున్ను బల్లవారిపల్లె చేను స్థలాన చేను ౧౦కుం
టులున్ను తెంబాకగ్రామానవృత్తి ౧కి కు ౧ వెకటి వృ భయం కు ౨
లున్ను యీప్రకారం నిర్ణయం చేసి యిచ్చినారం గనుక సుఖాన అను
భవించేది ఇందులో యీ పండెండు వృత్తుల వారి పేర్లు త్రిపురుష
గోత్ర సూత్రములలో వ్రాసివున్నది

ఈప్రకారం రాజుగారు తమ తల్లి మంగమాంబా పేరను
అగ్రహారం చేసిరి గనుక మంగమాంబాపురమని నామధేయం కలిగె
బాహుదనదికి ఉత్తరం అగ్రహారం కట్టించిరి అగ్రహారీకులు బాహుదన
దీమధ్యే వుండే గడ్డ చేను వారికి అనుభవం గనుక నదిగడ్డ అగ్రహారమ

నిన్నీ జనులు వాడుతున్నారు అగ్రహారం అయిన తరువాత ప్రత్యేక గా
మం అయినదాన్ని సర్వధారి సంవత్సరం సర్వమాన్యం అగ్రహారం
గా నడిచినది

2 తరువాత మల్లువారికి బాహాదరు పైకం జాస్తీ యివ్వడం
163 అయినందున బాహాదరు పల్లె అనివిరోధి సం॥ విక్రతి సం॥ యీరెండు
సం॥ ములున్న యేడుగకి అపరంజి ౧౦ పండెండు చక్రాల ప్రకారం
శ్రోత్రియం నిర్ణయం చేసి తీసుకున్నారు

3 తరు॥ మల్లు అప్పయ రాజు గారు వికారి సం॥ పరియంతం సర్వ
మాన్యంగా నడిపించిరి.

౪ తరు॥ యీవంశ్ల అప్పయరాజు గారి కొమారుడు వెంకటప
మరాజు గారి ప్రభుత్వం పరాభవ సంవత్సరం యేడుగకి పండ్రెండు
చక్రాల ప్రకారం తీసుకుంటూ వచ్చిరి.

౫ తరువాత ప్లవంగ సం॥ తాగాయత సామ్న సంఘరియం
తం టిప్పు సుల్తాను ప్రభుత్వాన సర్వమాన్యంగా నడిపించిరి

౬ తరువాత సాధారణ సం॥ మళ్లా మల్లు వెంకటపమరాజు
దేశం కట్టుకొని యేడుగకి ౧౦ చక్రాలు ప్రకారం చేసి రౌద్రి సంవత్సరం
అదే ప్రకారం తీసుకుంటూ వచ్చినారు.

తరువాత కుంపిణీ ప్రభుత్వం దుర్మతి సం॥ అయి రవాత్తి
లు ౧౫౦ పదిహేను వరహాలు రెండు రూకలు ప్రకారం కాయంజా
డి చేసి అదే ప్రకారం అంగీరస సం॥ వరకు సదరి ప్రకారం ౧౫౦ యేడు

౧కి తీసుకుంటూ వస్తారు యీ కుంపిణీ ప్రభుత్వంలో నేరక్తాజ్ఞ స॥ బాహునదికి విస్తారం ప్రవాహం వచ్చి యీ అగ్రహారీకులకు నదీమధ్యే వున్న నడిగడ్డ భూమిన్ని నదీతీరము వద్దవున్న భూమిసహా పోయియిసుకలు అయినందున ౪ స॥ తీసుకున్న పైకం తిరిగియిచ్చినారు.

ఈప్రకారం అగ్రహారీకులు కైఫియతు వ్రాయించినారు.

అంతు శ్రోత్రియం గ్రామములు ౪కి యిప్పుడు బోయినపల్లె మాత్రం తెంబాకలోను జరాంగా చెల్లుతూవున్నది కడమ మూడు అగ్రహారములు ప్రత్యేకం అయినది

ఈ తెంబాక పొలంలోనున్న శోత్రియ గ్రామములయందున్న వ్రిపండేదికలదు. కడమ రాగి సజ్జలు జొన్నలు ఆరికెలు. కొర్రలు. పెసలు. కందులు. సూపులు. వులవలు. నీలి ఆముదాలు. పండేదికలదు.

ఈప్రకారం వ్రాయించినవారు.

౧ తెంబాక గ్రామకరణం సుబ్బరాయడు వగైరాకరణాలు

౧ అగ్రహారీకులు బాల వ్రాళ్ళు

తారీఖు ౩ నవంబరు సన్ ౧౮౧౨ యీ సవినారాయణ రావు ముత్సదియిలాకే కర్నల్ కా .. మెకంజీ సాహేబు సహి వియన్నీరు జర్నలు.

164 ౭ యీ తెంబాక గ్రామానికి తూర్పు ఒకే పరువున చిట్టివోలు తాలూకు తంగటూరి సముతు పొత్తపి నాటిలోని మౌజే కొమారునిపల్లె గ్రామం కైఫియతు

౧ పూర్వం యీ భూమి తంగటూరిలో చెల్లుతూ వుండగాను తంగటూరి రెడ్లలో కొమ్మిరెడ్డివారి మేటిలో కొమ్మిరెడ్డి వాగిరెడ్డి కొమారుడు కొమారరామిరెడ్డి తంగటూరికి ప్రత్యేకం పల్లె కట్టించినందున కొమారునిపల్లె అని నామం కలిగినది. తంగటూరిలోనే మజరాగా వుండెను

౨ అపర బింతల మంగమ్మగారికి వివాహం చేసి మన్మథ సంవత్సరం లగాయతు క్రోధి స॥ వరకు పదియేండ్లు వారి పసుపుకుమకుగాను జాగీరు నడిచినది

విశ్వావసు పరాభవ రెండు సం॥ములు సాహుకారు గోపాలజీవారు కొంత పైకం మల్లువారికి యిచ్చివుండిరి గనుక వారికి జాగీరు నడిచినది గనుక ప్రత్యేకం మౌజే అయినది.

౩ ప్లవంగ లగాయతు సౌమ్య స॥ వరకు సులతాను ప్రభుత్వంలో దివాణంలోనే చెల్లుతూవుండెను.

౪ సాధారణ సం॥ మన్నెమల్లు వెంకటరామరాజుగారు దేశంపాధీనం చేసుకొని విరోధికృత్ సం॥ వెంకటరామరాజుగారి తమ్ములైన కొమార వెంకటరాఘవరాజుగారికి జాగీరు యిచ్చిరి ప్రమాదీ

చ సం॥ వరకు నడిచినది. పిమ్మట ఆ నందన సం॥ కదపసుబేదారుడైన అప
దల్లీఖాను వారిదివాను ఆనందరాయనివారికి ది. జాగీరు యిచ్చిరి. తరు
వాత రాక్షస సం॥ తాంగాయతి కాళయుక్తి వరకు యీ మూడు సం॥ము
లున్ను తాళ్లపాక శేషమ రాజుగారి జేతవృత్తరువుకు నడిచినది తద
నంతరం సిద్ధార్థి సం॥ రౌద్రి సం॥ యీ రెండు సం॥ములున్ను అపదల్లీఖా
ను తాలూకు సిపేదారుఖానుకి జాగీరుగా నడిచినది.

౭ తరువాత దుర్మతి సం॥ తాంగాయతి అంగీరస సం॥ వరకు
కుంపిణీవారి ప్రభుత్వంలో గ్రామం సరకారులోనే చెల్లుతూ
వున్నది.

ఈ గ్రామానవుండే వనముల వివరం.

౧ గ్రామానికి తూర్పు కొమ్మిరెడ్డి నాగమ్మ ౧౦ యేండ్లనాడు వేయిం
చిన నేరేడివనం

౧ గ్రామానికి దక్షిణం కన్నెలూరి అకలన్న భాగోతులు ౧౦ సం॥
నాడువేయించిన మామిడి నేరేడివనం

౧ ఇందుల తూర్పు ౧౦౦ యేండ్లనాడు దివాను తాడియీతవనం

౧ ఇందుల తూర్పు జంగం కాశప్ప ౨౦ యేండ్లనాడు వేయించిన మా
మిడి నేరేడివనం

౪ గ్రామానికి దక్షిణం కైయ్యకాలువ అనాదియ్యం అయినది
ఈ ప్రకారం కైవేయత వెలియించినవారు తంగటూరి కరణాలు
౧ అకలన్న ౧ లింగమ డ సేషన్న

యీ గ్రామం పొలంలో ప్రత్తి వగైరా పండుతున్నది.

165 యీ కొమారుని పల్లె గ్రామానికి సాంప్రదాయం ప్రకారం చిట్టివోలు తాలూకు తంగటూరి సమ్మతు పొత్తపి నాటిలోని మోజే కుందా నెల్లూరు జాగీరు రామరావు

1 పూర్వం నెల్లూరి నుంచి కుముద అనే నామధేయం కలిగి నది పై శాస్త్ర పదార్థం కలిగి వుండి తంగటూరి గ్రామాన భరతశాస్త్ర విద్యాప్రవీణులైన షుమారు టి విద్యావంతులు వుండగా వారి వల్ల విద్యాభ్యాసం చేసే కొరకు పైన వ్రాయబడిన కుముదా అనే భాగము ది. యీ తంగటూరి గ్రామానికి అడనువు అయిన వుప్పలూటి వారు అనే కాపురాలు కట్టించిన లూటు వారి పల్లెలో చేరి విద్యాభ్యాసం చేసుకున్న ఆ లూటు వారి పల్లెకు వుత్తరం చేరినట్టుగానే పది యిండ్లు సాతెవాండ్లు దిన్ని పది యిండ్లు కోమట్లు దిన్ని కట్టించి పేటు చేసినందు చేత యిందుకు తన పేరు కుముద గనుక నున్ను తాను పూర్వం వున్న స్థలం నెల్లూరు గనుక నున్ను కుముదా నెల్లూరు అనే సార్థక నామధేయం కలిగినది యిందుకు జనులు కుందా నెల్లూరు అని వాడుతున్నారు

2 తరువాత మట్లి అనంతరాజు గారి ప్రభుత్వములో నప్రమాదీచ సం॥ మహమ్మద సాహెబ్ అనే తురకకు జాగీరు యిచ్చిరి. యిరువై యేండ్లు నడిచినది అప్పుడు అలాయిదా గ్రామం అయినది.

౩ తరువాత మట్లి పెద్ద వెంకటరామరాజు వారి ప్రభుత్వంలో
శ్రీముఖ సం॥ తాగాయతీ సజరా తిబల్లె వళ్లదు సావుకారు దే-
వేజి గారికి పరాభవ సం॥ వరకు జాగీరు నడిచినది.

౪ తరువాత ప్లవంగ సం॥ తాగాయతీ సౌమ్య సం॥ వరకు సుల
తాను ప్రభుత్వమున సరకారులోనే చెల్లుతువుండెను

౫ తరువాత సాధారణ సం॥ తాగాయతీ నళ సం॥ వరకు౼చి
న వెంకటరామరాజుగారి ప్రభుత్వమున నగరిలో వేసడిచి విమ్మట
పింగళ కాళయుక్తి యీ రెండు సం॥ ములు వల్లభ సుందర అనే సావుకా
రి వారికి జాగీరు నడిచినది.

౬ తరువాత సిద్ధార్థి రౌద్రి యీ రెండు సం॥ ములు కడపలో
నిజాం మల్లి ఖాను నివారి తట్టునుంచి దేశపాండ్యగిరి చేసుకో వచ్చిన అ
ప్పా రాయునికి జాగీరు నడిచెను

౭ తరువాత దుర్మతి సం॥ లో కుంపిణీ వారి ప్రభుత్వం అ
యినందున గలమంజప్తి చేసిరి పిమ్మట యీ కుంపిణీ వారి ప్రభు
త్వంలో కుంపిణీ వారి పనులలో హిందూస్థానం దేశంయందు దౌ
లతరావు శింధ్యా వారి దండు వెంబడి కుంపిణీ వారి తట్టునుంచి ర
సిడెంటుగా వున్న యింగిలీసు సరదార్ల వెంబడి కడప కాపురస్తులైవు
న్న సావుకారు రామప్పనాయనం వారు అనే దేశ స. బల్లవళ్ళలు వీరికే
రామరాయలు అనిన్ని పేరు యీ రావు మజకూరు వారు పైన వ్రాయ
బడిన సరదార్ల వెంబడి కుంపిణీ పనులలో చాలా మేహనతు చేసినందు

చేత వీరి ప్రభవ సం॥ చైత్ర శు ౧౫లు యీ తుందానెల్లూరు గ్రామ
166 మాన్యం యిదిగాక చన్నారెడ్డిపాలెం కాలువ ౧ బొగ్గులేటిపల్లె
౧ చిన్నమాచుపల్లె

అంతు. రెండు గ్రామములు తుందానెల్లూరు తోకూడా మూడు గ్రామములు జాగీరు యిచ్చి తాలాయనతో అంగీరస సం॥ వరకు జాగీరులు జారీగా అనుభవిస్తూ వున్నారు.

ఈ గ్రామానికి వుండే కాలువల వివరం

౧ గ్రామానికి దక్షిణం తుంగటూరి పాపి మేరలలో కయ్యంకాల్వ అనాదింవచ్చి

౧ బాహునదీ కాలువ యీరా బైస సం॥ ములనాడు దేవేజీ సాహుకారు వారు త్రవ్వించారి

ఈ రెండు కాలువలు పూడిపోతే రామరావు జాగీరుదారు వారు తొవ్విస్తూ వచ్చినారు ముడిపోకమున్ని అనేక శక్తికి మాన్యం తు॥ ౦. మడి నడుస్తూ వున్నది.

ఈ ప్రకారం కైఫియతు వ్రాయించిన వారు
యీ గ్రామం పొలం లో వ్రాయ గైరా పందు తున్నది.

యీ గ్రామానికి వుత్తరం సామాప్పవులనే చిట్టి వారి లు వారలు పొత్తపినాటిలోని మోజే నూకనేనిపల్లె జాగీరు కృష్ణారావు కైఫియతు

1 పూర్వమందు యీగ్రామానకు ఉత్తరం కాలువ పరువున
పొత్తపి అనే గ్రామం భూమిలో కొంత భూమి సూకి నేయుడు అనే
తెనుగు బలిజ ఆయనకు యిచ్చినందున ఆ సూకి నేయుడు అక్కడ గ్రా
మం కట్టించెను గనుక అందుకు సూకినాయనిపల్లె అనే నామాభిధా
నము గలిగి ప్రత్యేకం గ్రామం అయి అనుభవిస్తూ వుండెను

— తర్వాత శ్రీవీర వెంకటపతి రాయలు చంద్రగిరిపట్ట
ణమందు భద్రపీఠంబునను బాసీనులై రాజ్యపాలన చేయుచుండగా
సుశ్రీమన్మహామండలేశ్వర నిశ్శంకప్రతాప లవుండి బసవరాజు
దేవమహారాజుల గారికుమాళ్లు సురపరాజు తిమ్మరాజు పోతరాజు
గారు ముగ్గురికి శ్రీమన్మహామండలేశ్వర మల్లితిరువెంగళరాజయ్యదే
వచోళమహారాజులుంగారు మాన్యం కరణానకు పాలించిన సూరి
నాయనిపల్లె గ్రామమందు తిమ్మరాజు అచ్చుకట్టించిన మడిస్థలము
లోను కాలువకింద దాంప్పులకు ఉత్తరం గడ్డ అంచున గుంతమడ్కుం
టలు మడివడ్లవానికి సర్వమాన్యం గాయిచ్చి శాలివాహనశకవర్షం
బులు 1530 అగునేటి ప్లవంగసంవత్సర చైత్ర బ 30 లు శిలాశాసనం
సూకి నేనిపల్లె గ్రామానకు ఉత్తరం వరిమళ్లకు ఉత్తరం వరిమళ్లకు
దక్షిణం యీరెండుమళ్లమధ్య తంగేళ్లవాకమడి బిడు తిమ్మ
రాజు అచ్చుకట్టులో గడవడ్లవాని మాన్యం భూమిలో నిలవేరాతి శా
సనం వున్నది.

తదుపరి కొన్నిదినములు మల్లువారి ప్రభుత్వములోనే రాజమహేం
ద్రం బలిజలు వచ్చి భూమి సాగుచేసుకొని కొందరు మల్లువారివద్ద కౌ
లుపుకొలుసూత్రం ఉండిరి గనుక వారికట్టుబడికిగాను కొంత భూమి
ని రాజువారికమతాలు. కొంత భూమిని నిర్ణయంచేసి ఉండిరి
తదుపరి మల్లు పెదవెంకటరామరాజువారి ప్రభుత్వమున
జయసింగరిగారి సావిసావుకారి వారిది యెనిమిదిసంవత్సరములు
నడిచినది. హేవిళంబి సంవత్సరం వరకు
తదుపరి యీ పెదవెంకటరామరాజువారికొమారుడు
అప్పయరాజువారు ప్రభుత్వమున వికారిసంవత్సరం బహాదరుక
డపరాజ్యం కట్టుకొని మల్లువారికి పేష్కష్ పైకం నిమిత్తం అడిగినంత
టు మల్లువారివద్ద పైకం లేనందు చేత దేవభుక్త జాగ్ర కాళిదాసువా
రిగ వారా శ్రీనివాసనాయకులు వీరి తమ్ముడు మాధవరాయ
డు వీరు యిద్దరు అన్నదమ్ములు. దేశస్థులు కడప లో ఒక కోటిని
శ్రీరంగపట్నంలో ఒక కోటిని ఉండి వీరు బహాదూరు వెంబడిదం
డులో కూడా ఉండిరి గనుక మల్లు అప్పయ్యరాజుగారు శ్రీనివాసరా
వు మధ్వరావుగారి పరంగా జవాబుసవాలు చేసి తామునిచ్చే పేష
168 కష్ పైకానకు వారు హామీభరాయింపించిరి గనుక మల్లు అప్పయరాజుగా
రు తమకు నడిచే ఫు లుగులనాడు పొత్తపినాడు దేశం వారి స్వాధీనంచే
సి మల్లువారికి మనవర్తి ఖర్చులకు యింత. అని సీమ నిర్ణయం చేసు
కొని ఆ ప్రకారం గా కడమకలు తాలూకు హామీభరా

యుంచి సరుకులలో చెల్లు బెట్టుకోవలసినదని ఖరారునామం వ్రాసి
యిచ్చిరి గనుక పైన వ్రాసిన మధ్విరావు శ్రీనివాసరాయణింవారు
బహాదూరుకు పైకం వొప్పుకొని దేశం తనస్వాధీనం చేసుకొని రాజు
వారి మనవర్తి ఖర్చు పోగా నిల్వరూకలు తమబాకీకి చెల్లు కట్టుకుం
టూవుండిరి. ఈ వికారి సంవత్సరములో నేయీ నూకనేనిపల్లెయుం
దుల దక్షిణం యిటుమార్పురు యీరెండుగ్రామములున్ను జాగీ
రుగా యిచ్చిరి. ఈ శీనప్పనాయకులు నూకనేనిపల్లె తూర్పున సా
మీప్యమున శ్రీనివాసపురమనే అగ్రహారం వికారి సంవత్సరంలో అ
గ్రహారం చేసి అందులో కొంత భూమి వారు బ్రాహ్మలుకు ౧౨౧
పంచెందున్నర వృత్తులు అగ్రహారం చేసియిచ్చిరి. తదారభ్య
మట్లవెంకటరామరాజువారి ప్రభుత్వం ఆఖరువరకు నడిచినది.

తరువాత మట్లవెంకటరామరాజుగారి దేశం సుల్తాను ప్ల
వంగసంవత్సరంలో కట్టుకున్నందున వెంకటరామరాజువారు దేశం విడి
చిపోయిరి సుల్తాను కమామీసున యిటుమార్పురంగ్రామం జప్తి చేసి
నూకనేనిపల్లెగ్రామాన బ్రాహ్మలుకు అగ్రహారం యిచ్చిన భూమి
పోగా కడమ భూమి సర్కారు కుదాఖిలా చేసుకొనిరి.

తరువాత్న మట్లవెంకటరామరాజువారు సాధారణ
సంవత్సరంలో దేశం కట్టుకొని అప్పుడు నూకనేనిపల్లెలో బ్రాహ్మ
లకు నడుస్తూవున్న భూమిన్ని జప్తియున్నదని అడిగినంతట
ఆ బ్రాహ్మలు జప్తియున్నలేక గ్రామం విడిచిపోయిరి గనుక గ్రామం

జప్తి చేసి పరిధావి సంవత్సరం వెంకటరామరాజు వారి తమ్ములయి
న వెంకటరాఘవరాజుగారికి మూకినేనిపల్లె జహాగీరు యిచ్చిరి. ఆనం
ద సంవత్సరం వరకు నడిచినది. రాక్షస సంవత్సరం అవును ఆలంబా
169క వెంకటరామరాజుగారి జత పుత్రరువును గాను యిచ్చిరి.
తరువాత దుర్మతి సంవత్సరం కుంఫిణీవారి ప్రభుత్వం అయినది.
ఈ ప్రభుత్వములో నుకడపకా పురస్తులయిన సాహుకారు క్రిష్ణప్పనా
యుడులు అనే దేశస్థు బాలవాళ్ళడు వీరికే కృష్ణరాయులు అని పేరువే
రు శ్రీరంగపట్నములో కుంఫిణీవారి దగ్గర నౌకరిలో వుండి కర్నల్
మలకం సాహెబుల వారు మైసూరు నుంచి వుత్తర దేశమైన మహారా
ష్ట్ర సీమ పు~~[illegible]~~ నవాబులను వుడాతమటు లాపోయి
వుండి కుంఫిణీ పనులలో చాల వుపకారము చేసినందున కుంఫిణీవా
రు క్రోధన సంవత్సరములో జాగీరు యిచ్చిన వివరము.

చిట్టివాలు తాలూ

1 మూకినేనిపల్లె . చెన్నూరు తాలూకు

2 యిటిమార్పూరు శివాలపల్లె.

అంతు గ్రామములు మూడున్ను జహాగీరు గాయి
చ్చిరి. తాగాయతి ఈ ఆంగీరస సంవత్సరం వరకు జారీగా జహాగీర్లు
నడుస్తూవున్నది. వీరి జహాగీరులో నే మూకినేనిపల్లె గ్రామాన
కు వుత్తరం చెరువు వాళ్ళలూ యిండ్లు కట్టించి కుంపిణీపురమనే నా
మధేయం వుంచి అక్కడ చెరువాళ్ళలు రయిత్తు ఆయ గ్రహారము
న జీతనిలువరా తి కిసా సనం వేయించినారు. అందులో ప్రథమ

భాగం యింగిలీషు అచ్చు అక్షరాలు వున్న అందుకు దిగువ తెనుగు
వ్రాసి వున్నది అవి దిగువ వ్రాసినాను.

౧౮౦౬ సంవత్సరం సెపటెంబరు నెల 30 తారీఖు ఫస
లి సంవత్సరం ౧౨౧౬ లో గడ కలకటేరుగా వుండబడ్డ కర్నల్ తేధాంస్
మంద్రోలు దొరవారి అనుమతి వల్ల జాగీరుదారు క్రిష్ణరావు
అయినేను నాకు చిట్టివోలు తాలూకాలో వుండబడ్డ మాజహాగీరు
గ్రామములలో నూకినేనిపల్లె అనే గ్రామం సరిహద్దులో అగ్రహా
రం కట్టించి పేరు పెట్టినది. కుంపిణీపురము అని
ఈ గ్రామం భూమి వర్ర వగైరా పండుతున్నది.

170 ఈ నూకినేనిపల్లె గ్రామానికి దక్షిణం రెండు పరువుల దూ
రమున చిట్టివోలు తాలూకు పొందలూరి సమ్మతు పొత్తపినాటిలోని
యింటిమార్పురు గ్రామం జాగీరు కృష్ణరావు గ్రామం కైఫియతు

౧ బాహుదానదికి దక్షిణం పరువు కుంజరనదికి ద
క్షిణం తీరమున భారద్వాజేశ్వర ఋషి ఆశ్రమం యందు యీ ఋషి
బహుదినములు తపస్సు చేసుకుంటు వుండి కుంజరనదీ తీరమున వా
రివల్ల ప్రతిష్టితంబైనటువంటి భారద్వాజేశ్వర లింగము కలదు
యిందుకు దక్షిణం వరదరాజస్వామిన్ని పైన వ్రాసిన ఋషివల్లనే ప్రతి

ష్ఠితం అయినది యిందుకు దక్షిణం నృసింహా క్షేత్రం వైన కొంచపాటి పర్వతం కలదు అందు పైన నృసింహామూర్తి కలదు. గనుక యీ పర్వతమున్ను నృసింహ పర్వతమనే నామాభిధానం కలిగి తూర్పు పడమరగా కాలువరువున్నది ఈ పర్వతం పైన వృందేషువంటి నృసింహా స్వామికి దేశంలో నుంచి బహుమంది మొక్కుబళ్లు వాళ్లు వచ్చి మొక్కుబండ్లున్ను దీపారాధనలు చేయించేది కలదు. యీ పర్వతానకు యీశాన్యం మూలకా మాలవ్వకొండ దిగువ వమళ్లలో బాదమల్లేశ్వరుడనే లింగం కలదు ఈ కొండ దిగువ కొందరు కాపులు చేరి భూమి సాగు చేస్తూవుండిరి. అక్కడ చేకటియీగెలు విస్తారంగనుక యీగెలపల్లె అనే నామధేయం గలిగి వుండెను

2 తరువాత కొన్ని దినములుకు బోళరాయలవారి ప్రభుత్వంలో భారద్వాజముని వల్ల ప్రతిష్ఠితం వైన హరివారాదులుకు ఆలయములు కట్టించి తళిగె దీపారాధనకు కొంత భూమిన్నియిచ్చినారని వాడుక కలదు

3 తరువాత ఆయీగెలపల్లెలో వుండే జనులుకు వ్యాధులు సంభవించి వాంత శేషం నిలిచిన జనులు కొందరు తూర్పున చేరి కొందరు యిక్కడ వుంటే వృద్ధి పొందేది లేదని యెంచినవారై ఉత్తరబండమీద నుచితయీటె నిప్పి ఆయీటె యెక్కడవాలుతున్నదో అక్కడ గ్రామం కట్టుకొనేమని భగవంతుని గూర్చి ప్రార్థించి అక్కడికి పడమర ఆబండి లోలుకొనిరాంగా యీ వరదరాజస్వామి దేవాలయానకు తూర్పు నృసింహా

స్వామిపర్యాలానుకు వుత్తరం బండిమీదవున్నయీరెండు వాతెను గనుక అకుర
డజనులుయిల్లు కట్టుకొని ఆగాలమానుకు యీరెండువాలూర్పురు అనేనా
మధేయం చేసిరి అందునుజనులవాడికెయీరెండుమారూర్పురు అనివా
డకఅయినది

౪ తరువాత విజయనగరసింహాసనాధీశ్వరుండైనశ్రీకృ
ష్ణదేవమహారాయులు రాజ్యం సేయుచుండగాను గయారి అన్నమరా
జుయుల్లయ్య అనేవాడు యీయీరెండుమార్పురంనవున్న వరదరాజస్వా
మికివుత్సవవిగ్రహాములున్ను చక్రాళ్వార్లుసహానూతనంగాచేయించిప్ర
త్యేకప్రతిష్టచేయించి వరదరాజస్వామిదేవాలయం గర్భగుడివెలపటి
తట్టున ఆగర్భగుడి పట్టునదిగువశాలివాహనశకవరుషంబులు ౧౪౪౧అ
గునేటి విక్రమసంవత్సర వైశాఖశు ౧ సోమవారమునాడు శిలాశాసనం వే
యించినారు

౫ తరువాత యీకృష్ణరాయలవారి అన్న అచ్యుతదేవమ
హారాయులు విజయనగరమందు రాజ్యం శేయుచుండగాను తనకొ
మార్తె అయిన వోబంబగారి పేరయీటిమారపురంగాలమంబాలవ్వా
లుకు ౨౪ వృత్తులు సర్వాగ్రహారంగా ధారాగ్రహంతం చేసియీటిమా
ర్పురప్రతినామధేయం వోబసముద్రం అనినిర్ణయించియీగాలమా
17| నుకు తూర్పు కొత్తకుంట కనుమ చింతల బలకకు పొయ్యేమార్గం యీక
నమకు వుత్తరం చట్టుబండమీద సూర్యుడు చంద్రుడున్నదానికి దక్షి
ణంకొండదిగువ వోబసముద్రం పావిమేర అనే నిలవరాయి ౧ దానికి పశ్చి

మంమాంతేమాంర్పూరు పొలిమేర సరిహద్దున పత్తికుంటువారిపల్లెకు
వుత్తరం పల్లె అంచున అల్లెరాయి పైన వ్రాసినప్రకారం । యిందుకు ఆగ్నే
యం రచ్చకట్టుకు దక్షిణం దిగువ పైన వాంబసముద్రం పొలిమేర అని వ్రా
సివున్నది । దానికి ఆగ్నేయం రచ్చకట్టుకు దిగువ అల్లెరాయిపైన వ్రాసినప్ర
కారం । యిందుకు ఆగ్నేయం రచ్చకట్టుకు దక్షిణం రేగొంటుపల్లెవంక తూం
ర్పున పైన వ్రాసినప్రకారం రాయి. యిందుకు దక్షిణం మన్నూరి పాంపాన
యని చెరువుకు అల్లెరాయి. మాంతెమాంర్పూరు యీంటెమాంర్పూరు సరి
హద్దున నిలవరాయి । యీరాం తమాందవాంబసముద్రం పొలిమేర అన్ని
వాంమ ప్రతిమె సూర్య చంద్రుడు వ్రాసినది । యిందుకు దక్షిణం దేవినే
నివంకకు పరమటు అల్లెరాయి । పైన వ్రాసినప్రకారం సూర్య చంద్రులు
వాంబసముద్రం అగ్రహారం । దానికి దక్షిణం బట్టివాంలు భాంటలుకు వుత్తర
దేవినేనివంకకు పడమర మాంరెమాంరూరి సరిహద్దున వాంబసముద్రం అగ్ర
హారం అనే నిలవరాయి । దానికి దక్షిణం కుంజరనదిసరిహద్దు పడమర
కుంజరనదిసరిహద్దు యీంశాన్య మూల వెలగచర్లపొలిమేరసరిహద్దు
నకుంజరనది గడ్డన దక్షిణం అడివిగాంనిచేనులో మంటిలో పూండిన రాం
యి । యిందుకు దక్షిణం వెలగచర్లసరిహద్దున అల్లెరాయి । యిందుకు
ఆగ్నేయం బొంతలవాండ్లమంటు మల్లె కుంట అనుకొని తూర్పు సర్హ
బోడు వెలగచర్లపొలిమేరసరిహద్దు యిందుకు దక్షిణం బట్టు ఆవులకో
నము దాంమరచర్లకు పోయ్యే మార్గం కనుమ సరిహద్దు । యీ ప్రకారం
పొలిమేర్లు యేర్పరచియీంలోగావున్న భూమి బాలి వాండ్లుల ధారాగ్రహా

తంచేసినారనిన్ని యీంటిమార్పూరుగలమానుకు తూర్పుకామాలమర్రి
కొండకున్ను నృసింహాస్వామికొండకున్ను యీకొండలనడుమవచ్చే వంక
లఆదరువు చేసికట్టువేయించి చెరువుకట్టుకు దక్షిణం పరువువయీవూరి
పొలిమేరలూగానే కుంజరనదికి ఆనకట్టుకట్టి అకటడనుంచి కాలువయేర్పా
రచిఆకాలువ అకటడికి పరమటు నృసింహాస్వామికొండ దక్షిణం అకటడకొం
తభూమి నీరారం భానుకుసాగినృసింహాస్వామికొండనుపడమరగావెళ్లి
అకటడకొంతమడిసాగు అయి ఆతూర్పుసాగి నృసింహాస్వామికొండ
వుత్తరం కుంజరనదికి దక్షిణం యీమధ్యెవున్న భూమిమడిసాగె నిలిచిన
నీరు చెరువుకువచ్చేలాగున కాలువపహాయేర్పరచి వుండిరని పెద్దలు వాడు
కున్నారు

౭ తరువాత సదాశివదేవమహారాయలుగారు పృధ్విరా
జ్యం చేయుచుండగాను బొలవ్వాలుక యీగ్రామం సర్వాగ్రహారంగానే
దుసూర్వుండెను యీసదాశివరాయలనాడే నరువరాజు చినసంగయ్య
బొడమహారాజులుగారు శాలివాహనశకవరుషంబులు ౧౪౬౭ అ
గునేటి పరాభవ సం॥ ఆషాఢశు ౩లు యీలె మార్పూరానకు ప్రతి
నామమైన వోబసముద్రం అగ్రహారంలోవున్న మంగళ్లవారి అచ్చెపన్ను
వెట్టివసించి సర్వమాన్యంగా సెలవుయిచ్చి వరదరాజుస్వామిదేవాల
యానకు యెదుట నిలువరాతిమీద శిలాశాసనము వేయించినారు.

ఈప్రకారం అగ్రహారం బొలవ్వాలుకరాయసంస్థానంవున్న
పర్యంతం సర్వాగ్రహారంగా నడిచినది.

౭ తరువాత తురకల అమాంత్రంలో గ్రామం నగరకలి
పినది. మల్లవారి ప్రభుత్వంలోనున్న నగరనే వుండెను లోగడ కుంబ
రనదీ కాలువ వచ్చేది యేరు కేవలం విస్తారం లోతు అయినందున కా
లువకు నీళ్లు యెక్కక కట్టుకొవ్వు తెగి కాలువ ఖిల పడిపోయినది.

౮ తరువాత మల్ల కొమాత అనంత రాజుగారి ప్రభు
త్వంలో వీరి దాయాది అయిన మల్లక స్తూరి వెంకటరాజువారి
నాల్గు సంu ములు. యీ యీటె మారెపురం గ్రామమున్న యిందురు యీ
శాస్త్రం అరపరుశున సింగారెడ్డి సవాయి అమరంగా నడిచినది తరువాత నగర
కలిసినది.

౯ తరువాత మల్ల అప్పయరాజు గారి ప్రభుత్వంలోను దేవభూ
కరాజీ కాశిదాసు అనే సజ్జరాతి సాహుకారు వారి సమాస్తా గోవిశినప్పనా
యకులు వీరి తమ్ములు మద్దొరెడ్డి వీరం వికారి సంu బాహాదరు సిబ్బందిం
కట్టుకొని. మల్లవారి బాహాదరు పైకం పేషకషి రూకలు యివ్వమని అడి
గినప్పుడు యీ సినప్పనాయనుని వారు బాహాదరువారి వెంబడిగా వుండి
యీ మల్లవారు యివ్వవలసిన పైకంను తాను వసూలాయి అయి మల్లవారి
దేశం తమస్వాధీనంలో పైకం చెల్లేవరకు వుంచేలాగున కరారు వసూ
వాసుకొని పైకం బాహాదూరువారికి చెల్లిస్తూవుం. డిరి గనుక అప్పుడు
అప్పయరాజుగారు మానుకానా సాహాయం చేసినారని తమను అ
ప్పుయిచ్చిన పైకానికి తనఖా చేసినది. పోగా వీరికి యీ ఇటె మార్పూరు
సూకినాయని పల్లె యీ రెండు గ్రామములు యున్న వికారి సంu. జాగీరు

యిచ్చిరి కడప పొత్తపినాడు వులగలనాడు దేశం వీరిపరంగా వుండి
వసూలు అయినపైకం తాము యిచ్చినపైకానకు చెల్లుతూవుండి రాజు
గారి మనవర్తి నడిచేలాగున పైకం యిస్తూవుండిరి. వీరి జాగీరులోనే
వరదరాజస్వామి దేవాలయం జీర్ణోద్ధారం చేయించి ప్లవంగసం॥ మున
చెరువు నీళ్లు రాగలందులకు. చెరువుకు దక్షిణం కొండనీళ్లు వెళ్లిగావారి
నుండా వంకకు అడ్డం కట్టి చెరువులోకి వచ్చేలాగున కాలువ చేయించినా
రు. యిదిగాక పూగావారిపల్లె అనే మజరావద్ద కొత్తచెరువు అనే కుంట
కొంచంగా వుండగాను ఆకుంటకు ముప్పైవరహాలపని చేయించి క
ట్టించినారు. తాగాయతి పరాభవసం॥ వరకు రెండు గ్రామములు
న్ను జాగీరు నడిచినది. యీగ్రామాన్ని పైన వ్రాసిన మభూరాయని
లపల్లె అల్లుడు రాఘవేంద్రనాయకులవారు యీగ్రామాన్ని వుండితే
మహాపాలపైకం జాగీరు గ్రామందు వున్ను విచారిస్తూవుండి పైనవ్రాసిన్ని
దేవాలయం జీర్ణోద్ధారం వగైరా పనులు చేయించిరి

౧౦ తరువాత ప్లవంగసం॥ లోను టిప్పుసుల్తాను దేశంకట్టు
కొని యీరాటె మార్పురు జప్తి చేసి నూకనేనిపల్లె గ్రామంలో కొంత భూ
మి బ్రాహ్మలకు అగ్రహారంగా యిచ్చివుండిరి. గనుక ఆభూమి మాత్రం
బ్రాహ్మలకు యిచ్చి కడమ జప్తి చేసినారు.

౧౧ తరువాత మట్లి వెంకటరామరాజుగారు సాధారణసం॥
మళ్లా దేశం కట్టుకొని కాళయుక్తి సం॥ వరకు. గ్రామం నగరిలోనే
చెల్లుతూవుండెను.

౧౨ తరువాత సిద్ధార్థి రౌద్రి యీరెండుసం॥ములు. వెంకటరామరాజుగారి తమ్ములు వెంకటరాయపరాజుగారిప్రభుత్వంలో నగరి కూడా వుండెను.

౧౩. తరువాత దుర్మతి సం॥. కుంఫిణీవారు దేశం కట్టుకొని ప్రభుత్వం చేస్తూవుండగాను క్రోధన సం॥ సన్న ౧౨౧౨ ఫసలిలో
173 కృష్ణరాయనివారు కుంఫిణీవారి పనిపాటులలో వుత్తరదేశానకు దండు వెంబడి పోయి మేహనతు చేసినందున కుంఫిణీ వారు దయచేసి వీరికి జాగీరు యిచ్చిన గ్రామాదుల వివరం

౨ బట్టివోలుతాలూకు ౧ చన్నారితాలూకు సివాలపల్లె
౧ యీరెటుమారపురం
౧ సూరినేనిపల్లె
౨

అంతము ౨ గ్రామాదులు యిచ్చిరి. యీకృష్ణరాయనివారు. అక్షయ సం॥లో పెద్దచెరువు మరమ్మతు చేయించినారు. వూంగావారిపల్లెవద్దవున్న చిన్న చెర్వుసహా మరమ్మతు చేయించినారు. యీ కృష్ణరాయనివారి తమ్ములు రామరాయనివారున్ను కుంఫిణీపనులలో వుత్తరదేశమైన హిందూస్థానానకు పోయి కుంఫిణీవారి పనులలో మేహనతు చేసినందుచేత వారికి కుంఫిణీవారు ప్రభవ సం॥ చైత్రమాసంలోను జాగీరుయిచ్చిన గ్రామముల వివరం

చిట్టివోలు తాలూ. కుందానెల్లూరు

చెన్నూరు తాలూకా

బూగ్గలేటిపల్లె

చిన్నమాచుపల్లె

యీ వుభయులు అన్నదమ్ములుగా ఉగ్రామములు జాగీరు నడుస్తూవున్నది. వీరికి జాగీరు కుంపిణీవారు యిచ్చిన కారణమున్ను వీరు చేసిన మేహనతున్ను వారి కైఫియతు కింద వ్రాశినాను.

పూర్వం వల్లభదాసు సుందరదాసు అనే గుజరాతి వైశ్యులు సావుకార్లు యిద్దరు అన్నదమ్ములు వీరికోఠీలు. హిందూస్తానం దేశములయందున్ను దక్షిణదేశములలోనున్ను గొప్ప సుబాలు సంస్థానముల వేరైనా షాహారు పేటు స్థలములయందున్ను వుండేది. అందులో కడపలో నున్ను ఒక కోఠీ వుండేది. లోగడ బిజాపురం శీమయందు. హోన్నమట్టి అనే గ్రామంలో దేశాయిలు అనిపించుకుని కృష్ణరాయలు అనే వారు దేశస్తబ్రాహ్మలు అక్కడవుండి అప్పటినుంచి మహారాష్ట్రులను తురకలచేత అక్కడనుంచి మునిమడ్గు అనే గ్రామం చేరిరి. అక్కడ పైన వ్రాసిన వల్లభదాసు వారి వద్ద గుమాస్తాగావుండి కడప కోఠీకి గుమాస్తారీగాను వారు నిర్ణయం చేసి పంపించినందున వీరు సావుకారి గుమాస్తా అయినందుచేత కృష్ణాజీ నాయనిలు అని నామ
'4 ధేయం కలిగినది. వీరు ~~ఆఈ~~ అరువై సంవత్సరములు కడప కోఠీలో

వుండేకడపసుబేదారులైన మయానావారిదౌలతులో ప్ర
బలంగావుండిరి

తరువాత కృష్ణాజీనాయకులవారి కొమారుడు కొండ
ప్పనాయకులవారున్ను క్రమంగా నున్నే కడపకోటీలోనున్న పైన వ్రాయ
బడిన సావుకారి గుమాస్తాపనులలో వుండి మయానావారికి జరూరు
అయినప్పుడు కొంతపైకం యిస్తూ తె వాదేవి చేస్తూ వచ్చిరి గనుక వీరికి
కడపరాజ్యంలోను కొన్ని గ్రామములు జాగీరుయిచ్చి వుండిరి.

3 తరువాత వీరి కొమారుడు రాఘవేంద్రనాయకునివారున్ను
౨౦ సంవత్సరములు వ్యావహారం చేస్తూ వుండి మయానావారింఖాను
వారి న్నితట్టు కొంత పైకం బాకీ నిల్చినందువల్లనున్ను వీరి యజమానులైన
పైన వ్రాసిన వల్లభదాసు వారి మనుములు గోవర్ధనదాసు వారు వెంకనా
యకులు అనే బనే గుమాస్తాను కడపకోటీకి పంపించి వుభయులున్ను
పనులు చూస్తూవుండిరి కొంత బాకీ పైకం రాబెట్టుతూవుండగాను వి
కారిసం॥ బాహాదురవచ్చి కడపరాజ్యం కట్టుకొన్నప్పుడు కడపనావారు
దోచిరి. గనుక కోటీనివిచినది. అరిగె కోటీకాయం చేసి వెంకనాయకులు
పనులు విచారిస్తూ వుండిరి. బాహాదూరు వెంబడి దదేభూంకజ్లీకాశీదా
సువారిగుమాస్తా శినప్పనాయకునివారు వారి తమ్ములైన మదోరాయని
వారున్ను బాహాదురు వెంబడివచ్చివుండిరి. శినప్పనాయకునివారు మళ్లి
అప్పయరాజుగారిని బాహాదురుకు యివ్వవలసిన పేషకషిపైకానుకు
తాను హామీ అయి అప్పులగలనాడు పొత్తపినాడు దేశములు తమ..

స్వాధీనం చేసుకొని యీ మహాలా పైకం నిమిత్తం రాబెట్టే నిమిత్తం
గాను శినప్పనాయనివారు తమ తమ్ములైన మధోరాయని అల్లు
డు పెనవాల సీన రాఘువేంద్రనాయకులుగు మళ్లవారి దేశం స్వాధీ
ధీనం చేసుకొని మహాలా పైకం వసూలు చేసి రాజుగారి మనవ
ర్తి ఖర్చులుగాను నెల ౧కి వెయ్యివరహాలున్ను యిది గాక దేశంలో
సుంకమున్ను బాజేబాబులు కమతాలు పోగా కడమ పైకం వీరు
వసూలు చేసుకుంటూ వుండమని నిర్ణయం చేసిరి గనుక వీరి సొంతానకు
యీ తెమ్మాత్తూరు నూకనేనిపల్లె యీ రెండు గ్రామములు జాగీరు
యిచ్చిరి. గనుక యీ పైకం రాబెట్టడానకు గానున్ను జాగీరు గ్రామ
ములు విచారణ చెయ్యించేసే లాగున రాఘువేంద్రనాయకులవారు
నిర్ణయం చేసి పంపించిరి ఆ ప్రకారం రాఘువేంద్రనాయకులవారు
పనులు చూస్తూ వుండిరి మరి కొన్ని దినములుగా శినప్పనాయకు
నివారు నారాయణరాయ డనే గుమాస్తాను మళ్లవారి తట్టు రా
వలసిన బాకీ పైకం వీరి లోనూ దావుండి రాబెట్ట గలందులుగాను
పంపించిరి. అతడు యిక్కడికి వచ్చి పైకం వసూలు చేస్తూ వుండి ఆ పైకం
లోనున్ను లెఖ్ఖ పత్రము లోనున్ను వ్యత్యాసం వచ్చినట్టుగా అగుపడినం
దు బాత శినప్పనాయనివారు మధోరాయనివారు వుభయుల
లున్ను తమ అల్లుడైన పెనవాల సీన రాఘువేంద్రనాయకులవారిని మళ్ల
వారి వల్ల రాగల పైకం రాబెట్టేటందుకు నిర్ణయం చేసిరి గనుక వీరు జాగీ
రుగ్రామములున్ను మళ్లవారి బాకీ పైకమున్ను రాబెట్టుతూ వుండి రాఘు

వేంద్రనాయనింగారు విశ్వావసు సం॥ కాలంచేసిరి వీరి తమ్ములు గిరి
యప్పనాయనింగారు యీరాటి మాఠపురం రెండు ఆయన రాఘవేంద్ర
నాయనింగారి అన్నగారు శేషప్పనాయనింగారి వారు నూకనేనిపల్లె
175 యీప్రకారం జాగీరు గ్రామములు విభాగిస్తూ వుండిరి రాజువారి
పైకం రాబెట్టుటానుకు శీనప్పనాయనింగారి వారు ధర్మం దీపంతులు అనేక
మాన్యాను నిర్ణయం చేసి పంపించిరి

8 తరువాత ప్లవంగ సం॥ దేశం టిప్పుసుల్తాను మట్లువారి దేశం
కట్టుకొనెను అప్పుడు జాగీరు గ్రామములు జప్తి అయినది పైన వ్రాసిన
రాఘవేంద్ర నాయనింగారి కొమాళ్ళు

1 కృష్ణనాయనింగారు 1 రామప్పనాయనింగారు 1 లక్ష్మణరావు.
శ్రీనివాసరావు

యీ నలుగురు కొమాళ్ళు చిన్నవాండ్లు గనుక కడపలో
వుండిరి. సుల్తాను కమామీసు నవాబు కార్నాను వుపద్రవం చేస్తూ
వచ్చేవాడు గనుక వీరు కోడియి వేసి వుండడానుకు సందర్భం కాలేదు గ
నుక పిమ్మట రాక్షితంలోనే జీవనం చేసుకుంటూ వుండిరి

9 తరువాత నిజాము మల్లిఖాను వారు దేశం కట్టుకొన్నప్పుడు
వీరు లోగడ తమ వద్ద వున్న పదార్థం అల్ప స్వల్పం తైవాదేవి చేసు
కొంటూ కడపలో వుండిరి. వీరి యిల్లున్న కడపలో బహుగొప్పగా వుండ
గాను ఆయింట్లో కాపురం వుండడానుకు సామర్థ్యం లేనందుచేత వేరే కొం
చపాటి యిల్లు కట్టుకొని వుండినంత కుంపిణీ వారి దండు పర్యాధారి:

సంఖ్యలో రెండు పటాలాలు బారున్ను అందుకు కమాన అఫసరు మేజర
రాబర్ట్సు సాహేబులవారున్ను వారి వద్ద కెప్టైన్ మలకన్ సాహేబువా
రున్ను కడపకు పడమర యీదగా వద్ద క్షావణి చేసిరి. వారి వెంబడిన
బాబు నిజామల్లి ఖానువారి తట్టునుంచి కుంపిణీవారి దండు వెంబడి
వకీలుగా వుండడాముకు గాను బాకరల్లిఖాను అనే సరదారు వీరి వెంబడి
వచ్చి వుండినందున ఖానుమజకూరు ఆ పటాలం అక్కడ దక్షావణి వుండి
నవరకు వీరి పెద్దయింట్లో కాపురం వుండెనుగనుక యీ క్రిష్టప్పనాయ
కుని వారు వారి వద్ద వస్తూ పోతూ వుండి వారికి కావలసిన సామాను
న్ను వీరి పరంగా ఖరీదులు చేయిస్తూ వుండగా. మలకన్ సాహేబువారు
పైన వ్రాసిన బాకరల్లిఖాను వద్దికి వస్తూ వుండేవారు. అంతట దేశంలో క్షా
మదశ సంభవించి ధాన్యం లేక వెలతకువ అయియుంగ వీసు దండు
కు ధాన్యం కావలసి మలకన్ సాహేబులవారు బాకరల్లిఖానునితో
చెప్పి కడప సుబాదారుడైన బినగాలిపల్లె అసదల్లిఖానుతో యెరుక
చేసి ధాన్యం తెప్పిస్తూ వుండిరి. ముదకు ధాన్యం దొరకేది దుర్లభం అయి
నప్పుడు మలకన్ సాహెబులవారు బాకరల్లిఖానునివద్దికి వచ్చి వుండ
గాను యీ క్రిష్టప్పనాయకుని వారు వీరి తమ్ములు రామప్పనాయకుని
వారు వుభయులున్ను వుండగాను మలకన్ సాహేబులవారు బాక
రల్లిఖానునితో వీరు యెవ్వరు అని అంటేను ఖాను మజకూరువారు వీ
రి పూర్వోత్తరం యావత్తు చెప్పిరు ఇణాబాద్లున్ను నేను యిప్పుడు వుండే
యిల్లు వారిదే సుమా. అనగాను మలకన్ సాహేబులవారు వీరితో మీరు మా

దండుకు ధాన్యం తెప్పించేవాణ్ని సంపాయిస్తే మేము త్రైకము న్నూయిస్తా
మని క్రొంత త్రైకము న్నూయిజ్ఞు దండు బాజారులన్ను కృష్ణప్పనాయ
కుని వారి స్వాధీనం చేసిరి గనుక వీరు వర్తకులను సంపాదించి వారికి
176 రాహదారి న్నివాలయించి యించి నెల్లూరిసీమను పంపించి వర్తకులకుండా
ధాన్యం తెప్పించి దండుకు సరబరాయి చేయుస్తూ వుండిరి అప్పుడు కి
దపుబా అసదల్లిఖానుడు వీరికి కుంపినీవారితో విరోధం చేసి
మీకు రాగల సుంకాలు అన్యాయం చేసిరి అని మనస్సున ద్వేషం వుంచి వీ
రికి వుపాధి చేయవలెనని యోచించి సంతలో యీ యర్థ కృష్ణప్పనాయ
కునివారు మలకే సాహేబుల వారితో మనవి చేసినంతట మలకే సాహే
బులవారు మీరు యీ విషయము కు గాను యోచన చేయ పని లేదు.
అని ఖాతరజమా చేసిరి. తరువాత కుంపినీవారి దండు కడపలో స్థావ
రమై వున్నది ~~దినాలు~~ కూచం చేసికొని దనవాలు సీమ గాజులపల్లె వద్ద దిగెను.
అప్పుడు కృష్ణప్పనాయకులు అసదల్లీఖానుడికి తమయందు ద్వేషం
వున్నది అని తెలిసి కడప విడిచి తమ సంస్థానం కామలాపురంలో వుంచి
తాము దండు వెంబడి గాను పోయిరి. అనంతరం . . మలకే సాహేబులవా
రు తమ సామానును దండులో వుంచి మచిలీబందరుకు పోయేటప్పు
డు కృష్ణప్పనాయకులను దండులో వుండమన్నీ మేము తిరిగి శీఘ్రంగా
వస్తామని చెప్పి తేచిపోయిరి. వారు అకడనుంచి తిరుగా దండురా
కవిలాయతు పోయిరి కృష్ణప్పనాయకునివారు దండులో కొంచెం ది
నములు వుండి ఆవల ఆదవాని తాలూకు నాగలదిన్నె పరియంతరం.

పోయి సరకారు తెన్నెలు పైసలు చేసుకుని ఆ పనిని విడిచి కడపకు ప్రవే
శించిరి తరువాత మలకకేసాహేబువారు చెన్నపట్నానకు చేరిన
వర్తమానం తెలిసి కృష్ణప్పనాయకుని వారు చెన్నపట్నానకు పోయి
వారిని ఖేటీ చేసుకున్నంతలో కొంత ఖర్చులు యిచ్చి మీరు కడప
లో వుండి కొన్ని సంగతులు తమకు తెలియగలందులకుగాను చెప్పి
నిర్ణయం చేసి వుంచి కృష్ణప్పనాయకుల వారికి మలకకేసాహేబుల వా
రు ఖర్చులకు పంపిస్తూ వచ్చేవారు

౬ తరువాత సం॥ ౧౭౯౯ యిసవి జనవరి నెల కాళయుక్తి సం॥
పుష్యమాసంలోను పైన వ్రాసిన మలకకేసాహేబులవారు హైదరాబా
దు దండు వెంబడిగా కుంపిణీ సరకారున్నుంచి శ్రీరంగపట్నంలో హ
పరులో ఆ కట్టింగ రెసిడెంటు పనులు చూస్తూ వుండిరి అప్పుడు.
దు పూర్తీరి వద్ద మొకామలో మలకకేసాహేబులవారు కృష్ణరాయ
కులున్ను వీరితమ్ముడైన రామప్పనాయకున్ను. యీ వుభయులున్ను వెలి
పించి మలకకేసాహేబులవారి వెంబడి వున్నలో కేబూనాపనికి
కృష్ణరాయుని వారి స్వాధీనం చేసిరి రామప్పనాయకులు వారి
చేతికిందవుండిన ఫలఖానాను తరఖానాత బెలాప ఖిల్లికల
నగా సరకారు నౌకర్లు పనిపరో విచారించే లాగున నిర్ణయం చే
సి వెంబడి శ్రీరంగపట్నానకు పిలుచుకొని పోయిరి అటుతరువా
త సన్ను ౧౭౯౯ సవి మేనెల ౪ వేది ముతాబుకు సిద్ధార్థిసం॥ చైత్ర
బహుళనాడు శ్రీరంగపట్నం కోటయింగిలీసువారు ఫతా చేసిరి

తరువాత మలకన్ సాహేబుల వారు అకరదనుంచి కూచుచేసి
యీరాజ్యవకాలతు పనులూ పొయ్యేటప్పుడు చన్నపట్నం. పరి
'77 యంతం కృష్ణప్పనాయకుడు రామప్పనాయకుడు వుభయులున్ను
పిలుచుకొని పోయి అకరదనుంచి కృష్ణప్పనాయకునివారిని కర్నల్
బారె క్లోసుసాహేబుల వారు మైసూరులో రెసిడెంటు పని నిర్వహ
అయినందున వారి వెంబడి లోషెఖానా పనినియమించి అంపించిరి
గనుక క్లోసుసాహేబుల వారి వెంబడిపృండినందువల్ల క్లోసు కృష్ణరా
యులని వాడుకకలిగినది. వీరు వ్యవహారంలోను ప్రవేశించిరిగనుక
కృష్ణరాయలు రామరాయలు అనేవాడుక అయినది. రామరా
యునివారిని మలకన్ సాహేబులవారు చెన్నపట్నంనుంచి ముం
దరసాగి పొయ్యేటప్పుడు హైదరాబాదు లోకటుబదరు పర్యంతం
పిల్చుకొనిపోయి అకరదకెలవు యిచ్చినది. మేము ముంబైకి పో
యినది ప్పుడు ముందరవాడయెకిరా నీళ్లమీద పోవలసినపనిగను
క మీరు బాలవాలు గనుక వాడమీద రావడానకు కాదు. అనిబదరు
ముకామునుంచి కర్నల్ బారె క్లోసు సాహేబులవారిపేరిటుకాగితం
వ్రాసియిచ్చి ముఖవచనంగా సెలవియిచ్చినది. మీరు కర్నల్ సాహేబు
లవారి వద్ద చేరినప్పుడు మీకు సంరక్షణ చేయక గానే చేశేరు
అని ఆజ్ఞాపించి సెలవియిచ్చిరి. ఈ వారు అకరదనుంచి ముంబైకి కూ
చిచేసిరి. రామరాయునివారు అకరదినుంచి శ్రీరంగపట్నం ప్రవేశించి
కర్నల్ సాహేబుల వారి దర్శనం చేసుకొని మలకన్ సాహేబులవా

రువారిసియిచ్చినకాగితమున్ను యిచ్చినంతలో కర్నల్ క్లోసుసా
హేబులవారు శ్రీరంగపట్ణంయందు టిప్పుసుల్తానుయిలాకాజను
లుకు పించన. అనగా లోగదకాలచినవారికి నానపరవరశిజీతము
లుయిచ్చేపనులుకు నిషక్షచేసిప్పంచిరి. తరువాత కర్నల్ సాహేబుల
వారు చన్నపట్నానకు పొయ్యేటప్పుడు మెస్తరపిలుసాహేబులవారికి
మైసూరు ఆక్టింగ్ రెశిడెంటుగా నిర్ణయం చేసిరి. అటుతరువాతపి
లుసాహేబులవారు మైసూరిదండుతీసుకొని తుంగభద్రతీరమే
నహారిహారం వద్దమొకాముచేసియీప్రకారంవుండినంతలు కర్నల్
మలకన్ సాహేబులవారు యిరానుదేశమునుంచి చెన్నపట్నం(ప)
వేశించి అక్కడనుంచి మైసూరిరెసిడెంటుగా నిర్ణయమై హారివారా
నుకు చేరిరి. అక్కడనుంచి శ్రీమంతు పేష్వాతే వారి దండు జయంకొరకే
జర్నల్ వెలసవిసాహేబులవారుదండులో కూడామహారాష్ట్రదేశానకు
పొయ్యేటప్పుడు కర్నల్ మలకన్ సాహేబులవారున్ను వారివెంబడి పొ
య్యేటప్పుడు పైనవ్రాసిన కృష్ణరాయనివారిని తమ వెంబడిగా పిలు
చుకొనిపోయిరి. అప్పుడు కృష్ణరాయనివారు మైసూరు రెసిడెంటు
లో చూస్తూవున్న లోకేబానాపనివేరితమ్ములు రామరాయనివారిని
నిర్ణయించి రామరాయనివారు లోగదవిచారిస్తూవున్న పించనజీ
178 తములపని వీరితమ్ములు శ్రీనివాసరాయనివారిని నియమించి అప్పు
డు రామరాయడు శ్రీరంగపట్నంనుంచి హారిహారానకు మేస్తరపి
లుసాహేబులవారివెంబడిలో కేఖానాపనులు విచారిస్తూవుండినం

నంతటు మేస్తర జాన్ సియాం త్రెష్రు వేయ ప్రసాహేబుల వారు చన్న
పట్నం నుంచి నాగపురానకు రెసిడెంటుగా నియుక్తులు అయి వారి వారా
నకు వచ్చిరి. అక్కడ కొన్ని దినములు వుండి అక్కడినుంచి వుత్తరదే
శానకు కూచ్ చేసి పోయేటప్పుడు యారామరాయనివారు వా
యబు సాహేబుల వారు తమ వెంబడి మహారాష్ట్ర లెక్కల పత్రము
లు వ్రాసేనిమిత్తంగాను. పిలుచుకపోయేటప్పుడు లోగడ రామ
రాయలు మైసూరు రెసిడెంటువద్ద విచారిస్తు వున్న పనులు వీరి తమ్ము
లు లక్ష్మణరాయనివారికి నిర్ణయించిరి. వాయబు సాహేబు వారు పూ
నాకు ప్రవేశించిన పిమ్మట మలకమ్ సాహేబుల వారు బురానపురంలో
శ్రీమంతు మహారాజ అల్లి జావా దౌలతు రావు సిందు వారి తావున రెసి
డెంటుగా వుండిరి అప్పుడు మలకమ్ సాహేబుల వారికి శరీరానకు అ
శక్తి అయినంతలో వాయబు సాహేబుల వారికి శింద్యా దండు
లో వుండి రెసిడెంటు పనులు విచారించేలాగున హుకుము అయినం
దున వాయబుసాహేబు వారు పూనా నుంచి ప్రయాణమై కూచు బురా
నపురానకు చేరి రెసిడెంటు పనులు విచారిస్తూ వుండి అప్పుడు రామరా
యనివారు వారి వెంబడిగానే వుండిరి. మలకమ్ సాహేబుల వారు అక్క
డనుంచి ప్రయాణమై మైసూరు రెసిడెంటు పనులు నిమిత్తం వచ్చేటు
ప్పుడు కృష్ణరాయనివారు వారి వెంబడిగా మైసూరుకు వచ్చి యథా
ప్రకారంగాను లోగడ ఖానా పనులు విచారిస్తూ వుండి వీరి తమ్ములు
లక్ష్మణరాయనివారికి వారి వద్దను మాన్యాలు గా వుండిరి. కృష్ణరా

యనివారు కుంఫిణీవారుదండులో కూడా వుత్తరదేశమందు మలకన్‌సాహెబులవారి వెంబడిని జర్నల్ వసవిసాహెబులవారి వెంబడిన్ని శానా మేహనతు చేసిరి గనుక యీ యిద్దరు దొరలున్ను చన్నపట్నంలో వున్న గౌర్నరు బాహాదరువారికి అర్జీ చేసి క్రోధ నపయువన్ను ౧౭౧౫ ఫసవిము. తాలూకు ౧౦౫ లు ఫసలి. లో జాగీరు యిచ్చిన గ్రామములు వివరము.

౨ చిట్టివోలు తాలూకు ౧ చన్నూరి తాలూకులో శివాలపల్లె

౧ యీసొమారపురం

౧ సూకినాయనిపల్లె.

అంతుగ్రామములు 3 × (మూడున్ను) యీ మూడు గ్రామములున్ను ౭౦౮౧ అయిదువేల అరువై ఒకటి రూపాయల చేరిజు యిచ్చిరి. కృష్ణరాయనివారు మైసూరిలో వుండి అక్కడి పనులున్ను విచారిస్తూ జాగీరు గ్రామములు అనుభవిస్తూ వుండిరి రామరాయనివారు. వోయబుసాహెబులవారి వెంబడి పురంలా బురానపురంలో కొన్నిదినములు శింధ్యాదండు వెంబడి వుండి అక్కడినుంచి దండుకూచి చేసినర్మదా తీరమందు ఆశియూరవద్ద చేరిరి. అక్కడ వోయబుసాహెబులవారికి శరీరానకు అశక్త పెట్టి అయి కాలం చేసిరి. అటు

179 తరువాతవారి వద్ద అసిస్టెంటుగా వున్న మేస్తరరిచ్చార్డుజనికిన సాహెబులవారు ఆరెసిడెంటు పనులు విచారిస్తూ వుండిరి. రామరాయనివారు అప్పుడు యధాప్రకారం తమ పనులు చూస్తూ వుండి

యావత్తు హిందూస్తాన్ దేశము శిందాన్నిదండులోకూడా రెసి
డెంటు జనికిన సాహేబుల వారి వెంబడి వుండి సాగరం అనే గ్రామం
వద్ద దండు స్థావరీ చేసి వుండి కొన్ని సంగతులను గురించి జనికిన సాహే
బు వారికి శిందాన్నిదండు వెంబడి వుండడానుకు అసమాధానమై జ
నికిన సాహేబుల వారు తమ సొత్తుమంలో కూడా లేచి దండు వెల
పటు సామానులో కూడా రాంగానే యిరువై వెల ఎండారి . . యి
జ్ఞాపంపించి దండు అంతా దోచుకొని కొందర పెళ్లిలాము కూడా చం
పిరి. అటు తరువాత జనికిన సాహేబుల వారున్ను వారి నౌకర్లున్ను
శిదాన్నిదండు ప్రవేశించి బహు శ్రమం పడుతూ దొరలున్ను రామ
రాయులు వారున్ను నౌకర్లున్ను శిందాన్నిదండులోకూడా వుండిరి. మరి
కొన్ని దినములు ఒ జవాబు సవాలు అయి లాంటు లేక సాహేబుల
వారు దండులోకూడా మధురాము కామ చేసి వుండగాను. జనికిన
సాహేబుల వారు శిందాన్నిదండు విడిచి లాయిటు లేక సాహేబు వారి వద్ద
వచ్చి చేరిరి. అప్పుడు మలకన్ సాహేబుల వారు లాయిటు లేక సాహేబు
వారి వద్ద శిక డేరి పనులు విచారిస్తూ వుండిరి జనికిన సాహేబుల వా
రున్ను మలకన్ సాహేబుల వారున్ను యీ రామారాయనినిమిత్తం
చాలా అర్జీ చేసి వారి గూడా బంగాళా గౌనరు మెంటుకు సిఫారసు
చేసిరి. అప్పుడు రామారాయని వారు జనికిన సాహేబుల వారి వెంబడే
బంగాళాకు ప్రవేశించి అకరు దూరు నెలలు వుండి దండు లెకర పటాల
లు యావత్తు పైసలు చేసిన పిమ్మట జనకిని సాహేబుల వారు రా

మరాయనివారితో తెలుపయిచ్చి చెన్నపట్నం గవర్నరుమెంటు
కు శిఫారసు కాగితం వ్రాసియిచ్చిరి. మీకు నాలుగువేల రూపా
యల జాగీరు యిత్తురు అని తెలుపయిచ్చిరి. ఆ కాగితం రామ
రాయడు తీసుకొని చెన్నపట్నం ప్రవేశించి లాంటు శెకటెరి మెస్తర
బకక్ సాహేబులవారి దర్శనం అయి తాము తెచ్చిన కాగితం వారు
యిచ్చినంతట మీరు యికట దఫం దీపములు చేయించి యివ్వడం అ
వుతున్నది. అని ఆజ్ఞాపించినగనుక రామరాయలు చెన్నపట్నంలో
ఒకసం॥ వుండిన పిమ్మట ౩౮౦౦. మూడువేల యెనమనూటున
లుపై రూపాయలు బేరీజు నికర్ష అయిన గ్రామములు ౩ యిచ్చి
అక్షయసం॥ ౧౮౦౬ సం॥ నవెంబ్రు లు నెల ౨౪ తేదీ యిచ్చి
నది. ములాజుకు సన్నదు ౧౨౧౬ ఫసలీ

౧ బొట్టవోలు తాలూకు కుందానెల్లూరు.
౨ చనూర్లి తాలూకు
౧ చిన్నమాచుపల్లె
౧ బూసులేటిపల్లె
౩

అంతు గ్రామములు యీసన్నదు కర్నల్
180 మంరోలుసాహేబు కలెక్టరువారి వద్దికి పంపించినగనుక సాహేబు
మజకూరువారు బొట్టవోలు తవాసీలుదారునికిన్ని చనూర్లి తవాసీ
లుదారునికిన్ని సన్నదు వ్రాసియిచ్చిరిగనుక ప్రభవసం॥ పైనవ్రాసిన
గ్రామములు వీరిస్వాధీనం అయినది లాగాయతు వీరికి జాగీరుగా

వమములు మూడున్ను ఆంగీరస పలువరుగు జాగీగా నడుచున్నవి.

యీ ప్రకారం కైఫియతు వ్రాయించిన వారు జాగీరుదారు

౧ కృష్ణరాయలు

౧ వీరి తమ్ములు రామరాయలు

౨

యీ టిమార్పురు గ్రామానుక చెల్లేవ జరా

౧ గ్రామానుకు తూర్పు తూర్పుపల్లె అని లోగడ యీంగెలపల్లె చేలో వుండెను ఆ పల్లెలో వున్నవారు కొందరు కొండకు తూర్పు చేరి వుండినందుచేత తూర్పుపల్లె అని నామధేయం కలిగినది

౧ గ్రామానికి ఆగ్నేయం పరువున ~~~~ మాంగావాడిపల్లె అనేదిలో గడ అనంతసముద్రము నుంచి మాగారెడ్డి అనేవాడు వచ్చి మల్లు అనంతరాజువారి ప్రభుత్వంలో పల్లెకట్టినారు.

౧ గ్రామానికి దక్షిణం కాలువ పరువున వేములవారిపల్లె అనేది పరమటిసీమ నుంచి వేములగాడు అనే గొల్లవాడు వచ్చి మల్లు అనంతరాజువారి ప్రభుత్వంలో అడివినరికించి పల్లె కట్టినాడు. గనుక వేములవారిపల్లె అనే నామధేయం కలిగినది. యీ పల్లెలో మల్లువారి ధివాను చెందూరి సరవప్పనాయని వారు కొమార అనంతరాజు వారి ప్రభుత్వంలోను ఘండికోట నుంచి యీ పల్లె చేరి మల్లువారి వద్ద దివానుగిరీ చేస్తూ బహు ప్రసిద్ధిగా వుండి తాము వుండడానకు నగళ్లు కట్టించినందున నాయనివారి పల్లె అనిన్ని వాడుతున్నారు

గొలమూనుకు తూర్పు పరువున్నరదూరమున కట్టావారిబన్న అనేకమ్మవాడు బిట్టివారియి కసుబాలుచెల్లే మజరా కందాళ వారిపల్లెనుంచి అరణ్యాం ఛేదించి పల్లెకట్టినందున కట్టావారిపల్లెనామం కలిగినది.

౧ గొలమూనుకు తూర్పు రెండు పరువులదూరమున కొమార అనంతరాజువారిప్రభుత్వాం నగరిపాయకట్టు రాఘవరెడ్డిపేట నుంచి రాచవారు పంక్తిపల్లె చెంచురాజు అనే ఆయన వచ్చి రేసుచెట్లు నరికించి పల్లెకట్టి అక్కడ ఒక కుంటుపహా కట్టించినందున తోకుంటపల్లె అని అభిధానం కలిగినది.

181 వనాంతరముల వివరం

౧ నాయనివారిపల్లె పరమలుపము సవినాయనివారు వేయించినది చింతనేరేడు తాకణసలు

౧ యీపల్లె దక్షిణం కుంజరనదీతీరమున చుండూరిచక్రప్పనాయని కొమార్తె అబ్బమ్మగారు ౩౦ యేండ్లనాడు వేయించిన చింతమామిడివనం

౧ పల్లెకు ఉత్తరం చక్రప్పనాయనివారి కొమార్తె అమ్మమ్మగారు ౧౬ యేండ్లనాడు యిక్కూ వేయించిన చింతమామిడివనం

౧ కట్టావారిపల్లెకు దక్షిణం కట్టాపాపన్న అనేకమ్మఆయన ౧౦ సం౹౹ములనాడు వేయించిన చింతనేరేడివనం

౧ ఆంగీరస సం౹౹ శ్రావణశు ౧౫ లు యీటు మాందపురానుకు

తూర్పు యిప్పుడు జాగీరు అనుభవించే కృష్ణరాయలవారి తమ్ములు రామరాయలు వేయించిన మామిడి బంతా వేపవనం యింకా కొన్ని చెట్లు వేయ్యివతెనకే నిల్చున్నారు.

2

యీప్రకారం కైఫియతు వ్రాయించినవారు

౧ జాగీరుదారు కృష్ణరావు రామరావు వుభయులు

గ్రామకరణాలు

౧ రామన్న

౧ శిన్నప్ప

3

యీ గ్రామం భూమిలో పండేది.

౧ మత్రి సంభావు వంకె

౧ ఖుష్కి ౧ సజ్జలు ౧ రాగులు ౧ ఆమిదాలు ౧ మినుములు పెసలు ౧ కందులు ౧ వులవలు ౧ అరికెలు ౧ చామలు ౧ నీవి.

౧ బాగాయతులో ౧ జొన్న ౧ రాగి ౧ కొర్ర నీవి

బతారీఖు ౩. నవంబరు సంన్న ౧౮౧౨ యిసవిదరియా శ్రీనారాయణరావు ముత్సద్దీలు లాంకేకర్నల్ కాలిన్ మెకంజీ సాహేబు సరవియ్యరు జనరల్.

82 యీయూటి మాదూరి గ్రామాన్ని యీశాన్యం పరువు దూరమున బిట్టివోలు తాలూకు పొత్తపినాటిలోని పోలంద లూరి సముతు మౌజే వెలగచర్ల గ్రామంకే వేయతు

పూర్వమందు తుంజర నదికి తూర్పు పరువున్నర దూరమున పూరకొండ అనే గొప్ప పర్వతము వున్నది. ఆ పర్వతానకు తూర్పు అరపరువు దూరమున పెంచలకొండ అనే పర్వతం నెల్లూరి సీమలోని రాపూరి పరగణాలోని గుండవోలు అనే గ్రామానకున్ను పైన వ్రాసిన వెలగచర్ల గ్రామాన చెల్లె మజరామల్లె మధ్యకున్ను సరిహద్దు నిర్ణయం చేసినందున ఆ పర్వతంపై చదరం తూర్పుభాగం నెల్లూరి సీమ పొలిమేర పడమర యీ గ్రామం పొలిమేర యీ కొండపైన పూర్వం రాయలు రాజ్యం చేయుచుండగాను అకల డకోట కట్టించి వుండి వారి సంబంధీకులైన షువంటి స్త్రీలు దామకల వెంగకల అనే వారు అకల చెల్లెండ్లు వారు చేసిన ధర్మము పైన వ్రాసిన పూరకొండకు పశ్చిమం నేల పొలాన అరణ్యంలో ధర్మకుంట పశువులు గాదులుకు గాను దామకల బతకుంట వేయించెను. వెంకకల అనే ఆమె యీ కుంటకు పరమట అడవిలో చెరువు వేయించి ఆ చెరువు వుత్తరం అరణ్యం ఛేదించి గ్రామం కట్టించి లోగడ జనమేజయ మహారాజువల్ల ప్రతిష్ఠితంబైన చన్నకేశవస్వామి దేవాలయము..న్ను

మార్కండేయ ఋషివల్ల ప్రతిష్టితంబైన మార్కండేశ్వరుని దేవాలయమున్ను జీర్ణోద్ధారంచేయించి గాలి వంశింపు చేసినందుచేత గాలిమానుకు వెంగమ్మ చెరువు అని నామం నిర్ణయింపబడెను. మరికొన్ని దినములకు సామాన్యజనుల వాడికనుంబి వెలగచర్ల అనే నామం వాడుతున్నారు.

తరువాత మరికొన్ని దినములకు అచ్యుతదేవరాయలు విజయనగరమందు రత్నసింహాసనారూఢులై పృథివీరాజ్యం చేయుచుండగాను యీ వెలచర్ల గాలిమంబాలవర్తులకు ౩ ముష్టి రెండు పుత్రులు. ఆలూరి గోవిందనారాయణరాజులు యాజమాన్యంగాను యీ యగ్రహారం సర్వమాన్యంగాను కుంజరనదీతీరమందు అగ్రహారము కల్పించి శ్రీహస్తోపకరణములతో కూడా అగ్రహారం బాలవర్తులకు ధారాప్రోక్తం చేసి వెలగచర్లకు ప్రతినామమైన అచ్యుతరాయపుర అగ్రహారమని నిర్ణయించి ~~గాలిమానుకు తూర్పు పారకొండ~~ యీ యగ్రహారానకు నిర్ణయంచేసిన పొలిమేర వివరము

యీ గాలిమానుకు తూర్పు పారకొండకున్ను తూర్పు పైన వాలిసిన పెంచలకొండపైనె ఉత్తరాన్నుంచి పశ్చిమభాగం వద్ద ఆగ్నేయమానుకు యీ పర్వతంయందు అంతర్భూతమైన పెద్దకొప్పున శిలావృషభం వున్నది. దక్షిణానకు తూర్పు ఆదిగాను యీ కొండకు పశ్చిమం మెలపల్లెలు చెల్లేమ జరాబింతల బలత పైకి కూడాల మత్రశావివేలసరి హద్దున
183 నేల అడివి నపాతివున్న నదిల వరాలకి సూర్యచంద్రులున్నంతవరకు

లంవున్నది ఆపశ్చిమం కూడాలమత్రికి పోయ్యే దోవకు తూర్పువంక
కు వుత్తరాన నేలపొతిన నిలవరాతికి సూర్యచంద్రులు శూలంవున్నది
ఆపశ్చిమం పైన వాలసిన వూరిపెద్దకొండకు లియమై వుండే నల్లకొప్పు ఆ
పశ్చిమం యీ కొండలో వుండే పెద్దకోన తలగడిన వెగసిమాన్ని వద్ద రాళ్ళ
గట్టు ఆపర్యాలు పైలపల్లె అల్లె సందున బుదమనికుంట కట్టకు వుత్తరం
వాద్దు ఆపశ్చిమం బట్టావు కనమ యీ కనమలో తీగెలబూడున కొండరా
తిన సూర్యచంద్రులున్న పాదములు వున్నవి. ఆ వుత్తరాన వోబస
ముద్రం అగ్రహారం శావిమేర సందున కాకర కొండలో లియమై వున్న
కొండబాలు యీ కొండ్ల పైనెంత సరికి పశ్చిమ దక్షిణ భాగం వోబసము
ద్రం అగ్రహారం పొలం తూర్పు వుత్తరం యీయ చన్నోతరాయపుర అగ్రహారం
పొలం యీ కొండలోనే గుంటుపల్లెకు పొయ్యే మార్గాన పిండికురవనరాలో
వరు తూర్పు వేపమాని తావున నేలను నిలవరాతికి వామనముద్ర తామె వున్న
ది ఆపశ్చిమం బాలు కొండ వున్నది. నైరుతి యీలసరికి వున్నది పశ్చిమా
నుదక్షిణం ఆదిగాను వోబసముద్రం శావిమేర సందున నేరేడివనానుకు
పశ్చిమం యీటె మాతపురానుకుప్ప తినాము మైన వోబసముద్రం బాటు
కు వుత్తరం నేలపొతిన వామనముద్ర తామె ఆ వుత్తరం మడచేలలో నిలవరా
తి శావామనముద్ర తామె యీ వుత్తరం కుంజరనది తీరమున చేలలో నిలవరాతి
కి వోబసముద్రం శావిమేర అని వామనముద్ర తామె వున్నది. యీ రెండురా
ళ్ళున్ను పూండి వున్నవి.

ఈ వుత్తరం కుంజరనది బాలు యీ నదికి పశ్చిమం వుత్తరం కొండూ

రి పొలిమేర సందున చింతమాని కి తూర్పు వంకను తూర్పు హద్దు ఆ
వుత్తరం వాయువ్యమూలకు పాలమర్రాతి సూర్యచంద్రులున్న
శూలం వున్నది. యీ రాయి భూములోకి వ్రాసినది. వుత్తరానకు పశ్చి
మం ఆదిగాను కొండూరి పొలిమేర అల్లె సందున కుంజరనదిలో నడి
మిగడ్డన వానికెందికి మాన్యం చేసి వుత్తర గనియె హద్దు ఆ తూర్పు పొ
అల్లె సందున జాలారపల్లి రాజువారి గడ్డ తీరు చేను వుత్తర వుగనియెన
పాలమర్రాతి సూర్యచంద్రుల శూలం. ఆ తూర్పు అల్లె సందున కుం
జరనదికి వాయువ్య దక్షిణానకు గల మాన్యంలో పాలరాయి సూ
ర్యచంద్రులు శూలం వున్నది ఆ తూర్పు చింగమ్మ చెరువుకట్టు నడు
దురుగమి హద్దు ఆ తూర్పు చెరువులో తట్టు నసరాల కొండ చేనుకు వు
త్తరం వంకహద్దు ఆ తూర్పు రామచంద్రునివారి మాన్యం చేసి వుత్తరం వంకహ
ద్దు ఆ తూర్పు బచ్చునిసుంటు శేషమ్మ కుంటు కూడలి పశ్చిమం జువ్విమానిలో
వున పాలరాయి వుండగాను యీ రాయి కొండూరి గట్టిమాన చెల్లెమజ
రా వుప్పరపల్లె కాపులు పెరికివేసి ముప్పయేండ్లు అయినది. అని చెప్పుచు
న్నారు. ఆ తూర్పు అడ్డలో రామచంద్ర శేషన్న తోవ్విన బావికి వుత్తరం
పాలమానుకింద వున్న పాలరాయి యీ రాయిన్ని కొండూరి కాపులేపడ
184 వేసినారని వాదుతున్నారు. ఆ తూర్పు పూరకొండకు వుత్తరం వేయమెట్టు పూ
వార రాతి కొండలో మూడు పంగల గలశిల ఆ తూర్పు కొండ బాలు తూ
ర్పుమందవి నేల అడివినరికి కొండూరు లో చెల్లెమజరా మల్లె బెలుపొ
లిమేరసరికి నేల అడవిన బాలు ఆ తూర్పు పెంచల కోడను పొగళ్ల కొనను

పేటు రాతికి సూర్యచంద్రుడు శూలం వున్నది.

ఈ ప్రకారం గా పొలిమేర నిర్ణయం చేసి బ్రాహ్మలు ద్వారా గ్రహాంతం చేసిరి గనుక తదారభ్య రాయమన్నంత్రం వరుసగా సర్వ అగ్రహారంగా నడిచి యీ పల తురకాణ్యంలో అగ్రహారం జప్తీ అయి బ్రాహ్మలున్ను భటువృత్తి మాన్యంగాను కొంత భూమి యిచ్చి కడమ నగర కలసినది

3 తరువాత మరికొన్ని దినములు మట్లు పెదవెంకటరామరాజుగారి ప్రభుత్వంలో వారి పిన్నవ్వ వెంగమ్మగారికి ౦ యిర్వైయేండ్లు యీ వెలగచర్ల గ్రామం అమరంగా నడిచినది

తరువాత ఆమె చనిపోయిన పిమ్మట గ్రామం నగరకు వచ్చి తదారభ్య కుంపిణీ దౌలతు ౧౦ గిరసన సం౹ వరకు నగరనే చెల్లుతూ వున్నది.

యీ గ్రామాన వున్న లోగడ దేవాలయము శిథిలమైపోయినది మార్కండేయలింగం మాత్రం వున్న చెన్నకేశవస్వామికి లోగడ మట్లు అనంతరాజు కొమార అనంతరాజు పెద్దవెంకటరామరాజుగారి దానతానం సరికి నడిచిన వివరం

అపరంజి చక్రాలు

రూ ౹ ... నిత్యపడితరం నైవేద్య దీపారాధనలకు

౬ దీపారాధనకు నెలకి రూకలు ౹ వంతున యేడుకి

౩ ౬ నైవేద్యానకు దినంకి ౧ వంతున యేడుకి

...

౪॥౧ పర్వాలూ నెలలు ౧౨కి

-౪౦ సంవత్సరోత్సవం జేష్టము ౧౨కి

౪॥౩ శుక్రవారం సేవలూ నెల ౧కి ౬౪ రూకలు లెక్కను

-౯౧౬౪ యేడు ౧కి

తరువాత తష్టలాను కమాం తీసిన అవాంతాలన దేవాలయం దోచినందున పూజలు నిలిచినది. యీవల చిన్న వెంకటరామరాజువారి ప్రయత్నంలోను జీర్ణోద్ధారణ చేయించి నిత్యనైవేద్యాది పారాధన పర్వాలు సహా ఉత్సవం సహా యేడు ౧కి ౫౧॥౦ నడుస్తూవుండెను. తరువాత తుంపి శ్రోత్రయత్నంలోను తసదీకు నెల ౧కి రహా తి ౦॥౧॥। వంతున యేడు ౧కి నైవేద్యాదిపారాధనలూ రహా తీలు ౫౬౧ నడుస్తు వున్నది యిదిగాక చేను కు౩ మడికు ౪౧౦ అర్చకునికి నడుస్తూ వున్నది యిదిగాక గ్రామస్తులు గ్రామములో చేనుకు ౧కి యు.ట్రెగింజలు తో ౧౮౫ వైదు లెక్కను. మడికుంటు ౧కి మూంతెడు వంతున మేరలు యేర్పరుచుకొని యీయయివేజు చాలక గ్రామం ఖర్చులోను.

అపరం జా.

౧॥౦ రామజయంతికి

౧ మహానవమికి

౦॥౦ కార్తీకదీపారాధనలు

౧॥౦ సంక్రమణ పర్వాలూ సహా

౦॥౦ శివరాత్రికి

౧౧౦ సంవత్సరాదికి
౮ జ్యేష్ఠమాసంలోను సంవత్సరోత్సవాదులు
౧౪॥౦

యీప్రకారం నడిపిస్తూ వుండిరి. వాని అంగీరసనామ పదివేండ్లు గ్రామం యిజారాచేసిన శింగఖునమలకరణం పాపన్న అనేవాడు నేను గ్రామం యిజారాచేసినాను గనుక యీ దేవతాపనులు నాకు నిమిత్తం తెలియని వారకయుచేసినాడు

యీ గ్రామాన చెల్లే మిజరాలు

౧ గ్రామానికి నైరుతికాలుపరువు దూరాన కాకలకొండ కింద మకొండకు వుత్తరం మూరుయేండ్లు నాడు గట్టువారు అనే పాకనాటికాపులు పల్లెకట్టినారు గనుక గట్టువారిపల్లె అని నామం కలిగినది.

౧ యిందుకు పశ్చిమం బసిరెడ్డి అనే యీ గ్రామం పాకనాటికాపు రెడ్డి యిరువై యేండ్లనాడు కట్టినాడు గనుక బసిరెడ్డిపల్లె అనే పేరు కలిగినది

౧ యిందుకు తూర్పు అరపరువున చెరువులో తట్టు మిట్ట అనా
౩ దియ్యలో మాలవాడ బస్తి

౧ యీ గ్రామానకు ఆగ్నేయం మూడుపరువుల దూరమున అనాదియ్యలో పొందుపల్లె అని పల్లెవుండి పాడు అయినది తదనంతరం మెలపల్లె గ్రామ మస్తులున్ను యీ గ్రామ మస్తులున్ను పొలిమేర వివాదం పడి మల్లిరాజులు ప్రభుత్వంలో పెసలుచేసి ఆ పొలం యీ గ్రామానకే చెల్లుతూ వుండెను. కుంపిణి ప్రభుత్వంలో వివాదం అయి

కొంత భూమి మైలపల్లెలో దాఖలు చేసి కొంత భూమి యీ గ్రామ
మాన్యాలు దాఖలా చేసి జేబాకుపల్లె

186 ఈగ్రామం పొలంలో అలాయిదా వేసే జేలుఅ
యిన వివరం

1 గ్రామానికి తూర్పు ప్రాయకొండకు తూర్పు సరిహద్దు
పెంచలకొండకు పశ్చిమం యీ గ్రామానికి మూడుపర్వుల దూరము
న అకరడ మల్లెపొందలున్న లోగద అగాధమైన మడుగున్నందున ఆ స్వా
మీ ప్స్యం లో గ్రామం కట్టినందున మల్లెమద్దు అనే నామం కలిగిన అనాదియ్యే
గ్రామం వున్నది. యీ పల్లెలో గాయత్రి యీ గ్రామంలోనే చెల్లుతూన్నం.
దే ఉప్పలదు మట్ల పెదవెంకటరామరాజుగారి ప్రభుత్వంలో యిరుసది
గోపాలరాజు అప్పలరాజు వారికి అమరంగా నడిచినది. తరువాత మ
ట్లకొమార వెంకటరాఘవరాజుగారి దొరతనంలోను మత్తరాబ
హాద్దూరు పెదపాపయ చినపాపయవారికి కట్టుబడికియిజ్బరి తరు
వాత కొంద్రిసయ జప్తితరువాత కుంపినీవారి ప్రభుత్వంలోను కర్నల్
మంద్రోయు సాహేబువారు కదిం అమరం అనుభవించిన యిరుసది గో
పాలరాజు అప్పలరాజు వారికి కట్టుబడిగా ఆపల్లెయిబ్బి కాయ.
జోడి రవాతోలు 1810 యిరువైనాల్గువరహాలు ఉన్నరెండుయ్యా
కలు అకరడ నిర్ణయం చేసి అయిమోజే గ్రామం చేసినారు. యీపల్లె
కు తూర్పు నూరు యేండ్లనాడు గడ్డికొప్పులువేయించినమాయిదివసం.

యిదిగాక అగ్రహారం శ్రోత్రియాలు అయిన గ్రామవస్తువుకి
వివరం

౧ గ్రామానికి యీశాన్యం సామీప్యమున నౌవెల్ల చర్లమంగ
మాంబాపురం అగ్రహారం శ్రోత్రియం కైఫియతు

పూర్వం అకేడు పెరుమాళ్ల రెడ్డి కుంట శిధిలమై
పోయివుండగాను ఆ కుంట బాలవర్మాలు బలం చేసి కట్టించి అరణ్యం
నరికించి భూమి యేర్పరచి ఆ భూమికి ౧౬ వృత్తులుగా ఆ వూరివెంక
టపతి అనే బాలవర్మాడు యీ జమానుడుగా మట్లపెదవెంకటరమ
రాజువారి ప్రభుత్వంలో వారిలో మన్ని చేసుకొని ఆ ప్రకారం అగ్ర
హారం యేర్పర్చినందున అందులు ౬ యీ పెద్దవెంకటరమరాజువారి
కొమారుడు మట్ల తిరువెంగళనాథరాజువారి తావుకు పోయి అందు
లో కొందరు బాలవర్మాలు తమకు జీవనోపాయం జరగదని లోగడ చె
ర్వునిమిత్తం ఖర్చుచేసిన వరహాలు స్తలజ్జులై వున్న అగ్రహారం బాలవర్మా
లచేత తీసుకొనిరి గనుక ఆ సంగతి పైన వ్రాసిన తిరువెంగళనాథరా
జువారిలో పలకరించుకొనినందున వారి అక్క మంగమ్మగారి పేరట
మంగమాంబాపురమనే అగ్రహారం నిర్ణయం చేసి యిందుకు వృత్తులుగా
నిర్ణయించి శాలివాహనశక వరుషంబులు ౧౬౩౧ అగునేటి విరోధినామ
సం॥ వైశాఖ బ౫లు వ్రాసియిచ్చిన దానపత్రము సారాంశము
శ్రీమద్యజన యాజన అధ్యయన అధ్యాపక దానప్రతిగ్ర

హా షట్కర్మనిరతులైన యాజమాన్యసార్వస్త్యం మొదలైన ఆలూరి
వెంకటపతి మొదలైన అగ్రహారస్థులౌశేష విద్వజ్జనామహారాజ
18 నములున్న కాశ్యపగోత్ర ఆపస్తంబసూత్ర యజుశ్శాఖాధ్యాయు
లైన శ్రీమన్మహారాజ మండవేశ్వరమల్ల తిరువెంగళనాధరాజు పౌత్రు
లైన వెంకటపతిరాజువారి పుత్రులైన తిరువెంగళనాదరాజుదే
వబూశ్శమహారాజులగారు వారి యిందు యిచ్చిన భూదానధర్మశా
సనపత్రికై క్రమమెట్లన్నను శ్రీగిరిదిద్దేశ్వరము సువ్వపదాళ్వరమై
న శిద్ధపటంరాజ్యములో చెల్లేమాయేలుబడి పోత్తపినాటిసీమలో
వెల్లచర్లగ్రామమాన ఖిలపడిన పెరుమాళ్ళరెడ్డికుంటచెరువు కట్టించు
కొని మహారాజశ్రీ నాయన్నిగారి సెలవుప్రకారం అరణ్యంనరికి భూ
మిపనుపర్చుకున్నందున యీమంగమాంబాపుర అగ్రహారానకు దైవ
వదిలిన వెల్లచర్లగ్రామంలో హద్దునిర్ణయంచేసి యిచ్చి తూర్పు
దిక్కురాజశ్రీ చెన్నిరాజువారి బావి దక్షిణంయందు ళ్లవంక చింతమా
కులబోదు పర్మటు పిల్లిమానివంకె పదపంక మూడవిప్పుత్తరం సిద్ధిరాజు
నిసందుజువ్విమానిపశ్చిమం బత్తునికుంట వుత్తరం కొండూరి పోవి
రసందుమూడుపంగల శలసరికి యీప్రకారం చతుర్సీమలు హ
నిర్ణయంచేసి ఆచెరువుకింద మడి చేసుకున్న సర్వమాన్యంగా వృత్తు లు
నకునిర్ణయంచేసి ధారాప్రవోతంగాను శ్రీరామాయణపట్టాభిషేక
మహోత్సవకాలమందు సర్వమాన్యంగా ధారాగ్రవోతం చేసితిమి. గనుక మీ
పుత్రపౌత్రపారంపర్యంగాను అనుభవించుకొని సుఖానవుండేదిఅని

శ్లో ఆయావృత్తులవారి గోత్రసూత్ర పురుషోద్దేశంగా వ్రాసివున్నది
యీ విరోధిసం॥ తాంగాయతె వికృతిసం॥ వరకు రెండుసం॥
ములు సర్వమాన్యంగా నడిచినది అప్పుడు అలాయిదామో చేశియున్నది

౨ తరువాత ఖరసం॥ తాంగాయతె వికారిసం॥ వరకు యేండ్లు
౩కి యేడుంకి అపరంజి చక్రాలు ౧౨ పండెండు వంతున తీసుకొని
శోత్రియంగా నడిపించిరి

3 తరువాత శార్వరిసం॥ తాంగాయతె పరాభవసం॥ వరకు
మళ్లి వెంకటరామరాజువారు సం॥నకి అపరంజి ౧౨ తెకలమ తీసు
కుంటూ వచ్చిరి.

౪ తరువాత టిప్పు సుల్తాను ప్రభుత్వం ప్లవంగసం॥ తాంగా
యతె శోభకృత్సం॥ వరకు యేండ్లు యేడుంకి ౧౨ చక్రాలు అపరంజి
ప్రకారం తీసుకుంటూ వున్నారు.

౫ తరువాత సాధారణసం॥ పైనవ్రాసిన తిరువెంగళనాధరా
జువారి కొమారుడు వెంకటరామరాజుగారు అపరంజి ౧౨ చక్రాలు
తీసుకున్నారు. విరోధికృతుసం॥ సాంబరుప్రకారం ౧౨ చక్రాలు జాస్తి ౬ చ
క్రాలు ఉభయం ౧౮ చక్రాలు తీసుకున్నారు. పరిధావిసం॥ ముష్ళ ౧౮
చక్రాలు తీసుకున్నారు. ప్రమాదీచసం॥ తాంగాయతె కాళయుక్తిసం॥
వరకు. యేండ్లు ౬కి యేడుంకి అపరంజి ౧౨ చక్రాలవంతున తీసుకు
న్నారు

౬ ఈపైన వ్రాసిన వెంకటరామరాజువారి తమ్ముడు కొమార

వెంకటరాఘవశాస్త్రులు గారు శిద్ధార్థిరౌద్రి యీరెండు సం॥ములు. యేడు
౧కి ౭౮ అపరంజి చక్రాల ప్రకారం తీసుకున్నారు.

2 తరువాత దుర్మతి సం॥కుం పీశీ ప్రభుత్వంలోని సన్న
౧౭౧౧ ఫసలి దుర్మతి సం॥ రవాలు ౧౮॥౫౦ దుందుభి సం॥ సన్న ౧౭౧౨
ఫసలి రవాలు ౧౬॥౦౧౦ రుధిరోద్గారి సం॥ సన్న ౧౭౧౩ ఫసలి రవా
లు ౧౬॥౧౦ రక్తాక్షి సం॥ సన్న ౧౭౧౮ ఫసలి తరం జవా
బందిచేసి రవాలు ౧౬॥౧౦ కాయం బందీ చేసినారు. తదారభ్య
ఆంగీరస సం॥ వరకు యేడుకి రవాలు ౧౬॥౧౦ లెక్కను కాయం
చేసి తీసుకుంటూ వున్నారు.

యీ యగ్రహారంలో వుండే మజరాల గ్రామానికి దక్షి
ణం పోతయ అనే తెలుగు బవిజవాడు అగ్రహారం అయిన సంగతె.
కట్టించినందున పోతుగానిపల్లె అని వాడుతున్నారు
ఈ గ్రామం పొలంలో యీశాన్యం వుభయ పెద్దకొండల
తీయ పైన వుండేటువంటి వారరాతి కొండకలదు. యీ వుత్తరం వారి
రాతిదో వ కొండ పొవ్వే మార్గం యీ వుత్తరం గవికొండ కొండమీ
ఆకటడ కొంచపాటి గవి వున్నది. యీ మొరవ వుత్తరం పూండు మగల
శిలమేల కొండలచాలి పొవి మేరసందు. యీ మొరను తూర్పు మార్గం బెం
అనే గ్రామానకు పొవ్వే కాలి నడ మార్గం వున్నది
యీ ప్రకారం కైఫియతు వ్రాయించిన వారు

౧౮ అగ్రహారీకులు యజమాని ఆలూరి చిన్నబాల్లు వగైరా ౧౮
వ్రాళ్ళులువారు

కరణం కృష్ణయ్య

189 ఈయగ్రహారానకు ఆగ్నేయం ౧౧౦ పరువుదూరము
నదామనచర్ల అగ్రహారం జేబరాను గ్రామంకె కైఫియతు

పూర్వం దామకరగారు కల్పించిన కుంటువద్ద దామనచర్ల అనే పల్లెవుండి అక్కడ జనులకు వ్యాదిసంభవించినందున గ్రామంపాడు అయినది

తరువాత మరికొన్ని దినములకు మల్లెల వెంగళనాధరాజువారియొక్క బిడిలోపైనవాలసిన వెల్లచర్లగ్రామాన చెళ్లో రామనచర్ల స్థలం శాలివాహనశకవరుషంబులు ౧౬౯౩ అగునేటి మన్మధసం॥లో కుందవరం నృసింహశాస్త్రులు అనేవారు విద్యాలయందు ప్రఖ్యాతిబొందిన పెనలూరి అగ్రహారంలో వున్నవారికి యీదామనచర్లభూమి యేకభోగసర్వమాన్యంగా అగ్రహారందానపత్రం వ్రాసియిచ్చి దారాగ్రహీతం చేసినారుగనుక ప్రత్యేకం గ్రామం అయి శాస్త్రులవారి తదారభ్యం విళంబిసం॥ వరకు సర్వమాన్యంగా నడిచినది.

3 తరువాత వికారిసం॥ లాగాయతు ప్రమాదీచసం॥

వరుల మొదలు ౧ కి పట్టి అని అపరంజి రెండు చక్రాలు తీసుకుంటూం
చ్చినారు. యీ ప్రమాదీచ సం॥ లో యీ అగ్రహారం అనుభవించే నృ
సింహశాస్త్రుల వారు పెనగలూరులో వున్న ఆ అగ్రహారం పరశురామ
ప్రీతి అయినప్పుడు ఆ దానపత్రం అగ్నితత్వం అయినది గనుక శాస్త్రు
ల వారు పైన వ్రాసిన మట్లి తిరువెంగళనాథరాజు వారి కొమారుడైన వెంక
టరామరాజు వారితో మనవి చేసుకుని దానపత్రం పోయినదని పలకరించు
కొనిరి గనుక వారు పునహా దయచేసి వ్రాయించి యిచ్చిన దానపత్రి
యొక్క సారాంశము.

శాలివాహన శకవరుషంబులు ౧౨౧౬ అగునేటి పిం
గళ నామ సం॥ చైత్ర బ ౨ లు శ్రీమద్యజనాదిషట్కర్మనిరతులైన శ్రీవత్స
సగోత్రాపస్తంబసూత్రయజుశ్శాఖాధ్యాయులైన కుందవరం కృష్ణ
సోమయాజుల వారి పౌత్రులైన విశ్వపతి దీక్షితుల వారి పుత్రులైన నృసింహ
శాస్త్రుల వారికి కాశ్యపగోత్ర ఆపస్తంబసూత్ర యజుశ్శాఖాధ్యాయులై
న శ్రీమన్మహామండలేశ్వర మట్లి వెంకటరామరాజు గారి పౌత్రులైన తిరు
వెంగళనాథరాజు వారి పుత్రులైన వెంకటరామరాజు దేవచోళమహా
రాజు దేవచోళమహారాజులు గారు వ్రాయించి యిచ్చిన భూదాన ధర్మ
శాసనపత్రికా క్రమమెట్లన్నను శ్రీగిరిద్వారము నున్న ఉపద్వారమైన
సిద్ధవటం రాజ్యంలో చెల్లేమాయేలుబడి పొత్తపినాటి సీమలో వెల్ల
చర్లగాలమాన అంతర్భూతమైన దామనచర్లగాలమం మహారాజశ్రీ
నాయన్నగారు తమకు సర్వమాన్యంగా అష్టభోగ తేజస్వామ్యముల

లో కూడా దయచేసి దానపత్రం వ్రాసియిప్పించవుండగా తప్పయ
తీన సదుస్తూవున్న సంగతికి ప్రమాదీచ సంవత్సరంలో యిండ్లలో కూడా అగ్ని
తత్వం అయిపోయినదని ఘనవారు దానపత్రం వ్రాయించియిప్పించవలె
నని పలకరించితిరి గనుక అదే ప్రకారం తమకు యిదివర పర్యంతం అ
నుభవం విచారణయాం చేసి గ్రామానకు తూర్పు చెర్వు యెగువ గుట్టలు
దక్షిణంగు వ్వలవాని బంత పర్యంతం ఆవుల మాలవుత్తరం రాతిపెరలకా
న యిచ్చినారు. యీప్రకారం చతుర్ధ్యములు నిషక్త్వపర్థి బాలాబాదు
ప్రకారం సెల్వియిచ్చినారం మీ పుత్ర పౌత్ర పారంపర్యంగాను ఆచం
ద్రార్కస్థాయిగాను అనుభవించుకొని సుఖాన వుండిరి (అని దానప
త్రం వ్రాసి యిచ్చినారు.

౪ ప్రమాదీచ సంవత్సరం తాగాయతీ॥ శాబ్రసంవరుల అపరం
జి రెండు చక్రాల ప్రకారం తీసుకుంటూ వచ్చినారు.

౫ తరువాత దుర్మ్మ సంవత్సరం కుంపినీ ప్రభుత్వం తాగాయతు
అంగిరస సంవత్సరం కాయం జోడి యేడు గికిరవాలు ౧౧౬౮ =
ప్రకారం నిర్ణయం చేసి తీసుకుంటూ వస్తున్నారు

యీ అయ గ్రహారంలో యిండ్లు లేదు చేబిరాకు భూమి మా
త్రం వెల్లచర్ల పాయకారీలు సాగుచేస్తున్నారు
ఈ ప్రకారం కైఫియతు వ్రాయించినవారు కుందవరం పసింహశా
స్త్రులకొమారుడు వెంకటశాస్త్రులు। ౧ కరణం కృష్ణప్ప

అంతు అలాయిదాం మో జేలు అయినది 3 మూడు.

191 ఈగాల మాంనికి వుండే వనాంతరముల వివరం

౧ గాలమాంనుకు తూర్పు గాల మకరజాంన్ సింహాలు ముప్పైయేండ్లు నాడు వేయించిన నేరేడి వనం

౧ గాలమాంనుకు యీశాన్యం కరణాం కృష్ణమ్మ 30 యేండ్ల నాడు వేయించిన నేరేడి మామిడి చింతయిప్ప మ (అ) రాం వి పొన్న పొగడ వనం

౧ గాలమాంనుకు నైరుతి గట్టువారి పల్లెకు పశ్చిమం వెలగచర్ల కిష్టారెడ్డి ౧౨ యేండ్లనాడు వేయించిన నేరేడు వేప వనం

3 అయ్యిన

౧ గాలమాంనికి తూర్పు యర్రగడి శేషమరాజు 30 యేండ్లనాడు తమకట్టుబడి బ్రాహ్మిలో టెంకాయ వనం వేయించినాడు అది తలచబడి కొట్టు అయి పోయినది

ఈగాలమం పొలంలో వుండే కొండలు

౧ గాలమాంనికి దక్షిణం కాకుల కొండ అనేది తూర్పు పడమరగా వున్నది. యిది చిన్న కొండ యిందులో వుండే చిన్న సామం తూర్పుల దిగాను నూంకొనబోదు ౧ సుద్దమొరబోదు ౧ కంభ

౧ గాలమాంనుకు ఆగ్నేయ్య పూరకొండ అనే పెద్దకొండ వున్న యీదేశం వారు యీకొండను తూర్పు కొండ అనివాడుతున్నారు. యీ కొండకు తూర్పు పెంచల కొండ అనేది. దానికన్న గొప్పది యీ

పూరకొండ అనేదిన్ని పెంచలకొండ అనేదిన్ని వుత్తరదక్షిణంగావున్న
వి. యిందులో యీగ్రామం పొలంలో వుండే భిన్ననామములు పూ
రకొండను వుత్తరం ఆదిగాను పశ్చిమభాగం గవి * కొండ మొరబో
డు యీ బోడున తూర్పు మల్లెమద్దుకు పొయ్యే మార్గం కాలనడదోవ
యీ దక్షిణం వీరపల్లె కోనబోడు ఆదక్షిణం రాచపల్లె కోనబోడు ఆద
క్షిణం తీండ్రపెంటు బోడు. ఆదక్షిణం మల్లెమద్దుకు పొయ్యే కాలనడమా
ర్గం ఆదక్షిణం పెదకోనబోడు యీ పూరకొండకు తూర్పు వుండే భిన్ననామ
ములు వుత్తరం ఆదిగాను పొంగళ్లకోనబోడు యీ దక్షిణం తాటిమొర
బోడు యీ బోటును మల్లెమద్దు మార్గం కాలిదోవ యీ దక్షిణం సుద్దమొ
రబోడు యీ దక్షిణం పొట్టేళ్లశిలబోడు ఆదక్షిణం సంతమొరబోడు
యీ మొరను మల్లెమద్దుకు కాలిదోవ వున్నది. యీ దక్షిణం గాజులకో
నబోడు ఆవుత్తరం ఆవులదొడ్డిమొరబోడు ఆవుత్తరం పాలకల
శలమొరబోడు ఆదక్షిణం పక్కెమాని చాపబోడు ఆదక్షిణం పైత్తు
మద్దికొనబోడు। యిందుకు తూర్పు పెంచలకొండను వుండే భిన్ననా
మం వుత్తరం ఆదిగాను పెద్దకొండ్లబోడు ఆదక్షిణం నల్లబండ శెలబో
డు ఆదక్షిణం గద్దలసరిబోడు ఆదక్షిణం బొరలశలబోడు ఆదక్షిణం
నీడకొనబోడు యీ బోడున యీ కొండకు పొయ్యే కాలిదోవ యీ
దక్షిణం కరకబోడు ఆదక్షిణం పెదకొప్పు బోడు

192 యీ పర్వతముయందు వుండే విశేష వృక్షములు

ఫలవృక్షాలు.

౧ చికిలి ౧ మెంతి ౧ కొండయూంత ౧ యూంకి ౧ బొర ౧ అష్టి ౧ పాల ౧ పరికి ౧ బల్లు ౧ పొగడ ౧ వృతివెలగ ౧ యిప్ప ౧ వెల ౧ వూంటి ౧ వుసిరికె ౧ కరక ౧ కొండరాంగి ౧ వుస్తి ౧ కరేపాకు

యిండ్లు కట్టుడానుకు వుపయోంగమయ్యేది.

౧ వేప ౧ యేపి ౧ చందనం స్వల్పం, ౧ వెలమ ౧ యినుమద్ది ౧ నీరుద్ది ౧ కరక ౧ నకెర ౧ వెర్రిచికిలి ౧ నేరేడి ౧ బొర ౧ అష్టి ౧ మునుదు ౧ కోవి ౧ బిళ్లు ౧ తుంబవి ౧ టేకు స్వల్పం ౧ వెదుళ్లు

ఔషధ క్రియలుకు పనులుకు వచ్చే మూంతికెలు

౧ అడివికంది ౧ చిత్రమూలం ౧ యర్రఆముదు ౧ మంచివాలుదు ౧ మెగవాంగచెక్క ౧ పెదమానిచెక్క ౧ నేలతాంటిగడ్డలు ౧ తెల్లగెదిరిశనం ౧ ముష్టి కొండ్లు ౧ వెలుతురివేళ్లు ౧ చిటిముష్టి ౧ పెదముష్టి ౧ తాండ్రకాయలు ౧ ఊసికికాయలు ౧ కానగకాయలు ౧ కరకాంకాయలు ౧ అడివిసమ్మిడి ౧ బూరగచెక్క ౧ వరగోగు ౧ కారగోగు ౧ యదుదులచెక్క ౧ పృతిదాంద్లు చెక్క ౧ నల్లవాయిదు చెక్క ౧ కాకిమెరగడ్డలు ౧ జోడిగింజలు ౧ మూంరెడివేళ్లు ౧ వుస్తి వేళ్లు ౧ పెంఝ్ఝటువ ౧ కొలముకిరి చెక్క ౧ విశబుధివెదు ౧ యూంశ్వరి ౧ పొతికెకాయలు ౧ తిప్పతీగె ౧ ఆర్దొండ ౧ దేవదారు ౧ మెువిచెక్క ౧ గరికిమెరిచెక్క ౧ దుద్దుమంగచెక్క ౧ నల్లుప్పి ౧ చీకిరేణు.

93 ఈ పర్వతంలో వుండే విశేషమృగాదులు

1 పెద్దపులి 1 చిరతలు 1 అడివిపంది 1 యేదుపంది 1 కుర్రు. ది 1 వెలంగొడ్లు 1 కణుతులు 1 దుప్పులు 1 జింకలు 1 కొండగొర్రె 1 రేచులు 1 గండంగులు 1 కుందేళ్లు

పక్షిజాతులలో

1 గరుత్మంతులు 1 నెమలి 1 అడవికోడి 1 కంజు 1 లావుకే 1 బారపులు 1 వాయిసగెద్ద మొదలైన పక్షిజాతులు కలవు.

ఈ గ్రామం భూమిలో పండే ధాన్యాలు వగైరా

4 వర్రి సంబావు 1 మణతటాలు 1 మొసనాలు 1 వంకెలు

3 బాగాయతులో

1 జొన్న 1 సజ్జ 1 రాగి 1 జనుము

2 కాడారంభం

1 రాగి 1 ఆరుక 1 మినుములు 1 పెసలు 1 ఆముదాలు 1 కందులు 1 నీలి

యీ ప్రకారం కైఫియతు వ్రాయించిన గ్రామకరణం

కృష్ణమ్మ

బతారీఖు 4 డిశంబరు సంన్లు ౧౮౧౨ యిసవి దరి

యాప్తి నారాయణరావు ముతస్సది

194 మే నెల ౧ తా . . బా ౧కి . స

చిట్టివోలు తాలూకా పొత్తపినాటిలోని కొన్ని గ్రామముల యొక్క కైఫియతులు

౧ మౌజే కొండూరు
౧ మౌజే చనాలయసముద్రం అగ్రహారం శ్రోత్రియం
౧ మౌజే తిరణాంపల్లె
౧ మౌజే శిరియవరం
౧ మౌజే యిందుల్లూరు
౧ మౌజే పెనగలూరు అగ్రహారం శ్రోత్రియం
౧ మౌజే సిద్ధవరం
౧ మౌజే తిరుమలరాజుపేట పురపనాగయపేట
౧ మౌజే పొంబలి
౧ మౌజే కామంతరాజుపురం అగ్రహారం శ్రోత్రియం
౧ మౌజే జట్టివారిపల్లె
౧ మౌజే నల్లపరెడ్డిపల్లె
౧ మౌజే కొమ్మూరు
౧ మౌజే కోనాపురం
౧ మౌజే రామచంద్రపురం అగ్రహారం శ్రోత్రియం
౧ మౌజే జంగాలపల్లె జంగాలు నడిచే శ్రోత్రియం

౧౬ కి వహా ౧

95 చిట్టివోలు తాలూకు పొత్తపినాటిలోని పొందలూ
రి సముతు కుంజరనదికి తూర్పు. మౌజే కొండూరు గ్రామం కైఫియతు

పూర్వమందు యీనదికి తూర్పు పెంచకల కొండ మీదను పెద్దరాయలు కోట కట్టించి రాజ్యం చేస్తూ వుండగా అప్పుడు కొండమనాయడు అనేవారు యీకొండకు పడమర దిగువ కుంజరనదీ తీరమున కొంత భూమి పెద్దరాయలు సెలవు యిచ్చిరి. గనుక ఆ కొండమనాయడు యిక్కడికి వచ్చి లోగడ నారదమహాముని వల్ల ప్రతిష్టితంబైన చెన్నకేశవస్వామి మూర్తి, శ్రీరామలింగేశ్వర లింగము వుండేది. చూచిన పుణ్యవంతుడై అందుకు దేవాలయములు కట్టించి అందుకు కొంత భూమి స్వయిచ్చి అక్కడ తన పేరుతో కొండూరు అనే గ్రామ నామము విధియించి చెన్నకేశవస్వామికి తూర్పు కోట కట్టించెను. ఈ కొండమనాయడు వుంచుకొన్న వేశ్య శ్రీ చన్నమ్మ అనేది యీ గ్రామానకు దక్షిణం చెరువ్వు తవ్వించెను గనుక అందుకు చెన్నమ్మ చెరువు అని నామధేయం కలిగెను యీ చెన్నకేశవస్వామి దేవాలయంలో ఒక అరవ గ్రంధాక్షరములో శిలాశాసనం అక్షరములు శిథిలమై ప్రథమ రాయి పగిలి అంతిభాగం నాల్గు పంక్తులు మాత్రం వున్నది కొండమనాయడు కట్టించిన కోట కొన్నాళ్ళకు శిథిలమై పోయినది.

2 తరువాత మరికొన్ని దినములుగా మల్లవారు ప్రభుత్వం చేస్తూ వుండగాను వారి దాయాదులైన మల్లవారిగా యీ కొండూరి గ్రామం అమరంగా నడుస్తూ వుండెను అప్పుడు యీంగలి మానవగళ్లు కట్టించరి పైన వ్రాసిన మల్లవారు సంస్తానానికి అధిపతులు అయి వెంటనే తిరు వెంగళనాధరాజుగారు ప్రభుత్వం చేస్తూ వుండగాను కొండూరు అమరం అనుభవించే కొమార అనంత రాజుగారి కొమాళ్ళు చంద్రాజు నరసింగరాజు యిద్దరున్నూ తంగటూరు చేరి పైన వ్రాసిన తిరువెంగళనాధరాజును యుద్ధములో చంపి తాము రెండు సంవత్సరములు యేలిరి.

3 తరువాత కొమార అనంతరాజు గారు సంస్తానం ప్రభుత్వాన అధిపతులు కాంగానే కొండూరు అమరం అనుభవించే చంద్రాజు నరసింగరాజు యిద్దరు అన్నతమ్ములు గోలంక కొండ చేరి అక్కడ గోలకొండ నవాబు ఆసబుజావారు వినుకొండ సీమలో వాసిరెడ్డివారి సంస్తానంలో అబుకువ అయిన వేదుళ్లపాడు అనే గ్రామం జాగీరు యిచ్చిరి గనుక ఆ గ్రామం అనుభవించుకొని అక్కడనే వుండిరి.

4 తరువాత మల్ల పెద్దవెంకటరామరాజుగారు మైలవరంలో వుండగాను పైన వ్రాసిన చంద్రాజు నరసింగరాజుగారు వేదుళ్లపాటి నుంచి మంది కూర్చుకొని తాము ప్రభుత్వం చాయవలెనని కొండ్రు చేత మందిలో కూడా తంగటూరు చేరిరి. అప్పుడు మంగమ్మగారు పెద్దవెంకటరామరాజు గారి చేతనే శిఖాం వుంగరము యిచ్చి

చనాల జునరసింగరాజుగారు యిద్దరు దండులతోకూడా తంగటూ
రుచేరినారు వారితోయుద్ధము చేసి దేశం యేలుకోవలెనని శెలవి
'96 యిచ్చిరి. గనుక పెద్దవెంకటరామరాజుగారు అక్కడనుంచి నల
సంవత్సర వైశాఖ బ॥ ౧౪లు తంగటూరికి వచ్చి చనాల జునరసింగ
రాజువారితోయుద్ధము చేసి వారిని చంపి పెద్దవెంకటరామరాజు
గారు యర్రగుంట్లకోట చేరి ప్రభుత్వం చేస్తూవుండిరి

అప్పుడు నరశింగరాజుగారి కొమాళ్లు

౧ అప్పమరాజు ౧ వెంకటపతిరాజు ౧ రవణరాజు ౧ వెంగ
మరాజు

ఈనలుగురిలో రవణరాజు అనే ఆయన పెదతండ్రి అ
యిన చనాలజుకు దత్తుడైవుండెను యీనలుగురున్ను కావేటినగ
రంచేరివుండగా పెద్దవెంకటరామరాజుగారు అక్కడికిపోయి వా
రిని పిలుచుకొనివచ్చి వారితో ముగ్గురికి వివాహంచేసి ప్రజోత్పత్తి
సంవత్సరం రవణరాజుగారికి కొండూరు గ్రామమున్ను అప్పమరా
జుగారికి తిరణాంపల్లె శిరియవరం యీరెండు గ్రామములు వెంకటప
తిరాజువారికి కొమ్మూరు యీప్రకారం వారివారికి గ్రామములు అమ
రంగాయిచ్చి మాకు మీకు యికవిరోధం లేదు. నిమిత్తం లేదు అని
ప్రమాణం చేసుకొనివుండిరి పెద్దవెంకటరామరాజుగారి తోడబు
ట్టిన ఆమెకుమారులు యిద్దరైన వత్సి నరవణరాజు వెంకటపతి
రాజుగారికి యిచ్చివుండిరి వీరు గ్రామములు అనుభవించుకొని.

వుండిరి.

